# 3. ఉరులుతున్న సగం మృత్యుతాలు..ఒత్తేసిన గడువు.. సగం మాయల చిత్ర

తన జుత్తులోంచి దీపాన్ని తీసి పైకి తోసిన భయాన్ని కలిపి కంటినీరుతో
వెలిగించింది. చిత్ర హనుల ధ్వనులతో తూలిపడిన గోడ బీటలు....
పురెక్కిన...కిటికీలో తల ఇరుక్కొన్న మరో దేహంగాలి ఖండాన్ని లాక్కుపోతూ
చెప్పక ఒత్తేసిన గడువుతో ఉరులుతున్న మృత్యుతాలు స్థిరపడతాయి
కంటిచూపు విదిల్చిన క్షేత్రంలో కల నేసిపోయిన సంజ్ఞ గుర్తుపట్టక గొంతులోకి
దించుతూ... మృత్యువు చేసుకొన్న ఆత్మహత్యలో గుమిగూడారు
పొద్దుపోయింది..హద్దు పోగొట్టుకొన్నాం.... నిర్మశాల మరుగుతున్నప్పుడు....ఎదురైన
చిత్రాల పారబోతలో ప్రవహిస్తూ....దీవిలా సగం మాయల చిత్రం
ఎదురుకాదు... అతని వెన్నుముకలో హెచ్చరించే కత్తిలా ఉంటుంది...నిర్మాశాలలో
దీపప్రమిదకి ఎత్తిపెట్టిన దోసిలిలా కాలుతూ...ఊపిర్నిచ్చింది.
అనుకరణలు...అనునాన హత్యల తీర్పుకుంపట్లు నిర్మశాల చుట్టు ఉరులుతున్న
మృత్యుతాలకి బలంగా వేళ్ళకి...కాన్వాస్‌పై ఆర్కెస్ట్రాని దాస్తాయి.
భయం అనుగ్రహించినప్పుడు... బాధ చిప్పిల్లిన రంగుని కలుపుతున్నప్పుడు...
చీకట్లో నీరైపోయిన వెదురుముఖంతోడి కుంకుతు కురుస్తూంది.

• • •

నేను నిన్ను కౌగలించుకొన్నప్పుడు....ఉరులుతున్న గడువులో చిత్ర తన
మాయని తనే చూసుకుంటూ...అద్దాలగుట్టలో తెగిపడ్డ నిద్ర...
ఇదంతా మరో శరీరమాయ....లెక్క పెడుతున్న మెట్ల నిండుగా గాలి ఖండాల్ని
సంకెళ్ళతో బిగించి నేర్చుకొన్న తలుపుల పేర్చినేతలోని రశ్మి
సాధించిన చీకటివర్ణంలో పురెక్కిన నిద్రమైకపు గుబులు కమ్మి....మరింత
చిక్కబడిన మాటల కొండలో పెదాలు తూలిపడ్డ మరకల గొౖట్రు..
దీపం చూపించమని... కాళ్ళని మరింత దూరం పెట్టిన నడకతో కళ్ళని చేరుస్తూ
అక్కడే నిర్ణయదేహపు అడుగుల్ని భద్రపర్చిన నీటిగోడ
చిత్ర రంగులతో పల్చని నవ్వుల్ని కలిపి... తూలిపడి ప్రవహిస్తూ...నిచ్చెనల్ని
కోసిన దీపాల మరకలో ఇంటిని పోతపోసుకున్న అభయం-
ఒత్తిన గంట...గూడబలుక్కొన్న నసుగుడు మూటలు...నలుపెక్కిన రాళ్ళ
భూమిలో దొరికిన దీపాన్ని మెరిసే నాలికపై-తెర్లిన పాట..
రెప్పల వేడుకలో మాట చనిపోయిన స్పర్శని లాక్కొని మరింత దగ్గరౌతూ..
కల గాఢంగా కౌగలించుకుంటుంది-దేహంలో గడిపిన మృత్యువు..
ముక్కలైన చీకటి గమకాల్లో...నీరుపోసిన శబ్దతీగల్ని బిగించిన వేలిగడువుని
అరగదీస్తూ...ఇంకా తననివ్వని దేహం పక్కగా..అనునాదస్పర్థ
చెక్కబడినర వెదురుగొంతుల్లో...నిర్మశాల రవికెల గుజ్జుని నూనెగా పోసిన
దీపంలో వెలుగుతూ...చీకటి నిండా రాలే తేని మదుగులు
ఒత్తేసిన మృత్యుతాలలో నిర్మశాల గడువు తగ్గిపోతూ... చిత్ర ధరించిన నడకల
కుట్రని వేరెవరో దేహంలోకి ఆర్మణీగా నింపుతుంది.
దేహం కప్పుకొన్న నీటిఒడిలో... కన్ను పలనైన చీకటిగుహలో...సగం
చుట్టిన దేహమాయని బ్రెయిలీకొండ పగలకొడుతుంది.
సగం మిగిలిన దేహక్రతువుని - నీటి పడగల కింద నిద్రపోయే సమాధినీ...
మరిన్ని సగాల్లోకి పారబోసుకున్న ఊపిరిరాశినీ తవ్వాం
స్వయోని దుఃఖపు హోరులో అతని గంధపు పొడిమంటలు తెప్పరిల్లుతూ...

ఉబికిన నీటిరుణాల వెలికితీత అలవాటైంది–
తను మరింత జరుగుతుంది– తెలుసుకోలేని జాడతో ఏదో చెబుతుంది. మృత్యువు
దగ్గరగా ఉండక మోసుకొన్న బెంగలతో నిండింది.
శిలపుట్టిన...ఊపిరి కార్చుకొన్న....నెగడు సర్దుకొన్న....తలుపుల సుడిని...
ఇల్లుగా మార్చిన శత్రువు కంటిలో మిగిలిన పాట..
దిగబడిన కేకలు... రెచ్చిపోయిన పగటిబొమ్మ రేకుల కట్టడాల దిష్టికొమ్మలు..
పాలు కురిసిన దీపంలో వాన పొదిగిన నిర్మశాల

• • •

సగం మాయలో దిగబడిన కేకలు... విశ్వం తనజ్వరపాతంతో నింపాదిగా
అనుగ్రహించిన దీపంతో నిర్మశాలకి నిండిన నెలలు...
పాట అనుశృయించి...కాన్వాష్ రంగుల్లో తన మరో దేహ ఊయల్ని తాళ్ళగా తెంచి
జోకొట్టకముందే నిద్రని రాల్చి...తుడిచేసిన చరణాలు
సమయబొమ్మని...వెల్తురు రొప్పునీ...నీటి మెలికల కూర్పునీ..నీటిపొందులోకి
ముంచినపుడు మృత్యుభయం ఇంటిలో ఇరుక్కుపోయింది
సర్దుకోలేని సగం అలజడి... గజ్జెల చుట్టిన పోటులో బండకాళ్ళ తరి...
నీటిపొయ్యి భగ్గుమన్న మద్యహేల నిర్వాకాలు...
విద్యుని వెడల్పు చేసే ఆమ్లశూలం...దేహసైతనంతో ఎడారి మాయం ఊయలని
గడువుకి చుట్టిన నేరహితం కనిపెట్టే చిత్రాలు..
కాల్చిపోసిన దిగులుబండలో పొరల బొమ్మని ఊపిరి రాటల్లోకి తోడిపోస్తూ
మరింత కలగా జరిగిన కాన్వాష్‌లో అమ్ములాటల పాడి
చీకటి....మృత్యు నితాల గాడ్పుతూ...తన మితిని మించీ...రవి చిత్ర గాలిలో
సుళ్ళు తిరిగిన సిగ్గుల పొట్లాం చిరిగి... అక్కడే రాలాయి
శరీరం పొందుతుంది...దేహం ఓడిపోతుంది...మాయం చొచ్చుకుపోయింది.
నెలల గాల్పు కమ్ముకొని నిర్మశాల నిద్రలోనే ఉంది.
నా చేతుల్లో...తన కంటి ఇరుకుల కుంపటి మోసిన రంగుల్లో...నిచ్చెన బాటల
పక్కగా పాలార్చిన గడపల్లో...ఇంద్రధనుస్సుల్నీ...
నీటి సరసుల్నీ...రెప్పల తడి మొలకల్నీ...కాల్చుకొన్న తీర్థాల గండం రాశుల్నీ
దాటుతూ..ఇప్పటికీ కన్ను తెరవని కన్నులో నిండీ పల్లకీల రొద...

• • •

కాపిన గడువు మాయల చిత్ర.. బ్రెయిలీ మోతలో అర్థం చీలుకొన్నా పాటలిలిపి...
తాయిలాల సెగల మాట ఎర్రశై...కమ్మేసిన నూనె పొగ–
గొంతులోంచి... దేహం కాని కుంకుమ శిల స్నాన ప్రవాహాన్నించి...రెప్పలుగా జారినప్పటి
నల్లని కన్నీరులో గడ్డకట్టిన దేహశృతిని సాగదీస్తారు.
ఇప్పటికిది గడువు గానే దగ్గరవుతుంది...నిర్మశాల గడ్డకట్టిన పలకరింపుల యాత్ర
కొత్తది కాని ముసుగు గోడల్ని లుంగచుట్టి...విసిరేసారు.
మాటని ఆశ్వీరదించి...పాటని కావలించుకొన్న మృత్యుసగాన్ని లారించి...వాక్యం
రెప్పలు కప్పుకొన్న ఊసుని తరితీస్తూ...పొగ పీల్చిన నిద్ర
కాలుతున్న తలపై బరువు కాళ్ళు నడిపిన భూమి...గురుతత్వభ్రంశంలో నీళ్ళ ధూపం
మైమర్చిన పూసిన చీకటిలో తన దేహం మిగిలే ఉండదు–
చిన్న నవ్వారు మంచంపై రంగుల కవ్వం చిలికిన చిత్ర కన్నీరులో... ఆర్మణీ
తలకిందులుగా ఉంచిన అద్దంలో తిరగమోతలు పడ్డ శరీరం
లిపి తాగించిన...పాట చరణంగా వాలిపోయిన టేబుల్‌పై..పుస్తకం మోగుతూ–

నుదుర్లని అంతే చెట్ల చాటుగా కప్పి చూపించిన ఇల్లు
శ్రమ ముఖాలు...నీటిపాపిటలో దీపం రాల్చిన బొబ్బల ముఖంలో వెనక గుర్తు...
కళ్ళకి దిద్దుకోవాల్సిన కాళ్ళని మనకి దగ్గర చేసింది.

• • •

ఋణపడి ఉండాల్సిన బ్రెయిలీ చరిత్రల కథలో నిర్మశాల నిద్రపోరని ఊపింది.
మసకపడ్డ నిర్లక్ష్యం ఊరేగుతూ దోసిట్లో కొండలు...
నిషాశ్రిత రొమ్ము ఎరుపులో...పెద్దగా చుట్టిన గాలిరోతలో... అనునయ గాథ
లేవదీసిన దీపంతో...ఆర్మొణీ మోగని ఖంఖాల మెవరం
తక్షణ శిల ముక్కలు... రక్షణ గావించిన శత్రు బెదుర్ల రాల్విడి ముసుగేస్తూ..
తాగించి చుట్టిన పెదాల కదలికల్ని కార్చే అసహన రాశీ–
పేర్పుని అటుపక్కగా ఉంచి ఓడిపోయిన గోడలకి మేకుల్ని కొడుతూ... మృత్యుతాలు–
సగం చొరబాటులో కనిపించని శత్రుముఖాల పీడన
ఉరుముతున్న కొండల్లో ఏకత అనుమానాల్ని...సన్నని స్పృహల హెచ్చరికల్ని..ఒడిసి
పట్టి లొంగిపోయిన క్షమరహణాల వెలతోత సరిపాటలు...
ఇంటి పరాయిలోకి జోజుల్లగా పాట... నిద్రని కొంచెం చిట్లించిన ఒడిలో తల
నిలురుతూ....ఆయుధశాలలో మరింత మరగపెట్టిన వెల్తురు.
చీకట్నిపిండి...శత్రుఛాయల గొడవని చిత్రించి – దీపానికి వేళ్ళాడే నిర్మశాల
కదుతూ...గోడల నడకని కప్పాక....మాసికలయ్యాం..
పొద్దుగడవని మృత్యుతాల గడువులో చీకటి రంకెలు...గ్రహణ రుణావహా–
వశీకర మృత్యుదోహాలపై... ఉబికిన వత్తుల గుండ్రని రంగులు
నిద్ర జావగారిపోయిన సమాధిలో... నీరు సొమ్మసిల్లిన ఇంటి భావిలో....
సగం గడువుల చివర పల్లవి లేని పాటల కలవరింతలు

• • •

ఒత్తేసిన గడువులో వెలి మంతనాలు...వెస్టుకి పోయిన కిటికీ రెక్కలు తెచ్చుకొన్నా
చూపు లేకపోవడమ్...ఛిద్ర విషాదం....
తెరలు...అలలు...కలల...తెరల ధ్వని అలలుగా ఊబిలోకి ప్రవహించే పెదాలు నీలం
ముఖాల్ల కకన్ను దాటినపుడు... చీకటి పడగొట్టిన పల్చని వెన్నెముక
చీల్చిపోయిన రక్తం....నేరం చుట్టిన దీపం–నశ్య నషాలు పోయిన కాన్వాష్–
గజ్జెల ఎరుపు చుట్టిన చెట్టు మొదట్లో మర్చిపోయిన కథ...
నెగడులో పేలిపోతున్న రెప్పలు జ్వరపడ్డ అవస్థలు...గుమిగూడిన అనర్థాలు–
నిద్ర సంచరించే నిర్మశాల కదలికల్లో మంత్ర నెగళ్ళు–
ఏక దినాహపు సంధి సర్దుబాటు...అపారాయ యజ్ఞశైథిల్యంలో అర్థంకాని
అనుభూతి కాన్వాష్‌ని తగలబెడుతూ.., ఒత్తైన మృత్యుతాలు.
ఎర్రగా లేచిన...నిండగా కడిగిన దేహ కఫటంలోకి తెగిపడ్డ మట్టి పొంగుం ఇల్లు–
నిద్ర పొంగినపుడు ఇంటిముందు కలల్ని పోసిన పెదాల చప్పుడు
ఇసుక ముడులు బిగించిన నదిలో అలసిన దీవుల ఇరుకులోకి ...చీకటిగా
తడిపించిన ఆయుధ గనిలో ... వర్ణ నిలాశల కన్నీరు..
పెద్దపొదవు గడువుని లాగి....మాయలు చిత్రం సగం వదిలేసిన చిత్రం
మాట కలుపుతూ...రెప్పల్ని బదులడిగిన చీకటి లీలలు....
'కుంకుమ కాల్చిన చీకటి మొదళ్ళల్లో ఆరు మృత్యుతాల శిల్పంగా.... లిపిని ఎక్కు
పెట్టి రక్షిస్తాననుకొని...దీపంగా అగివిడి పోతుంది –

సగం చీకటి నీరైపోయిన గడుసు రంగుల కాలెడలో మోసపోయిన పిడుగుల
ముట్టడిని అంతే లోతుగా నవ్వించి... దింపుకొన్నాం
వగర్చిన పెదాలు... బొట్టు పుడుతున్నప్పుడు తడిచిన భయంలోంచి ఉబికిన
పచాపచ్చని గుబులు రెక్కలు మూగిన ....
పరాయి విజ్ఞాంథకి... ఎండిపోయిన దేహం నిర్మశాలలో పులిసిపోతూ....
మరిన్ని రిపులు అడుగుకి విసిగిపోయిన నోటివెతల కూడు...
అసగ్రణ విత్తుల్లో మరిన్ని సహతంత్రి ఓటమిల ఒత్తిడి వెనక్కి తీసుకొంటూ
చేరీ చేరని అడుగుల గుంపులో రెప్పలతో అతను-
దీపం తలమునకలై-కెరటం పడి ముక్కలై... సమయం చుట్టిన దేహ ఆకృతం-
కొన్ని చెమ్మబొమ్మల్ని ఆడిస్తూ... నిద్రించే తనవేతలు-
చిత్ర గొలుసులో భ్రంశ గడువు మింగిన మృత్యుతాలు తడి వేళ్ళాడదీసిన హతుల
భ్రంశంలో....గొలుసుల వేళ్ళాడదీసిన పెదాల నిండు కల.
రెప్పల నిండుగా పలకరించే భూల భగ భగలు... మట్టిలో ముంచి తీసిన కందరాల
గగుర్పులో ఒడిసిపట్టిన రశ్మి  ముఖాల నిత్వాంతం...
కుంథన ఉనికిలో పొగలుగా లేచిన కమతాల ఉగ్రణింపు.....రేకల్ని దట్టిస్తూ
గొంతుమునకలో పడి లేచిన శరీరాలు కూలిపోతాయి.

------x------

## 4. స్వలిపి వికారం... విశ్రామ మాయీ కల.... నిర్మశాలలో ఆర్మాణీ

వెదురు గాలింపుల గజ్జిల పొలంలో సాగుచేసిన మృత్యువుల్ని చీకటితో...చెరి
సగంగా కుదుపులో చనిపోయిన అనుమానాలతో నిర్మశాల
చెక్కబడ్డ నిర్మరతాలు వెల బారుతూ... పెదాలు కడిగిన చీకటికి సల ఊరుతూ...
చిలికిన గొంతుల స్వలిపి వికారం బొమ్మల్ని చేసుకొంది.
అప్పటికీ ఊసుల్ని  ముట్టుకొన్నప్పటి... జుత్తుని మర్ధిస్తూ చీకటిని ఆరేసినపుడు
విశ్రమ మాయం కల తన తొందర్లోంచి బయటపడింది-
అబద్ధంగా ఉండలేని దేహం అక్కడికీ గడువు కోరుతుంది-పాటని తెచ్చుకొంటు
న్నప్పుడు... యాగాల్ని సగంలోకి నరికిన వెదురు ఖండాలు-
అతని గొంతు నిర్మశాల ఆర్మణీలో పురెక్కినప్పుడు... ఆర్కెస్ట్రా బొత్తాములకి
తగిలించిన చీరలో ..స్నానం చేస్తూన్న చప్పరింతల పాట-
నీటి పొడిగింపుల....రాత జ్ఞాపింపుల మాయీ విశ్రామలో ఉత్తుత్తి నవ్వులో...
ఇలకొంత గజ్జెలు పిసికిన మత్తు పిండితో బ్రెయిలీ బొమ్మలు
నీటి రొమ్ములు ఈదుకొంటూ పోయే దీవిలో...పడవ తన లంగరుని పాడుతూ
పాడుబడ్డ గుడి తలుపుని తీసి... లోపల మూర్ఛపోయింది.

• • •

చప్పిడికి మోత పెట్టిన ఛాతీకోశంలో నెమ్ములైన చెట్టుని పాతరేసుకుని...
ఒడి కమతంలో పుడుతూ మార్చి...నిర్మశాలలో ఆర్మణీ..
ఎర్రబడిన బొమ్మ తలుపులని ఇంట్లో దాచిపెడుతూ... మరింత గోడల్ని దాచి
హంతకుడి కన్నుకి ...వద్దనుకొన్న శీల దీపం బిగించారు-
అతని నడకని పాడతారు-మృత్యువుని జరుపుతారు-- మాటని కలిపి మరో

దేహపు రైలు చప్పుడులో రక్తపు మూటని విప్పుతారు-
తన విభ్రాంతి కాలుష్యాన్ని..... భయ ఆధారాన్ని.... చిత్రమంతా పర్చి...రెండో దేహ
వికారంలోకి ముడిచి..నిర్మశాలలో కాల్చుకొంటారు-
నా దేహాన్ని నేనే అద్దంలో కాల్చుకొంటున్నప్పుడు దగ్గరకి రాని కల- మాయీ
సవర్ణంగా దీప జోడింపుకి ఇంట్లోనే కడిగి బోర్లిస్తారు-
నిప్పుల సంచీ.....చీకటి ధరువు... వెల్తురు చదువూ...దిమ్మెరబోసిన విశ్రామకల-
దేహ నైర్భాగ్యంలోకి ఒత్తిన విశ్రమ తరంథన మలుపు లోకి ...ఆపి తను
ఆర్మణీ దాపుల అద్దాల కుట్రలోకి..ఊపిరి మోసాల్లోకి...
ముట్టడించిన... దట్టమైన...రుణ చిత్ర వికారం కప్పిన చీరల ముడతల్లోకి..
ఇంకా లోపలనే కుమిలిపోయే జ్వర మాళికల మూలుగులోకి
నుదుటి నిండా ఖాళీ కాబడ్డ గోడల్నంటిన చిత్రా దళంలోకి.... చీకటి పేగుల
రక్త అర్చనల గడువుకీ ముట్టించి సాక్ష్యం చితిలోకి
ఎంతకీ కలుసుకోని.....దగ్గరకి రాని.... చీకటి హంతకుడి దీవులపై పర్చిన బట్ట-

• • •

రంగు రంగుల నిరాశ ముక్కల్ని అమరుస్తూ...నిద్రదీపాన్ని విడిచిపెడుతున్న నదిబయట-
నిర్మశాలలో మృత్యు చెలగాట చిత్రాల్ని లాగి... వింధ్యలో కోలాటం...
కూడలిపోయిన కొండలు తూలిపోతూ... అంతే విశ్రమకల తీరుస్తూ మరెన్ని కేకల హద్దులో
మనుషుల్ని కప్పిన శరీరాల గోడు తరుముతూ.. కప్పబడిపోయింది.
మాట మరోలా తీరిపోనిది.. మాట అంతేనని ఆగిపోనిది... మాట సరిగా దిద్దక
ముందే గొంతు చప్పుడ్ని చప్పరించే మృత్యు నిశ్చల పాయలో మాయమైంది-
మాయీ నిర్మశాల... నిద్ర చితికిపోయిన పోగుల చెట్టుకు వేళ్ళాడుతూ కెరటాలు-
సముద్రాన్ని దీపాలుగా మార్చే దీవిలో.... కేకల్ని కోసే పడవ పాటలు-
సిగ్గుని ధరించినపుడు ... వెన్నుని తడిపినపుడు... అతని పాట వెలిగించిన కాగడాలలతో
చితి ధగధగలాడుతూ....నిద్ర కన్నెర్ర ముఖంలో మరింత పైకి లేస్తూంది-
నీరు పచ్చని లాంతరులో.... నిశ్చిత నిర్భర హంతకిగా ... చీరలకి కమ్మిన దాహం...
మరో నిర్మశాల వెనక తలుపులోంచి తప్పుకొన్న దేహంగానే ఉంది-
ఇప్పటికి సరిపడని వీలునామాలు  రాలిపడ్డ లోయలో... శరీర పై ఘాతం దీప
మాద్రికని పట్టిచ్చిన చీరలోంచి వేళ్ళాడుతూ.. చూపు అద్దం పడింది.
ఏదీ శత్రువు.. మరేదీ దీని కనిష్ఠ తాకిడిలోని ఊరడి లేని నిష్పాతం తాండత-
అంతా మామూలు కాదు.... మరెవరికీ అందీఉండని.... స్వలిపి మాయ

• • •

విశ్రామ స్వలిపితొ బావురుమన్న చీకటి చప్పుడు గలగల్లాడుతూ ..పెదాలు
నస పెడుతున్న నిషా కొలుకుల్లో నీటి పావడాలో మోహరింపు
తాహతు ఊర్మిళించిన చీకటి పొగ చెలరేగుతే., నిశాహరించిన గోడల్నిండా
తలలు ఊడిపోయిన మోటు మాటల కవ్వింపులో...కుదిర్చన పుట్టుక
నిర్మహ దిగులు పుండుతో దీపం పెట్టిన ఆమె అణుకువల స్వహత్య విడిగా
చేస్తూ....కొంత రైలు చక్రాల చప్పుడులో ఇమిడి...కలగా..పాట..
ఆవురావురుమంటూన్న విశ్రామ జడ విప్పిన చీకటి బరువులో కెరటాలుగా.
కెరటాలు కుమ్ములాడుతూ..కాగడాల తీర్థానికి చూపుతో సంకెళ్ళేసారు
నిర్లిప్త గుమిగూడిన కౌగలింతలో పోత పోసిన రొమ్ముల్నీ..పేజీల స్వలిపిని

పిండి దీపం చలంచల ఊపిరిగా..అక్కడి పాటని తాగిస్తుంది-
నిభాశ్రయం...ఒత్తిడి కవ్వాల మోమాట ద్రోణిలో కలబడి...అతనిపై ఇంకా
వెదుకులాడిన మృత్యు సంఘటనలో ఒరిపిడిలో..కల వికారం
విశ్వంలోకి గుమిగూడిన నిద్ర తీగల తేలిక రంగుల ఇల్లు...మెట్ల గడిపిన ఆపద
లోకి శరీరం జల్లించిన నీటి గ్లాజుల రజను పైకి లేస్తూ ఓటమి
కంట్లో దిగాలు ఆవిర్ల ఊబిని పై నుంచి పోస్తూ...మరిన్నిన దేహాల సంకెలని
ఊడదీసిన తాళాల గుట్టని అంటిస్తూ..గోడలపై వేళ్ళాడే చితి
నషాస్తంథనలో సీసాల పొగని గొంతులో ముంచుతూ..వాళ్ళు చుట్టుకొన్న
ఆధార త్రయాన్ని...సిద్ధంగా ఉన్నట్లుగా చెప్పి బూడిద చేసాం.

• • •

దీపలిపిలో అంచులు లేని విశ్రామ చీకటి...దేహ వికారం లేని లిపుల నిద్ర
ముగింపులో మరో మృత్యు విస్మయసెగని విప్పిన విశ్రామ నిందలు
చెదురుమదురు చీకటి చప్పరింతల్నీ...అప్పగింతల్నీ...రెప్పల్లోకి చుడుతూ
నాలిక కొసల్లో పురెక్కిన మాటల రంగుని చల్లగా కడుగుతారు
మొదలుకాని దేహ పుక్కిరింతలో..ఎండ తగిలిన చొరబాటు లేని నవ్వులో.
విడి విడిగా చెదిర్చిన గోడల నడుముని చీల్చుతూ..నడవాలో భూమి
నిర్మించబడని పాట..నిశ్చల నిలదొక్కుంతలో సెలకలం...దాహం లేని అణుకువ
ఊపిరి లేని భయంలో స్వలిపి వాక్యం కట్టిన మృత్యు భాగోతం..
నిర్మశాల మూసేసిన సమాధి...అతిథి అడుగులోంచి హంతకుడి విదిల్చిన కత్తి
రైలు పొగలోంచి వెన్నుని పిండి..రక్తం పిండం దాచిన సీసాలు..
కాపడం పెట్టన రెప్పలపై కుంపటి కెరటాల్ని కప్పెడుతూ...జోజు పోసిన
రెండు చీకటుల బయట ఊపిరి నురుగుల్ని...రంగుతో తుడిచేసారు-
గజ్జెలు తూలి పడుతున్న కాన్వాష్...దేహంలోని నిర్మహనిత గండంలో మరిన్ని
వణికిపోయిన జాగ్రత్తల్ని దించుతూ..చర్యా విషణ్ణలిపి ఘూడత

• • •

విశ్రామం లేని ఆర్మణీ వికారాలు...మృత్యువు పగిలిన అద్దంలో ఒత్తుకోలేని
కేకల కుట్రని లాగుతూ మీట నొక్కిన తలుపులో.... కత్తుల సంచీ...
కొన్ని కాల్చి పోసుకున్న విగ్రహాల చేరవేతలో....తడిచి పారిపోయిన మృత్యుశూలాల్ని
చీరల్లోంచి దోపుతూ.... తాళంలేని ఇంటి లోపలికి శరీరాల నడక...
మూసివేయబడ్డ నిహర్ష నిరుసుల కలవెడు వెలపరంలో ఊర్లేరుతూ... వికార
ధార కురిసిన దీపాల వెల్లువలో... చెలరేగి నిర్మామమయ్యే సెగలు-
బాటల పక్కగా .. నిర్మాణ చిత్రాల చిక్కదనంలోకి వొంగి....మరింత రెప్పల-
కరువుని చీల్చి..స్తన్యదీపం వదిలిన చెమటలో దాచిన మట్టికుండ..
దేహ శిలని చెక్కుతూ... మరో శరీరం పరాయి రంగుల్లోకి నిద్రకెలికిన  అంచుల్ని
ఇంకింకా నలిపేస్తూ... నీటి పొగని మోసే రైలు బోగిలో... మరిన్ని కాల్లు
కోపగించుకోలేని భూమి రొప్పులో కాగడాల చెట్టుని కప్పెడుతూ...తలుపుల
నిండుగా కిటికీలు పోసిన రక్తం  క్యాన్వాష్‌ని తుడుస్త... మెట్లు కడిగిన
ఊహలు చిట్లిన ఘాటు చీకట్లో నెలలు... విప్పుకొన్న గోడలు...నిత్రరశ్మి
విఫరీత మయ్యే స్పృవిషి చేర్చిన దూరంలో గడువు తెలియని నాలిక
తీపి గాలుల నిశృతలో చనిపోయిన వర్ణశీలం దోసిలి ఘటిస్తూ... భయాల గుడ్డు

తవ్వుతూపోయే శరీరాల చీలికల్లో.... నవ్వుతూన్న శిల్ప తీర్థాలు
లావాలు చీకటి తీరల్లో కరిగి మెరిగే కవ్వింపు రాశుల దోసిలి సంరంభసంకోచం
లో కొన్ని కొత్త రంగుల దీపం చలుణ్ణి....అంటీ ముట్టక వెచ్చజేసుకొన్నాం
కాగచెట్టిన నీటికొండల్లో..ముఖాలు సాగుకోసిన పచ్చని నీరు నిండి కొండల్లో
దేహం కనువిందు చేసిన... మృత్యు పారడింపులు....వికారశ్రేణులు
సానుంత స్వలిపి ఆత్మణీ నిద్ర చెమరించిన అలంకారంగా ఉండిపోయాక... నిగ్రహం
చిందిన దీపాల పేర్పులో.... విటించిపోయిన నీటి తలపులు
శరీర లిపిని చదూతూ కంటిలోపల జలపడ్డ భూమి ముఖాన్ని లాక్కొని
చూపు అప్పగించిన నల్లని నగిషీ ధూమంలో.... వాడి ముసుగు
వికార మోతలు నిదు బరువులో చిల్లుపడ్డ కల హంతకుడి మాయని చిత్రించే
కాన్వాస్‌లో ఆత్మాణీ మణికట్టుకుని కోసుకొంటూ... గోడలు నిండ
నిదువు లేని విళాంగ... కట్టె పోయిన మట్టి రెపరెపల్లో...చెలరేగిన ఊపిరి
కథకి నాలుగుపక్కలా చుట్టుకొన్న వెలదల్పు చూపులోకి చింది
పాట గడించిన నిర్మాశాల పునాదుల్లో.... చెల్లారిపోతూన్న రగుల భూలు
గజ్జల చప్పుడుతో నులిమేసిన వెదురుకన్నులో పులపరింత
కౌగిలీ రట్నాలు కమురుకొన్న అవస్థల పడవుల్ని చుట్టుకొంటూ చీకటి వినక
చీకటిలో ఒకంత హాలుని లాగుతూ......లిపికుట్రలో మంటలు
తెలియక నీరిల్లిపోయిన చెమట విపుల్లో... విశ్రమ తాత్రతని మోసి...లోంగిపోని
నల్లని అడుగులు ...పెదవుల్లో షిరతులు తీసుకొని నిండే దీపాలు
బాహిర దు:ఖాల దేహ శైల మారుతూ... రెప్పల కొనక లోని ఒత్తిడి నిగుర్ప
కాలడి ఊర్పుకి విషి చేరుతూ... ఇంట మాదేసుకొన్న గడువు...
నాకై నేనే దూకుతున్న రెప్పల...... గుప్పిన కోకిల మధ్యంలో..........
లాడిన ట్రేలని రంగులు ఎగరేస్తూ... చూపు గడిచిపోతుంది
గడియపడ్డ హంతకుడి గుహ పైకి వచ్చి ఆగిన రైలు... అడుగడుగుకీ చ్లూరి
పోయిన గొంతు దివిటీల్ని మళ్ళీ పాటలో ముంచి లేపిన కేకలు
ఆ కుర్చిలో మరో కన్నుని ఉంచి – పోగొట్టుకొన్న వెదురు భూమిలో సర్దుకుపోయిన
శంకాల బొంతిని నడుముకు కట్టుకొని తిరుగుతున్న నడవాలు
విస్తార శూన్యంలో మహా పరుపుచుట్టిన నిద్రదాపుల్లో... శరీర కల్లోల
కాపుగాచిన కేకలపై ఉడికించిన అలకలల సాధన
కల నిభారయత్నంలోని శూన్య స్నానం చేసిన శరీర వాగు...పాటల పుట్ట
పొగగా దిద్దిన నడకలోకి దుప్పటి పరచిన గోడలు
విడిపోయిన విడదీయలేని ఓపికలో... చీకటి సలుస్తున్న గుప్పిడు మట్టి
పీఠాల తెల్లని పోగలో... శత్రువు ముందుగా నీటి సమాజం
పాటని కడుతుంది.. గజ్జలనేస్తుంది.. దీపం తెస్తుంది..పాలగాలి చెమ్మలో
యర్రగా తెమల్చిన పెదాన్ని తాగుతూ.. చీకటి నడుస్తుంది
దేహరవ్వల్ని ముద్ద చేసి పెదాల్లోకి అదిమి పెట్టిన చూపులు కింద బీటలు
లేని పాటని కలిపి చుదుతూ.. చీకటి సిగ లేస్తుంది
ఆగిపోయిన కాళ్ళని సేద తీర్చి.. పాడుబడ్డ గుడిలోపల మొండి విగ్రహం
ముందు.. తలలు వేలాడదీసిన లిపుల వికారంలో ముసుగులు

• • •

విశ్రామ వికారంలో అర్మాణీ కట్టిన నిర్మాశాలల స్వలిపి... ఒప్పుకోమన్న గీతం...!
సావల సావలగా నిర్మించబడ్డ సత్య శోభ గుబులుల దశాహం
యర్రని గదుల లోపల పసుపచ్చని కాళ్ళ కిటికీలను కదిపి.. చిత్రశాల బోర్లించిన
గ్లాసులతో తడిపి.. గొంతు నీలంలో గడువు పోసిన సమాధులు

## 56. రమ్యైక శూన్యం... నిద్ర విడిచిన బ్రెయిలీ బొమ్మలు...కప్పబడిన ఇల్లు

దేహం గడించిన మృత్యు పతనంలో వెల్లకిలైన రమ్యైక శూన్యం కమ్ముతూ....
ఒదిగి చూర్ణమైన నిర్మశాల గడువులో నెలల చదువుని తీర్చే గజ్జెలు
తన కథ... రైలు గొంతులోంచీ లాగిన నల్ల చీకటి లోయలో సముద్రం
ఉక్కిపోయి దీవులపై బెంగపెట్టుకొన్న కెరటాలుగా నులిమిన లేడి-
నిద్రవనంలో అతిథి తవ్విన గోతిలో దీపముంచి... స్నానాల చీరని అడ్డుపెట్టి...
అప్పటికే సన్నని మాటతో నసులుతూ...నిద్ర వడిచిన బ్రెయిలీ బొమ్మలు
డైరీలు ఒడిదుడుకు రహస్యాల ముఖంతో...నీరు తీసిన దగ్గు ముడుకొని...
ఇంకొన్ని నీటి రంపనతో సద్దుకొని నిద్రలోకి ఊరుతూ... అప్పటికీ....
ఇప్పటికీ అంతేగా మిగిల్చిన హంతకుడి ఆయుధానికి పదును పెడుతూ.....
పెదాల పునాదిని శత్రువు చేరుకోకముందే...కుంకుతు కురిసిన మాయలు
సగం చీకటి-సగం పాట...సగంగా తెగిన ఇంటిలో....సగం కొలతనే
మిగుల్చుకున్న శరీరంలో ఆర్మణీ విరిగిపోయిన అద్దాల సమాధి
నిహాల మైనపు గదిని మోగించినపుడు...శ్రద్ధ ధరించిన చీకటి గగ్గోలుల ఒరిపిడి
కథకి పొడిగింపు నిచ్చినపుడు.... విడిది గదిలో శత్రువు ఖాళీబొమ్మలు
నాన్చి-నాన్చి పరిచయం చేసిన వాళ్ళు...రెండో మరుపులోకి విడిపోయి
వాచీల్ని నొక్కొక....సమాధి మూపురాలపై వెలుగుతున్న దీపాలు.

శూన్యంగా కప్పబడిన ఇంటిలో మరింత నీటిపాటని చుట్టిన బొమ్మల కదలిక
పల్చగా రాతిగోడలకి మెత్తిన మాంస శిల్పాలు...కాలి..నిండుగా చనిపోతూ
నాని నీళ్ళలో ప్రవహిస్తూ...పాకి రింగులుగా మారిపోతూ... తూలి..గ్లాసులుగా
పగిలిపోతూ...నవ్వి...రైలు కొండలుగా చుక్ చుక్ మంటూ...ఇంకా
ధరించబడని చీకటిలో...చూపు నివ్వని పాట పారథీ ముడతల్లోకి పోలికల్ని
దాక్కొనపెట్టి....శత్రు సంచారం ఖాళీ చేసిన శూన్యంలో ఇల్లు..
రాని రోజుల్లో ...ధూళిని ఖాళీ జేసిన నిప్పు ఊలల్లో...తిప్పని వాచీల్లో
ముల్లులు తీసేసిన నవ్వులతో... చూపు అంచనాలు దాటించని కిరీటం
దీవి నమూనాలు... నిండా మునిగిన నిర్మశాలలో కప్పెడుతూ...దేహమై ఇంకా
తరించిన నుదుటి తీర్పుల్ని రాసుకొంటూ....రమ్యైక బొమ్మల నిద్ర
రాతి బీజాల్లోంచి విచ్చిత్తిలోంచి....కనివినీ ఎరుగని గోడల్నీ చుట్టి
వాలుతున్న చీకటి రైలుల కూడలిలో గుద్దుకొన్న బ్రెయిలీలు
నిలకడలేని రైలు గంటల్ని లోయలకి నింపారు. ఏం వద్దనుకొన్నా కాల....
పాతిన దీపాల్ని మోస్తూనే...నిర్మశాల పైకి శూన్యంగానే తింటుంది
ద్రవశూన్యంగా రమ్యైక ద్రోహంలోకి కక్ష్యల్ని తడిపి...బోరుతున్న నిర్మశాల
రెప్పల్లోకి రాసిన పాటకొండల లిపిని పీల్చుతూ- నీవు విడిచిన ఇల్లు
విడిచిన బొమ్మలతో కప్పబడిన ఇల్లు.... సోలిక నీటి రొమ్ములోకి జో కొట్టిన...వెనక్కి
తిప్పిన ఆవిరి నితుత్వాల తేనె దీపం ఒంటి ముసుగులో కునికింది
పాడు బడిన దేహ కథని చెబుతూ రాళ్ళకి రాళ్ళలోకి పగబెట్టించిన ఆవిరి పెదాలు...

చెవిరింగుల చప్పుడు నిర్మశాల నుంచి నెమ్మదిగా జారుకొంటుంది.
నీరు పట్టని తన ఎడారిగొంతుని తత్తరపాటుతో ఒడిలో పోసుకొని... నిద్ర గురించి
వేరు పడి పొడికంట్లో ఉంచుకొని.... రాలేని అవస్థల చిత్ర ఫలాన్ని కోస్తుంది.
శరీర పొగపెట్టిన...రక్తనీలం అద్దె చూసిన...మంథన చూపుల్లో నిర్మశాల తాల్చుకొన్న
దేహ పరాయి నిట్టూర్పుల సశైవ భ్రమణగా రాతి మువ్వల సమాధి....
ఎడారి కళ్ళకి నదిలోకి వదిలినపుడు...దీవులు ఉవ్విళ్ళూరకుండానే భయంతో తోడుకు
పోతూ... బీటలు తీసిన పగటి గుమ్మంలో మోడిన శరీరం తేలికైంది.
నిహ్మరిత గంభీరంలో...దేహం అప్పగించిన నిశ్మాగ అధీరంలో... మరిన్ని తడి
ఎముకల వణుకుతో రోజూ రెప్పల మధ్య కాల్చేసిన చావుతో నిర్మశాలల ధూళి
నీటి తవ్వకాల బొమ్మర్లింతని కళ్ళల్లో చుదుతూ... పెదవి కదపని చీకటి చాటులో
చేదు గింజలు ఉడకబెట్టిన ఇంటి పొగల పొయ్యిలో.... మరో మృత్యుముఖం ఉడికింది
విరోధి చిత్రాన్ని బలంగా లాగి...మరోలా అక్కడ్నే కోల్పోయిన చీకటి రాశుల ఎత్తుని
పోగొట్టుకొని...వర్ణ చిత్రఖండంలో అరుపులు తోడుకొని వేరయ్యాం....

• • •

మీటిన ఇంటి రంగులతో రెప్పల గడువుని తీర్చి మరింత పగటి దోషంలోకి
ఒత్తిడి తీసేసిన గదుల పొడుగుని కొలుస్తూ....చెలరేగిపోయాం..
నిశ్చల జాగారంలో వాఛీ చూడని కన్నుతో....గతాలు మునిగిన నిద్రని తీరుస్తూ..
కల దేహంలోనే ఉంది.. నీరు నిర్మశాల పొడి బార్చింది...
నీటి గణింతాల చెట్టు మొదళ్ళని సానబెట్టి.... పొర్దు రేపిన పగటి తలుపులో
నూనె మగ్గిన లాంతరు గుబుళ్ళని తీర్చి....సొలసిపోయాం–
పెదవి తీర్చిన రాత్రిని పొద్దులోకి చుట్టి....బొట్టు లాల్చిన చీకట్లో తడుముకొన్న
ఒత్తిడి పూనకాల వగరుని పీలుస్తూ.... చెరిసగమయ్యాం
నిండి కురిసిన కుంకు మాలనుతో సగం నిర్మశాల నిండి....విరుద్ధ భయాన్ని జోడిస్తూ
అనుకోని  రంగుల కవాటంలో దిగారిల్లిన ఆవిరి  గురుతుల్ని దింపుకొన్న రాత గదులు
విడి మొండాల్ని తలకి జోడించలేని వాక్యంగా... తనో తీవ్ర గళం మైనాల ఒడ్డులో
కెరటాల్ని మూట గడుతూ...బ్రెయిలీ మృత్యుతాల మెరుపుతో వెళ్ళింది
నీరు పొర్లించిన నది పక్క ఇంటిలో... పాత సామాన్ల మిద్దెపై నిర్మశాల
ఆనవాళ్ళు దొరికినప్పటి చావుగుర్తుల్ని పిండుతూ... పేజీలు తిప్పాం
నిర్మశాల తీరిక తలుపుల మధ్య బెంగ చుట్టినన నీటి మొక్కలపై నేసిన
లిపిగా... మృత్యు స్థిరాన్ని అంతే దూరం జరుపుకొని స్పష్టం చేస్తుంది
దుఃఖమనే మరో సంబంధం లేని చీలికదారాల స్పర్శని నివ్వెళ్ళగొడుతూ.. చేతి
గుణాల నిట్టూర్పుని మరింత దూరం చేసుకొన్న మృత్యువుగా సర్దాం...
నిద్ర కదల్చలేని  భయం ఊరేగుతూ.. నిరూణంగా కిందికి దించిన అస్పష్ట ముఖాల్ని
చేతికి చుట్టుకొని... తెలిసినట్లుగానే గుమ్మాల్ని దొర్లించాం
నిందల సేకరణ... ఇంటి శూన్యంలో బ్రెయిలీ లిపుల్ని విఫలత చుట్టిన పాటతో
కలిపి చెల్లించబడిన దేహ నివృతంలో కుంకుమ మాయంగా కురుస్తొంది
తరలింపుల తరళ మాతృహత కందిపోయిన దూరం...దగ్గర సణురువ లోని
సర్దుకోని శబ్ద క్రమాల రణహితువుకి గండికొడుతూ...మొదలుపెట్టాం..

ఇదంతా సరిగానే ఉందని రమైక శూన్యం చుట్టి ... తవ్వి బయటకుతీసిన
నిర్మశాల పాడుతున్నప్పుడు దీపం తెప్పరిల్లిన దీవిని చూస్తుంటాను
నింపాదిగా బోర్లించిన దేహగండం... పారబోసిన చీకటి అలనతలో మరింతగా.
సాగిల్లిన నెలలు.. నీళ్ళు ధరించిన కర్పూర అడుగులపై మృత్యుగండాల సగం
దేహమంటపంలో ....శరీర విలీన రమైకాలపై.... శరీర లిపిని...రాళ్ళ
నిడువులో చెక్కిన దీని గతాల మొండాల్ని సర్ధుకొని... కాల్చిన మచ్చలు.
పోతపోసిన దేహరంగుల నిడివికి సాగదీస్తూ.....గడించి పోసుకొన్న భయరాత్రులు.
తదేక మాత్రంలో నెలలు తెగ్గొట్టిన దేహ ఆంధనలో కనబడని పరిథులు..
నవ్వి చప్పరించబడ్డ రంగుల భూలుతో నా అను నాటుమూర్తుల చిత్ర
స్వేధాన్ని కలగలిపి... అంతే గట్టిగా శిక్షిత శిల్పాల్ని రాసుకొంటారు
కొండల చివర నిలబడ్డ చుక్కాకీ గంటల్ని తేల్చిపోతూ...మరిన్ని అడుగుల
అనుపాత సంధిని బ్రెయిలీ మృత్యుతాలు గతిలోకి కొత్తగా దాచిపెట్టాం

• • •

ఇంటినిండుగా రెప్పల్ని గుట్టగా పోసి పెట్టిన మంట–కాసేపు కలియ తిరిగిన
కాఫలాలతో ఉరిమిన చంద్రుడి నిధుల్ని తవ్వి...కలుసుకుపోయింది...
భంగపడిన దేహవైభవం వాలిపోతూ...సోలిన ఝాములపై నిద్ర గడించిన
మాంసదోషాల పూనకపు బ్రెయిలీల మృత్యువుని సర్ధుకొన్న ముద్రలు
లిపి తరంపరలో..దేహ సాంగణ్య అవస్థల గతి రోలారంలో....వశోధిని
నిద్ర కలసి చూస్తూ...గోడల నిండుగా పాదముద్రల్ని ఉంచిన రెక్కలు
నీలం కొండల్లో పూ్యపాలు కప్పిన నది.... లాంతరు మగ్గంలో నిలువు పాటి వస్త్రాన్ని
పల్చగా తాగుతూ...పెదాలు నేసిన చప్పుడులో.... దాచుకొన్న నీటి మడతలు
లొంగిపోలేని దేహఅవస్థలో..... రమైక రంగుల కలకలో కప్పబడిన ఇల్లు
పొంగుతున్న పెదాల చదువు....దేహమంతా వాలుతూ.... మృత్యువు...
సమయం చొరబడని భద్ర చిందుల్లో పొడి ఇసుక బ్రెయిలీ బొమ్మల్ని
కూల్చుతూ.....అదలిపోతూ...మరింత ఖాళీ గదుల్లో ఎండ
కేకలు కూరబోసిన గాజుజాడీలో వరదగా దండెత్తి పోసిన అసహన ముఖాల్ని
దాల్చిపోయిన బ్రెయిలీ ఇళ్ళని పోగొట్టి ....కార్చుతూ మెట్లనిండా జల్లు
ఘర్షణ వడపోసిన నిహ్మంథ విళయం...మరో పరాయి చుక్కానితో తోడిన
పడవ గూళ్ళలో జడిపోసిన కెరటాల బిగువుని కట్టుకొన్నాం
తాళ్ళు కంట్లో నిండి...దేహం సగమై శూన్య వర్షిణిగా పిండి... ఉపిరాడని మాటలతో
చిత్రం దాచేసిన భయాన్ని పొదుపు చేసుకొన్న మైల దీపపు సెగతో
లోయల గొలుసుని శత్రువు తెంపుకొంటూ పోయాక...మార్చేసిన నత్వాని దీపం
తుడుచుకొంటూ రాలాక...మాసిన చూపులో కుట్టిన పాతగుండీలు
మరింత దగ్గరయ్యే బ్రెయిలీ సాధకాల రైణింపు చదువులో....తేలాక ముడుపుల చితి
వెలిగిస్తూ మరింత పైకి జరిగిన అవశేష గంభీరంలో వెల్తురు
అలికిడి తెల్సిన కలకి చిత్రాన్ని పోస్తూ....తూలనాడిన గ్లాసులో బోర్లించిన
కాళ్ళని తడుముకొంటూ...జోరుపెట్టిన నుదర్లలో నిద్ర తొల్చిన దీపం
పాపాల నిగడుని ఈదిన కుంపటి మొత్తం ఛాతీల్లో....ఈదుకొంటూన్న
సర్భాగ్య నెలంపుని రాజుకొని...గది నిర్యాంతన పగటి నిరాశలు

అతడు శత్రువు కాదు....దూరంగానే మిగిలాడు - అతను పాడగానూ లేదు

దగ్గరగానే గుర్తుపట్టలేదు...ముసుగుల మృత్యువులో కట్టినదీపం

సగం కురిసిన మృత్యుగయలో కుంకుమల వానని సర్దుకొంటూ.... గాజు జాడీల్ని !

భద్రపర్చిన నిర్మశాల మట్టి తరువు కింద....గుప్పుమన్న మంటలు..

నిహరిత ముసుగులకి ....చేతిని బిగువుల లాలస రవ్వలీకి.....మోసపోయిన

తలుపుల్ని తడుతూ...మరిన్ని నిచ్చెనల్ని కూల్చిన పగటి రంథిలో నివాళి

• • •

నిద్ర విడిచిన రమైక శూన్యంలో గడించిన విసుగు....రూపు కాల్చిన ఇంటిలో

శత్రువు అప్పగించిన నీటితూముల పోలికల్ని పోస్తూ...అంథవర్ణాలు

చీకట్ని చీకటిగా పోసుకొన్న ముసుగుల చిత్రంలో...కథన పఠింపుల్లో..

మరిన్ని పల్చని బట్టల లొసుగుల్ని ఊడుస్తూ...కాళ్ళు పట్టి చూశారు

వీరు పట్టని దుమ్ము గొంతుల్లో....నుదుటి పొంగుల్లో....మూసుకుపోయిన

నిరంపర్థ హెచ్చుతగ్గులు కొట్టుకుపోతూ.... తీర్చేసిన మెలికలు...

దేహం నిండా శిక్షని నింపిన ఖాళీల వెంట చెలరేగుతూ... జుత్తు మొయిళ్ళలో

కలబారుతూ....చీకట్ని పట్టుకొన్న అసహంతిలో మోగే గోడలు-

నిర్వాణ శిలాపాలు....శూన్య కప్పరింతల్లో దీపాన్ని కని చనిపోయిన ఇల్లు

బ్రెయిలీ గొంతుల్లోకి రసాయన స్థలాన్ని చొప్పించిన అరుగులు....

అతిథి అలానే మనకంటూ దగ్గర చేసిన దీవుల్లో....పాడుబడ్డ గండాలు

మరిన్ని కెరటాల్ని తోడుకొని ఓడిపోతూ....కప్పడిపోతాయి.

తీరు ఊలిపించుకొన్న చీకటి శూన్యం.....బ్రెయిలీ గడువులో కుంకుమ

మృత్యుతాల వానని చేరదీస్తూ... మరింత తవ్వకాల నిండు పడవ

మునగక ముందే ఈదుకొంటూ పోయిన పాటల నీటి చప్పుడులో.... చూపుగా

నిండని వీధుల రాలింపు వెనక గతాల్ని అప్పగించిన ముఖాలు

రెప్పలు కూలిపోతున్నప్పుడే.... మృత్యువు కూలిన చప్పుడులో...ముసుగు తీసి

నడిచిపోతూన్న సమాధిలో దీపం -- పైన కురిసే కుంకుమ వాన

విస్మరించడం దాని మంత్ర పొడి జల్లినన ఎడారిలో.... చెట్ల నుంచి వేరు పద్ద గుడిని

నీటి దీవులు రాళ్ళగా మారే ముహూర్తాన్నీ...చేరవేస్తూన్న మృత్యు భారమిత

మృత్యు విందుల...దేహ మిగుర్పు రాశుల ముసుగులో విసుక్కొంటూ....తెగీతెగని

కెరటాల చూపుని ఆ దీపాలతో కదిల్చినపుడు..... ముసిరిన చూపులు...

నిషి తుడిచిన గత యుద్ధం... పాడుబడిన నిద్ర చిందుల్లో కంట్లో గాటు పెట్టిన

ఎడారి మంట పెద్దది చేసి.... గోడలకి బిగించి తురుముతున్న అల్లాటల వేడిమృత్యు రమైకంలో ఘర్షణ తడుపుకొన్న

మృత్యురమైకంలో ఘర్షణ తడుపుకొన్న శూన్యం... నీటి చెలరింపుల్లో కొంచెం

సర్ది తీసి దేహ చిత్రాన్ని పొడిగిస్తూ.....మృత్యు నిశాని మరకల లిపి

మట్టలాంతర్ల గది విడిచిన నిద్ర విందులోకి... ఊరిన పెద్ద ఇంటి మధ్యలో...

గుమ్మానికి పట్టిన బూజుని నాకుతూ...మృత్యు సానులయతో సర్ధుతారు

విపరీతపు కంటి పొంగులు....ఊహ్వా చలనాన్ని కప్పి పట్టిన ఇంటిలో...రోహ

గంధక అయస్కాంత నిర్ధేమ్యం... మరింత దగ్గరగా లేచిపోయిన మెడలు

• • •

నీవు విడిచిన పాత ఇల్లు... గుడిపై కప్పులో కుంకుమ కురిసిన వాన.... పడవలు

చేరుకోని దీవిలో ఎవరికోసమూ ఆగక కప్పబడిపోయిన తత్సవం
దీపాయగతం లేని స్ఫురణ మునకలు.... చూపుని సగం తాగి... ఎర్రగా లేచిన
నెరుసుల కుట్రని కాదనలేని అరుపుల గుట్టల్ని కదిల్చి వదులుకొన్నాం...
విశ్వంనిండా పలవరించి ఆయుస్సు నిందలు....రంగు చేదుల నింద తన
దగ్గరిగా వెదికిన హత్యతో తనే తననే గాలి సదనాల రిక్కింపు
తను...తన శరీరమిచ్చిన ఒరిపిడి గాజులతో...మరో చీర ఖాళీ చేసేసిన
గదిగా...అప్పటికీ మాటని తీసుకొని ....ఖాళీ ఉరిగాలింపుల మెడలు
నిర్మల గండం - దేహ సొబగుని అద్దుకొన్న పెదాల గొడవలో రాతి ఖజానాలు
చీకటికి అంతేలా సరిపోయిన శరీర సాహంలో....బ్రెయిలీ నిత్యతాలు
నీటి గొడుగులో రాతి చినుకుల గది....శత్రు నిందల పాతశాపాల గుడి..
అంతకంతకూ నిశార్థ నిద్రని భద్రం చేసిన దీపాల కొండపై వాన-
అద్దాల భావిలో నిరుద్ధ ముఖ వికలాల్ని కల గుర్తుపట్టలేనప్పుడు- నిద్రగా
గడ్డకట్టిన ఊపిరి లోపలి మృత్యువు చెదిరిపోయిన సమాధిగాలులు
నిందలకి దుమికిన శరీరాల పెట్టెలో ఇంత మట్టీ....మరింత పరిమళ
ముఖాన్ని బలంగా దాచి ఉంచిన పగటి చీర ఎగరేస్తూంది-
అన్వేషించుకొన్న....శరీర ఒరిపిడిలోని రంగులు గుచ్చిన వర్ణ తనాన్ని
పాడలేక పాడుతూ...రెప్పల మూడీతనాన్ని శూన్యం చెప్పుకొంటూనే ఉంది.

...........................✕..................................

# 6. అద్దం పట్టిన మృత్యువు....మాట లేని ఆస్పత్రి....నిర్లక్ష్య ....ఆరణ...

కంట్లో చెమర్చిన నల్లని ఇంటిలో... అతిథి ఊపిర్ని కప్పినపుడు... దీపంలో ఆమె
చీరని దులిపి ఆరవేసిన చప్పుడు... ఒత్తిడినీ... ఒరిపిడినీ సానబడుతూ...
మరింత చోటులేని ఉప్పెనలో... శత్రువు మిగిలి... దేహం ఊరేగి... చూపు కొసలకి
దీవులు చుట్టుకొన్న బరువులతో...... రాతి కెరటాల్లో అద్దం పట్టిన మృత్యువు
రక్త శంఖాల గంటల రేవు గుడిని మింగినపుడు... తన దేహంలో మిగిలిన రక్తశిలని
కోసి చూస్తూ.... ఇంకా ఖాళీ ఐన దూర శిలాఫ్రాల్ని కప్పి... మాట లేని ఆస్పత్రి
మృత్యక్షి మృత్యు వచన ఏకమై.... ఇంటి గోడల్ని కలిపేసిన బూజు మట్టినీ...
నీటినీ పిసికి... మెట్ల నిండగా కల దాటేసిన గడువుకి ... నిర్లక్ష్య ఆరణ
శత్రువుల మృత్యువు ఆవహించిన గొలుసుల్ని చెక్కపెట్టె లోంచి తీసి... పచ్చని
చెట్టుకి కట్టగానే... పాటని విందామని ఆపిన ఊపిర్నే ఇచ్చేస్తూంది
కంట్లో నీటి కాగడాన్ని సర్థాక..... ఇల్లు పరాకుగా ఉండి.... లేని గుబులుని సర్ధి
పగిలిన గోడల్ని అద్దాలకి అతికి... చీకట్ని తిట్టుకొని ఏడుస్తూంది.
అతనికి అంటని మాయ... ఊయలలో ఊగే పెదవుల ద్రోణిని మృత్యువు
సన్నసన్నగా తురిమి కాన్వాష్‌లో ఆరబెడుతూ... నీటి ముట్టుని చెబుతుంది

• • •

పెద్దదైన ఇంటిదీపానికి గొళ్ళెం వేళ్ళాడుతూ... శత్రువు వచ్చిపోయిన నిశాని
గుర్తుని లాగదీసిన మృత్యువుకి ఇస్తూ..... సమాధి నిండా పరిమళం..
పాట గడించిన నిద్రలతో నిర్లక్ష్య ఆరణ కోలుకుంటూ... బ్రెయిలీ సత్యతాలు..
భయం ఆవహించిన నిండలకుండలో మృత్యువు పోసుకొన్న నిద్రలు..
పులుపెక్కిన ఎడారిగోడలపై నెలలు తీర్చబడ్డ మృత్యు చలి బాటలు – నిద్ర
బావురింతలకి బోర్లా పడిన కిటికీలు.... మాటలేని ఆస్పత్రి కంట్లో చనిపోతాయి
మృత్యువుకన్నా పాతదిగా మిగిలిన ఇల్లు...... గోడలకన్నా ముందుగా నటించిన
మాటలు... తన దేహంలో దేహం కాని అద్దాల మృత్యువుని తీస్తూంది.
దీవులు పొర్లించిన సీసాలో తిప్పుకొన్న సముద్రం... మృత్యువుగా తన
దీపాల చీరని కప్పుకొని... అంతే నిశ్చలసిగ్గుగా... సమాధాన పడింది
చేదుబొమ్మల్ని కళ్ళవరకు కప్పెట్టిన నడొడ్డు దగ్గర..... లాంతరు బయళ్ళ
దిగులు మోతలో... అంతే కకావికలమయ్యే మృత్యుగంటని అడిగింది
ఉలిపిరి స్వచ్ఛ దీప నిండల మడుగులో దుమికే అద్దాల ఝూము... కన్నుగా
విడిపోయిన దేహపు మూలల్లో గోడల్ని కాదని సంకెళ్ళు ఊడతాయి
విసుగు గొంతులో బొట్టు రాలిన చీకట్ని తుడిచి... అతనికిచ్చిన మాటని
లాక్కొని... మృత్యువులోకి నిర్లక్ష్య ఆరని తడిపెస్తూ ..... సాగదీస్తారు
కోపగించని గుణం దయ చంద్రుడు చల్లారే ఊపిరి తిత్తుల దీవి... మరింత
కత్తులు లేని దగస్తంభాల ఆవిరి ఆరి బిగుసుకొన్న ముఖాలు..
మాటలేని నిర్లక్ష్య ఆరణ.... కవ్వళింపుల సాధారణ నెలలు మృత్యువుకి తీపిని
పంచుతూ... ఇంటి సోదారత్వంతో దోసిలి మోసుకొన్న గతి చప్పుడు...
కంటి నిండా మృత్యుగాలుల చిత్ర పరంపర ఏకం చేసిన అపార్థ గండలో కెరటాన్ని
సర్దుకొన్న .... నిర్మశాల ముగ్ధడోలలు శరీరగతం నీలానే పూడుకుపోయింది.

అతను శత్రువూ కాదు..... విందులో ఆఖరిగా నిలబడి చూస్తూ...నూనె
దీపాన్ని తాగి.....నీటి రొమ్ముల కింద తడిచి....చీకటి విడిచి పెడతాడు
చీకటి తనలో కలిసిందని రైలు పట్టీల ఉంచిన తలలోకి సభ్య ఎక్కించని...
ఏడస్తూ తవ్వగానే రైలు బోగీలోంచి చెట్లు మొలిచి భూలని బిగిస్తాయి
నిగురార అసంచితాన్ని తీర్చుకొంటూ....దేహం గడించిన మృత్యు చింతనలో
ఊరేగుతూ....గోడల్లోకి తాల్చిన సరాసరి అనుమానాన్ని రాల్చిపోసుకొన్నాం
చూపు స్వేథం....దేహ పురాతన వంతెన మడతలు...బొంగురురపోయిన లోతుల్లో
మరింత నీరు చుట్టిన నడకల్ని కత్తిరిస్తూ....నది ఒకేలా చూస్తూనే ఉంది
కెరటాలు చిల్లుపడి....నది లాంతరులో వంతెన బోర్లించాక కల విడిపోతూ..
తాళ్ళని కౌగలించుకొని ....రంగు స్నానంలో దేహం మిగలక...వేళ్ళాడతాయి..
నేను నేనుని నేనుగా.... నీలోని తనని తననుంచి లేదని...తన నేనుని దీసిన
నేను ఉండీ లేకుండా ఉన్న తనలో... నేను నేనుగా ఉండే ఉంటాను

• • •

అద్దం పట్టిన మృత్యువుతో మాటలేని ఆస్పత్రి నిర్లక్ష్యంగా తిరుగుతూ...సడన్‌గా
సగం కురిసిన కుంకుమ వానలో తడిసి...దేహాన్ని పొందకముందే మృత్యుదర్శని
లాలించి....దీవించి...శపించి...కోపగించి...అప్పగించి...మోసగించి...తిప్పించి
కత్తిరించి.... హెచ్చరించి....గడించి....కలతరించి...మాటలేనిదైంది.
కల వదులు కానప్పుడు.. నీరైన ఖండంలో రొప్పుతున్న సానవేళ్ళకి పురిపెట్టి..
వోటి రవ్వంతల్ని....శూన్య దిగాటాల పోలింతల్ని ....తోడి...తోడి...పోసాం
సాగుడు బొమ్మల నవ్వులో కంటికి మృత్యువు సాధారణ దీపంగా అంటించిన మృత్యువు
జిగురు ముక్కలయ్యే నిద్ర ఊగుడు చీకటితో అతనికి దొరికిన పాటగా...
వెలుగు గతం...సకళాయ నిస్పతకి దగ్గరగా పోతపోసిన మాటలతో ఆరణ
దొరికిన నిర్లక్ష్యంలో అరార్థ సంకెలకి చిత్రం మారిపోతుంది
శరీర నిరూపణలో.... నిర్లక్ష్య మాటల్ని చుట్టి...పాత రీతుల్ని సర్దుకొన్న...
సాయుధ అవస్థలు కొత్తగా దిగులు కొండని తవ్వి.... పాతిన సమయాల అగడ్త
సిద్ధమయ్యే మెట్ల నిండుగా బొట్టు కాల్చిన గుడి తవ్వకాలు...నిడివి లేని
తలుపుని పాతుకొంటూ...నిస్త్రాయ తీర్థంలో రథాలు లాగే రాశులు
సమయంలో కలశ మూర్తిని నానబెట్టిన రెప్పల నిడివిలో పోగొట్టుకొన్న పెదాల్ని
దుఃఖమనే పల్చని అనుమానంలో వేసి...దీపం కనిపెట్టిన మృత్యులిపులు
చదివేయబడ్డ నిఘర్షణగా వెలిసిపోయిన నిద్ర గొంతులో...మత్తు కొండని
కాల్చిన కాళ్ళ అమరికలో ఇంకొంత వేరయిన నిర్మశాల గుట్టు
అద్దాల ఆస్పత్రిలో....సవిష్కాల ఎద్దడిలో మునిగి మృత్యువు గొల్లు మన్న ఆపత్కర
ప్రేలాపన....నిద్దిడి సావిలోలంగా...అంతా ఉండే సర్దుకుపోయింది
సమయనువ్వుల...నిహ్మళన రేవింపు ఏడుపుల అంచుల్లో...దించుకొన్న ముఖాలు
తడిచి...నిర్మశాల చాటున దీపం కనికట్టుని ఊదే నల్లని ఊటలు...
నుదుట్లో ముడుచుకొన్న నీటిపొదల కాటుక మోసిన చీరలో చీకటివాసన..
అకస్మాత్తుగా ఒకదీవి తన శాపాన్ని చుట్టి...నిర్లక్ష్య ఆదరణగా మిగిలింది.
లాతిగొత్రు...భయాన్ని వడపోసి మరో చూపురాని కథని వెనక్కి వింటూ..
ఇప్పటికిది రెండో వాక్యంలోకి చేరనిగడిగా రండి...మూసిన పొగల విందు.

నీరుని ఆరబెట్టే బెంగలు...రెప్పల చుట్టూ దేహం నిండిపోయిన పాడి ఘర్షణంతో
నది చెలరేగుతూ... ముడిపడ్డ గొంతునిండా చీకటి నములుతున్నాం
చీకటి పోవడానికి వీలులేని నిర్మశాల గది గదిలో...దేహం ఒత్తుకున్న దీపాల
పొరడిలో.... కిటికీల్ని వద్దనుకొని అతను ఛాతీ పోలికల్లో మునుగుతాడు–
పిడుగుమాయలో దేహం గడించిన వర్ణాల కుండని లాక్కొని మరో చిత్ర
తత్సల్యాన్ని కప్పుకొని – అంతే సిగ్గరి కొండలపై కాళ్ళని ఊడ్చేస్తూ..ఆగిపోయాం

గుబులు మూటలు మోసే నిర్లక్ష్య ఆరణ విచ్చలించిన దేహగంధంలో పెద్దదైన
మంటని మింగుతూ నది కాళ్ళలో ఇరుకొన్న నీటి కీడులో గజ్జెలు...
కప్పుకోక ముందే నిద్ర శకం చనిపోయిన ఒత్తిడి బరువుల కొం దేహాన్ని
వెలిగించిన కాగడాలతో చూపులకి చూపుల్ని అంటించి చూసాం...
రొప్పుతున్న గడువులో...నిహ్మ ఘర్షిత అవవాహనలో...ఝరి నీళ్ళ సాపశ్చయ
ఒత్తిడి మూలాల్లో....లోపరించిన పరశృతుల ఓపిక మునిగింది
కత్తుల ఆరణ....చీకట్ని అవతలకి పారబోసిన ఆస్పత్రిలో ఒంటరి శరీరం
కుంకుమలు ముంచి తీసిన మాయ నిండుగా సర్ధుకొని...దేహమై నిల్చింది
కాళ్ళని మింగేసిన నీటిఖండంలో విరిగిపడిన రెప్పల చప్పుడ్ని...దీవుల లాగరింతని
వడపోస్తూ.....బెంగ చీల్చి..మరింత వీలుకాని దూరంలో రెల్లు పాతకాలు
రెప్పలు నీరిల్లినపుడు...గతం కాల్చిపోసినపుడు...చీరలకుండ తొణికిస లాడుతూ
నిప్పు పిండాలు కుదుర్చుకొన్న నదినిండా కాగడాల్ని గుచ్చిన నడక...
వెలిగించిన స్థితి రాళ్ళని...శత్రు గుహలో బిగించిన అద్దాల ముడిని...
వెల్తురు కాల్చిన బూడిద మంటల్లో నోరు లేని పెదాలతో..మృత్యు
పేటికని అలంకరిస్తూ..నవ్వు కొసల్ని సాగదీసి...చీకట్ని ఓడించిన శరీరం..
పెద్దగా నిద్రని లేపినపుడు...గుమ్మం నిండుగా వదిలేసిన రొప్పుతో
వెదురు పొగల్ని...నిర్మశాల గొంతుల్నీ తనదిగా చేసుకొన్న రైలు కలతల్లో
నది తరంతాల్ని బోగీలు లాక్కుపోతూ...చిత్ర దోసిలిలో తూలిపడ్డాం..
తాను నిచ్చెన మీదే పరాయిగా చూస్తుంది..సరిపడని మృత్యువులోకి కాళ్ళని
తొందరపెడుచూ...చిత్రించడానికి.. ముఖం లేదని...చీకటికి చెబుతుంది.
నిద్రిన పగలగొట్టిన అద్దాల మృత్యువు కేకలు విప్పుకోలులో మరిన్ని గడించిన
చీకటి సయ్యారింపుల్ని పోల్చుకుంటూ.. విగ్రత విప్పుల శరీరం..
కంపించిన మాయా విఫన్నతలో...తత్తరగొట్టులో....పోగొట్టుకొన్న తలుపులవిడి
అగర్పు దగ్గర తన శరీరం ఉడకబెట్టి దాచిన గాటు మాడలు...
నిద్ర ధరించిన మృత్యువు మోయతలో గడువుని చేరుతూ...కాలిపోయిన గుర్తులని
లాక్కొంటూ...పెదాల గమన చీకటిని రక్షించుకొని...మిగిలిపోతుంది.
ఎప్పటికీ ఉండాల్సిందీ...ఉంచుకోవాల్సిందీ మిగులుతూ నీటి రక్షలోని శిక్షిత
సరంగు చుట్టేసిన పడవల ఒంపులో...వంతెనలు కారిపోతాయి–
అవగత స్వర మాయల్లో కురుకుతు చెఋవుని...కాటుకపోటుని సగం తవ్విన నీటి
కేకలు రోష్ణ హద్దుని మీదకి చేర్చుకొన్న నిమీర్లిత మొదలైంది.

•    •    •

నటనకి మరోగదిని ఒంటరి చేసిన నడకలో....కొన్ని తాళం చేతుల బండిని
దాచిపెడ్తూ...అనునయ దీప మెరకల్లో మాత్రలుగా తిరిగింది
అయస్కాంత భస్మంలో...సమగరిమ ఉష్ణంలో..మరిన్ని దేహాల సలల మోపు దీపాన్ని
చేజారుస్తూ...తనున్న నిద్ర మొండాన్ని గతుల్లోంచి మోసాల ఒంటె
ఎవరు ఎవరికో లేరు – చాటుగా ముంచేసిన కొన్ని తరుముడు మోసాల ఒంటె
పేట నవ్వుల్లో మరింత ముఖాన్ని అప్పగించుకొన్న ..రోత ఓడలు..
చర్యల మధ్య...ప్రతి చర్య శూన్యాల చివర... విపరీతాల్ని అచ్చుపోసిన దగ్గరలో
వాచీల సీసా....వర్షం దూరం పెట్టిన గుమ్మల్లో ..మాయా తవ్వకాలు
నిహ్మంధ ఆశీస్సుకి...భయాల నిర్లక్ష్య ఆరణని ఎత్తిపెట్టిన ఖాళీ కణాలు
చీకటి విచ్చిత్తిలో పాట తల్లింపుల్ని గడువు లోఇ ఒంపి చూసారు
చీకటి నిద్ర కంకణాన్ని ధరించిన కలతో నదిని దుప్పట్ల మీదుగా దాటుతూ
శరీరం గావించిన గాలిని తాగుతూ... మృత్యువుని వదిలిపెడుతుంది

• • •

ఇంటికి ఆచూకీ నివ్వని అద్దాలు పగిలిన ఊపులో...మట్టి పూనకాల ఊగు
నెలల్ని సారించి...రోవిరింతాల పుప్పొడిని కళ్ళల్లో దాల్చారు
చీకటి వేళ్ళ కనుపులపై ముట్టించిన స్పర్శల లిపికి దగ్గరౌతూ...మరిన్ని పేజీల
అధ్యాయాల్ని జరిపి సర్దినపుడు..మాటలేని ఆస్పత్రిలో మంచాలు–
నిశాంతర కక్ష్యల్లో నాభి చుట్టూ మృత్యు పురాతనంగా...దేహంకై చెలరేగిన
మంటలో పునాదులు ఎగురుతూ...కొంత చర్య మిగిలిపోయింది–
లోచడి కాపాడుకున్న నిద్ర చెలమల్లో ...కల తేడాగా ఉంచిన భయ నిడివిలో..
ఆశనీ అద్దాల మృత్యు ముద్రల్లో...పాడుతున్న దీవుల కుట్ర
వక్క దేహాలు గొంతులకి వేళ్ళాడుతున్న పాడుబడ్డ గుడిలో...తల దొరకని
మూల విరాట్టుని కప్పెడుతూ...చీకటి అతనిలో చప్పుడుగా ఉంది...
ఇంకా ఉంటుందని నచ్చజెప్పుతూ మృత్యువు అతనిని కాదని తిరిగివెళ్ళింది.

----------x--------------

# 7.నిరతి వైశాల్య.....నొప్పికి తొడిగిన పాట వెదురు కుంకుమ ముక్కలు

వెదురు కణుపులు మీటే రసాయన వీణలోంచి.... నిశ్రాయ గాల్పులోంచి పొంగుకొచ్చిన
శరీరంతో....నిరతి వైశాల్య సంచారంలో లిపి...వశోధిని
స్వయంగా నులుముకొని సృష్టి నిరూపణంలో పుతిచర్యరాశుల ముట్టడి చేసుకొని...
చీకటిలో మరింత దేహ చెమ్మరింతని కప్పుకొన్న ఒడంబడిక..
మృత్యుపూసల్ని తొమ్మిదినెలల గడువులో గుప్పి....రంగుల నషాకి కప్పి తన నుంచిన
నిర్మశాల నిద్రలో శరీర మొయిళింపుల నొప్పికి తొడిగిన పాట.
పాటచుట్టూ దీపంలా తిరుగుతూ.,,.దుఃఖంలా ఎగురుతూ...కథలా గజ్జెలు
కట్టుకొని భయం లా నల్లచీర చుట్టుకొని...కలల నీరులో వశోధిని
దేహ పరీక్షణ.... శరీరాల ఉత్తుత్తి ఝాములో కంటికి దొరకని దీపం...పాట
పోసిన నిడివి నడకల్లో మరింత కాయిలా పడ్డ మాటల రింగులు...
రాలే వెదురు కుంకుమ ముక్కల్ని సర్ది....నీటి గొడవల్ని తీర్చి...హంతకుడి
కత్తికి పదును పెట్టి తన చూపులో గుచ్చుకొని మట్టిలోకి వెళ్ళింది.
నిద్ధామ గుడి కట్టిన రెక్కలలో స్నానం చేస్తూ...వాన కల మళ్ళీళ్ళీ..
మిగుల్చుకొన్న చీరతో తరలిల్లిన అదుపుతో సమాధి మోగింది

• • •

విశ్వపుంతల పాతర్లు తవ్వుకొంటూ పోయే ....పగటీ – రాత్రుల ఏక నడకలో
అతకని కథల బొట్టు తీసి...మృత్యువు చిదుముకొని...నిరతి వైశాల్య
రంగుల రాల్చిన చెట్టు....సమాధి కాగడాల్ని ఊరబోసి...సముద్రంలో
తొడిగిన పాటని పర్చుకొని...రెప్పల గడువుని సాగదీసి...ఆరిపోయాం
గుడికి పెట్టుకొన్న తలుపుల మధ్య....లాలపాతర్ల ఇంటి సోదాల్ని మర్చిపోతూ...
కొంత శరీర ప్రతుల లిపిని మళ్ళీ దిద్దుకొని....పాటని తీసుకొన్నాం
పాడుబడిన ఎడారి గుమ్మాల్లో శరీరాన్ని నేస్తున్న చూపు...లాంతరులోకి మళ్ళీ
వణికి ఉట్టి ముంతల్లో తీర్చిన నొప్పికి...తలలుగా కారిపోతుంది
సగం చీకటి దాచుకొన్న పాడుబడ్డ సీసాల్లో....నిర్మశాల మృత్యువు తోడిన
శతృవు...అపురూప ముఖాల పోలికల్ని తురిమి....వేళ్ళాడుతుంటాయి.
మూసుకోని అనుమాన సమాధి దీపంలోకి నడిచిన మెట్ల ధూళి చిదిమి
శరీరం చేస్తూ వశోధిని శూన్యంలో....గజ్జెలు తీసి గాలిస్తారు–
దూరపు గతంలోకి నిప్పుల లాలింపుని జోకొట్టిన ‘నిరతి’ శరీర వేగంలో
ఇంకొన్ని వెదురు కుంకుమ ముక్కల్ని ఎలానూ జయచెయ్యలేం
పెదాల మరకల్ని దాచుకొన్న కాటుక పేటికల్లో...కుంకుమ బొత్తాముల్ని ఊడదీసి
సమాధి తలుపుల్ని తెరుస్తూ, భయం తీరిగ్గా చూపై చనిపోతుంది.
నిద్ర చీలికలో...పాడుబడిన శరీర లిపుల్లో...రాహస్తత ముద్దులు పిండిన
మృత్యువు చప్పబడుతూ...ఇంకొద్దని వెళ్ళిన ...వశోధిని....
నిరతికి తొడిగిన పాట...సమాధి ఓం లింపుం నిద్ర చేర్చుకొన్న బరువులో... భూమి
అడుగున పుట్టిన చీకటిలోకి...విశ్వ హంతులీన మాయకతగా చేరుస్తారు.
దేహ నిర్ణయ సమయాన్ని అడిగి తీసుకొని...మృత్యు వైశాల ని కొలిచి సరిపోని
కాన్వాష్ కుంకుమ ముక్కల్ని ఇంకా పగలగొట్టి.... రింగుకి వానని పులిమింది

చిత్రం మొదలైనప్పుడు రెప్ప గడువు అడిగినపుడు.... భుజం నొప్పిని చెప్పినపుడు
దేహ నిడివిని చుట్టిన మృత్యుభ్రమ ఊరేగుతూ నేనై పురుష కాంక్ష.....
తొడిగిన దేహనిండల విస్తీర్ణంలో.....ఎదురేగినద గుమ్మాలని ఊడదీసి...
మరింత ఇరుకైన....మరింత కట్టిన తీసేసిన నల్లని వీధుల్ని ఎత్తుకెళ్ళారు
దేహ వంచనలు...చీకటికి..తోడిచ్చిన భయగోలులో తన వదిలేసుకొన్న
నిద్రమైనాల శిల్ప రంజువుని మీటుతూ...గజ్జెలు బయటకి పోతాయి
నేనై అంతా జరుగుతున్నప్పుడు...తన అనుమతిలోని నీటిమెలాయిలు కదులుతూ
గాజు నిట్రాటల ఇంటిలో రాతి దెబ్బల్ని ఓర్చుకునే నిర్మశాలల పోరు
మృత్యు సంపాయంలో బిగసిన ఒగర్పుకి చించిన సంచీలని నింపి మోస్తూ
తన కల్పాలపై మోసిన శ్రమల దొంతిని సమానం చేసే మృత్యువు...

• • •

నిద్ర మరేదో వాక్యంలోని కుంకుమ కురిసిన మాయని సగమై తాగుతూ...చావుని
నెట్టుకొంటూ పోయి...చీకటి విడవకుండానే సమాధిలోకి వెళ్ళిపోయింది
అప్పటికి చెప్పుకొన్న తలుపుల కలలో.....హంతకుడి చేతివాలుల లిపి ఇంకింకా
తడిచి...పులుముకొన్న గొంతుల్లో పాడి...అరాంథక గుమ్మాల్లో తలపై నీళ్ళు
కాల్చిపోసిన ఛాతీ గండాల్లో కల చెప్పుకుపోయిన తీర్పరి వీలునామాల్ని
కొత్తగా దిశారూహన చేస్తూ...వైశాల్య తల పాటలో వెదురు ముక్కలు
మృత్యుగింజల్ని....పింగాణీ స్పర్మకాల మట్టిలో నానబెడుతూ...నీటిలో కొట్టుకు
లాడిన ఊపిరిలో...మరింత భూమి పైకి తేలుతుంది...దీవులై
పాడుబడ్డ గుడి తనిఖీల్లో శీల నిరూపణ లేని విగ్రహాలు... స్వేత భూముల్లో
పాతుకుపోయిన మాంస మోక్షాల్ని చీకటిగా నిల్వ చేసి...పోగొట్టుకొంది
క్షేమదాపుల్లో రెప్పల తాండన క్షమ మరింత ఆళ్యచిత్రాలుగా మార్చి...ఏమార్చిన
మత్తులోకి తీసుకొన్న దేహాల అమరింత నిస్పష్టమై...సగం పోయింది
దేహశోథిని...ఆమ్లరంధిని...గాజువశ్యని...నిశ్లామ ఆశ్రయణి...దేహం
నిండా మృత్యు వశ్యం చేసిన నిరర్చనల గాలి శిలగా...వశోధిని
కక్ళ్ళని నిటారు చేసే గురుత్వ స్తంభీర్యంలో...తనవంతు మృత్యువుని...
అనుకొనే చాటుతూ...దీపాలు పేనిన భూమి ఆఖరి వీధిలోని చోటు
కొంత మాటు వేసిన రెప్పల అడుగడుగు కమురుని వెదురు కుంకుమంతో
నింపి భూమి నిండా కళ్ళని పాకించి మట్టికి మెత్తని తోడుతో...
ఉడకబెట్టిన మాటల మధ్య రెప్పల నిండుతనం లోంచి పెదాలుగా రాలుతూ..
పొడి పొడిగా నవ్విన చీకటి గుట్టల్ని ఇంక తవ్వి ఒరిగిపోయాం
గమ్మత్తుగా ...ఊహకి ఏమాత్రం అందని దగ్గరలో...వేళయ్యే మృత్యుదేహంలో
మరిన్ని చప్పుడు రంగుల్ని ఊడదీసిన కాలిగంటుతో నీటిలో చెలరేగాం
రెప్పల నిండుగా... దేహపు కొసల్లోకి బొట్టుని తీసుకొని...వెన్ను నింపిన చలివెదురులో
భయం చీల్చిన గొంతు చెదుర్పుల్లో సగం కన్న కప్పారుతుంటాం–
నిండుగా సర్దుకొన్న కాస్త ఖాళీల అవిరస భయంతో ...వైశాల్య చీకటి మైలల
శరణాన్ని విడదీసుకుని...తిమరింత శిక్షల ఆడింపులోకి...మిగిలాను
నేనైన మొండి శరీరమూ...గాలి నిలేసిన శిలల గట్టితనమూ...గంథక రాశుల్లో
తోడుకొన్న లోయల మరింత గగుర్పు గోడల్లో...ఇంటి నమూనాలు–

వదిలేసిన కుర్చీలు...నీరు పాతిన కిటికీల్లో కుంకుమ మాటల్ని బయటినుంచి
కట్టై,...చూపుకి అందకుండా మాటనిచ్చి తప్పుకొన్న చీకటి దోషాలు
బొట్టులోకి కాలే గుర్తులు ముఖ విన్యాసాలు...శూన్య వైధీకల నిరూహణ
ఊరబెట్టిన నిండుకాన్పుల చీరని చాటుకి వేళ్ళాడ దీసి....
సృష్టి నిష్క్రాంత దీర్ఘంలో పాట తోడుకొన్న ఘటనల్ని పిండుకొంటూ...తన
పెదాల పక్కగా సెగల్ని ఆర్పిన దుఃఖ బాహువుల చీకట్లో కనిపించదు
నేను...నేనుగా తనే నేనుగా...నేనే తనగా అప్పజెప్పుకొన్న గడువుని వాళ్ళంతా
మిగిల్చి ఇంకో శత్రుజాడకి తెలియని భూమి నిర్మాణంలో నిర్మశాల
నిరతి నొప్పి...వైశాల్యాలు దుమికే పాట... చాగిన దీపమూ....నడిచొచ్చిన
మృత్యు ఆపల్యమూ...దేహ చౌరబాట్లు...చిత్ర వైకల్యంలో తడుముతూ
నులిమిన చీకటి గొంతులో సాసాశ్రయ నిష్పత్తులు కలుస్తూ....కాల్చిపోసుకొన్న
శ్రద్ధల కనువిప్పుని లేవదీసి...శరీరదీక్షల్ని గతికి ఎత్తి పెట్టారు
భూమి మరో భయంలోని సంకోచ–వ్యాకోటాన్ని సర్ధలేక ఓడిపోతూ...పూడిక
తీసిన దుఃఖంపై నెలల్ని ఊదుస్తూ...గొంతుని మండించుకొని...లేచింది
అప్పటికిది ఏదీ కాదని చీకటి చెబుతున్నప్పుడే వినక పెదాల చాటుగా
దేహాన్ని పట్టుకొని అలసటలోకి ముద్దయ్యాక...నిశాంక్ష ఒత్తిడిలో రెప్పలు
టప్‌టప్‌మని చీకటి మువ్వలు చిదుముతున్న వేలి కొసల చప్పుడు– సమయం
చూచుకోలని నిర్ధార వ్యక్తంలోకి ఓడిపోతూ...మరింత మాటల్ని..
మాయం వీధి భాగోతాన్ని...దేహ స్మారకంలోకి తత్సర గంధకాల మంటని..
నిశ్చయ సాధనల గతంలోకి కొత్తదైన ఇంటి ఆచూకీని తోడాం..
సమర్థ నిత్కర్షలో మరింత చల్లారిన దేహశిక్షలు...లొంగిపోతూ చీలిన
విపరీతాల శిక్ష స్ఫూర్తిగా కళ్ళని మోసుకొని...గమనలో విడిపోయాం
తగిలిపోయిన దేహదద్దరణ గాద్పుల్లో...మరింత సరిపోని కక్ష్యల గురుత్వ నిందని
శరీర కాపాడలేని బీటలుతో చిత్రయాగంలో బలయ్యే దేహకొలిమి...
దేహ మలుపుల్లో కొన్ని నీరు పోసిన గొంతుల్ని వెంబడిస్తూ....కాల్చి పోసిన నిప్పుల్ని
ఊదుతూ...శరీరమంతా తాగేసిన శూన్య చిగుర్పులోకి ఊదేసారు
రగులుతున్న చీకటి మైలాలంలో మరిన్నిదేహ గురుత్వాల చిత్రాన్ని కలుపుతూ
దూరమూ...దగ్గరాని తెలియని మృత్యువు చేసిన నిదార్పు
తేడాలేని...చీకటి పోని..దేహం కనబడని కనకరానికి...అసహన వెల్తురు ముద్దకి...
రెండు గడపల మధ్య నులిమేసిన దూరంతో మరింత చూపు చెప్పని గదులా
శూన్యం ఆవులించిన వర్ణం ఆలస్యాలతో మరింత చిక్కగా దగ్గర చేసుకొన్న
అతిథి రెక్కల ఊపులో దీనిని వదలిన పాతగుడి మృత్యు స్థలాన్ని తవ్వుతూ
నిద్రించే మెడల్లో...చెమట పట్టిన భుజాల్లో...రెప్ప ఒంపిన రక్తంలో...
చల్లార్చిన ఎండ....చెట్ల మొండాల్లో దేహతవ్వకం కాయం చేసిన మృత్యువు
ఇప్పటికీ హద్దరింపు....సాదరణ కరువులు...నీరు పట్టని కుండల్లో తలలు
వారు పోసిన ఎడారిలో పండే లాంతర్లు....నిర్మశాల దిష్టి పిడతలు..
చర్యలు ఊడిపోయిన మట్టిపుంతలు..ప్రతి చర్య గుర్తులేని చీకటి నిపాతలు..
మాయ కల్పించిన మృత్యు వైశాల్యం దేహం చొప్పించిన నూలు చప్పుడు

• • •

వేసుకొన్న చీకటి కొట్టాంలో కుంకుమ తరిమిన వాన దీపమై దిగుతుంది
అతని కళ్ళని చదివిన లిపి బరువుతో ఆమె చెప్పకనే మునుగుతుంది
చెప్పాలనుకొందనే అతను వింటాడు...చెయ్యాలను కొన్నదే చేసానని మృత్యువు
సమాధాన మివ్వకముందే ...చిత్రం కాన్వాష్‌లో దీపంగా నిండుతుంది
పరపరా కోసేస్తున్న చంద్రుడు నిహర్ణ గొంతు...అనుకోకముందే ఆగిపోయింది
తేరుకోకముందే వర్ణ నివైశాల్య స్మంధానంలో....దొల్లులాడిన శ్రమలు
గుప్పుమన్న గాడు ముఖాలు ఒంపిన సుక్షేత్ర లిపి భూముల్లో భయసాగులు..
రెప్పల దాడికి లిపి ముక్కలు విరిగిన ఇంటిలో...కుర్చీలు చదురుకుంటాయి
అతని రంగు..ఆమె రెండో నడకలోకి పొడుగ్గా సాగదీసి..రొప్పిన శిలల చాటున
ఉప్పుగాలులు పొంగించిన చీకటి నిందని కడిగిన చెమట సర్దుకొంది..
కొంచెం కొంచెంగా నీటి గడువుని పొడిగిస్తూ...ఇంటి బయట లాంతరు తొట్టెలో...
మృత్యు సగంగా కురిసిన కుంకుమల మగుర్పులు ఊడిపోయినా...
మొండి శరీరాలు....గజ్జెలకొండలూ...నూలు బండల్లో నేయని చీరెలూ..
శరీరం దాచుకోని చెమట గడువుల్లో నూనె చిలికిన పెదాలు..
జారిపోయే సమాధి వెల్తురులో బొట్టుని దాటించిన వెదురు బొంగుల పడవ
దీవి సముదాయంలో నల్లబారిన నవ్వుతో దొరికిన పాతగుడి..
మళ్ళీ నిలువరించని సమాధి...నిర్మశాల నుదుట్లోకి రాసిన వీలునామాల
నేతలో..ఆమె దేహం జారవించిన ఊపిరిగతంలో లిపులు...
భూమి పొత్తిళ్ళలో....శరీర నిశ్చల గంధకాల ముట్టడికి....మృత్యువు నొచ్చుకొన్న
సంపర్థ చుక్కానీలని వదిలేస్తూ...రెప్పల పోగులో పడవ పాటలు
రుజువు చేసిన స్వయంగండం...హెచ్చరిస్తున్న దేహ ఖనిజంతో..ఊడిపోవ్వాల
శంకల్ని నిప్పు శకలం చేసి చేజారి...కలిసిపోయింది.

# మూడవ అధ్యాయం

# ఆయుధ మాయల.....బ్రెయిలీ బాణీలు

హంతకి రెప్పలోపల్నించి అద్దం ముక్కని తీసి...చేత్తో రక్తం కారేలా బలంగా
పట్టుకొని..నిరోక్రమాన్ని అరుస్తూ..రంగుల దీపాన్ని హత్య చేస్తూంది

భూమినిండా నెలలు గా పరుచుకొన్న చీకటి సాధన కనబడక...ఊయలై
అక్కడే వేళ్ళాడుతూ.....ఛాతీ నిగనిగల తడబాటుతో మిగుల్చుకొన్న ఆయుధమాయల
నిద్ర ఉరిమినపుడు..భూమి నిండా చెరిగిన దూళి కల్లోలమైనప్పుడు...దుఃఖ
మైలలో స్నానం చేసిన బ్రెయిలీ బాణీలు...

బ్రెయిలీ బాణీల్లోంచి చీకటి గడువుని తడిపిన చీరని పిండుతుంది...గజ్జెల
కాళ్ళని మీదకి పర్చి...కన్నీరుని నాకు తుంది....తుది లిపి

ఆయుధం లేని చీకటి దగ్గరలో...ఇంటిని ముంచిన గాలి రుజువుల ఎడారిలో
ఊపిర్ని కొంచెం-కొంచెంగా మలుపు దాటినుంచి ...పోగొట్టుకొన్న కళ్ళల్లో వెన్ను

చరిచిన చీకటి గొంతు గాల్పులో...దాక్కొన్న మృత్యువు ఇప్పుడు లేదు
అంతా తెలిసిపోయినా...ఇంకా తెలియంది మిగిలే ఉంటుందా...

• • •

రెప్పలు గుక్క పెడుతున్నప్పుడు.....తన శరీరం తన కిమ్మని బతిమాలుతూ.....

ఆర్మాణీ తన శాపాన్నీ...హంతక రుణాన్నీ...అద్దంలో దాచుకొంటుంది..
దీపాల పల్చని వస్త్రాన్ని నేసిన హంతకుడు తన ముసుగులోకి మృత్యువుని
లాక్కొని ఆయుధ మాయలగా.....
భూమి లోపల కూరుకుపోయిన హంతకి శరీరాల రైలు పొగని రక్తంలోకి మూట
గట్టి...అద్దాల కింద మంటతో మరో కేలండర్ తిప్పి .....దేహ రుణాన్ని పలకరిస్తారు.
మొదలైనవి చివరికీ వస్తాయనీ బ్రెయిలీ బాణీల్ని పుట్టుక లేని శత్రువు
తలుపుల దగ్గర కప్పిన అముద్దాల సమాధిని దీపంలో వెలిగిస్తారు.
నిత్సార్థ ఒత్తిడి లేని కొండల పైనుంచి దూకే నీళ్ళ భాగోతం...వర్ణ
పురాతనలో నిర్ధార నవ్యాణం లేని దేహ సంకెల ఊపిరి పదిలపర్చుకొనే ఉంది
చిత్రసుధ కాళ్ళని తుడిచి...రెప్పల్నీ తాటిస్తూ...వెన్నునని రంగుల్లోకి విడిచి
పెట్టాక శత్రువు అలంకరించుకొన్న మీసంతో కుంచె నుంచి జారతాడు
కల సైధున బాటలో.....విహ్వకల ముఖాం గావించిన చోటులో...దేహం
చేసుకొన్న చీకటి నిర్మాణాల మృత్యు ఒడంబడికలో...కక్ష్యా నిరహతలో
దుఃఖపోసుకున్నా...కదులుతూ నిలబడే నిశ్చలదీపం - నిర్మశాల
ఆయుధం మాయల కుంకుమ భువిని...అటు పక్కగా మిగిలిన శత్రువుల కొట్టాంని
చూపు దక్కక ముందే..,,ఉన్నట్టుండి...కబురు లేకుండానే మూసేసారు
గాలి పోని అగమ్య పరిథిని నిద్ర సముదాయం కప్పి...సమయాన్ని అర్పించి
దేహాన్ని ఏర్పరచడం గడువుకి ముందే పూర్తి చేస్తుంది.
నల్ల పూడికల దేహ మొలక ని...విశ్వాస జాడించిన శరీర నృతని...చీకటి
సాహలీన తన వినయానికి చోటిస్తూ...జోడిస్తుంది.

• • •

సాగిలపడ్డ ఆశ్చర్యదోషం చెలరేగి...రెండే నిమిషాల చిత్ర ఆత్యల్య నిద్రకి
కలల్ని మరలా జోకొట్టి..శత్రువు నిడివిని కక్ష్యల్లోకి సృష్టిని జాలిగా చూస్తూ
అదే చూపుని ఆర్పేస్తాం

మొదలవ్వడానికి చీకటి నెలల్ని సరిపోల్చి...మరిన్ని పేజీల గడువుని రెండు
వేపాలా చుట్టేసిన అజాగరక ఎత్తులు..సాహంత నిమాణని అద్దాల
గోడలతో తోడు తెచ్చుకొన్న అంచుల ముఖానికి బిగువుగా తట్టి తలుపుల పోటు

నిండు విపరీతాల చీకటి ముద్దుతో కాన్వాష్‌లో కాలే గజ్జెల చెట్టు
తన నడకకి  రెండు పగళ్ళు...మరిన్ని చీకటి యుగాలు చుట్టి...చేదు గడపల్లో
నిద్ర కొలువుల్లో దీపం తీసేసిన శరీరాల శిధిల పంచలో...దీపాల కొలువు..

నీళ్ళు చాటించుకొంటూ పోతూన్న కూపాల సర్దుబాటు..కన్నుకి పొడిగింపుగా
పేజీల నులిపేస్తూ...ఇంత చోటు...మరింతగా మాయకి కలిపి..సగం చోటులో
కుంకుమ కురిసిన వాన

దీపం లేని నీటి ఒడిలో లాంతర్లని చాచుకొని మునిగిపోయిన మృత్యువు...
గుఫ్‌మని దీపం జడి ఊగుతూ...శరీరాన్ని దూర నిస్త్రాణతో కప్పేస్తుంది.

లెదురు మూల కాల ధ్వజాన్ని ఎత్తిపెట్టి....చెలరేగిన ఊహాళ్ళలో నిద్ర
వదిలేసి పోయిన శరీరవస్త్రంలో...నిశ్చింత లేని దేహ నిగుర్పు
నిశాంక్ష శరీర లిపికి...దేహ వద్దనుకొన్న ..శూన్య సంపత్త నిరూణలకి..
మరో సాధన బిగించిన వేడి రంగులు ఊదుకొంటూ కూరే నిచ్చెన
నెలల్ని తరుముకొంటూ..పేరుకొన్న మెట్లని ఖాళీ చేసిన నింఘారత
కొండల్లో నీరు పోసిన స్వరాల కల్లో చీకట్లు...
ఇక్కట్ల దేహప్రాంతలో మరో చిత్ర నిర్యాణం...తీరు చుట్టిన తీగల్ని
సర్దుతూ..కొల్చి కొలవని మెట్ల గడింపుని ఎక్కుతూ...నీటి గతంలో దాహం
ఊడిపడ్డ ఖాళీ గాలింపుల్ని శూన్యం చేసాం.
విప్పార్షిత ఊపులో దేహ పులకలు మోగించిన రెప్పల్లో....మరింత కని
పోసిన మాటు గోడలకి...రాత ప్రతులకి....వెలిగించిన అసోహలు...
వెల్తురు ఆర్పుల్ని ...దేహ గటకీల నిద్ర తార్పుల్ని రెప్పల భాగోతపు తెరల
పిలుపుల్నీ...చెమ్మరించిన పెదాల నిడబాటులో చలుల్ని ముఖాల మీదుగా
ఎత్తిపట్టిన నిరూరస్థితి...నిర్మశాల ఈ క్షణాల ఒంటరిది...అందులో
దీపం యుగాల సృష్టి సమ్మోహంలో సాక్షిగా నిల్చిన హత్యలదీ...
స్వేథ రంగులు...ఉబికిన మట్టి పుటల్లోకి చీల్చిన ధ్వని మెరుపులు..
ఉడికించి పోసిన మాగ్ధ నిర్వారలో ఘనించిన చేదు విగ్రహాల ఒంరితనం
విరిగిపడి ప్రవహించే ఎడారి కలబాటులో నది మాయమై...విరుస్తూన్న
గొంతుల చిట్లిన శబ్ధాల కూర్పే బ్రెయిలీ బాణీలు

• • •

ఆయుధమాయల దండెత్తుకొచ్చే మరిన్ని  తల రాతల బ్రెయిలీ బాణీల్ని కదుతూ
లొంగిపోలేని అవస్థలో ...వెదురులోకి నింపిన గొంతులో మరింత
సానబెడుతూ....చిత్ర సాంచల్య లీలలు
మృత్యు దుంధుబి ...పరాఇ రాత ప్రతులని చించేసి గెలిచానన్నప్పుడు
సృష్టి సాక్షి విదిల్చిన బరువుతో కూలబడుతూ...దేహవలయాల్లో...

నీటి ఒరిపిడి రంగుల నిరహశృతులు
చీకటి ఓడిపోతున్నప్పుడు తన సంతోష చలనాన్ని ....పాటల రుణ గతంలోని
ఓడిపోయిన అలుసుల విగత ధారణల కొట్టాంలో నరికిన చేతుల్ని...అలానే
రక్తం కడక్కుండానే అందించింది
ఇప్పటికీ నిర్మశాల ప్రశ్న లేని ...జవాబు మోసే తేటభూమి..

• • •

నైష్ఠిత మిగులుల దేహస్థిరం వాలిపోయినపుడు మృత్యువు మరింత దగ్గరగా వచ్చి..
దుఃఖం తీసుకుపోయి ...మండుతున్న కొండల పక్కగా నవ్వుతూ..
నిర్దయ సమచించి సమూహంలో రాలిపడ్డ కేకలు... దేహ సంవిధానంలో అలుసు
కోని దృష్టి సాహల్యంతో ...విరిగి ఎగురుతున్న కలల్ని సీసాల్లో సర్దుదాం..
నింభాష శబ్దాన్ని తాగుతూ..అతని నుదుట్లో విడిచిన భయాన్ని గొణుగుతూ...
మరింత దూరం తప్పిన పెదాల సుడిని సర్దీ ఉంచలేక సలసటపడుతూ...
తడిరాళ్ళ వెదుకుడులో మరింత చోటు నింపుకొన్న భయాన్ని రక్కుతూ..ఇంకా
కనబడని అవస్థలో నిండని వెలితి.
దుఃఖ విశ్రామంలో మృత్యుస్థలం...చూపు సశృంగణలో దేహ విలం...
శంఖాల భావిలో మరింత చర్య అంటించిన ప్రతిచర్య చొరబాటులోకి
చేరుతూ..దేహం కడిగిన ఆవిరి మోతలోంచి...బయటపడే క్షమ...
విరుపుల కలజడి రంగుల అంబుల మోతలో... కాలి చప్పుడు గడువుని
నింపుచూ...గజ్జె కట్టిన గొంతులో భగ భగమన్న నరాశద్రువం
చీకటి నివేశబోసాం...చేతులారా చూసాం..కళ్ళారా కట్టాం...నవ్వు ఆరక
ముందే నిర్మశాలని దాటాం. వెనక్కి తిరిగినప్పుడే మృత్యుగతం చనిపోయింది
పాత రొమ్ముల్లో తడిగాట్లు...పెదాల్ని నిలబెట్టే నిద్రని చల్లుతూ...సృష్టిశూన్య
తల మడతల్లో చీకట్ని అద్ది...తన రెప్పల ముడిని దాటే నిద్రాణం
చేదు గింజల్ని ఉడకబెట్టే మరో నుదుటి క్షేత్రంలో...వెలివరింతల్నీ ...ఎత్తి
వేసిన ఇంటి ఆచూకీలని దాచుకొంటూ..ఖాళీ బరువులో అరుపులు..
దేహ భంగటనలో తెగిపడ్డ....నల్లనిన దీప కలాయంలో కీడు మీగడని తుడిచి
ఒత్తిడిలోకి నూనె పోసి....లోయల ఊబిలోకి దిగాం..
ఎత్తుకు లేచిన కంగారు...నిశ్చల విస్మయంలో కనికరించని మృత్యుబీష్మత
కాల్చిన భస్మ ఏక ఘర్షణలో అనేక కోణాల లిపి ఘర్షణ...నిశ్లిత మత్యం
లోకి కురిసిన వాన....చప్పుడుకి చేరిన బ్రెయిలీ బాణీలు...

• • •

రాలిపడ్డ కావలింతలోబఎని ఆక్షేపణ...సర్దుకొన్న సశీఘ్ర ఝరి...తడిపిన
పెదవుల శిక్షణకి వేళ్ళాడుతూ....మరిన్ని దాపులకి...మోడు బార్చిన రెప్పల
సాహళ్యపు నిత్య ముఖాలు...నిర్మశాల అణువణువు గండాలు.
నవ్వుని కాపలాగా పెట్టిన నల్లని వెల్తురులో చీకటి లేచిపోయింది.
ముదిరిన రొప్పు...నిర్దయ ఒక్కరింపులో శేషభూమి నింపిన దేహవాక్యం నీరైంది
విసిగిన తవ్వకాల్లో దుఃఖ మంథనం విరుపు ముక్కల్లో రక్తి మీగడని
దేహం పైకి సలవోకగా ఊదే పెదాలు...రాలేని గొంతులూ...
దుఃఖాన్ని ఒక సమయంలోకి ముంచిన ....ఒక ఝాములోకి లాక్కొచ్చిన...

ఆయుధ మాయల ఊపిర్ని నింపి..బ్రెయిలీ బాణీ శరీరాన్ని తీసుకుపోతుంది
తన చూడని....ఆమె మిగిల్చిన మృత్యుపిండాన్నీ ...దేహగతాల గజ్జెల్నీ
వీలునామా పెట్టెలో భద్రపర్చి...బ్రెయిలీ బాణీల్లో అలవోకగా....అందీ
అందనంత భయ చుట్టా అనుమాన పొగల్లో విడిచిపెట్టారు.
మింగుడుపడని శరీర రాజీలు...రాత్రికి రాత్రి  మూటగట్టిన ప్రయాణాలు
ఊపిరి కదలని తాండవింపుల్లోకి కలబోసిన మృత్యుసారం...
నీళ్ళని నిండుగా తాగించి చెప్పుకొన్న....కలబెట్టి ఒక్కో పదాన్ని విడదీసి
చదూకొన్న కుంకుమ గుర్తుల్ని...అప్పటికే వానలో కలిపేసి...దేహ గురుత్వం
బలంగా నిర్మాశాలల పొద్దుని కడిగింది..

• • •

దేహంలోకి పూనకాల తాడుని వదిలాక ...దేహం వేళ్ళాడుతున్న చెమట రెప్పల
ఘాటుని దేహంలోతొందర పెట్టాక..నిలువు రాళ్ళ గది పొగతో నిండింది.
దుఃఖ కెరటాలుగా విచ్చుకోకముందే ఆమె శరీరం నిర్మశాల ముందే
అడిగిన బూడిద మూటతో వెళ్ళింది.
ఘటనల లిపిని నిద్రపుచ్చని మాదక గ్లాసుల్లోకి బోర్లిస్తూ....నిలువు కాళ్ళ
గదిలోకి జారిపోతూ...నీళ్ళ మడుగులో పొడిగా వదులుకొన్న సమయం
సవర్యలాల తల్లరిల్లుతూ భూమి పచ్చని ముఖాన్ని చల్లగా చాటు చేసుకొని
అప్పటికి ఏమీతెలియనట్లే ఆశ్చర్యపోయింది
నిద్రని విడిచిపెట్టిన తెల్లార్లూ అపార్థ నిలాయింపు దొరుకుతూ..మరింత
చల్లారిన నిర్మశాలగోడల్లో ఆనవాళ్ళు–
నిలదీసిన సమయ వెదురుల్లోకి పోయిన కథ...కనుపుల్లో పాడుతూ
విషం నింపిన ముఖాల్ని ఎత్తి ....నల్లని దుఃఖం కురిపించి కలగా ఉంది–
చీకటి కథన రాతలో రంగులు విడిచి పెట్టిన శిల్పం
తిమ్మిరి దిగుతూ...బూజుపట్టిన మూలల్లో  మృత్యువు సగం చప్పుడుగా
కుంకుమ కురిసిన మాయల వానలో కనబడుతుంది–నిద్ర పడగొట్టిన భూమి
పొందులోకి అడుగేస్తూ అంతే సమయమని పోసిన దీపం
స్వేథ రొప్పులతో భూమి పాటని పాడిన నిద్ర చిమ్ముతూ నిర్మశాల వదులుకొన్న
కళ్ళల్లో దుఃఖం మొదలైనప్పుడు ఆయుధ మాయల చేసిన ఘీంకార నిర్ణయాన్ని
కదిపి ఎవరికో దగ్గరయ్యే హెచ్చరికని చూస్తుంది.
చొచ్చుకుపోయిన మృత్యుగడింపులో...సిద్ధం చేసిన బ్రెయిలీ బాణీలని
పలికిస్తూ సిద్ధమయ్యే నీటిగెలుపు...దేహం సంసిద్ధ నీటి కాన్వాష్‌లోని పగ..
విరిగిన కన్నుని ...తెలిసిన పరిచయాన్ని ....జానకి లేని పుట్టుకని...సమాధిలోకి.
తాపడం చేస్తూ...గొంతు మంటల్లోకి మోగిన శరీర చీకట్ని కడిగి...వశ్య
శరీర గతంలోకి దగ్గరౌతూ సగమ్ మిగిలిన తలుపుల ముడిలో పాట...
నిర్మశాల విశ్వానికి పర్చిన దుప్పటి కింద....పగటి రోజు  బోసిపోయిన మృత్యు
గతాల తేలిక తనపు నిరేర్వ ఆకర్షణ కింద ...వశ్య నిశోలన కదిల్చిన రెప్పల
బిగువులో చూపు చిట్లిన రాత్రి యుగమంతా పంకిస్తూ...జోకొడుతోంది.
ఒత్తుల చెట్టునిన పాతిన తన చేతుల్లో శరీర నీళ్ళుగా నేను కొత్తని చూపుకి
మదుపు లేకుండా మిగిలి...పాటకై దుఃఖం వెదికినపుడు...చీకటితో నిండిపోతాను

దీప రవికల గాలింపు పొంది..దేహ మెరికల చాలింపు కొలి& చ...సాంస సృష్టిలోకి
పోస్తూ...తడుముకొన్న బ్రెయిలీ మాయ...వెదురు భూముల పొగ..
నన్నో దేహం చేసినప్పటి....నిస్సహాయ జేవురింతలో హంతకుడి కాటు గుర్తొస్తుంది.

• • •

చిత్రం పగలక ముందే ఊపిరి కుండలో చేపలు...నిచ్చెన తియ్యక ముందే
రంగుల కుంచెలో చేతులు....మొప్పల చప్పుడ్ని...కనుపుల చిట్లింపునీ..
మింగుతూ....చీకటి పైన తెలియకుండా ఎగిరెళ్ళిపోతాయి..పూర్తేకావు...
శబ్ధం తెలియని ఆచూకీతో చిత్ర సాత్యం సంభ్రమ అక్కడే మొదలైంది.
ఇది ఇప్పటి దేహం కాదు...అలాని ఎప్పటిదో నిర్ణయించనూ లేం
భయచూపరుల ..దేహ విలుకారుల గోడల్ని మోసుకుంటూన్న మృత్యుపొగ
కలల్లో ఇరుక్కుంటుంది - ఆమె కట్టి వినిపించిన బ్రెయిలీ బాణీల లిపి
నిద్రని పాడుతున్న పారాణీ కళ్ళకి అతని దీపాన్ని ఉంచి ....చుబుకాన్ని
ముద్దాడి...తను మాత్రం నిర్మశాల అంచుల్లో చనిపోయానంటుంది.
తిరిగి రావడాన్ని ఎదురు చూసినా...కలిసి రావడం లేని స్పష్టతలు మసకబారుతూ
నిద్వేగ సమూహ ఛేలనలోకి ఎదురైన కంటిని నిటారు భ్రమ మోసుకొంది-
విడిపోయిన చీకటి రంగుతో మరింత మాయకళ్ళల్లో నల్లగా పేరుకొని
గడ్డ కడుతుంది...దీవుల అలకపైకి ఊదేసిన మీగడలా బాణీలు...
విష్ఠల నివాళి రంగు.....సగం కురిసిన కుంకుమ వానలో తడిసి...ఎప్పుడూ
చీకటిలోని సృష్టంతా తనేనని చెబుతూ ఉంటుంది.
హంతకుడు చేయించబడ్డ అదే మాయ కప్పిన దీపంలో ...చీకట్ని తరమలేని
తన కథని అప్పగించానని మర్చిపోయి....సృష్టికి పరిభ్రమని స్థిరం చేసిన
నిర్మశాలలో మళ్ళీ మళ్ళీ దొరికిపోతాడు
శరీరం నిండా కాల్చిపోసుకొన్న అనుమానాల చీకట్ని తుడుస్తూ...తనే తన
చీరలో చీకటికొండనీ....రక్తనమూనాల్నీ ....దేహనెలల్నీ పగలగొట్టించి
ఇప్పటి కేలండర్‌లో నిర్మశాల ముందే చుట్టిన శతాబ్దానిది...
కన్నీళ్ళకి దగ్గరకు రాని జాగ్రత్తలతో భూమి రెండో కొసలో పాత వాసనల్ని
సంచీలో వేసుకొని రెప్పల్ని అలంకరించిన బారు చీకటితో...నిద్రశాపాల్ని
నవ్వుకొన్న కలల్ని ఇరుకించుకొని...మరింత పైకి తీసుకొన్నా...ఇంకా ఇవంతా
దేహం కాని దేహం పైన పగ... అహం దొరకని శరీరంలోని అద్దాలు-
మృత్యువుకి దగ్గరగా ఆయుధ మాయల చీల్చిన గోడల్లో వేడిమి-
ఇదేం అని తెలియని చీకటి సాహరింతల్నీ...పగటి బూజు దులిపిన చూపు
గింజల్ని...నుదుటితనంలో కుంకుమ తడినీ...కాల్చుకొంటూ..మొదలైన వెదురు
తడకల వినక నీళ్ళు గుచ్చిన పోటుతో....సవరించిన పాట...
మూతపెట్టిన శరారాల పొగ సీసాల్లోకి మారి..నీరుగా ప్రవహిస్తూ...పాటగా
ప్రవహిస్తూ...శరీరస్తుతిని పాటగా చేసి...దీపం చీకట్లో వెల్లకిలైంది

• • •

నుదుట్లో పోసుకొన్న పెదాల చప్పుడు గుర్రు పెడుతూ....దేహం చప్పరించిన
తేనెమాయలో పుల్లనవుతూ....నెలలు దాటిన హత్యని ఊపిరి అందుకోదు...
చూపు స్తంభించినప్పటి నిద్రయుగాల్ని తేల్చుకొంటూ...గత శకాల్ని తవ్విన

దోసిలిలో భయం నింపుకొంటూ....కొంతసేద తీరిన చెట్లు కాల్చిన గదువులో...
కూలిన శరీరం నహలుతూ....వాడి అద్దాన్ని ముక్కలుగా పిసుకుతుంది..
నిహ్మ స్థలాల గుండుని బెంగ గొంతులో మునిగిన పాదాల అచ్చు ముద్రలని
గదులకి అమర్చిపెడుతూ...చీకటి గానే తట్టుకొంటుంది...
నిద్ర చెమ్మరించబడి...దేహం అను సహించబడి...మరో మలుపుకి బొట్టు
పెట్టిన సైథున దీపంగా తొణికిసలాడుతూ....నిర్మశాలని కలుసుకొంది..
నులిమిన దేహపు చిత్రహింసలకి...దేహధృవంలో ఎక్కుపెట్టిన పునాదుల్ని
పెళ్ళగించి...మరింత ఊర్పుల్ని పొడిగించుకొంటూ..కాటుకల మసిని చించేసే
నిద్రరూపంలో...రంగు లేని వీథిని జోడించి....పాడుతున్న శరీరాల దుఃఖం
లేపుగా...ఎడారి మొయిలీల పల్లకీ రుణం మోసేవారు కలుస్తారు–
హత్తుకుపోయిన దేహవృత్తంలో...అర్థం చేయిస్తూ పరిధుల్ని కాల్చిన చీకటి–
నిషామ్యశుద్ధలో గాజుగొలుసుల్ని మరిగించే గొంతులో మెరిసే మాటల్ని
కోస్తూ...ఇంకొంచెం సిగ్గుని కప్పి....భూమి నించి వేరైనపాట–
ప్రళయ దేహ మన్నింపులో కొంచెం పాతుకొన్న మృత్యు తలుపుల్ని ఊడదీసి..
తాళం పెట్టిన కిటికీలతో ప్రవహిస్తాయి...
సమయం చూసుకొన్న పొడి తలుపుల గదిలో హంతకులు రంగు పేజీలని
ముద్రిస్తూ...అడుగుల కింద భూలుని అలానే దంచేస్తారు–
దేహం నిండా నిండి...ఇంటికన్న చీకటి సర్దుతుంది..గోడల్లోకి పల్చబడలు
ఊపిరి తమకంలో కన్నుని పొడుచుకు రాలిన నీటితో పలు...దుఃఖానికి..
మరింత తేలికైన మృత్యురంగులతో నింపిన నిర్మశాలకి తలొంచుతాయి
నిలురిన బ్రెయిలీ బాణీలు మొదలైనప్పుడు...రాలిన ఊపిరి గండం..ఆయాసం
కరిగిన కంగారు వానలో సగం మాయని కలని తీసుకొని కనబడుతుంది..
నిశ్రద్ధ గాంభీర్యం తలొంపులు....తలగడ కింద ఒత్తుకొన్న శరీరాల నెల..
నివషరాయ మృత్యు భిన్నత్వంలో....రెప్పలు తోడుకొన్న నీటి కలగంపులో..
నైరుతృత ఒరిగిన ప్రసన్నతలో...కలుస్తూ...పాటల బాణీ దేహంలో ఆయుధం
మాయంగా...ఎడారి మేదని పొడిగించి వాల్చుకొని ముడుచుకొంటుంది
స్థితిని....మరింత గురత్వ రహనలో గుప్పించి ఈదుతున్నప్పుడు రెండు
రెప్పల్లో గుమిగూడిన నీరు కలల్ని వద్దని చీకట్లోనే నిద్రపోయింది–
శత్రు వించారణ కలిసినప్పుడు....మృత్యు రసలింతల గదిలో తోడుగా వచ్చిన
నిశ్చర్య సాయుధుడి ప్రతిరాతలు కల్మన భయం..నిశ్చయమైంది...అక్కడే
ఏదో జరిగిందని ఇంకొంత ఉత్పాతం జరిగాక తెలిస్తే....మిగిలేందుకే ఏవీలేదు–

• • •

వర్ణ స్తంభం నిర్మశాల పిడిలో నిలబడి...మృత్యువుని కౌగలించుకొని...చీకట్ని
కలియబెడుతూ రాల్చిన తీర్పణ రంగుల సూత్రగతం....సంగుమాయి....మరో
అంశని కాపాడే ఊపిరి నిచ్చెనల్ని ఎగరేస్తూ....వాంఛని కప్పెట్టిన దుప్పటిని
కాల్చుకొని..కౌస్తుభ కై పరిగిడిన రక్ష...సృష్టి లాయ...చిత్రసుధ..
నిహ్మర్థ సంకోచంలో లిపి మునకని మరింత పల్చన చేసిన ఆతు సంగాలతో కొత్తగా
దిగాల్సిన ఒత్తిడిని అంతే స్పష్టంగా తీసుకొన్నాం...
రంగుల నిడివి ఊడిపోయిన గోడల్లో కన్ను గప్పిన వణుకుతో చీకటి శరీరాల లిపి–

వృత్త చిత్రంలో మృత్యువుకి వెనకా-ముందూ చెప్పలేకపోయింది...ఎప్పటికీ
ఉంటుందని అద్దాలగదిలో పఠించిన దేహం...గాలి సమాధై నచ్చ చబుతుంది
చీకటి అగాథాల్ని ....చావు అంచుల్లో పిండిన చీర తడిసి గ్లాసుల్లో పోసుకొని...
ఒకేలా మిగిలిపోయిన రెండు అద్దాల మధ్య ఉలిపోట్లు...రాతి కక్ష్యలు-నిలోలాస
సల్లాపాలు - రెప్పల అడుగున కళ్ళని కప్పుకొన్న పాడుబడ్డ చీకట్లో రొప్పు...
కప్పుకొన్న విరైవాల దుఃఖ నిర్మాణంలో శూన్యహేళి....
రెప్పలు అతకబెట్టిన భూమి పొరల్లో...మనిషి మృత్యువు పైన వేసుకొంటూ
నిర్ణయాన్ని వదిలి...నిర్మశాలని బోర్లించి కడిగి..దగ్గరవుతుంది-
చూపు బావురుమన్నప్పుడు ....కుంకుమ పుటలు దుఃఖ సాధనకి పక్కగా
నడిచిపోయిన గోడల్ని జోడించుకుంటూ....బ్రెయిలీ ఆయుధ మాయల బలంగా
చిందుతూ....నేరుగా చిక్కుకొన్న చీకట్లో హంతకుడి పగలగొట్టిన గుహని
పొగలోకి లాగి దేహసమాధి ఏడ్చే కథ మొదలుపెట్టింది.

---------------x-----------------

# 1. కలదాటిన శత్రువు..,,.హంతకుడి దస్తావేజులు...సిస్సాహస ఎత్తుగడ

జీరల జీరల నిద్రలో....కలల ఊయింతని మాయల పాడుతూ..నీటిగండాలు తీర్చిన
హతనిత రంగుల దేహదీవి...కత్తుల పెట్టె లోంచి తీసిన తల....మిగతా
భయాన్ని ఒడిసి పట్టుకొన్న అతని ఊపిర్ని దగ్గరగా చూస్తూ ...శరీరాల్ని తాగుతుంది
ఆయుధ బాణీలు...బ్రెయిలీ మాయల...దీవులు తిరగబడ్డప్పుడు విరిగిన
పాతగుడి మూల విరాట్టుతో ఎడారి కడిగింపుల్ని పొడిచేస్తూ...కలదాటిన శత్రువుల
నీరు పట్టిన ఎడారి పూనకంలో గోడలు మొండిగా ఉ్న ఇల్లు ఎదురయ్యాక...
దయలేని మాటని ఆర్మణీ అద్దంలోకి దించి...రక్తం వెలిగే లాంతరులో తను-
నన్ను  వెన్నులోపలి చీకటి అరలలోకి లాక్కొని....అలతలోగే తాగిన పొత్తిళ్ళని
తల్చుకొని...ఆయుస్సు పర్చిన చూపుతో చదూతూ...హంతకుడి దస్తావేజులు
గుమిగూడిన గోడల చుట్టూ కిటికీలని చప్పరించే దెయ్యం గాజుల చప్పుడు
లో రెప్పలు మోగుతూ...ఇప్పటికీ సర్దుకోని మృత్యుసారంలో...నిస్సాహస ఎత్తుగడ-
ఎవరో వెంటాడకముందే...వెదురు మొయ్యని చీల్చి...సీసాలో మిగిలిన విష
గుక్కని పిండి...మరో గొంతు మోసిన చీకటి నల్లని ఉతికి ఆరబెడుతూ...పాట.
పాతగౌను ఆర్మోణీ దాటాల్సిన లోయపై వంతెనగా సాగుతుంది...శత్రు
వంచన...గదుల పోరాటంలో జుత్తు కోసిన ముఖాల హేళి.

• • •

పొద్దు పొగలని దిద్దుకొన్న మాటలు చిమ్మిన నోళ్ళల్లో...కుంకుమ వానమాయ
తను గుర్తుపట్టిన నిస్సాహన మూర్తుల గళాల్లో,..పోయిన కొత్తపాట దొరికింది-
కటువుగా వేడుకొన్న నిద్రగండంతో ఆర్మోణీ తన సముద్ర తుఫానుని...
బయట పెడుతూ.....శరీరమంతా తడిమేసిన ఒత్తులతో...చెమట ముద్దగా లేచింది-
పాతిపెట్టిన దస్తావేజులపై కట్టిన దుప్పట్ల గది.... నీళ్ళని పేల్చేస్తూనే
గ్లాసుల్లోకి నిద్రని ఊస్తూ...తన దేహం దగ్గర రంగుల్ని మర్చిపోయింది-
కాటుక రాకపోకలు మృత్యుగోడల మధ్య నిలబెట్టిన నిర్మశాల....ఎడారికోతలు..
భయం కదిలించి పోయిన ఆనవాళ్ళ ఊర్పులు...కదలికల రంగులపై మాసి
పోయిన మాటలు....కాల్చి చూసుకొన్న  రంగుల...అడుగుల్లో పొరబడి కలుస్తాయి..
చిదమబడ్డ నదుల్ని గాలిస్తూ...దీవులు తల నిండుగా బోర్లా పెట్టిన పడవలు...
రుసరుసలాడుతున్న మృత్యు చిత్రపటంలోకి రైలు చుట్టుకొని...ఆ చీకట్లో
ప్రసవిస్తూన్న సృష్టి బిక్షల గింజలు...కంట్లోంచి దస్తావేజులై రాలతాయి--
ఎదురెదురు దీపాల సాక్షి నిగుర్పులోకి...నిసార్థ సగం తీర్పరి దండనలోకి...
నిర్మశాల నడకని...మృత్యువు పాకుతున్న మొకనీ..మొదటగా చుడతారు-
ఇగిరిపోయిన ఎడారి కప్పుపై నిర్మశాల పర్చిన చీరదీపాలుగా మిగిలిన
శరీరాల ఛాతీ చప్పుడుపై....ఇంకా చెప్పుకొని చీకటై కురుస్తూంది....తనని
తను అతుక్కు పోయిందని అద్దంలో మరో శరీరం తనకీ చెబుతూంది..
శరీరం నిండా కప్పుకొన్న దుఃఖాల మట్టీ ...నషా పాత్రలు నిర్మవాల అడుగుల్లోకి జారుతూ
కంటి శోధనకి నలుపక్కలా చూపుతో కట్టేసిన బరువులు...
చలన దేహ సమయంలో ఇరుక్కుపోయిన దేహ సాధనకి..ఓరిమికి బయట
మృత్యువు చేర్చి నిలబడ్డ గోడల్ని ఊపించడానికి ఊపిరి శరీరాన్ని మోసాం..

అదే జరుగుతుంది..ఏదో జరగాల్సిందే అని తెలిసేటప్పటికి సమయ నిర్మాణంగా
పగిలిన కన్నులెచ్చబడి...కెరటాల్లోకి తోడబడ్డ నురుగులుగా ఉంటుంది
శరీరాలు సగం తెగిపోయిన చీకటిలో నిద్రపోసుకొని..ఉరేసుకొన్న వెదురు మెదల
పాటలో...దేహం నన్నుని దగ్గర చేసుకోక ముందే...అవతలిని ఊహించే గతంగా...
మరో గదిని కప్పుకొని...నిర్మశాల కాళ్ళని ఒత్తిడితో...నుదుటి దీపాన్ని సర్ది...
శరీర రథంలో శత్రుమాయని కూడగడుతూ అప్పటికీ యాత్ర మధ్యలోకొచ్చింది..
అతను అతనుగా మరింత పగిలిపోయిన గది జాగ్రత్తలో...నీటి రూజాగ్రత సిద్ధంలో
జాగార ఛేలనక మరింత బిక్కచచ్చిన నవ్వులు తిరుగుతూ...ఎత్తులు
తర్లించిన...ప్రవాహించిన లిపి గడువుని దూరం చేసుకొన్న తచ్చాటనలో...నాని
ఇప్పటికీ చల్లార్చిన ఇంట్లో ఉంచి...శరీరం మిగతా ముఖాన్ని దాచింది
శత్రువు దాచబెట్టిన దస్తావేజులు...దీప ధ్రువ మైలని ఇంకా నిద్రని మరింత
దగ్గర చేసుకొన్న మెట్ల బారుగా ..నల్లని దుఃఖ సారాలు సాగుతూ...రక్క.
స్వేథ మర్మతలో...ఇంకొంచెం నిస్సాహస ఎత్తుగడ చల్లారిపోయిన గోడల నిప్పుని
ఊదుతూ...పొగ చుట్టిన పెదాల మధ్య మాయా చితి మండి ..ఎరుపెక్కింది
చూపు సడలిపోయింది....శత్రువు ఆసరా తీసిన ఇంటి స్థలంలో సమాధి ...రంగు
మూర్ఛనలు పోయిన గజ్జెల తాడుకి కాగడా వేళ్ళాడుతూ...రెప్పలో బూడిద
కల దాటిన హంతకుడి కన్నులోనే నా నిద్ర ఊయించిన జోలెని తగిలించాను...
అరచేతుల దోసిలిలోకి మేకులు కొడుతూ...యాతన స్థిరమయ్యే సారాలు...
దుఃఖమంటపంలో మరో శిలావేదస్సుని కడదాకా లాక్కొంటూ...నిశ్చయశక్తి ఊపి...
రెప్పల్ని తోడిన నీటి బయట చేతగాని నిపస్సులని అనుకొనే కదిపారు
సర్దుకుపోవడమూ నా లోపల కదలాడుతూ...పుట్టుకని ఎత్తుకోవడమూ తన లోపల
దాడిచేస్తూ...మరో రెప్పని అక్కడే ఉంచి..శరీర నిర్మాణంలో ఎదిగే మరో హద్దు
రెప్పలు నసిగినపుడు...చూపు మరింకా చింది కనిపించనప్పుడు .,..మందగించిన నల్లని
వెల్తురులో అడుగుల్ని అంటేగా మెత్తన చేస్తూ ...మరింత పైపైకి చేరాం-
సగం వాన...సగం ఇల్లు...కొంతదూరం మిగిల్చిన పెదాల కరువు మాటల గుత్తి
నుదుటి పంచనామా...ఛాతీ గాలిలో సర్దలు...వెదురు ముడిలో కంతలు
నీరు పల్చని తనంలో వెదుకులాట...సాగిలపడి ఊదుతూ దేహసీవర్ణ ..రక్త
కందకాన్ని తవ్వితవ్వి కాఫీగాస్తూ... నిర్మశాల చేసుకొన్న మృత్యువాంతి...
కథన విహితుల్ని కౌగలించుకొన్న రెప్పల నెగడులో చిత్రమైలని నానబెట్టిన రంగుల్ని-
గ్లాసులోంచి తోడుతూ...చీకట్ని చిత్రించడం మొదలైంది.
నిస్సాహస శత్రువు...బ్రెయిలీ బాణీలు రెప్పల దేహ వీధిలోకి మెల్లగ గర్భ నిడు
ఊయని అతికించి...నులివెచ్చని దుప్పటి తీగల్ని అల్లుతూ...పెదాల్ని ఊడబెరికారు-
నిఫల కథకి రెండో పేజీని మిగిల్చిన లిపి...ఇంకా చిక్కగా మాటల్ని...కట్టుడు రాతల్ని
వెదికి చిట్లిన ఆర్కెస్ట్రా...నిస్సంశయంగా ఉబికిన వెదురు గొట్టంలో నీటి తుంపర్లు
గెల్చినా గెలవని మృత్యుశేషంలోకి నూనె దిగులుని వాంఛి...మరింత మంట భగ్గుమన్న-
ప్పటి నుదుటి పూరకాలు సన్నిధిద నిత్నంలో కాల్చిన కాగడాల భూమిలో రక్తం
ఊరిన భయగుండంలో ...చేదుగా తగిలే యత్నం గజ్జెల ఊదనలో కంటికి
చెప్పుకోని రంగుల్ని చేర్చి...హఠాత్తుగా తెల్సిన సమయశైలోల ఊహ్యాళ...
పొడిబారిన వాన...బీడు పడిన నిర్మశాల...అతిథి లేని నీటిగది...నిప్పు

పగలని పెదాల ఘాటు...మోయలేని వాక్యధూళిలో చర్యల లగు గుణాలు..
ఎడారి రొమ్ముపై సృష్టి చేసిన హత్య....భూమికి కట్టిన రవిక..బొద్దు కుచ్చెళ్ళ
లో దొరికిన గొడ్డలి....రక్తం పీల్చి నింపిన నల్లముఖాల అరుపుల ఊబి...
చీకటి విరిగినపుడు...రైలు తగలబడుతున్నప్పుడు....భూమి లోపలి చోటికి
గోడల్ని పిండినపుడు..కాగడాల్ని నీళ్ళల్లో ముంచినపుడు...చనిపోయిన దేహాలు
దుఃఖ విశోధిని...మృత్యు విర్లాపణి...గ్లానిత ఛాయంలో తోడుకొన్న శిశిర
లిపుల్ని సర్దుకొంటూ...పోగొట్టుకొన్న రెప్పల మొవ్వలింతలో చేతి రంగులు

• • •

నిద్ర చనిపోకముందు...చలన భద్రతకి తలుపుని నింపిన మాట తోడుకోక వెనకే...
చితి చిత్రాన్ని పడగొట్టిన ఖాళీల్లో కంటి సొనల్ని సర్ది...పొగల రొద..
శ్రద్ధగా మోసిన దుఃఖ కనబడుతున్నప్పుడు... మృత్యువు వెనకే నడుస్తూందని
తెలిసి తిరిగినపుడు...నిర్మశాల కలవరపాటులో దీపం స్వచ్ఛయం..
కాల్చిపోసిన...నీరు నింపిన...రవ్వలగుడి మింగుడులో లొంగిపోని భూల గొంతులు.
చిత్ర ఆయుధంలో ఆయధ మాయం గుచ్చిన ముఖం ఎటూ చెదరదు
బద్ధకంగా నడుస్తూన్న కాళ్ళ దూర వ్యవధిలో...గది చూయించిన కాఫలాలో..
పెదాలు చిప్పిల్లిన నదుటి బాకుల సమాధి మృత్తకాల్లో...పాటలు-
కుంకుమ లిపి..వాన తొడుగు...సగం మృత్యువులో సగం..చెరిసగంగా పంచే నిద్ర
ఎత్తిన ఇసుక తౌనల మూటల్ని మడతల కింద్ది....ముఖాన్ని ఎరవేస్తారు-
తన మాటల్ని ఇక్కడే కడిగిన చప్పుడుకి...కంట్లో నీరుగా దిగిపోయిన సహన
శిరోర శృతులకీ...రెప్పలు గజగజలాడుతూ...తగిలించుకొన్న ఊపిరి చింతలు
మోయలేకపోయిన యాయారింతలు..మరింత దగ్గరగా పొదుపుకొన్న తలల్ని
పండిస్తూ...చూపుల్ని మళ్ళీ దున్నాక...మెత్తని మట్టిలో కంటిపెట్టెలు...
చిత్ర సహస్య పడి లాంతరులో పొగ కలని అప్పగించాక...నిద్ర లేదనిప తాన
చీరని అడిగి తడిపి పడుకొన్నప్పుడు....తెల్లని పొగలా అల్లుకొన్న బెంగ..
అతను నన్ను గుర్తిస్తూ చేరుకోలేదు...రెప్పల మొండెంలో రక్తం...నేను తనలోనే
ఉన్నాను....ఉన్నాననే కాగడాలతో హెచ్చరించి...కలవాలని వెళ్లాను.
సగం నలత మాటల ముసుగు..ఎంతకీ చాతగాని నిశ్రామిత దేహాలికోచంలోకి
నిషార్షణ శృతుల్ని తీర్చలేక...చీకటికి నిర్మశాలలో కొట్టుకొంటుంది
దేహానికి శత్రువుని చేసే కల అద్దాలలో...నిశానించి రొదిలిపోయిన నురుగుల గుడ్డుని
లేవదీసి...రెప్పల్ని ఇలా భరించాక...నిందించిపోయిన శత్రువు గెలుపు...
తనప్పటికీ తన శిక్షని తనే ముసుగేసుకొని చేరుతూ..మేకులు దించిన అద్దంతో
మంటల్ని పురెక్కించాక...తేలేకపోయిన రక్తహంతకుడి నివాళి రొచ్చు
శిధిల చత్రాన్ని తాగిన మృత్యు నిశీకరణ నిట్టూర్పు కన్నా చిన్నదిగా ఉండి దేహం
నుంచి దేహ విఫల పతాన్ని రుద్ది...సగం సగం మృత్యుతాల్ని చూపిస్తూంది
ఆవహించిన అతిథి జయిస్తూన్న మంగళస్థూపంలో వేలాడే గజ్జెలు మెడకి ఉరిగా
బిగుసుకొన్న వెదురు చితి-నీటి శిలం కాని ప్రవాహశీల సాగుతుంది
దధీహ అల్వార్పు...చేలా విలన కట్టుతాడు..తేలిక మిళాలకై నేర్పు ...పగిలిన
నిత్యభూమికి దోసెడు దఃఖాల దూరంలో మరో శరీరం వెల్లకిలైంది
నియాముఖ పరస్పర పాళీల సిరాకుండలో కాళ్ళని ముంచి చిత్రసుధ నిలువు-

గోడపై నడుస్తూ మృత్యుసగంలోని దుశ్నకి పొగబెట్టిన నిద్రలు
తన రంగులు సిద్ధం చేసిన స్థలంలోకి ఇంకా చేరుకోని సమాధి ...వెలిగించిన
తలుపుల ముందు సిగ్గు నటించి దేహం కట్టుకొన్న నీటి రుణాల బరువు

• • •

తత్సాహన చీకటికి పరిభ్రమ ముసుగుని కప్పి ...రెండు జడలుగా అల్లుకొన్న మృత్యు
వాహీ ధృవయాత్రలో గుర్తించబడని నీటిముఖాలు చెల్లా చెదురుల
బెదురులేని శిల్పమైలల మహాస్నానంలో నిర్మశాల కాపాడుకొన్న చీకటి....అతని
కళ్ళల్లోకి కుంకుమ వానై పాడుతూ...రెప్పల బిగువులో కుచ్చెళ్ళు సర్ధింది–
చిత్ర నీళ్ళు పోసిన దీపం భగ్గుమని...మసి అంటుకొన్న గోడలపై కుంచె కదుపుతూ–
గ్లాసులు బోర్లించిన నవ్వుతో దేహం కడుక్కొని అతనిని రమ్మంటుంది–
ఆయుధం సిద్ధం కాకముందే యుద్ధలిపిని పరిచయం చేసే మృత్యు నిస్త్రారతలో
కొంత మారిపోయిన ఆకలి చిత్రం కలిసిపోయి..కథ జరిపిస్తుంది
ఒరిగిపోయిన వీరభూమిలో దేహ నిర్ధాంఘ ధాలన కట్టిన మూలల్లో ...మృత్యుతాలకి
కప్పిన చీర......అలిగి తప్పించుకొన్న తలుపులపై గొళ్ళాలు నల్లబడతాయి
అతనొచ్చి వెళ్ళాడని సృష్టి వెలుగుని కూల్చి....నిర్మశాల దీపంలో గాజు చీరని
చిదిమి...మోగిన అరచేతుల్లో రక్తాన్ని అలా వదిలేసి...దేహం తెచ్చుకొంటున్న
నెలలు ఊడ్చిన రెప్పల్లోకి శూలం దించుచూ....విరిగిన మెట్టుని పైకెత్తి చూపించి....
భూమి నిర్మశాల పొత్తిళ్ళల్లో దీపం ఉంచి....ఆర్పకుండానే ఏడుస్తుంది.
సృష్టి చితిరంగుల ఊపుని...తెలియని చిత్ర గతాల మత్తునీ...కైఔపుల ఒత్తిడీ...
దాచుకొంటూ....మృత్యు పరిభ్రమ ముసుగులో చీకటి హత్యగా చేస్తాడు..
శత్రువు దేహానికి దగ్గర కథ– నిర్మశాలని మరింత గెల్చి ఓడిపోకుండా రంగులతో
ఊపిరి దాచుకొని...శబ్ధాన్ని నిలువరించే కలలో నిలబడుతుంది–
సగం ముసుగు మృత్యుతాల పరిభ్రమ....నడక తగిలపడ్డ రోతకు...నిస్వరణ అంచులు..
మరింత సాగతీత ముఖాల్ని దగ్గర చేసుకొన్న నిద్ర కూటమితో మిగులుతాను–
మాయాచక్రం దిగబడ్డ మట్టినిండుగా చీరల్ని పాతి..కుచ్చిళ్ళు పోసి..దీపం ఆరబెట్టిన
కంటి చుక్కాని తుడిచి ...పూలరొత్తిని మోస్తూ....వాకిలంతా చీకటి నింపాం–
మొదలుకాని మరో లిపిలోకి పేజీని తిప్పి...రేపుని కడదాకా సాగేసిన నిద్ర కొరుక్కొని
ఊహరిక్తలు సర్ధుకోలేని పెలవరపాటులో శరీర నిరూపణ మొదలుపెట్టాం–
మరింత శిధిల ఘర్షణతో...చీకటి అలసతలోని మృత్యుతాల నిద్రతో...టోకు తెచ్చుకొన్న
మంగళదీప చెమ్మలో పూరింతల దుఃఖభయంతో...రెండుపక్కలా చీకటి–
ఎర్రబడ్డ సాయంత్ర ధూళిలో...చీకటి కట్టిన పల్లకీల మార్పులో....ఇంకా తెల్లారని
భయాల గుంపులో అతని ముసుగుని దాచుకొన్న మృత్యుఫీడనల గెలుపులో...
తీర్చుకొన్న శిలలు...మరిన్ని జాగ్రత్తల నలత మాటల్ని గుప్పుకొన్న శిలలు...
సర్దుకొన్న కెరటాల తొల్చికత కుట్రలో దొరికాక..కూనిరాగాలు తీస్తారు–
మోసగించబడ్డ రైలుకూతలు– నల్లపొగల చెట్టులో తెల్లని పాట...హోరు సమాధి–
తెరుచుకొన్న చీకటిగేట్ల వెనక ....సగం రోతమిల మెరుపు చిత్రంలో లిపి...
బ్రెయిలీ బాణీల మూటని విప్పి కుప్పపోసిన శత్రు నిద్ఘాటనలో...రంగులు పెకిలి
పోయిన శిక్షాంథర జన్మ పుడుతూ...గడిపేసిన రాహ్యాలీలని కట్టుకొంది–

• • •

నేను సగం నలతను మోసే మృత్యుతాల మాటని తిప్పి...చూపుని కడుగు
కడుగుతున్నప్పుడు రెప్పల సుడిని ఏకం చేస్తూ దేహం తాల్చుకొన్న చీకటుల బరువు-
మృత్యుముఖంపై రంగు పిండి...శరీరం గతం కలిపిన వర్ణశోఖంలో నలుపు కలిపి-
చీకట్నుంచి చీకటికి తన నిచ్చెనని చేర్చి...చిత్ర తన చీకటి చితి రాసింది
విశ్వసమ్మోజ్‌లో నిష్ఠుర చీకటి దేహంలోకి తేలి...వాలుతున్న తేనె మడుగులో దాహంలో
కొట్టుకొని...తేలిపోయిన శరీరాన్ని కాలుస్తూ కాగడాల ఊబిలో...నిర్మశాల-
భస్మరుణంలో శూలస్థిరతకి సిగ్గంపడుతూ ...కొక్కానికి కట్టిన రైలు చక్రాన్ని ఊడ
దీస్తూ....చీకటికోతని బిగించే కూతలో తలవేరైన అనువు-కట్టు తెంచింది-
బొంగురుపోయిన చీకటి సిగ్గుపడుతూ....వినయధారణ....శీలకుమటన మామూలై..
మాటని మరింత చీకటికి చుట్టి...నీళ్ళు పోసి...మృత్యువుని నిమిరి..విసురుతుంది
హఠాత్తుగా అంతా జరుగుతుంది-నిమిత్తమూ రహస్యంలోకి ముడుచుకొని శరీర
నిలురీతని పొంగించి...రక్త సలసతలో రంగించి...చిత్రభూమిని తీసుకొంది
మంచు కప్పడిపోయిన దీపాల పల్లకీలో ఆమె మరో దేహం...తన శరీరం ముక్కలై...
రక్తగుహలో చనిపోవడం తనుగా చూస్తూ...చీకటిలో నిశ్చల మవుతుంది-
కుమిలిపోయిన పగ....స్పృహ తడబడ్డప్పుడు పెదాల్లోంచి లిపి లేని పాట ఎగురుతూ
రెప్పల చాటుగా నీటి మోదుల్ని పాతుకొన్నాక...చీకటి తలంపుని ఆపలేకపోతుంటే
అదే పాటకి శరీరం లిపి చేర్చి...శృతం కాని రెప్పల బరువులో..కట్టేసిన
మృత్యుతాల దూరంలో....తన క్షేమం విడిచిన దుఃఖ గండాన్ని చూస్తూంది
రెప్పల గడించిన నలతమాటల శిక్షణని...నీటి బొట్టుగా దగ్గర చేసుకొన్న గోడల్లోకి జేర్చే
ఓదార్పు గత్యంతరంలో మోసుగించుకొన్న చీకటి విల్లాపకణం జాగ్రత్తలు.
విచ్చిత్తి కెట్టిన లిపితో రంగులు పెనవేసుకొని మంగళశాపం ఒకింత దగ్గరలో
కాన్వాష్‌ని చుట్టేసిన గోడల్ని తగలబెడుతూ...కల శిథిల్చిన నిద్రనిప్పు
ఉడికిపోయిన మృత్యుతాలతో తలమునకలయ్యే జ్ఞాతాంతంలో మరింత
నలుసుకొన్న చీకటి గోళాన్ని ధరించి శరీరం గడించిన యజ్ఞదీపంలో రంగులు
చీకటి నిశ్చలించినపుడు....మృత్యువు రెప్పచాటులో కదిలినప్పుడు....రంగు కల మెరుపు
లో సర్ధి మసకబడినప్పుడు....దేహసోదాల్ని తగ్గిస్తూ గోడలు నలతపడతాయి
రైలు బొబ్బరింతల్లో కలిసిపోయిన మాటలు....నలత గుణింతాలు...నీళ్ళు పూరించిన
పెదాల నిద్రఘాటులో ఎర్రబడ్డ సిగ్గుతో....నిర్ణయం గాలించే చుక్కానీ పోతలు
శత్రువు తన గదిలో దుప్పటి కప్పి దాచిన రైలులోకి దీపం విసిరి..పొగ ఊదిన వంతెనని
కట్టి లోయని చూపించి...మృత్యువులోకి లాగేముందు శరీరం పోగులైంది.
నొప్పితో ఉడిగిపోతూన్న రాగ్ధ సలీశం...శరీరంతో కట్టుకొంటూ పోయిన నిర్ణయ
విషార్ణలో తడిచిపోతూన్న దేహనిశీలం..స్వేధరాళంలో శరీర గుట్టు-

• • •

పరిభ్రమల వశ్యమోతలో నలత ముసుగు మృత్యువుగా తెరలు కడుతూ...నీటి పునాదుల్లో
నిచ్చ చర్చిత అసహదీర్ఘ చాయా తంత్రంలో...మరో శరీరాల గాలి గుండం-
నిదానమవుతున్న మృత్యుపాత్రలో....నిలువుగా దాటిన ఊచల జైలులో...రుణంగా
ధరించి గోడల చాటులో రెండ్నిమిషాల విషచర్యగా 'లిపి' కలుపుతుంది-
దేహం నితారు పేజీని రాసుకొని....వీలునామాని చూస్తూ...శాపభరితంగా నిఒరుపాటున
చిత్ర ఎడారిలో నిచ్చెనల ప్రవాహాన్ని గ్లాసులు అడ్డుకొంటూ...వేడయ్యే రంగులు

దుఃఖం నుంచి వేసారుతున్న రెండో ఎడారిగదిలో...శత్రు ఛాలనల ఛాపాన్ని గీస్తూ
తను వద్దనుకొన్న మరో దేహం దీవిలోని....శరీరంగా...ఊపిరితో కదులుతుంది
కలల్ని పోసుకొని....రక్తాన్ని తాగి...నీటిలో ఆవిరై...మట్టిలో దీప ఊయల లొల్లాయి
లిపిగా మూర్ఛనపోయి....గతం విసిరేసి...అద్దాలరీవి గాయం నడుస్తూంది-
నలత మృత్యుతాలు-నిశ్చలత లేని అస్థిర రెప్పలో గూడు కట్టిన దుఃఖ సశీతల
రాశిగా గడ్డకట్టి....బెంగగా చీకటి కలల వెలుపలనే కాళ్ళని ఉంచింది-
శరీరం మిగిలిపోయిన శూన్యనిర్యాణం...మృత్యుదేహాన్ని వినిర్మించి...ఇంకా
తడుమాడుపోయ్ ఊపిరితోవలో చిద్రులయించి...నడిచిపోయింది
వదిలించబడ్డ సహన గుంజల్ని పాతుకొంటూ...నిర్మశాల శిలా కథనంలో రంగు
రేక చీకటి నులుముతూ... చలన గతి నడమర్చిన శరీర నిందలపై...
శిలాహ్య శూన్యంగా చిప్పిల్లిన గంభీర మాయ...మృత్యు స్త్రీ వెదురు చిదిలో
వశోధిని ఒక కౌగిల్నించి రెండు పెదాల్ని లాక్కొని....స్పృహ తప్పింది...
శరీరం చూసిన మట్టి స్నానం....కాలిన ధ్వనితో....నిటారు కలతో...గొంతు
మోహరాల్లో....పాట శిలలుగా చుట్టుకొన్న దేహాన్ని కప్పేసుకుంది

------------------×----------------------

## 3. నైశూన్య మాయా మాయలు...చిత్ర దేహ శిల్పం....నెలల దీప గడువు

తేనె గదిలో చీకటి చిత్ర దేహ శిల్పంగా విచ్చుకొని కలలోంచి తడిపే హంతకుడి
రడమూ మరిలేని హద్దులపై నూర్పిన రంగుల్లో పొడిచిన మృత్యువు
ఫలపరించిన గదుల శూన్య మాయలో....రంగుల లిపి బాటలులో ....తన మృత్యువుని
స్పష్టదీపంగా నైశూన్య మాయా మాయలలో కొట్టి...నిర్మశాల రాసుకొంటుంది-
లిపి లేని దేహంలో చీకటి నెరిసిన మెట్లు.......ఆఖరుగా లేపిన మొదటి సమాధి
గేలానికి దీపం కొడిగడుతూ...పెదాల ఘాటు ఊపిరి రంగులోకి దుప్పటి కన్ను...
కమ్ముకొచ్చిన నిర్మశాలల పుట్టుకలోకి....లిపి చూచాయగా ఇచ్చిన సంజ్ఞ కేకల్లోకి
ఊపిరి తునకల్ని పేరుస్తూ నదిని దాటే చీకటి మూకలు...నెలల దీపగడువు
ముగిసిందని వాళ్ళు...లేదని తను కాన్వాష్‌లోకిదూకిన అద్దాల వంతెన...
అక్కడే కాలుతున్న నిచ్చెన....గ్లాసులు బోర్లించిన సమాధిపై పొగలు
శత్రువు కనబడని కంటిలో మృత్యు పరిధిని కాల్చే గజ్జెల చప్పుడికి....గొంతు
లోనే వణికిపోయిన బాటల్నీ...శత్రు రథాల తుప్పునీ...మూసేసారు.
తలనిండా తురుముకొన్న చీకటి అక్షింతల్ని తీర్చి పుట్టు నిండని నైశూన్య మాయల
శుభ్రం చేస్తూ దోసిళ్ళలో రంగు కలిపి మృత్యువు చేయించే నిర్మశాల స్నానం
గుప్పెడు మట్టిగా... దోసెడు రంగులుగా... కాసిన్ని చీకటి కలలుగా... లేని శరీరపు
ఏడుపులో పోలిక లేని ముఖంగా ... ముసుగులో మాయమయ్యే తలలాగా ఉంది

• • •

చిత్రమాయా మాయలగా మారుతూ ... దీపగడువులో నెలల్ని మోసాక...అద్దాల
చీరలో గాలి తప్పినని పోసి... పరువులతో ... ఆశ్చర్య నది నిండా దీపాలు
సరిగా సర్దుకోలేని ఊరటపు చర్యలు... ఎడబాటులో నురుగై.. నుదుటిపై దిద్దిన
కుంకుమ రాతని మోస్తూ... స్పష్టం కాని పెదాల రసాయనాన్ని తాగేసింది
కనీ కనపడని అవస్థ ముగింపులో మరోచోట సమాధి నీరుని నింపిన త్రాసుల్లో
రంగులు కలిపి.. చిత్రసుధ కట్టిన బ్రెయిలీ బాణీల్లో పూర్తయ్యే నెలలు
కొంచెం జలధరిస్తుంది-కొంచెం పొరబాటున నీటిని చిందిస్తుంది.. రేపు మరింత
జాగ్రత్త పడి... అటుగా మూల గదిలో లాంతరు లోపల నిద్రని జయిస్తుంది
నిలాదయ శత్రుసొనల్లో చీకటి పంచిపెట్టిన వాన పొదుగులు పిలడుతూ
దేహస్నానంలో చమర్చిన రంగులతో నిద్ర దీప పాపాల కలని రాస్తారు
పాడు మడుగులు.. పాడుబడ్డ చీకటి కల్లాలు...నీరు దొరకని దీవులూ...పడవలు
బోర్లాపడ్డ ఒడ్డు ... తోసి తీసుకొంటూ ...జోడించుకొంటూ వెళ్ళిపోతాం
శత్రునిర్భేద్యంగా గోడల్ని పగలగొట్టిన పాటల వెదురు మువ్వల్లో ఖాళీ చిల్లులని
పొడిచి పొడిచి చీకటిలో తిప్పి పొదల్లో తప్పి కన్నులొచ్చిన పల్లవి
హంతకుడి రతి ప్రమాణంలో ఎగుస్తూన్న నీటి గవ్వల కెరటాల శబ్దాన్ని ఉడకేసి
తలుపులో బిగించిన హెచ్చరికల గంటగా .. చిత్ర దేహశిల్పం కనపడింది

• • •

మాయామాయల దేహశిల్పం శబ్దంలేని శబ్దంలో .. శరీరం లాక్కొన్న నిద్రలలో
మృత్యు సశీల మోక్ష బిగువుగా తన చీరకి మట్టిని తాపడం చేస్తుంది
సమాధి నిద్రలో వెక్కి వెక్కి చెప్పిన కలలో భూమి రక్తాన్ని దున్ని దున్ని

తీసిన దీపాల గుట్టు దీవుల్ని చీకట్లో కప్పుతూ.. అతనికి అప్పటికే తెలుసు
కల నిహారమూ... నిందించి వెదుక్కొన్న మాయాశీల రహస్య పైత్యమూ..ఒకరిలో
మరింత ఖాళీ చేసిన దేహ వికలపు ప్రాయా నిమిత్త సహమిత ద్రవముం
కరిణి చుట్టుకొని పట్టుదప్పిన గతంలో నిండుకొని.. తలలో పెట్టుకొని... కం
బోర్లించి గ్లాసుని సర్ది వెలిగించినపుడు... నిర్మాయశాల పరాయి కొత్త
దేహ నిఘ్రూచీ నిర్మాణ వీహ్యంలోకి తరుముట వెళ్ళి...ఒడ్డుని తాల్చిన పాటలో
శత్రు గోడని రంగుతో చిత్రించి దేహం పట్టుకొన్నాక మృత్యు వగుర్పు
ఇప్పటికిది తన అనుకొన్న నిందగానే ఉంది..తన అడిగిన చోటులోకి వెదు
క్కొంటూ వీళ్ళు పోగొట్టుకొన్న దుఃఖంలానే ... అద్దం వేళ్ళాడుతూ ఉంది
బరువెక్కక ముందే కూలిపోయే గ్రహణ చర్యకి.. మరిన్ని నిందల్ని వడ
పోసిన భయశాలలు గుమిగూడుతూ... భూమి నడకలు చెదురుతాయి
హంతకుడి లాంతరులో పచ్చని రక్తం కారుతూ.... నడకల బూజులోంచి
రక్తం పీల్చిన మాటకి పాటని జోడించి....చీకటివీధి కూలింది

• • •

నైశూన్య నెలల దీప గడువు... చికిలించబడ్డ చూపు తరుగులో మరింత
దగ్గర పడుతున్న సృష్టి నీహ్య తరత్వాన్ని ధ్వని పర పరంగాల్లో పర్చింది
శత్రు నిర్మాణం దగ్గరగా ఓడిపోతూ... నిర్మశాల చేయించిన దీప దారిలో ఊడిన
కన్నుతో పెదాల్ని చిల్లుపెట్టాక...చిత్ర ధూళి పై కత్తిని నీటి పూనకం.
నెలల దిగబాటు దాడి... ఒత్తి తీసిన సన వేళ్ళ తీపు...నుదుటి మోతల దీప
శీరుల నేత...నిద్రలేని సావహీత గండం దాటిన చీకటి దొరుకుతుంది-
సాధన లేని చీకటి రుణంలో తేలికపాటి మృత్యు సోయని నిమిరుతూ...ఇంకాస్త
దగ్గు తెరని గుప్పిన పొగలో నల్లని జడవేసుకొన్న... నిలువు రైలు
రెప్పలు మిరుమిట్లు చిందుతూ...చూపు చీకటి చట్టంలో వెనక్కి వచేస్తూ...
దోసిలి నిండిన క్షేత్రశాల కక్ష్యల్లో తోడిన శరీరాల ...నిహలత చిక్కు
పూర్తిచేయలేని....ఇదీ అని నిర్ణయించలేని...ఇంతే ఐన గతాన్ని లాగలేక..
చీకట్ని ధరిస్తూ....బిరుసెక్కిన మాయల గడువు సిద్ధం చేసుకొంది
సూచీ నిశ్చయం లేని... అనుకోక చోటులేని భయనీల అర్ధాంతర పణస్థిరం...
స్త్రీ వాగుల్లో కొట్టుకుపోతూ...దీవుల్లోకి గొంతు చించిన కేకలు..
ధూళి ఛాతీల్లో నిర్మశాల ఫలించిన పొగ చిత్రాల మసి గొట్టాలు...గొంతు
నిర్మాణంలో చీకటి విసిగిపోయి..మరిన్ని గోడల్ని తెరిపించిన నీటి రక్ష..
ముఖం తిప్పుకొన్నా... ఊగిన అభాండాలపై..ఇదే అనే దేహసైగని చుదుతూ..
వాళ్ళకి కనబడుతూ వెళ్ళిన మృత్యు భ్రమణంలో.....నిర్మశాల
దేహశిల్పం దీప గడువుకి...చీకటి కాల్చిపోయిన నల్లచీరలో...రవిక ముద్దల్ని
పిండుతూ...గాజుకూపంలో వణికిపోతూన్న గొంతుని తొక్కుకొని...
నల్లని నలతలు కలిసిపోయిన గాలిపునాదులో... వెలిగిన పాటల్ని ఆర్పేసిన నుదుటి
చీర తూరాంతాల్లో...నిర్మశాల తొలిగించిన గోడల నీటి ఊటల్లో-
చల్లని చల్లారని మరకలు....ఎత్తైన కిటికీల్లో తెగిన ఊచలు..నిలువుపాటి
దీపస్తంభంలో వొంగిపోయిన వెల్తురు...నీరు తోసిన బడిగంటల హోరు
తురాయి బొమ్మ...బూరాల ఛాతీ...బుడగలకన్ను...నారు పోసిన భూమి

నిందుదనంలో కల దిగిన కాలివేళ్ళ మంట...సారారిపోయిన మెట్లు...
నడక నడకకీ ఒత్తిగిలి రాసుకొన్న నిర్మహ శీలభత్యంలో....నివస్త్ర రాజీల
దుప్పటి అడ్డులో రంగుల్ని దాచుకోలేని గుప్పెడు మాయాశీల దాగుడులు
నిర్మశాల బాహువించిన గొలుసుల్లో తప్పని చెట్లు...నీటి గానుగలో గోడలు–
మజ్జైన దీపాల పాతగుడిలో నీటి తెరువుని తవ్వే నిర్మశాల గునపాలు–
హంతకుడి నూలు దీపంలోంచి బయట పడ్డ రక్తపు చీర, నీలం గడికంలో
ఇరక్కొన్న ఇష్పం ఇరుకు...తన తలగా సమాథిపై  సూచీగా వేళ్ళాడుతూ..
ఊపిరి నెలల దీప గడువుని కాగితాల్లోకి ఇచ్చేస్తూ...చీకట్లో భజ తజ
లాడుతున్న రైలు స్థలకార్యంలో...మరింత దట్టంగా నీటి రాశులు..

• • •

నీటి దక్కిలింత...నైశూన్య గడువులో తిరిగే హంతకుడు...దేహాన్ని మరిగించి
తీసిన రంగుల..పొంగుల...ధధీత నిర్వాణంలో కరుగుతున్న కథలోకి
లో చూపుతో కర్రని దించి...స్థిర పర్చుకొని వెళ్తూ....ఆమె శరీరపు గాజు ఫలకాల్ని
చూసి...మృత్యు శాసనం విర్చిన పొగ ముడుతల్లో చిక్కుకు కొన్నాం..
చీకటి తన కత్తిని ఝుళిపించి...తన చెమటని నేలకి పోసి....తన రంగుని
కాన్వాష్ లోంచి నాడుతూ...అతనొచ్చే లోపే సూచీ గుర్తుల్ని తుడిచెయ్యాలని
నాలిక తెగిపోతుంది...నుదుట్లో దీపం కారుతుంది...దిగిన కత్తితో
కడుపులో నెలల గడువు ముందే గుక్కపెడుతుంది...హారతి వాసన కమ్మింది
మృత్యువు విర్చిన నిర్మశాల అడుగు పెట్టింది...రంగు తమకాలు సన్నని పిలాల్లో
మృత్యువునే అరగదీసి....ఆనక వెలిసిపోయిన చీకటి నుండి చనిపోతాయి
నిర్ణయం నిర్మాణాన్ని ఆపలేదు..ఆపద దహనశీలాన్ని కట్టుకోక..బయట
సిగ్గులోనే తెలియకుండా ఉండిపోయింది...రెప్ప గడువుని ఊపిరిచుట్టి
నింపాదిగా సమయం రాజేసిన నిప్పుతో...దేహం చలించిన గడువు బాటలో
పోగొట్టుకొన్న దీవుల రజ్జుతో పాడైపోయిన నిర్మాయ చితి ఆరింది
ఇంకా ఉడకబెడుతున్న చీకటి... ఎవరి కోసమో అని దాచిన కల...నిల్లాత
దోసిలి అడుగుల్ని కాగడాలతో కలిపి...మృత్యుఛాయల ఉత్సవంగా
నిద్ర రాజంతాల్ని ... చిత్ర కావలింతల్ని...రంగులు చేసి..గోడల్లో తిరుగుతూ
పగిలిన గ్లాసుల గుట్టలో కషాయి నీళ్ళని పోసి..గొంతు నాకుతుంది

• • •

నిద్ర రావలీలు...పెద్ద చీకటి..నూలుగోతాంలో రాలిన నిప్పు ముద్దల్ని మింగేస్తూన్న
పిడుగు దేహ సంకోపంలో మృత్యువు చెక్కిన నిర్మశాల ఇచ్చేసిన కల..
రెప్పల్ని ఎగరవేయమన్న పాటతో.. నిద్రల్ని కడిగేయమన్న దీపంతో ...కలలు మండుతూ
సగం కురిసిన మాయా వానలో కుంకుమ తెరల్ని కట్టిన బ్రెయిలీ బాణీలు
ముద్రలని చీకట్లో నిర్లజ్జ చేసి... చెట్ల తడిని దులుపుతూ...పెదాలకి అందించారు..
నిశ్చల మహర్ధ మంథనతో చనిపోయిన ఇంటిలో కాగడాల పిలుపు
అతిథులు జారబెట్టి వెళ్ళిన హడావుడి...నిభల సాయుస్సుల ధూళిని దులిపి...
నీటి తర్జుమా చేస్తూ...మరీ కనిపించని ఆయుస్సుల్లో గదుల శిక్షణ..
నిఫల నిపత్తులోకి..అడిగిన నీటి రొత్తుల మట్టిలోకి...విడిపోయిన తలుపుని
ఊడదీసి...పక్కని మెట్లని లాక్కుని పెడుతూ....మరింత కావాల్సిన చీకటి–

ఎవరో స్పష్టం చేయకుండా రారు – రంగు నివ్వకుండా ఊరుకోరు...మృత్యువు చూడ
కుండా వెళ్ళిపోరు...అతిథి లేకుండా కట్టుకోరు...నిద్రని కాలబెడతారు
ఊపిరి సంక్షోభం....చూపు నిరుత్తరణంలో గాల్పు...చిత్ర దర్శనలో జిగురుసాకులు–
నిద్ర వెల్తురు మరకల్ని తొక్కుకుంటూ...శత్రు వంచనలో మాయ చేసింది–
మాయీ నిశ్చల వైరం– మృత్యువు తన దీపాన్ని లాక్కొన్న సృష్టి కథనంలోకి–
కాళ్ళనిచ్చి...ఎత్తుకు వేళ్ళాడే కల నుంచి దూకుతూ... నిర్మశాల గుబులు

• • •

దీప గడువు నదుల ఉల్లింతంలోకి చేరదీసిన దుఃఖ గండాలలో....చెదిరిన..
ఇంటి నఖాల్ని....రాయని దస్త్రాల్ని బొబ్బరించి...వెల్లికిలై గతుకుపడ్డ కేకలు
శరీరాలు...పల్చని చీకటి తమిరిన దేహాలు – దీప గంభీరంలో తళుక్కుమన్న
భావుల ముల్లులని ఏరుతూ..కంట్లో పాలల్లా పోసిన చీకటి రవ్వలు–
చేతుల్ని కలలో తిప్పి...శరీరాన్ని వండి వడ్డిస్తూ....దూరానికి దూరంలో నా సమాధి
సరిపోలని గుర్తుతో...దీప అమూలనని కప్పెట్టి...మట్టి రంగుతో రైలు పోసిన
కాన్వాష్ల గుట్టలో చిత్ర దేన్నో వెదుకుతూ...గ్లాసుని చూసి స్పృహ తప్పింది.
హంతకుడి కత్తుల సంచీలో దిగాలు పడ్డ మెట్లని తొడిగి..చీకటి
నీటి సావలింతల...దేహ ఆవలింతల...నిద్ర ఖాళీల్లో...మహరత కాల్చిన ఆమె
గుణ...రణ స్థిరారం ఇంతే అని పెట్టుకోక...పాత గుడిని లాగుతుంది
భయాలకి...దృష్టి భయాన్ని జోడిస్తూ...శరీరానికి...దేహసృష్టిని తాగిస్తూ...
నిద్రని వేరు చేసిన కలని తీర్చుకుంటూ...శరీర విబేధంలో హత్య–
రాశుల బరువు...నెలల గడువులో ధూళి...నిర్మశాలలో నూనె కరువు...నిశ్చత
లో చేదు కణాల విచ్ఛిత్తి జరిగినప్పటి చితి..... హేళనల ఆయువు–
కాపాడుకొంటూ సృష్టి నమోదులో మాయీ మాయల...ద్రవ శైశవ నిరూణ గా
పల వరించిన చీకటి అంచుల బాటలో...గాలి నెమ్ముల పాట..
రాశి కల్లాట రక్తం చెమరుస్తూ ...పెదవుల గగ్గోలు తనాన్ని రాణించే చర్య
దేహంలో ఒరుసుకొని కట్టిన గోడల్ని నింపి...ద్రవ నివాళి సాగులు

• • •

పోలిక లేని భూమి మిగుల్పులో....రక్తం లేని దేహ భుజాల రగడలో పెదవులు
లేని దేహ గజాల ముద్దులో....చిత్రం లేని శరీర శబ్దాల గజ్జెలతో..
శిక్షృతా కక్ష్యాన్ని విడిచి...దేహ అరాంగన విష్పత్తి ముఖాన్ని సిగ్గులోకి
గడిపి ...ఊపిరి నిండిన రంగు కమతాల్లో శరీరం వండి...వెళ్ళిపోయారు
రంగులు దిగబారుతున్న హత్యతో...నిత్య స్తంభన కదలికల్ని కలుపుతూ...అవస్థ
నిమాణంలోకి వదిలిపోయిన గాలుల్ని కడుతూ...నిర్మశాల గడుసు హత్య–
ఆచూకీ లేని స్థలం... శరీరమూ – నేనూ ఒకేలా చలన ముఖాల్ని ఎత్తిపెట్టె–
తీక్షణికంలోకి చెదురుతూ ...దూకేసినప్పటి సరిహద్దుల్లో దీప కుట్రలు–
కౌగిలీ రాట్నాలు...బట్టని వదులు చేసాకే నిశ్రద్ధ వెడల్పుగా ...దూరంగా పడుకొన్నా
శబ్దాల్ని తడిల...ఇంకాసిన్ని లోయలపై ...దొరికిన తలుపుల్ని బిగిస్తారు–
పడగొట్టి తిరిగి కట్టాలన్న నిర్మశాల – బతికించి మళ్ళీ హత్య చేసిన పాట...
కాల్చి ...కంతల్లోంచి వేలి పూనకాన్ని రేపి కట్టుకొన్న వెదురు వీణల లిపి–
బ్రెయిలీల కుంకుమ వానలో అతిథి గణించిన నవ్వులతో....మృత్యు పాతర్ల నీలం నిద్ర

రెప్పల కతుకు పొదిరింతల్లో కాగిపోయిన మత్తుల్ని తాగుతున్నారు-
నింపేసుకున్న ....దగ్గర చేసుకొన్న ...స్నానంగా తీసుకొన్న ...మోగ్ధ నిపోత్నలని
కాపాడుకొంటూ...శిధిల చిత్రంలో శరీర రుణంలో మోగుతుంది-

• • •

ఎక్కడ గదులు అక్కడే శిథిలమై...ఎక్కడ రాతలు అక్కడే శాపమై...మరింత
వెలుగు రాళ్ళకి కట్టిన అస్థిర యాత్రలకి మరో స్థాన చలనం ధరించింది-
ఉరిమిన శలారీతిని ... అగమ్మ క్షీణ తత్తరపాటు....కీడుని కలపేసిన గమలతో...
నిరంతర సమాధి గీతానికి చిక్కిన శరీర రాతల్ని తుడిపేస్తూ...పాటలు-
నిరాల నిద్రఘోష నుంచి శరీరపోతలో తడిచి...కక్ష్యల గుట్టులో నిలించి
ఇంకాసిన్ని చిత్ర గొంతుల రంధ్రాల్లో రంగుల్ని లాగి..గ్లాసులు నింపారు-
మసకభూముల్లో మరింత దగ్గరగా రాని నొప్పిని చల్లార బెడుతూ...సంకెళ్ళ కొండపై
మెట్లని కోసిన దేహ చిత్రాల కరమోతని పిల్చి...వాళ్ళు వాడేసారు
తాల్చుకొన్న పెదాల నిలువు చట్రంలో...బొమ్మల చెలగాటం..రొమ్ముల బరువు
లాల్చీని లాగేస్తూ...ఒకటైన శరీరాల నిద్ర రంగులో కలిసిపోయాయి-
దుఃఖ గడ్డకట్టిన మృత్యుమాయ ఒరిగిపోతూ..నిద్ర గాబుల్ని నింపుకొని
తోడుకొన్న రక్త మోళీలపై..శరీరాల నిరాళింపు స్పష్టతా ముఖాలు-
లొంగిపోని కక్ష్యల వెంట దేహాలు గడించిన ఆవిరి కుండలు- మరో పాతగుణం
తెల్లార్చిన దూరంలో అతని దండనపై ఎత్తిపెట్టిన ఎడారినుదురుల వెలి
దుఃఖమూ తనదైన మాయామోహనా....ఇంకొంత రంగుల కైవస పతనమూ-
చెలరేగుతూ...దేహ చిత్రంలోకి ఒరుగుతూ..కంట్లో ఇరుక్కుంది-
నిద్ర వశ్యం కాని మరో చిత్ర చలనాన్ని పొదుగ్గా లేవదీస్తూ....అక్కడే ఆది-
నించే సర్దుతూ...కాల్చి పోసిన అనుమానాల దగా మాయమైంది

-----------------x------------------

## 4. ప్రస్వర స్థల తొడుగులు...నిర్లజ్జ కౌగిలి...ఆయుధ రాళపు మంట

సాయుధ లిద్ధగా కురిసిన ఎడారిని కూలగొట్టిన...నిరామళ ఆఘ్ఘ తెలిసిన
నదుల మొత్తాన్ని కలిపేసిన...దేహ చిత్రం పూర్తికాని నిర్మశాలల సమాధి
నిద్ర తెలియని అమోగత అలారింపులో కనబడీ కనబడక తననీ నా నిర్లజ్జ కౌగిలీ
రంగుల్ని విప్పుకొని..చేజార్చిన ద్రోహ తమకంలో శరీరం పూర్తి కాదు
గజ్జెల్ని చీరపై ఆరబోస్తూ కళ్ళు పురివిప్పినప్పుడు శృతి చేసిన మృత్యు కథలో
బ్రెయిలీ లిపిని సాధన చేసే నిద్ర సైకగథతలో ...ఏడ్వలేని పాట
హంతకుడి కనుసన్నలో...నిర్మశాల నీటి ధన్యకని ఎత్తి చూపుతూ...విచ్ఛిత్తి చర్యలుగా
ఎద్దడి చేసే నీటి పూనకాలు తాగించిన నదిలో పాతగుడి దొరికింది
కొంత అధీన గతంలో ప్రస్వర స్థల తొడుగులు మొదలై...శరీర నిరాళంలో కళ్ళకి
గంతల్ని కట్టి బ్రెయిలీ పొగలేశాక.. కల తలవాలులో నీరు..
నేను నిరపాయ సన్నని గృహ నిపుణుని దగ్గరగా వచ్చి ..చీకటి చచ్చుబడ్డ
మట్టి తొడుగులో కప్పుల్ని నిండిన మత్తు లోహాల శిల్పం కరిగింది
ఊహించి-నిర్లించి...ఘటించి-జోడించి...నేర్పించి-గాలించి...తటించి-తలొంచ
ఆయుధ రాళపు మంట నస కురిసిన కుంకుమ మాయల వానలో తుడిసింది

• • •

చిత్రం పొగగా దహించి లేచి...మాటగా చిట్లించి ఊగి... అతనికి చీకట్నిచ్చి...తను
దీపంగా ఇంటిని ధరించి.. గతినిండుగా మెట్లని కద్ది..చనిపోతుంది
పొద్దుపోయిన భయంలో దేహప్రస్వర స్థల నిర్లజ్జ కౌగిలి...సృష్టిపై పైకూర్పుల
బ్రెయిలీ బాణీలని పూర్తి చేసీ-చెయ్యలేక హఠాత్తుగా ఓడిపోతుంది-
విచలిత ధూళుల....పరస్పర వ్యతిరేక రాశుల..కక్ష్యా సమాధి మోసే నిర్మశాలల
ఒత్తిడిని కొట్టికొట్టి...రెప్పల్ని మళ్ళీ కప్పి...చాతీలోకి దించేసారు-
కస్సున దిగి...ఊపిరాడని చిత్రంలో...తేలికయ్యే శరీర అడుగుల్ని కాల్చుకొంటూ-
నిద్ర ధరించిన వాక్య శిలని కలలో మరిగించి...ఊగేసి పోతారు-
తేలిపోయిన లోయలో...నది సాణుతని తీసిన నుయ్యిల్లో....పాతగుడి తలలు
కొరుకుతూ...నీటిలో కాగడాల ఉత్సవం మొదలయ్యాక చూపు ఇచ్చెయ్యమంది-
కలలోంచి నిద్రలోకి....దేహంలోంచి మరపులోకి... చూసుకొని ఉలిక్కి పడ్డాక...పోయిన
చూపు రాక ఇచ్చేసిన మాటలతో నిర్మశాల ప్రస్వర స్థల మాయల్ని చూసింది-
తొడుగుల కౌగిలి-తనని మరింత దగ్గర చేసిన భూలు నిండీ క్షేత్రంలో ధూళి
పంటని దున్నుతున్న వ్యక్తశూన్య మిలమిలల్లో కాలుస్తూన్న వేడి-
పెద్దదైన వృత్తాలలో...నాభిలోంచి లాంతరుని బయటకు లాగి..దగ్గరపెట్టి తనని
పోల్చుకొన్నాక సిగ్గుతో...మరింత విపులతతో ఎగిసే..ఆయుధరాళ్ళ మంట
స్వేథ విడుపుల పూనకాన్ని పెట్టెలోకి తోసి రెప్పలకి గొళ్ళెం పెడుతూ....నిద్ర తల్లడిల్లి
నప్పటి దేహవంచనల చిత్రం ఎన్నో ముద్రలుగా కురుస్తూంది-
నిర్లజ్జ మంట...శరీరమూ-నేనూ నీరూరిపోతూన్న మంత్రాల పొడిని మృత్యువుతో
కలిసి నడిపిస్తూ...ఊగిన గురుత్వంలో తడిచి...రంగుల్ని అద్దుకొన్నాం-
దేహ నిరూణం-శరీర ప్రమాణత పగిలిన రశ్మితో లేని కదలిక- మాంస గానంగా

మొల్చిన చీకటి తాండవ గేలి– హేళన ముఖాలపై ఉమ్ముత్ను ఎంగిలి పాట
తుడిచే లిపి...కాల్చిన వణుకు..నడిచిన బ్రెయిలీ రాళలు...మోసిన ప్రస్వర తొడుగు
నాదైన యుద్ధ నగరంలో మరింత కురచగా మిగిలిన గది అదార..
మోసిన అద్దాల గడింపులో శత్రు ముసుగుని లేపలేని సృష్టి వ్యతిరేకంలో..
ఇంకాస్త రక్తం ముద్దగా కట్టిన శరీరం గొంతు నుంచి నిర్మశాల...
లాలి పడుతున్న చెమట గంధకంలో రక్తం ఉడుకుతూ..చూపు వేసారిన
లిపి మోయతలో బ్రెయిలీ సమాళాన్ని సర్దే...గోడల పిచ్చులు–
కలల ఆయుధ సెగ..నిపాయ స్థల ప్రస్వర నిర్లజ్జ దేహం కాని దేహంతో
నిలించిన దాడి...రైలు రొమ్ముల్లో చిత్ర పిండిన చీకటి మైల తుత్తులు–
నిర్మశాల ఘటం ఎత్తుకొన్న పూనకంలో గజ్జెలకొండ ఊరేగుతూ...తలుపు
తెర్చింది...దేహ నిరీక్ష తలవంపులతో హత్య మోసిన నీళ్ళలో రైలుని
మళ్ళీ ముంచుతూ...తేలిపోయిన దేవుల రక్త చిహ్నాన్ని తెరుస్తూ....బ్రెయిలీ
తొనకల కప్పులో ఊహ్యా స్థావళాన్ని మంత్రించి వాళ్ళలో కలవాల్సి ఉంది–

•       •       •

నిద్ర పట్టాలపై నిర్లజ్జ కౌగిలి ఊపిరిగా రాజుకొన్నప్పుడు...సర్ధలేని ఇంటిని
శత్రు స్వేథ అంచనాల్లో లిపిగా మోయించి...పాటని చదువుకొన్నప్పుడు–
మృత్యు బాహనలో ఆయుధ మంట ఎగిసి నుదురుని తాకుతూ...నిసారత మీర్ధ
విస్వరంగా దేహ ఘటనలపై శరీర కుదుపులు...దేహ తొడుగుల మృత్యువు–
నిద్ర జోర్లింతలతో.. తనని గుర్తించాలని మృత్యు పోతలతో.. మరో శరీరంతాగిన
రాశుల ముద్దలో తాపడం చేసుకొన్న గుర్తు రాల్నతల్ని తట్టి లేపిన శక్తి–ద
చీకటి నిరాధని...వెచ్చటి స్థల రాట్నాలతో నేసిన మృత్యుగతాన్ని  చీరల
పేజీలో గజ్జెల్ని చదిమి రంగులు..కాన్వాష్‌లోంచి మాట్లాడుతూ రేగాయి
కలబడి చుట్టుకొన్న....తెల్లబడి ఆకట్టుకొన్న...నిద్ర రాట్నాల తెర నీరిల్లుతూ...
శరీరం దించుకొన్న నిచ్చెన లోపలి తగాథాలో...అతిథి తట్టిన వంతెనలు–
కూలనివి....కూలినవీ కలిసిపోతూ...చీకటి ధరించిన బ్రెయిలీ ముఖాలపై
నిర్లజ్జ లిపిని చదూతూ...పక్కనుంచి నడిచెళ్ళిన మృత్యువుతో నిర్మశాల
ఇది తనది మాత్రమేనని అర్ధాంతరంగా మీదేసుకొని ....ఇంకాస్త చర్యనాలాలు
దహిస్తున్నా...దేహక్రతువుని చల్లార్చి...దేహధూళి మూటగట్టుకొని....
నిద్రరాజీలని కరిగించక....కాలుస్తూ....మృత్యుబాణీలకి రాజీలివ్వక తడుస్తూ–
నది ఇగిరినపుడు తన రక్తం పోసిన లాంతరుని తవ్వకొంటూ ఎదురైంది–
మృత్యువు దగ్గరగా లేదు–రాళ్ళని బోడుకోదు – నిద్రని నివాశం చెప్పుకోని
నీటి గదువులో హత్తుకొని తొందరొందరగా చీకట్లోకి వెళ్ళిపోయింది–

•       •       •

చీకటి నియంభ రాశులు...పేర్చిన శరీరాల గోడల మధ్యలో చిత్రాల గుట్టతో....
కప్పెట్టిన పిండం రాల్చేసిన నిర్లజ్జబాణీలు..చేతగాని వెల్తురి మృత్యుహేల
పడగొట్టిన ఎరుపుల యాతనతో ఇంకొంత ఇరుకైన ఒత్తిడి...బొమ్మల్ని ఊదుతూ
చలనభూమి కళ్ళలో...కాళ్ళల్లో...కడుపులో...గుండ్రంగా తిరిగింది.
చీకటి విరగ బోసిన మట్టిలో...బ్రెయిలీ కుదుపుల ఎడారిలో...నిర్మశాల పంపిం
చిన కల ఆయురాళపు కదుపుతో....నది బోర్లింతని స్పష్టం చేసింది–

పాతగుడి వీధిలో దుఃఖం మరలా తెచ్చుకొన్న ఛాతీల సంచీలో...రైలు నిండా
సన్నని చప్పుడుల ఛాతీ ఉంగల్ని పట్టుకొని...బోర్లించేసిన తలలు...
అతడు అతిథి....అతడు మృత్యువు దాటించే వంతెన...అతడు..చూపుని రాసేనిశాని
ధరించిన ముసుగు వెనక ప్రస్వర హత్యల స్థలనాన్ని చుట్టి పెడతాడు
మరొక జన్మ గదిలో భద్రపర్చి...సమాధిని తవ్విన ముందు గడపలో చేత్తు
ఊదుకొంటూ...బొబ్బలెక్కిన దీవుల్లో తప్పిపోయిన గుడిని వెదుకుతాడు
ప్రస్థరిత శిధిలాల దేహగాథని కప్పెట్టినప్పటి..గతం తల్లడిల్లిన చీకటిగా తన
తిన్నప్పటి నిర్మశాల పగటిలో పొగలేస్తూ...కెరటాల బిగువుని లాగేసింది
కొట్టుకొచ్చిన భయాల ఒడ్డులో...తల్లి కాల్చుకొన్న మృత్యువుల గుడిలో....లిపిని
రైలు పెట్టెలోంచి దూకించిన సంచీదు ఖాళీస్థలంలో ఊపిరి తొల్చివేత-

• • •

రెప్పల దేహ ఎడారిలో...కప్పలు ఎండిపోయిన అతిథి టీపాయి దగ్గర...గోడల్ని మళ్ళీ
సన్నగా కత్తిరించి...తరిగి...పోగుచేసి...ఓడిపోయిన నానిన హత్యల సంకెల
చిందాడిన నిద్ర సానువుల్లో...అల్లారిన గది అనుపోతల్లో...పొర్లాడుతున్న మృత్యు
భ్రమణాల్లో మృధుత్వ వికర్షణాల ఊపిరి కొలబాటులో...లేతరంగుల ఊచి
చీకటి వలసపోయిన బ్రెయిలీ కాండాలఅ మృత్యువుని చేజార్చిన చిత్ర వలయాల
కాన్వాష్‌లో రంగుల పరళిత శబ్దంతో ....కల తీసేసిన హడావుడి నిరు-
సాధిల్య తేలికతనాల బరువుకీ - నిరాళ్య బరువు దింతల ఇరుకుకీ- చికిలిన రంగులతో
పైననే కుదించి కాల్చిన లొవాగుణాల లోపం....ఆయుధ నిర్లజ్జ మంటలు-
దహనలీన విగత ముద్రతో అంటుకుపోయిన...నిల్చోలేక రాలిన తర్పణల్ని
కలుపుతూ- మరింత భూలు పొందుని కూల్చిపోయిన రెప్పల రశ్మి
ఆరిపోని చేతినీలపు కక్ష్యల్లో...గతిపోని రాతి గేలపు శిక్షల్లో...
తడి తడిగాలుల బ్రెయిలీ రోతల్ని కప్పేసుకొన్న...భయాల గడుసుతనం
మరింత మోసగిస్తున్న చీకటి లోపల...కొన్ని మరుత్న రాశుల లో అవస్థలో...
ఇంకొంచెం సర్దుకొని గుర్తుంచుకొన్న ప్రశ్నలుగా చెలరేగి తున్నాం...
దేహ గిరికీల కొట్టిన చీకటి ముద్దలు మెత్తుకొంటూ...శరీరం ఖాళీ చేసిన మొరటి
మునకల శబ్దాన్ని ఉడికించి...రెప్పలకి ముసుగేసి...రక్తం లాగేసారు...
రెప్పలు ...వాడితడినీ లాగేసిన చూపు పొరల సహాయచిత్రంలో మునకల్ని కప్పేసి
ఇలా మట్టి తఫనాలపై రాల్చుకొన్న శిధిల కక్ష్యల తొడుగులు
ఆయుధ కౌగిలి చీకటి నిద్రల దేహ వంతెనలో శరీరం ఓడిపోయిన ద్రోహ చింతనని
దాటుతూ శత్రువు కూలిపోయిన ఇసుకలోయల్లో బ్రెయిలీబాణీలు
చితికిపోయిన బొట్టులో...కట్టుకుపోయిన మృత్యువులో...తను దిద్దుకొన్న సంపూర్ణ
విరోధాన్ని లాక్కొని సర్దుకొన్న కెరటాల నింభారతలో శిక్షల లిపి-
తనకి తను బిగించుకొన్న చీకటి తుఫానులో...చితికిన కంటి దీర్ఘంలో వణికిన
వెన్నుపొదలో...పంపిన కంటి సొనలో...తీగ తెగి వదిలేసిన నెలలు..
నేను తనని దగ్గర చేసుకొని...శత్రువుకి తలనిచ్చి వీధిని కాస్తూ....రైలు కథలోకి
జరిపి పెదాల్ని కొసమెరుపు రెప్పలోకి తిప్పి ....నల్ల కాగడాల్ని ఝుళిపిస్తారు
మింగేసిన రైలు... తాగేసిన దీవి...కొలువు లేని చిత్రం-కిటికీ జుత్తులోకి పంపిన
రక్తమూ కాలికి తగిలిన పిండాలతో మృత్యువు ఊపిరి ఖజానాలో పొగలు-

నల్లని గుడ్డ చుట్టుకొని...వెన్నుముకకి పట్టిన చెమట తుడిచే ...భుజాన్ని మెదిలి..
కూర్చుకొన్న రైలు ముద్దల హోహోకారం తెలియని నిద్ర నటిస్తూ...నిర్మశాల
అతని ఉక్కు తలుపునీ - మృత్యు బీషను ధ్వని పాతరనీ...నిద్ర తావళించిన-
కలల గడుసురాళపు మంటలనీ...శత్రు సంచారపు చీకట్నీ..తోసింది-
తెల్లార్లూ పిడిగుద్దులతో....నుదుటిని కాల్చిన రక్తాలతో...ముసుగు ముఖాలపై
లిపి రాసిన గుణాలతో...మైకపు రంగుల నషాలతో...తీయాలనే చూసింది

• • •

ఆయుధ రాళల నిర్లజ్జలో చితికిపోయిన వేళ్ళు - బీటలు తీసిన నుదురు-
బీడుపడ్డ కళ్ళు....శత్రుసంచారంలో నిర్లేపం అయ్యే వీధుల ఇల్లు....
శరీరం పట్టు తప్పిన గోడల్నీ...ఊగి తూగిన మట్టి కొండల మగతల్నీ....గుమ్మాల్నీ-
పిడుగుల నటనని ఊరేగించే మృత్యుముసుగుల పూడికలో...పునాదులు-
తిరగమోసినపుడు...కన్నీరుని తాళించి తప్పుకొన్నప్పుడూ.....మెట్లు చెప్పిన గత
రోపాల మంటనీ...చిత్ర తాపపు దేహ నిర్లిజ్జ వంచననీ...చూసుకొంది-
ఘననిదుపులు....మృత్యుపోతలు....మట్టి చిగురులు...చీకటి మంతనాల జిగురు
కట్టుకొని ...విడదీసిన మెట్ల నిర్వాకంలో ఆఖరి నడకల తాడనలు-
తాండవ ముద్రలలో పరిధి తీసిన నిగచాట్లు....వీధుల గుబులులో మృత్యువు
నిలేసిన పాతగుడి తలపాట్లు..చీకటి అనుధాంతలో తడుపుల నిష్ఠం-
కవ్వించిన దేహ సంకోచంలో...వ్యాకోచ భయంలో ఊపరి పల్చబడ్డ అనువులు-
శరీర రపరిగత బేధనకి కథనమిచ్చె...నిగావించిన నిలోవు చేదుతనం
గావంచారు-నిందించారు....తాగించారు...కలిపి పిలిచారు...ఓడిపోయారు
నడకని తెగ్గొట్టి...వీపుల్ని జాడించి-నిర్మశాలలో దూరంగా లాక్కెళ్ళారు
తను దీప అమోహనలో కళ్ళల్ని పండించే పెదాల కషాయి గుడ్డతో వడ
పోసిన నుదుటి బాగుని సర్ధుకొని...రెప్పల గొడుగులో నీరేసుకుంది-
పొడిబారిన గజ్జెల బాలింత గుడ్డ పిండినపుడు...తన నిద్ర గతాన్ని ఆరబెట్టి
పాతగుడి మెట్లపై నానిద్రని ఉంచిఐ....తను దీపంగా నిద్రపోయింది
------------------×-----------------

## 5. ఆయుధ బాణీలు....నస చిత్తడి బ్రెయిలీలు...కనుబొమల ఆరఢీ

పెదాలు వణుకుని, తొణికిసలాటని ధరించి నటించిన దేహముద్రలో.....నిర్మశాల
దీపం ముందు నిశ్చలమై చీకటి హత్య ఇంకా నసులు తోంది
వీధి మొండాలు తచ్చాడుతున్న దేహ ఇరుకుల్లో...కాగడ శిథిలాల్తో సమాధి
కాబద్ద శరీరాల ఆచూకీ తెచ్చుకొంటూ దీపం దొరుకతుంది-
మైల వాసనతో....శరీరమొత్తం తడవని నిద్రగతంలో ....దేహం నిశ్చయించీ
చెప్పుకోలేని చీకట్ని గ్లాసులతో ముంచి తాగుతున్న సృష్టి
సూచీని గమనించి....నిర్మశాలని తిప్పి సెట్ చేసినపుడు...శరీర నియమంలో
తూలిపడే కనుబొమల ఆరఢీని వాళ్ళు చెప్పుకొంటారు-
దూరసగంలో ఎత్తైన దేహ నిసహన రైలుల ఒప్పుకోలు తీర్మానాలో...నస
చిత్తడి బ్రెయిలీలని స్టేషన్‌లో వదులుతూ....గురుత్వరహితమైంది
ఎక్కుపెట్టిన ఆయుధబాణీలు...పల్చని ఉరుముల సర్దుబాటులో ....ఒక
సమేహ తీర్మానంలో  దొరికీ దొరకని నటనల త్రయం-
హంతకుడి ఆయుధ నసచిత్తడి గాబు పడుతూ...పురెక్కిన పెదాల నషాయి
గుర్తులో తైతక్కలాడే చీకటిపురంలో నిర్మశాల

• • •

బాణీల కనుబొమల బ్రెయిలీల ఆరఢీ....చిత్ర తన గ్లాసుల్ని వెల్లకిలా చేసి
నిచ్చెనల్ని బోర్లించాక...రంగుల మృత్యువుకి పూస్తుంది...
చేతుల్లో దృశ్య సాధారణాన్ని....వర్ణ సమ్మేత నిర్గరణాన్ని కలిపి...నిద్ర రైలు
గట్టెక్కిన వివరణల్ని తోడుకొంటూ....పారిపోవాలంటుంది-
చిత్రిస్తున్నా...గమనిస్తున్నా...దేహలిపి మండుతూ...నుదుటి చెమటలో రాత
పిండాల్ని నింపుతూ...మరో కక్ష్యలోకి దూకిన నస చీకటి గమకాలు-
కలవడమూ- నిర్ణయించడమూ వ్యతిరేకమవుతూ...దేహ చేతలకి నిద్రరాశుల్ని
బిగించిన శూన్యసహేళితో దగ్గరై మరింత కౌగిలుల చిక్కదనం-
సాయుధ రూపకాన్ని పాటలుగా తీసుకొని....వీధులకి మొండిచేతుల్ని గుచ్చి ...చూపు
లేని దండకాన్ని కొట్టిన చీరల్ని వదులు చేసి....నిద్ర ప్రవాహాల్లో గోళాలు...
నీటిలో ఈదుతున్న రైళ్ళకంట్లో పొగ ఊసుకుంటూ.. కనుబొమల తాడనని
మోగించి...వెదురు ఛాతీల్లో గమకాల్ని పాడించిన చీకటి చిచ్చు
దేహం సరిపోల్చిన హంతకుడి వీధిలో మరో అస్థిర దేహ చిత్రాన్ని మోసే వైణికుడి
వెదురు ముంపులో నీరు మునిగి...పాట కనుమరుగవుతున్నప్పటి....గుక్కపోత
ఊపిరాడని ధ్యాని చిత్తడి చీకటిని చీరల్లోకి మెత్తుతూ...ఆమె పారబోసాక
ఇంకాలేని నా సిగ్గుతో రాని భయాల్ని ఫరఫరా కోసేసిన నిర్మశాలలు
సాగిసాగని రక్తముఖాల బ్రెయిలీల్లో బాణీల నస.. చిత్తడి హత్యలు...అద్దాల
పంపకంలో ముఖాల్నినన గుర్తుపట్టి ముసుగుకప్పాక...ఏదో తెలిసింది
ఆర్ద్ర విలాసంగా ...ఒత్తిడి కూపంలో పగిలిన పెదవులు తీర్చిన గదిలో....ఉన్నట్టుండి
నిదురు అంపకాల భూలు పొద మట్టి జడల్ని తిప్పుకొని...దేహం తరించే స్నానం
మృత్యుగంభీర రవళికాలతో...వెదురుమువ్వల్లో కప్పిన గొంతు చమకాలు-దృష్టి
మసకలు...ఒత్తిడి కన్నుకి నిర్ణయం చుట్టిన ఎడారి ముఖాముఖాలతో గెలుపు-

తవ్విరాల్చిన చీకటి మొండాల్ని చీల్చి....దేహ నింరంపర శృతి ముక్కల్నీ అతికి....
ఓడిపోయిన గోడల నస పోసిన చూపు రొమ్ముల్లో కాగడాల్ని గుచ్చిన వాసన
నడక చుట్టిన రైలు పొగలో కేకల్ని కప్పెట్టి వాళ్ళ కనుబొమలు బ్రెయిలీల్ని
సరిచేయలేక...పాటని అక్కడే వదిలేసి...గ్లాసులు బోర్లించిన ఆరడీ-
నీటి బొరుసుల చిత్రాల వంకీకి ఆరఢీ పోసుకొన్న రెప్పల గడుసుదనం....
నస చిత్తడిలో దిగబడి....చీకటి పిలుపు లేక గొంతంతా బాణీలు...
శత్రువు పంచుకొన్న నిర్మశాల నీటి అడుగుల ఛద్రంలో హూంమ్మని నీరు
పట్టిన ప్రవాహకి గుక్కపెడుతున్న వీధుల నస చిత్రాలకి...మేం..
చిత్రించిన చీకటి నెలలకి...ఊయించి బూమిపునాదుల నెమసులకి...
బొట్టునిచ్చి...నిచ్చెన పైనుంచీ నదిలోకి దూకే ఆయుధసైగలు

• • •

ఆయుధాల నస చిత్తడి ముఖాలు....వెచ్చగా కారిపోతూన్న గర్వ సంధి ...త్రిముఖ
రాశీ నసల ఊహూ శాసనాల...మొదట కాని కనుమంటకి సిద్ధమైంది-
దూరంగా నిర్మశాల నడక చొచ్చుకొన్న....ప్రవాహ దూలంలో...ఇంటిలో మరింత
చీకటి వెలివేసిన నవ్వు రంగులతో దుఃఖం తుడిచి ...గట్టిగా దులిపారు-
అసలు చిత్రమూ...నకిలీ సూచకాలు...వెలగని రంగులూ..ఆయుధం పోగొట్టు
కొన్న అతిథి బాణీలు....కప్పేసుకొన్న మృత్యుదీపాలపై చిత్తడి అంచులు-
నిసన్నని క్రోధ నిర్ణాయపు కనుబొమల దీపపూతలో ఆమె నుంచి కౌగిలి-
నిర్మశాల గగ్గోలు దండనలో వెన్ను తాటించిన లిపి గూఢ ఆవిరి-
వర్ణశూలాన్ని...దేహగ్రహణ సైధునాన్ని....కను చప్పికల చిక్కని చీకట్ని....
కాన్వాష్‌లో కాగడా తడిపి వెదుకుతూ...బోర్లాపెట్టిన ఊపిరి కనుబొమ్మ
నిషాఫలం చిదిమిన....చీకటి గళం ఎత్తిన...కలలపోటులో...పెట్టె సర్ధిన
రైళ్ళ పూడికలో...తను నిండుగా మృత్యుస్థలతో వంతెన దాటింది-
నీరు పోసుకొన్న లోయలు...నిర్ణయాల రుజాద్రుతిని తాగి నింతకొన్న రంగులు-
దుఃఖం ఒంటినిండా కప్పుకొన్న జిగురు ముఖాలతో నస బ్రెయిలీలు-
తెల్లని ఊపిర్ని....ఎర్రని బాణీల్ని....నల్లని లిపిని...నీలం దీపాన్ని ...కాలే
కాన్వాష్‌లో పోసిన గ్లాసుల రుణాన్నీ...కళ్ళల్లో పెట్టుకొన్న వీధులు-
అడ్డంగా నరికిని తలుపులకి దగ్గరగా....కిటికీలు కారుతున్నప్పుడు వంతెనలకి
నిలువెత్తు దూరంగా.....శిలల ముట్టడిని మాటలేకుండా చేసినప్పటి పాట-
రెప్పలు విడివిడిగా చనిపోయి అర్ధాంతర కూపంలో....చెరిగిపోని నిద్రరాశుల్ని
ఏకంగా మార్చే మృత్యు దీవెనగా....చీకటిలో చేరి సరిపోల్చుకుంది.

• • •

బ్రెయిలీల చిత్తడి రంగులో నేనూ నువ్వనే దీర్ఘం చుట్టూ బొట్టుగా ఉన్నప్పుడే..
మరో శరీరం తలుపు తట్టింది. లిపి వణుకుతూ నిర్మశాల తడిచింది
చెమట నిండిన బరువుతో...దేహం కూలిన శిలా నీళ్ళని తరుముతున్న కెరటాల ఊబి
ఛాతీ నిర్మాణంలో పగుళ్ళు పడిన నిశాభయ సమాధిలో వెల్చేగోడలు
నిండుతనం గాలిలో నింపుకొన్న చీకటి ఆరడీలతో కనుబొమలు నటిస్తూ...
శరీర వర్ణ నింపులు పూత పూసుకొన్న నివురు గాల్పుల చీకటి-
నిండుగదిలో నీరు ఒల్చిన ఊపిరి పొగులతో...మసి పొరల నేత-పాట, విగ్రహాలు

కూల్చిన…నస. చిత్తడి పేల్చిన….దండన గతిలో రాతలేని గదులు
దుఃఖ తన స్థితి మరుపులోకి …రంగులు ఆయుధ మైకంలో శరీర చనిపోతల్లోకి
వేళ్ళాడుతూ…దోసిలంతా గొయ్యిల్ని తవ్విన రైలుకూతల విర్గతి
నిఘాగ్రహా…వరా ముహ ముంపు ఒత్తిడిలో…గ్రహణ సత్య నిరాకరణ దాడిలో
కన్ను పొందిన వీధిని లాక్కొని…దేహం నెమరు వేసిన ఎడారి–
కట్టుదు భూమి సాగడిపోతూ….పోగడిన ఆయుధ బాణీలు ఎక్కుపెడుతూ..పాట
వెనక్కి చూసుకొన్న విపరీత పొగల లెక్కింపులో…రొదలు

• • •

నస తత్తర నిభాంగ చిత్తడి బాణీలు… మైల గతి నిరర్ణ….అతికిన ఇంటిగుట్టు
లో భావి…మెట్లు కట్టిన శిలల ఊహలో స్తంభాలు కూలిన ఇల్లు
పొర్లిన బొమ్మల కాన్వాస్‌లోంచి రాలే గ్లాసులు…మీదకి చేరిన మృత్యుగాలులతో
నిర్మశాల ఊగిసల్ని మోసే చీకటి సారాలపై …. జారలు పోయిన నది
నిస్తార రోహగమనత…సర్దుకొన్న అజాగర ధరునత…విశ్వరీత సంక్షోభంలో
ఒత్తిడి మల్చుకొన్న కొండలు తవ్విన ఊటలో…నీరు పోసిన చెట్లు
సన్నని పొర్లింపుల దుఃఖ రాతని కాగలించిన భాగోతం…దులిపేసిన అవస్థ
నీలంలో మరింత తాగిపోయిన నిద్రలకి వెలిగించిన మహాశబ్దం–
ఆవల గణింపులో క్షేత్ర ధాతువుల కుట్రని తీసుకొని….దేహస్థలం కొల్లగొట్టిన
ఖాళీల విరమింపుపై…సంచీలో ఉంచిన కత్తికొండల్ని వదిలేసారు
నిద్ర కదిలినపుడు…తను రానన్నప్పుడు…గోడ పగిలి కిటికీని కార్చి తలుపుని ఊడ
బెరికి రెప్పల్ని కాల్చినపుడు.. సంశీల సంచల మోసిన కథనం..
చిత్రభూమి రోత…తర్జనింపు…గదిగదిలో నిమ్నత కుదిపిన మెట్లని కదుతూ
పోటు భూమిలో హంతకుడి అపనింద సాయంత్రంలో ఎర్రబడ్డ కన్నీరు
చిట్లిన కాళ్ళ స్పర్ధలు…మెట్టిన చిత్తడి భూములు…చేజార్చిన ఆయుధ బాణీలు
లుంగచుట్టుకొన్న గొంతులో కాలుతూ…మీదకి తెచ్చుకొన్న కల
రోధన చిత్ర వంపుల్లో….తనకి రాని కాగితాల వానని…రాళ్ళ నిర్ధాకాన్ని..
దేహమంతా పర్చుకొని….రెక్కల్ని ఉంచేసే నిర్మశాల ఎగిరింది–
రెప్పలు కాదనలేని దీప వాకిలిలో రొప్పు ఊరేగుతూ…తడి నదుల కూడలిలో కెరటం
దుఃఖం ఎవరివైపుకీ తన శ్రద్ధని కదలించని కిటికీల పెదవి విరుపు

• • •

కనుబొమల ఆయుధం…శతృర్ధ నటన…ఆరడీ క్షేత్రంలో రైలు దిగిన కేక…నుదుటికి
అవలంబించిన శ్రద్ధతో…చెమట చుక్కల దీవిని పాట నడికి తుడుస్తూంది–
చీరల్ని…గోడల్నీ…రంగుల్నీ…కిటికీ పూతల్నీ లాక్కుపోతూన్న ఒంటి మీమాటనలో
కొంత పాతరూముల హంతకుడి నిశ్రద్ధ దాడుల గుర్తింపులో…కుట్రలు–
వ్యతిరేకం కాని అనర్థాలు…నీటియుద్ధంలో…శరీర ఓటమిలేని ఊపిరిలో కాలి
పోతూన్న దేహ విఫల పొగలు కుల్మ…గొంతు వారగా పంపిన నీలం బొబ్బలు–
అరాంగణ రెప్పల తోడులో….దోసిలి గడువులో…సిగ్గు తాండనలో….చీకటి నింకా
ఎదురొత్తులు సర్దుకొన్న గంటల్ని దాచిపెట్టి చెప్పిన నుదుటి దాఖలాలు–
సమయం నిల్చిపోకముందే కాళ్ళు తాగిన గ్లాసుల్ని…నెరిసిపోయిన శరీరాల్ని…
దేహం కాల్చిన బూడిద చిక్కుల్నీ…నిరాగమయ సృష్టినీ…దీపంలోకని –

హఠాత్తుగా శబ్ద మాయని దాచుకొని...చూపులేని చోటులోకి వదిలారు–
నిష్క్రియతంత్రులు సర్లిపోతూన్న దేహ యానతలో పొద్దు లేచిన నిర్మశాల

• • •

చిత్తడి ఘర్షణ నింపాదిగా జాగ్రత్త చేసిన నద్యలో..ఇంకా నా ఆయుధం
పదునుని కడబెడుతూ.....కలత ముఖంలో అంటీ అంటని రక్తిల నిద్ర తాడన
రెప్పల నిడివిని రాcళ్ళ వాన గడ్డక కట్టి నదితో దాటుతూ...మృత్యు వ్యూహాల
బయట చనిపోయిన రైలు 'కీ'ల పట్టాల్ని పొడుగ్గా వంచి సరిచేసారు–
దీవి నీరిమ్మంటోంచి...మృత్యువు చెమ్మని నాకుతుంది..చూపు చీకట్ని అలా
మాయలోకి తీసుకెళ్ళి తాగుతుంది...నిర్మశాల గజ్జెలతో ఊగుతుంది–
భయ నిర్వచనం వినిపించిన హంతకుడు...తన భయాన్నే వెన్నుముకలోకి
నింపి...ఆయుధ బాణీల్ని ఉడికించి...నిర్మశాల వెనుక వేపు చేరతారు–
బావురు మన్న సముద్ర ఖాళీల్లో...ఎడారి పోసుకొన్న పెదాల్ని ఝళిపిసూ&త్తు...
దుఃఖభ్రమతపై దోసిళ్ళకొద్దీ చీకటితో వాళ్ళు వేలాడే ఉన్నారు–
నిహీరపు కంటి పొదలో...ఇప్పుడు కంటి కింద తుఫాను గతానిది...నదిని
ఖాళీ చేసిన స్పష్టరంగులకి ముగింపులేని ఘటనల రంగుది..
గత్యంతరం లేని...నిరాంభ్య ఆయుధం కని రాళ్ళ చెట్టుకింద తడిచిన
సాయంత్రంలో నదిని మోసుకొని...భుజాలపై కక్ష్యాలిపిని దహించిన–పాట
మాయా చిత్ర కవళికలు...హంతకుడి గుట్టుమట్లు...శైథిల్య వంచన– వాత్సల్య
కారుతున్న చిత్ర దండనలో చీకటి సాగుల రుద్ధత ఇరుక్కుపోయింది
కంటతడిని కలుపుకుపోయిన శ్వాస రుజానలో చూపులు...నీటి పగ గట్టి–
పడుతున్న దూరం– దేహం తరిలించిన మాయాకేకల నిద్ర సెగలు–
పెదాల్ని లిపి ముద్రలోకి...ఆయుధ బాణీల్లోకి...లొంగదీసుకున్న సృష్టివృత్తాలు..
సహన ముంపులో కాల్చిపోయిన గది కూలినపుడు...నాదేహ వక్షల
ధూళిలో గదుల్నిన కాళ్ళతో భద్రపర్చిన హంతకుడి ఆచూకీ మెరుపులు–
పట్టుదప్పి....నిర్మశాల గతి చిత్రంలో పొడుగ్గా నాలిక తెర్చి దొరికిపోతాయి–

------------------------×--------------------

# 6.నుదుళ్ళ వెచ్చరంగు..మంచునీళ్ళ దీపం నిర్మశాల శైలోమ

దుఃఖం నిద్రపోయినప్పుడు కల చనిపోయిన కబురు నిర్మశాల శత్రు సైన్యంలోకి
తోసుకుంటూ...మరింత కనీ కనబడని నుదుళ్ళ వెచ్చరంగులో పాడుతోంది
గమనించీ...గమనించని సాధన గొట్టంలోకి...ఊపిరి ఎనిమిదో స్థలాన్ని వెదికి
ఇస్తూ పాతగుడి నింపిన మంచునీళ్ళ దీపం మంటని నిలేస్తుంది-
చెక్కుకొంటూ పోయిన మృత్యు విధేక దీక్షకి రంగుల్ని గచ్చిన దేహ సమీకరణ
నిర్మశాల శైలోమలో కి దూకి...ఇంకో వేపున పుడుతున్న చప్పుడు వింది
శత్రు నిత్యంగా ...దేహ అనృత వేసవి గాజులు ప్రవహించిన చేతుల్లోంచి...ఇంకా
దీవుల్ని కావలించుకొన్న పాతగుడి ఆనవాళ్ళపై కుంకుమ వాన-
నిబాభిషేక ఉత్తుత్తి అరుపుల్ని కల దాటేస్తూ...వంతెన దిగువలో కల్లాపి
చల్లిన దీవిరంగుల్ని సాయంత్రం....పాటలో కూర్చోబెట్టుకుంది-
సృష్టి నిర్దేశ స్థలానికి...శత్రు నిర్యాణ చిత్రానికి...మరో ఆమడల దూరంలో...
రంగుల భావిని తవ్వే చిత్రమైకంలో నిద్రకి వేళ్ళాడిన నిండు గ్లాసులు-
శత్రు నిర్భేద్యం సాహత గొందుల వీణలో వెదురు మూలకాల దేహం పీల్చుకొని
గొంతులో చిల్లుపొడిచిన కలతో...నిర్మశాల దస్త్రాల పొడిబారిన లూజు

• • •

అతనికి అల్లి దీప మొత్తం కింద వెదికి...గోడల్ని జమ చేసిన ధూళితో దులిపి
పెదాల నషాకి దిష్టి తీసిన కళ్ళతో చీకట్ని కలిపి...పోత పోస్తారు
బ్రెయిలీ లిపి బిగించిన రంగుల గతమూ...వేడెక్కిన కెరటాలపై నురుగుల దీవి
కొక్కానికి తగులుతూ బాణీలు శరీరమంతా చెలరేగుతాయి-
తన నాకు దగ్గరని మృత్యుదీపంలో చెప్పేసుకొన్న వణుకువుల ఊయసని
ఎత్తుకెళ్లిన ష్త్రఫల చెమటతో మట్టి ముద్దల్ని లిపిగా దిద్దారు-
గతం తెలిసిన చీరల మడతలో గోడలు కూలి-నిర్యాణ ఏకముఖాల నలుదిశలా
ఎరుపు మైకాల్నీ ఊపుతూ...జోల పెట్టిన మంచునీళ్ళ ఊడలు..
నిర్మశాల నుదుళ్ళలో శైలోమాల వెచ్చనిరంగు... రంగు పావులో రాజీ
చెమటల పోటు...నుదుటి అరంగణలో అతుక్కొన్న మృత్యువు-
దేహ నివేశన...పాత్ర చింథన..గర్భ నిహీళనకి చెప్పే అప్పగింతల శ్రమ ఊయల
వలయ రక్షధూళితో కక్ష్యలోకి పాడుతూ....నీటికై తొందరపెడుతుంది
దేహనిర్యాణంగా సమయం తర్వాణీత సమాధిలో ఉరిమే దేహపరిధికి
లాక్కొన్న గోడలూ-మెట్లూ వాలుతూ...అలార తలుపులపై తాళాలు
కొత్తగా నేనో లనాశ రుతుగాలిని గుట్టలో వడపోసి...పాటలకి కట్టాను
నిర్మశాల శత్రువుల పంచన..దీపం కాఫలా కాసే మృత్యుగతం
తనకి తను మరో నిద్ర నుదుళ్ళని కలిపేసి...దీపం నిర్మశాలల శైలోమ
వర్ణానికి మృత్యువుని ప్రకటిస్తూ..చీకట్లోకి నడుచుకొన్నాయి
మంచునీళ్ళ శైలోమ...బ్రెయిలీ రెప్పలతో భూమి అడుగున గుమిగూడిన
నీటిభూమి పాడే స్మరణలో..శరణుకోరిన హంతకుడి నిర్మశాల తొంగిచూసింది
నీటి చంద్రుడి పరాయిగదిలో దుఃఖాన్ని దొంగిలిస్తూ...భూమి తనదికాని రహస్య
ఘోషతో పెదవుల్ని పీల్చి...నదురు మోసిన కుంకుమవానతో కాలింది.

దేహాన్ని విర్చి...విశ్వక్షేత్రంలో గురుత్వధ్యాన తడిసి...పెదాలు గుర్రు పెట్టిన
వేలి కనుపుల్ని విర్చ నాన్చి...నిద్ర నాటుల్ని పిసికిన మట్టి చాళ్ళు-
వెచ్చ రంగు దీపం...అపార్థత నిండినపుడు కోల్పోయిన నిషాతో...గోళ్ళని
పురెక్కించే అహ నిర్మాణం పగుళ్ళని చీల్చ...మోసేసినపొగలూ..
చేతుల్లో మాసిపోతూ..ఒడిలో కునికిపోతూ...ఛాతీలో వెదురు గసని
సానబెట్టి పాడుతూ...కాల్చిన నుదుర్ల కింద పాటగా లాగుతుంది.
చీకటి నిర్యాణ భూమిలో తలవొంచిన దేహ ఓటమికి శత్రువుని దరిచేసి.,..
వదులైన గంటల శబ్దం...నిర్యాణ ఫలశృతి ధ్వని గంభీరంలో గడ్డలు
హఠాత్తుగా పగిలిన తలలోంచి లేచిన నిప్పు...ఇంటిని సరాసరిగా కప్పేస్తోంది..
దుఃఖం ఎదురుపడినప్పుడే..నిశాంతో నడిచే నిర్మశాల కూలుతుంది..

• • •

విహళిత సర్లాయత పండిన భూమిలో శైలోమ శృతికి దేహ మెత్తుతూ..భగ్గుమన్న
శరీరలిపి...బ్రెయిలీ బ్రెష్‌లని విదిలించిన నిరాహంలో సర్దుకొంది..
ఆగిపోయిన తలుపుతో..చీర పోసిన మెట్లతో....వెదురు మెట్లు పోసిన
పాటల కట్లతో...గొంతు నీలాడపోసిన క్షమల గతి...లయగా ఉంది-
ఊపిరి పోని రెప్పలు ఊయసమంటూ...భూమిని చూపునుంచి లాక్కుపోయి.
వెన్నుముక నాకేసిన ధూళితో దీక్షల వర్ణభూమి గుమ్మాల్ని తోడిపోసుకుంది...
దేహ క్షణీతంలో పాటగా ఏదీ చనిపోదు-పదంగా దేన్నీ మిగల్చదు..నిద్ర
మైకంతో తడిచిన శరీరం...రక్తం చల్లార్చిన కేకల వేడికి చేరుతుంది-
పరాకు పడిన నుదుటిలో ఎంత ఎత్తైన కాలిపోయే ద్రోణీ బ్రెయిలీల అచ్చులు-
గుర్తించని శత్రు ముఖాల సహారాని ఊరేగించిన దిక్కుల్లో చూస్తాం
లిపి గర్జించే సహకార ముద్రతో నడిచిన భూమి కొండల్ని తవ్వుతూ ..తరలిన
ఉష్ణఖండంలో నిర్మశాల గట్ల గోడల్ని సిద్ధం చేసిన గొంతు గలేబీలు-
విసిగించి చల్లార్చుకొన్న నిట్టూర్పు రోతని పైపైకి గడిస్తూ...రొమ్ము గిరించిన
కోప దృష్టిలోకి సహన వర్షాల వీర ధృతిని సర్దుకొనే ఆయాస శిలలు-
తరుణో శాల నిర్ధాంక...శత్రు పారాకృత శ్రేణుల్లో పాట తునకలు..ధూళి
రొమ్ముల్లోకి పాలచుక్కని విసిరిన నిద్రగుట్టులో...మాయని కల..
శరీరం చిప్పిల్లిన ముక్కల్ని తాగుతూ...పదాల పొందికని సాగదీసిన పెదాల్ని
నానబెడుతూ...గొంతు ముద్రల్ని తుడవలేని నిర్మశాల అణు శ్రాయం..
ఏరుకొన్న పాటల గమకాల్లో శూలాలు...దివిటీల ముఖంతో తోడుకొన్న అస్థిర
ఘర్షణగా...సరిపోని మృత్యు అంపకాల్ని...పాట ఎప్పుడో నేసుకొంది.
కుదుళ్ళనిండా ...మంచినీళ్ళు....రెప్పలు హడలిపోతూన్న తలుపుల దగ్గర – కదలికలు
పెదాల్ని ఆరబెట్టి...నేసుకొన్న వస్త్రనీలంతో పోగుపడ్డ చిక్కులు...
పక్కపక్కగా విడదీసుకుపోయే బ్రెయిలీ కలల నిద్రవాగుల్ని తిప్పుతూ...
కలవర శైలోమల గుట్టు చప్పుడు రంగులకి....చిత్తారిన కాన్వాస్‌లు
చిత్రసుధ తన తర్జన గతంతో చెక్కిన రంగు రహిత మెలికల నరుసుని
మళ్ళీ చీరలోకి చుట్టినప్పటి మంటతో...నిర్మశాల ఊఫ్ మంది
నిరాళగండ....నుదుళ్ళని పోసుకొన్న నిచ్చెనల వాలులో వెచ్చరంగు
తలమునకల పట్టులో శత్రు నదాదడ కలిపి చూసిన మైలామాలు

దేహమనే ఒంటినిండా నిలువెత్తు చీరతో...చెట్టంత గజ్జెలతో...విశ్వానికి
నీడనిచ్చే మహావరుసల పాటంతో....నిర్మశాల కనబడుతుంది
బ్రెయిలీ గాల్పుల్ని మంటలలోకి తోస్తూ...నీటి రంగు మంచునీళ్ళతో బొమ్మలు
గడ్డ కట్టాక...చూపు పోగొట్టుకొన్న...నేరమింకా ఋజువు కాని..
చీకటి అలిసిన నిర్యాణ మంతనాలతో...తెగిపోయిన గొంతు ఆరదణలు...అలకడ
తట్టినప్పటి ధూళి కమతాల్లో...దిష్టిచూపుల ఊపు ఎరుపెక్కింది

• • •

గుమిగూడిన భయంతో మంచునీళ్ళు కాల్చిన వెచ్చరంగు ఒలికిన తేనెకన్ను–
తీపి తీపిగా నవ్వాక....వెన్నులో గడ్డకట్టిన కత్తి తెలుస్తూంది.
ఆచూకీ అడిగిన మృత్యువు...అద్దాల భూమిలో ఇసుక ముద్రలు పాతుకొన్న శరీర
అవస్థలు లొంగిపోతూ...పాతుకొన్న నిద్రగతుల్ని శృతి చేసాం...
దుఃఖాన్ని నిష్కర్షల మట్టి చూపుతో కలిపినప్పుడు...దేహం ధరించిన నిస్సందేహ
కోలాటంలో ఉత్సవ కెరటాలుగా తాగి...నీటి చివర తోడుకొన్నాం–
విరిగిపడ్డ శరీరం...తల ఒంపులు తెచ్చుకోని దేహం...నీటి ఫలకంపై రాసుకొన్న
నిద్ర నెలల గండం... కౌగిలికి సహకరించే మృత్యుఖండపు లిపి–
నల్లని వంతెనపై ఎర్రని రైలు తెల్లని పొగ వొదులుతూ...పాటల వెనుక
నడిచే దీవుల పొర్లింతకి మలుపు తిరుగుతూ...గుమ్మంలో ఉంది–
ఎగబాకిన పెదాల...ఎటో పోయిన నుదళ్ళ నిష్ఠూర చిత్రంలో.. ఎగదోసిన
గాలిమొండాలు...నీటి గర్జల ఊపుడు ముఖాలు...పట్టుతప్పాయి...
శత్రు అపాయతకి ముఖానిమ్మని ఊపిరి తలకోతలో గుండ్రంగా చుట్టిన
సంసత ఊపుర రాట్నాల నూలుని వడికి...గోడల్ని తడిపింది–
కూలిపోయిన దీపలయ....రాతరంగుల కాన్వాష్‌లో మంచు నీళ్ళ దీపం...
మైలపడుతూ...రెప్పల దిగులు మొండాల్ని నానబెట్టతుంటుంది–
ఎవరు ఎవరికో చెప్పుకొన్న...కడుపులో మోగిన నెలల్ని కాళ్ళకి కడుతూ...
నీటి దేహం కనికరించిన పాటల గట్టుపైకి వాలి...చుట్టుకుపోయాం
వహీస్తన నిండుపోతాలు కదలాడుతూ...లాల గాజుల స్నానంలో...నీళ్ళచారలు
పోసుకొన్న దేహం చెలరేగుతూ....నీళ్ళు కాల్చిన అవస్థలు...

• • •

నిద్రని కాపి కాపి చిందించిన దేహ వరదలో...చీకటి నింపిన ఎడారి సన్నగా
గస పోసిన మాయలో చిత్రం చెదిరిపోయిన కలలు పడిన ఢీలా
పైపైన కలిసి లేవదీసిన ఛాతీ గంటల హొరుని ధూళి కమ్మేస్తూ...శత్రువు
దాటిపోయిన మంచునీళ్ళ శైలోకుల కుక్కగా...నుదురు రాల్చిన పాట
శత్రుపాయలుకి ముసుగేసిన మృత్యులయ అర్థంగాక..చివరి ఒడుపులోకి
తూగిన పదాల తొణికిస అవస్థ బోర్లాపడ్డాక..నానిన అద్దాలు
ఇసుక మూర్తుల పాతగుడిలో... దీవుల నసపోసిన శబ్దాల్లో ..మంత్ర
హరిమ కట్టిన కౌగిలిలో...పాములు చనిపోయిన గొంతుగా..పాట
విషపాత్ర కల బ్రెయిలీ చుట్టులో..లిపి మోసాన్ని దస్త్రాల్లోకి కట్టి.. నిరంగ
స్థలంలో చెలగాటపు భూమి రంధ్రాల్లో బాగా దట్టించిన నిప్పు
పాత సమయాన్ని ...నుదుళ్ళలో మంచునీళ్ళ పైటనీ లాగి...చేదు ముఖాలుగా పాప

పాడైపోయిన గోడల్ని పాములు చుట్టుకొని..ఊపిరి పీల్చే గడువులో
చల్లారిన నడకలు..వెన్నులో చలిపుట్టలు...బుగ్గలు పండిన మేను ముదుత
లు పడ్డ భయ ఆవలీల కలంకారిత కలలు.. నిట్రాలు ముఖాలు
చేతి బొమ్మలు.. సావకాశపు గాలిశిలలు...నీరు కార్చిన రొమ్ము పడవలు
చీకటి మరల మరలా తగిలిన గోడలో లిపిని ఖాళీ చేసిన నిప్పులు

• • •

రెప్పల కాటుకని విసిగిన నిస్త్రంలో వెసులుబాటునీ... శత్రు చాలనలో రంగు
కాల్చిన నిచ్చెనల క్రింద గుట్ట పడ్డ సీసాల్ని... వదులుగా రాల్చేసాం
చీకటి దట్టింపుని నాలికతో తాగిన అవస్థ...చీకటి నీరులో పోలికలేని
ముఖాల్ని వదుకుతూ..చీరలు అద్దేసిన పాటలో మాయమైన లిపి
బ్రెయిలీల కుంకుమ పరవాళ్ళలో వాన కుందులు వెలుగుతూ..దీపాల పుటని
నెట్టుకొన్న శరీర శృతి పల్లవిని కట్టాక... తెల్లని నెలల మిగులు రాత
నిర్లిఘోష విడిచిన దేహం...సర్లారు మాత్రలు గస పోసిన గ్లాసుల్లోకి
నురుగలుగా కరుగుతూ..మృత్యువు విసిరిన దీపంలోకి రంగుల శైలోమ
నిరాశయం లేని గడువు..నిప్పులు కాలిన బరువు..ముద్ర తెగ్గొట్టిన పోత
తెగిపడ్డ కాళ్ళ పక్కగా ఇంకా మిగిలిపోయిన నడక.. శత్రువుల ఆరా
బొద్దు పీల్చిన...పెదాలు చుట్టిన...గొంతు కాటేసిన ఊరేగింపులో..నీరు
పట్టిన ఖాళీతనపు గొట్రుని పీలుస్తూ...నిద్ర తొల్చిన మృత్యురశ్మి
స్థితి గళం.. నిద్ర స్వస్థలం పేనుకొన్న పెదవి..నీరు తీసిన ఎడారి బొమ్మ
వీధికమతంలో నానిన ఎర్రపిదాల కుట్రకి పగిలిన నీటి చెక్కని
తేలిక తనాలు ఊదుకొన్న నిప్పుతో ఎగబాకిన రంగులు..నదిలో కాగడాలు
ముంచినపుడు ..కిరీటాలు ఆవిరై జోరెత్తిన లిపితో ఇంటి వెలుగు
కాలని చితి రొమ్ములు..కొన్ని చల్లని గుసగుసలూ...తపించిపోయిన
ఎడారి రొమ్ములో కొంచెం నెలల దగ్గర పోటు పోసుకొన్న పాటలు

• • •

నిర్మశాల గండంలో వెచ్చని రంగు...పాట కూలిపోయిన పడవలో నది గడ్డకడుతుంది
పాతగుడి కనిపించక ముందే కంటి చూపుని లాగేసిన శత్రువు తల నరుక్కొంటాడు
కొంచెం నిద్ర నడిచిన నమ్మకంతో... రక్తం తడిపిన మరకలతో..బాట మర్చిన
కల..వెదికిన చోటల్ల మరింత కాటుక రొమ్ముల్ని పిండే అవస్థలో ఉంది
భయం విడిపోగులు..రంగు సమతాల దీవిలో గట్రు...కంటి నిండా కళ్ళాపి
జల్లిన నెత్తుటి జీరలతో...నీటి అంచుల్ని గలగల్నీ పంచుకొంది
గ్రహణం పాడుతున్న దేహ ప్రయత్నాన్ని తాగుతూ... బ్రెయిలీ తాకిడుల లిపి
చూపుని గడుపుతూ చల్లారి చిట్టిపాట తోడై కూలుతుంది.
నిల్చొనే సొమ్మసిల్లిన నిర్మశాల మెట్లు.. చూపులోకి తట్టుకోలేక లోపలి
చప్పుడుతో గాలి కందకాల్ని కప్పిన కిటికీలు...గుమ్మంలో రాలాయి
నీటి కన్నుని మంచునీళ్ళ దీపంలోకి చిదిమి...దుఃఖాల ఆదివర్ణానికి
రహస్య చిత్రాన్ని గీసిన చిత్రసుధ పెదాల్లోకి...గ్లాసుని తోసింది
అద్దాలగదిలో రంగులు లేవని ఆమె చీరని ఏడుస్తూ పోగొట్టుకొంది..చీకటి
తేల్చేసిన తగువుల గుట్టులో మొదటి గుమ్మాన్ని అలా తుంచేసారు.హ

భయంను చుట్టేసిన మొదట కన్నులోని రక్తం పిలుపు కలిసిపోయిన నీటిగోడ
నిషాయి రంగుల పొందులో తొలిచిన ఇంటి ముందు చెట్టు రాలింది...

• • •

నిర్యాణ పూనకం నీటి సంధితో సిగ్గుపడుతూ..శైలోమ నుదుళ్ళలో పక్క పర్చిన
దుఃఖాన్ని కూజాల్లోకి నింపి సమాధికై ఎదురు చూపులిస్తుంది.
కాలిపోతూన్న బ్రెయిలీల నిద్ర గుడారంలో తన గుర్తుని మిగిల్చిన గజ్జెల చెట్టుని
తాగి చీకటిలో తన పాటతో మంటని  తీర్చాలని దేహాన్నిచ్చింది
చూపు నాగుతున్నప్పుడు పోగొట్టుకొన్న రెప్పలగండం పూడ్చినప్పుడు రంగులు ఏడ్చాయి
పొరబాటులో గొంతు తూలుతున్నప్పుడు రంగులు ఏడ్చాయి
కమ్మికొన్న నీటిలోహాల మంట తీరుస్తూ.. కాటుక చుక్క పెట్టిన శత్రు పరామర్శకి
నిర్మశాల పందిట్లో గాలిని దీపం చేస్తూ...మృత్యువు దగ్గరైంది
విపత్తు దాచుకొన్నప్పటి మాటలతో పాటలు కూర్చినప్పటి గతులతో భూమి
గుబులు తడుముకొన్న మట్టి కనుమలతో నిర్మశాల నడిచింది.
నిద్రవీధిలో కొత్తదీపాల కాపలా...చూపులు వెలార్చుకొన్న దేహపు కంటిపోగులు
బ్రెయిలీ నిట్టూర్పులకి చిక్కుకొని కేక పెట్టిన సహన భ్రంతులు
దేహపీడన లాగిపెట్టిన ఒత్తిడి బరువులో తేలికపాటి అవస్థల్ని అలా పొర్లిస్తూ
నీటి తొనల్ని తీరుబాటుగా పేర్చిన కాకల గాలి దులకింది
ధూళి గోడలు...వరుస కిటికిల్లోకి విసిరిన గాలిమెట్లు...శత్రు పంచనామాలు
రక్త కుందెల్లో కలలు...జుట్టు కొండల్లో ఈల పెట్టిన గాట్లు...పాట
పిదాల గూడులో మాటతప్పించుకొన్న నీటి బెంగతో..రెండు గుమ్మాల గొంతుని
సరిజేసి..పాట చుట్టేసిన నీటి వాలులో మొదలైంది

-----------×-------------

## 7. లలాంచల బ్రెయిలీలు...పెనవేసిన చిత్రాల నడక...అద్దీఅద్దని మృత్యువు

శరీరం కాలబెట్టిన నిద్రవాకిలలో చెక్కిన దేహగాథ..లలాంచన పెదవుల
సాగులో పెనవేసిన మృత్యువుతో...నది లోపలి...లో నడక..
ప్రవాహ గడువులో దీవి నమ్మకంగా ఇచ్చిన కత్తితో...తెగిపడ్డ రాతి తలలు
ఉత్సవానికి తలుపులు తీర్చినపుడు..,.కల చనిపోయిన అదురుపాటు ఏడుపు
దీవులు ఒంటి శిధిలాలకి గుచ్చుకొని ...సొలిసిన రెప్పల్ని గ్లాసుల్లో రంగులకై ముంచుతాయి
కసిమైకాలతో పాడుబడ్డ నిద్రని తొల్చి కలలకి నిప్పంటించిన మృత్యువు-
దేహ చర్యల్లో పునీత లిపి...శత్రు మృత్యువుని అప్పటికీ గుమ్మంలో పసిగడుతూ
భూమి చుక్కానీలో పడవల జోడింపు చీకటితో పాట ఎగిరింది-
మృత్యు మంత్రం దండం తిప్పిన...రెప్పలు మోసిన నీటి కథలో లలాంచల బ్రెయిలీలు
ప్రవాహ చలి నిప్పుని రాల్చుకొంటూ.... పెనవేసిన చిత్రాల నడక..
విధివిధ్యాంత మరో మసక చోటు ఉంచేసిన నిద్ర గుట్టులో...తన కథని
విపులించి నడిచిన అవస్థల యాత్రా నివాళిలో దట్టించిన పొగ..
నిశ్చితార్థ ముఖాల్లోకి చెదిరిపోతూన్న ఇంటి గుమ్మలంలో మరో దేహ
చర్యని అవ్యాంధ ముక్తికి అద్దీ అద్దని మృత్యువుగా ఉంచుతారు-

• • •

లలాంచల నడక పెనవేసిన బ్రెయిలీల అద్దకం....దేహ స్వేధ చిగురుల్లో
రెప్పల ఇసుక ముద్దల్ని చూపుల్లోకి లాగి తెగిపడ్డ నీటి అద్దకాల లిపి-
వితరత సముదాయంలో నిర్మశాల కట్టిన పిదాల తోడుని అటుకట్టుకొని-
నీటి సవ్వడి మునకల గొౖౖట్రుని గొంతులో తలచి..పిండేసిన చీకటి..
తెగిపడ్డ ముఖాలతో లలాంచల బ్రెయిలీ లిపిని రాళ్ళు దూరంగా చూస్తారు-
శత్రువు తరించిన వీలునామాల గదిని కత్తులు పాటగా మూసేస్తాయి-
నిన్ననే...నిర్ధాదృశ్య మైలలుగా తాగుతూ పినేసిన - చిత్రల నడకని
మడిచిపెట్టి నిషిప్త రాశీ ముసుగుల్లో హంతకుడు కుమ్మరించిన కేకలు-
స్పష్టత్వ వెనకనే...లిపి ముడుతల గరుకు చూపు పక్కనే - నిర్మశాల కాల్చిన
దీపాల గడువు మధ్యలో...పైనా-కిందా ధరించిన గురుత్వ ముఖాలు-
ఆనవాళ్ళ గడువులో శత్రు ఆంధన పొర్లిమతో ...చిత్రసుధ బోర్లించిన
బ్రెయిలీ చూపుని తాగుతూ...రంగుల పాతరలో పేలిన కలలు-
కిందుగా లేవదీసిన మట్టి సీలికల దేహ లేహ్యపు దీపాల శాపకూప దర్శనలోకి
దర్శన లేని బ్రెయిలీ గతాల మాటల బరువులోకి...చేరిపోతాం-
తగువు పడ్డాక...నేర్పు చుట్టాక...కెరటం తెలిసాక..సరంగు చెప్పిన శత్రు
పోలికలు పైకేసుకొంటూ...పాతగుడికి నెర్లికొట్టిన దీవుల్లో సరంజామా
నిర్లిత గడించిన తగుమోతల నిశ్లత...దిగాలుపడ్డ గోడల్ని ధరిస్తూ..కాసిన్ని
లలాంచల నడకకి చిత్రాలు పెనవేసుకొన్నప్పటి..అదే మృత్యువు...
బ్రెయిలీల నడక ....చిత్రాల పూడికలో రంగుల పొగ దాచలేని కలల మోదల పడి
ముక్కలు ముక్కలుగా తీర్థిగతాల్ని ధృమహారతులతో వెలిగించీ...ఆర్పీ...
ఆర్పీ..వెలిగించిన రెప్పలార్పిన నడకపోరులో చిక్కటి మైలని చిలకరించిన
అసహాయతకి దండన వదులైన నెలలతో నిస్సహాయ తలలు..
రాతిదీపాల గోపురాల వీధిలో దిగబడ్డ సమయరోతల్ని పోగుచేసి తుడిచేసిన
రొప్పులతో పెదవుల్ని లొంగదీసుకొన్న శత్రు ఆచూకీల కత్తులు-
కలబోసుకొన్న బ్రెయిలీల చిత్తరువు కొండలతో..తూలిపడ్డ నడకల్ని జత
చేసి చిత్రసుధ తెర్చిన పెట్టెలో స్నానం చేసిన రంగులు-
కలలు నీటి రీముల్ని హత్య చేస్తూ....బొమ్మ కట్టిన ఆయాస తవ్వకంలో
తడితడిగా చూసిన వాక్య నిర్ణయాన్ని మోసి...కూలబడతాయి-
ఒదిగిన ఓదార్పు లలాంచక మృత్యువులో పాట తోడిన ఊపిరి కెరటం
గుడిని చూపించాక....లోపలికి ఈదుకొంటూ కలల దీవిపత్రాలు
తన నిర్యాణఫ పొందికలు...దీపరాట్నాల బరువు చీరల మడత గతాలు, కేక
పెట్టిన హోరులో గుమ్మాల్ని వడికిన బట్టల తీరం నానింది

• • •

దులిపేసుకొన్న మొండి ఇల్లు...రగడ పెనేసుకొన్న తలల లొంగుబాటు కథలు
రంగుల జడుల్ని విరబోసుకొన్న రక్తధీమాల నిరాస్పర్థ ముఖాలు
దేహాన్ని వెలిగించినపుడు...లాల కొండల్లో తన నడక గాలి పోసుకొంది....శరీర
మంతా నీటితో నింపిన లలాంచల కుంకుమ వానతో మాయ చెదిరింది
రెక్కలల్లార్చుతూ కప్పిన లాంతరు భూలులో...పాత శిలల మొండాల్ని గుడిలో
తలలకి అతికించి...లేవదీసిన రక్తంతో మృత్యుచెమటల ముద్ద-

దేహ పోహిలిక రొమ్ముల్ని చిత్రంలోకి పిండినపుడు- ఘర్షణ నల్లనిండల
గడువులో మృత్యు కరువుల తెల్ల చీకట్ల వంతెన కూలిన చప్పుడు
నిద్ర కలలకి జీరల మూటలోంచి తీసి వడ్డించిన మృత్యువు...నది బుగులు
పడుతున్నప్పుడు శత్రు సంచారంలో రక్తాన్ని పీల్చిన గజ్జెల తేరు
గొంతు నిండా కట్టెలు కాలిన వాసన....కళ్ళ నిండా ఇసుక మండిన పిండాలు...మాట
నిండా వెదురు రాళ్ళు పేనిన వేడి..కడుపు నిండా పాతగుడి తాగిన చీకటి
శత్రువు మరలా సాయం చేసుకొన్న చిత్ర బొమ్మలతో కలలోనే పాతుకొనిపోయి
ఊపిరాడని రంగుల్ని కెరటాలకి చుడుతూ...దోసిలిలో నిత్యపోతాం
సమయం స్ఖలిస్తున్నప్పుడు...ఇంద్రధనుస్సుల పేటికలోంచి తెచ్చుకొని-
నిర్మశాలల ఆవిరి నవ్వు చీకటంతా పర్చుకొని...బ్రెయిలీల
గతాన్ని లిపిచేసి...మాట మాసిపోక...దుఃఖం తబిసిపోక..పాట పూర్తిగా
రాక...కెరటం సర్దుకోక...నురుగు నుసులు పోక...ఊరుకొంది.
పోలికలేని నీటి గడువులోకి మునిగి కాలుతూ..శత్రువుల చీకటి నస...
మృత్యువు లానే గుసగుసగా తాకి...దగ్గరలోనే నీళ్ళాడే చప్పుడుతో ఉంది

• • •

నిద్ర చిత్రాలతో ఎరుపెక్కిన గది మరింద చీకటి నస పోసిన గాజుల ముడిని
విడదీసి...గజ్జెల రోతని చిత్రాల నడకలోకి పిండేసింది-
దేహం విడుచుకుంటూపోయే మృత్యుగగుర్పుల తేలికతనం వడపోసిన ధూళిలో మరింత
చల్లని దేహాల గడువుని కట్టుకొన్న నిరాన్‌లు అంటుకొంటూ..నెలైంది-
కదులుతున్న గ్రహణమూ కక్ష్యా భూమిని అంటుకొనే ఉన్న నిర్మశాల...దేహాల
నిర్మచలన శృతిని గుడి దగ్గరగా లాక్కుపోయాక...ఓడే శరీరధనుస్సులో
ఎక్కుపెట్టిన..లాగిచూసిన...పెనవేసి వదులుకొన్న కుంకుమవానతో...లిపి
అంచుల్లోకి మునిగిపోయిన పునాది కెరటాల్లో ఊగుతున్న గడువు-
దుఃఖం విసిగిపోయినప్పుడు పిదాలు..గతించిన చేదుతోను గల్లీలో...
ఒక యధార్థవాక్యం తగిలిన హంతకుడి నిద్రకి తోడుకు పోయాం
శరీరం తాగిన నెలలు..గడించిన దేహపాత్ర కోతపెట్టిన బాహుమూలల్లో
ఇంకాస్త చర్యల నీల తాపడాన్ని తాకుతూ...శబ్ధం నిలబెట్టారు.
దేహపు సావకాశ ఊపిరి రంగు మెరిసిపోయాక...నిర్ణయ చితి లోంచి లేచిన
దీపగండాల కంట్లో తిరుగుతూ..ఇంటి ఆచూకీలు చూపు కలుపుతాయి
ఇక్కడనే మిగుల్చుకొన్న నా శూన్య దేహళిలో ఉబికిన క్షమ...రాద్ధాంతాల
చీకటితో నా కనుసన్న ఉదృతిలో..ఎప్పటికో పాతగొళ్ళెం తెగింది-

• • •

పెనవేసిన బ్రెయిలీల మృత్యువు...దుఃఖం ముసులుతున్నప్పుడు అధీనస్థితి
రంగుల్లో కేకపెట్టిన నదుల్ని లొంగదీసుకొని...తప్తంలో ఆశీస్సుల వెలి
విపత్తుని గడించిన అవస్థల యాతనని కలిపేస్తూ...మరింత శ్రద్ధగా దిద్దిన
అనరత ముగింపుల్ని తలుపుల్లోకి తోస్తూ..నడక ఆగిపోతుంది-
నిశ్చింత కరిగిపోయే ప్రమాణ పత్రం సంతకం చేసిన చీకట్లో...తోడుకు
పోయిన భయాలతో నిర్మల యాతనకి చేతులు కలిపాం..
జోడించిన మృత్యు లొంగుబాటులో హంతకుడి కల మరకల్ని తుడిచి...మరలా

మరలా చుట్టుకొన్న దేహభాషతో చిత్రసుధ తన కౌగిలి ఇచ్చుకొంది.
రెప్పల్లో బుడుంగుమన్న దేహశబ్దం ఆవురావురు మంటూ...శేషించిన కలశాల్లో
కొంచెం ఆగి చూసుకొన్న చీకటి కొండలో నిప్పులభావి ఊటలు
నిర్ణ దేవులాటలో మరో చీకటి నెలల్ని గతానికి చేర్చి పెట్టుకొన్న స్పష్ట
ఖాళీ మెట్లని తీసేస్తూ...అలాగే నడిచి కనీకనబడని పునాదులు –
దేహం వేడి రెప్పల్ని..జుత్తు నీరింపుల రాశ్య చిత్రాలని– మల్చిన కొండల్ని
లాగదీసుకున్న గుహల్ని లోతుగా తవ్వుకొంటూ అలసట పొందాం.
దేహ సరంగు..పడవల్ని లేవదీసుకొన్న కెరటాన్ని గుప్పిస్తూ...దోసిళ్ళ కొద్దీ
దీవుల్ని మండించుకొన్న ఆయాస తీర్థలిపి...
నిధాంగత– నిలుపరి ముఖంలోకి చుట్టిన నుదుటి భాండలలో కలిపిన
మత్తు రంకెలు వేళ్ళాడుతూ....స్నానం చేయించిన చీకటి హత్య,
నిరాహ తూగాడింపులో మరింత పల్చని దేహసాధనల వెన్నుముకలో చిల్లుల్ని
పొడిచేస్తూ...గాలిపోసుకొన్న మాటల్ని మీటుతూ...దుఃఖం వేడి కనుపులు
దేహనిద్రని వదిలించుకొన్న గోడల్లోకి చుట్టుకుపోయి..మరింత విడిపోయిన
అవస్థల్ని పోగు చేసుకొన్న అసహన గొంతులో–లిపి నుల్చిపెట్టిన గతుకులు
మాయా విలీంగనలో దేహ స్పష్టంతో కలిసిపోయిన ఉష్ణ చిత్రం...ఎగిసిపోయిన
స్థిర చీకటి మొండాల్ని వదులుగా నింపిన లలాంచల నెలల కదలికలు–
పెనవేసిన బ్రెయిలీలతో సిగ్గుని నీళ్ళలోకి ముంచినపుడు వర్ణ నాభిలోంచి
తన్నుకొచ్చిన కుంకుమ మాయలకి ముఖాలుగా సర్దుకొన్న చీకటి తుది
పొగలు నులుముకొంటూ అద్దీ అద్దని చిత్రాల నడకని చేర్చుకొంటూ...మాటని
కదిల్చిన ...మైకం చేర్చిపెట్టిన....దేహసర్పణాలు మూసుకొంటాయి–
బ్రెయిలీల సన్నని నీటిమైకం రొమ్మువీడుతూ...నిర్మశాదల కేలండర్‌లో
యుగాలు తరిగిపోతూన్న సమాధి శిధిలాల వేడిని చల్లారుస్తాయి
ఖాళీ గడపల ఉక్కపోత...అరిగిపోయిన పాటల నిలువుకొలత...తగ్గిపోయిన
దేహం వేడి పెదవుల్లో కలుసుకొని....చల్లారి విరిగిన గది రొమ్ముల్లో–
దేహం ఊడిపడ్డ గడుసు గతుకలతో అతను దొరికిన దాడిని తప్పిస్తాయి––

• • •

చలిరొప్పుల పొదల్లో బ్రెయిలీల జూలు విదిల్చిన కొండ...రంగుల గతానికి
చిత్ర గాలింపుని అతుక్కొని అనుమానదేహంగా తొలగించారు–
పక్కనే నీటి ఊటని తవ్వుకొన్న గది...గోడల పోటు ...దేహ గంభీరత ఊగి
పోతూన్న శరీర ధారణతో చీరల్ని గుట్టగా పోసి కాల్చిన మట్టి...
తాపడపు నవ్వు....ఏడ్చిన కన్నులో శీల కొట్టిన చూపు...ఆర్పిన ఊటలో
దేహం నటించిన అనుమానాల గుజ్జుతో మెత్తుతూ...చీకటి–
అందినవి. నీళ్ళు పోసిన ఇంటిలో గోడు దాచుకొన్న దీపాల పక్కనే సిగ్గు
నింపుకొన్న దేహగండిలో మరీ చల్లని నిగారింపులో–భయాల నెల
శిలల అంచున నిర్ధారం కాని హత్య– విపరీత కంపనలో వదులైన చెమట
గొని మృత్యువుతో బేధించిన శరీరాల గుట్టుకి మంటపెట్టిన చీకటి–
మట్టి ముంచిన కథలో గతం పాతుకొంటూ..నిర్మశాల శీఘ్ర ముఖంలో ముసుగు
దేహ మండలంలో నిద్ర కప్పుకొన్న జాగ్రత్తలూ..ఆపాయ బ్రెయిలీ లిపి

మోయించుకొన్న స్పష్టతల నారాయణ దేహసగంలో వేడి ముఖాన్ని కలిపి
జల్లించిన వానకి లేస్తూ...విరిగిన మాయలు..చేతి మసకలు-
చతురస్రాల్లో గెల్చిన దేహరీతులు మృత్యు అవస్థలో బ్రెయిలీల గతిని తిప్పి
రాస్తూ...నల్లని వంతెనలోకి జారి...కనిపించకుండా పోయిన శత్రుజాడ
విశ్వసేవన...నిరాంధక గడువులోకి నిరుత్త ఛాలనల శరీరాల గురి తప్పుతూ
బ్రెయిలీ ముడుల్ని విప్పిన లిపితో జోడించుకొన్న అనుమాన దాడి
ఐనా అక్కడ మిగిలి ఉన్న నడకలో అద్దీ అద్దని మృత్యువు స్పష్టమైంది.

....................×××...................

## 8.వాత్సల్య గడువు...నిస్సార బ్రెయిలీ కేకలు... స్వేధరిల్లిన ఆర్కెస్ట్రా

తేలిక తలుపుల ఇసుక గోడలు కూలే గాలి రంగుల ఒడ్డు...పాట మోసుకొన్న
దీవిలో తెగిపోయిన ఎంగిలి రక్తం ఊయించిన వెదురు మెట్ల కూడలి.
ఇల్లూ ఇంటిలో నీటిని పంచి...కలని పాతిన గజ్జెలలతో రైలాయిస్తూ
ముసురు గొడవల పుట్టుకలో నాకు తెలియని నిందల సాదా కోపాలు
నూలు రెక్కలు...చీకటి దేహతోడు నిర్దయలతో...కాళ్ళు అనువదించిన
స్నాన ఊపనలు కలకలమవుతూ...దేహం జేవురుమన్న వాత్సల్య గడువు-
నిస్సార బ్రెయిలీ కేకలు-సాదాసీదాగా ఎండిపోక...కిటికీలోకి వేళ్ళాడే పాటల
పిండంలో పురిటి రంగుల మెలిక చెమ్మని వార్చినపుడు.. స్వేధరిల్లిన ఆర్కెస్ట్రా
ముసుగు మాటలు...శరీరగాడ్పులో ఎండిన చెట్టు...ఆరబెట్టిన కాళ్ళతో..
నిద్ర తూగిన నిర్మశాల సతాయింపులో నిర్మశాల ఎత్తైన దీపం..
పచ్చని వంచన పొదుపుకొన్న నీవారపు కౌగిలిలో గాలులు...నినాయాస
దేహపంచలో నిద్ర చుక్కల కలమోగుతూ...కుంకుమ పటాలపై వాన-
నీరు చేసుకొన్న చిత్ర గాడ్పుల ఒత్తిడిని కూల్చే మసక ఊర్పుల పొర్లింపు..
రక్తనింద...దేహచితిలోకి రోజూ కాలే రొప్పుల మంటని ఊదుతూ..
బొబ్బలెక్కిన అరుపులు...నీరు పాకిన గోడల నిండుగా దేహవారధి బిగించిన
చీకటి విడివడక...గడువులో మింగిన కేకల్ని...తోడతారు-

• • •

వాత్సల్య కేకలు..స్వేధరిల్లిన గడువు...తను నేనే కాదు తనే....తనే
నేనైనప్పుడు...నేను తననే నిర్మశాల...మింగేసిన మృత్యువుతో..
పుట్టుకని మృత్యువులోంచి ధరించి...మాయ తనై...వర్ణథేయ నేనై
శిలగా నిండిపోయిన గడువుని దిద్దుతూ...నల్లని ఝాములో ఆర్కెస్ట్రా
నిద్ర దొంతరలో కత్తుల పూనకాన్ని ఉడకబెట్టిన పెదాల నషాతో ...చీకటి
తుడిచిన హంతకుడి ముద్ర ముఖాల్లో జోలనపెట్టే అడుగులు..
తీర్థ మిళితంలో పొద్దు గడిపిన అమాస బూడిద ఎత్తిపోస్తూ...నల్లని
గోడల నిర్మశాల గడియకి రొమ్ము కట్టిన రెప్పలతో నిద్ర చాచింది
దిగబాటు లేని పూనకం ఒళ్ళంతా పేనుకొంటూ..రక్తం చేరువైన శరీర
నిర్మశాల మాటల మధ్య శరీరం సర్దుకొన్న తీరికలో పునాది మంటలు-
లోపలకి నేను- బయట తనూ- చెట్టు కమ్మిన హంతక చీకటిలో...

మొదలు కాని వర్ణ నెలలో సాయాల తోడుని  వేలాడదీసిన దిగులు మొహం
కుదిపిన  పదాల మధ్య పాట తచ్చాడుతూ...నిర్లించి పోయిన గది తీరికలతో
మరింత కాల్చుకొన్న రెప్పల నిండుదనానికి దేహం చనిపోతుంది-
ముక్కలు ముక్కలుగా దేవుడాడిన కలితో నిర్మశాల నిస్సహాయ ముఖాన్ని
మోది ...దేహ ప్రసన్నతలోకి దిగిపోయిన వాక్యశోధనల గొంతు
ధధీకరణ ఒత్తిడిలో తొలిగించుకోలేని పెదవుల కసి గెలుస్తూ....చీకటి
నిండారబెట్టిన తొణుకుడు తీవ్రంలో నెలల్ని గడిపిన విందుల చోటు
స్నాన ఒగర్పులో వాత్సల్య సంధి చేసుకొన్న ఆర్కెష్ట్రాలు ఏడుస్తూ...శరీర
మైలల దుఃఖం నెట్టుకొంటూ...ఒడ్డులో పాతిన దేహాల చీకటిశాల..
గాజుముఖాలకి అద్దిన పొగలతో...చీకటికి వ్యతిరేక మూలగా నిలబెట్టిన
చీరల స్తంభంలో గాజుల మంటని రంగులు...రంగులుగా తీసిన దీవి..
దేహం మరలా చనిపోకముందే ...కాసిన్ని చెట్ల నీలుగుడు రక్తాన్ని చేపిస్తూ
గోడలంతా పర్చుకొన్న అడుగుల నిర్లిప్తాన్ని గడువులో తిప్పారు
నిస్సార కేకలు...దేహంలో ఖాళీ చేసిన నిద్రరాశుల తవ్వకం...దేహం కనిపించనపుడు
ఒక ఎత్తైన భయంతో దూక్కొంటూ పోయిన సైగలపై ఘర్షణ
నిద్ర తాపడం చేసిన మహావీధిలో..మాయా చిత్రం కనిపించని బరువులు
తిరుగుతూ...విశ్వపు లో చూపులో నిద్రవదులై గుచ్చుకొన్న కన్ను
నీళ్ళ ఊపిరిలో నీలం దిశని సర్దుకొంటూ...ఎదుటపడని బ్రెయిలీ లాలన
కి చీకటిని ఎదురిచ్చి...చిత్రాలుగా మారి పర్చుకొన్న దేహం

• • •

గడువులోకి స్వేథరిల్లిన ఆర్కెష్ట్రా.... వర్ణ హత్య ...ఆయుధశాలలో
శత్రుజాడని కలబోస్తూ....చీకటి నసిలినప్పుడు జరిగిపోయింది
భయం చెదరగొట్టిన వాక్యంలో చీకటి పోగొట్టుకొని...దీప పొదుపు చేసు
కొన్న రెప్పల గడువుకి స్పర్శముఖాల  వెల్తురు చిత్రం నింపుకొంటారు
ద్రోహ నిహర్షణపై వాలీ వాలని నీటి సాయిరాం నిత్యంత లిపిని శుభ్రం చేసి...
సమయం గడవక ముందే...దుఃఖం ముందు నుంచే నడుస్తారు-
ముంచుకొస్తున్న ముప్పులో కనబడని శిక్షాశాలని కదిపి...కుదిపి..వాన
నిశ్చయ కూర్పుల కూడలిలో ఎదురయ్యామా..ముగుస్తుంది-
రెప్పల్ని కప్పుకు తిరిగిన నీటి బొమ్మ దీపాన్ని వెలిగించి...నిర్మశాల అడుగుల
కథని సమయంలో గడిపి ...గజ్జెల్ని ఊపి ఇంకా వినిపిస్తుంది-
శరీరపు నవ్వు రంగుని కాఫలా పెట్టుకొన్న మృత్యుసూత్రంలో నిర్మణాల్ని
వదిలేసుకొంటూ పోయిన దేహనిడుపులోకి పొగల దాడి-
మెట్లు కనబడవు...కిటికీలు ఆరిపోవు- గుమ్మాలు తెగిపోవు...మాట తడబడ్డాక
చేతులు జారబెట్టిన గ్లాసులతో...సాగిల్లిన గదిలో ఉక్క-
కుచ్చిళ్ళ లోపల దీపం సర్దుతూ...నిర్మశాల ఒరిగినపుడు ఊపిరికి...
నిస్సార బ్రెయిలీ సూత్ర భావిలోని చెమ్మానీ...తుడిచిన దారి
అసమజోరు పోగొట్టుకొన్న వాకిలి...నిర్భరపు గుమ్మాలు చుట్టుకొన్న నియాదీపం
మరో ఇంటిలోని కథనాన్ని రాలుస్తూ గోడల్ని పంపించారు
శరీరం నిలేయబడ్డ ఊపిరి మొండికోతలో చూపు వాడిపోయిన పెదాల తాకిడి

చివరలో సొలిసిన సాథకుడి వాత్సల్యంలో ఆధార ముఖాలు

•   •   •

వాత్సల్య ఆర్కెష్ట్రాల పెదవుల కదలికని తోడుకొన్న నిష్కార భ్రమణంలో ..
తాగీ తాగని గాలి గొంతుల మృత్యువుగా గుర్తుల్ని ఉంచేసి పోదాం...
తెగిపడ్డ సాధారణ శైథిర్య ముఖాలు...స్థైర్య స్థితి అద్దుకొన్న హత్యతో
చీకటి మూలల్లో నిశిత భయాల్ని పూడ్చివేసిన వేడికన్ను...
చూపు ఆవరించబడింది.. మృత్యువు ధరించబడింది...శరీరం అద్దంలోకి
నిర్జించబడింది...ఊపిరి చెక్కబడ్డప్పుడు నిర్మశాల కూలిపోయింది
తగ్గిన తలుపుల చప్పుడు...చెక్క నడకల గాలి తిప్పుడు...నిర్మశాలలో
కుమ్మరిస్తూ నిద్ర సాకీల పాటని వాళ్ళు చీరల్లోకి తోసేసారు-
మహా విలాసగండం...బ్రెయిలీ కేకల్లో సిద్ధపర్చిన నిస్సార గడువు...
తగవు తీరని పల్లవితో ఆర్కెష్టాకి చుట్టిన నల్లగుడ్డలు లిపి...
జత చేయని విశ్వరాశుల మృత్యుదండనతో పోగొట్టుకొన్న ఊపిరి
మూతలు నడకలి గతుల్లోకి సర్దుకొన్న నిరాశ్రయపు వెతలు-
కథకి నడకనిచ్చినప్పుడు...పడవ తొణికిస లాడినా దీపం నిశ్చలంగా
దీవిని చేరి పాతగుడి మొండాల్లోకి పాటని వదులుతుంది-
కాల్చిపోగా మిగిలిన ఇంటిలో...మెట్లని తోడు తెచ్చుకొన్న శరీర
నిపుణుడి వాత్సల్య పరీక్ష..గడువు నిర్ణయించి స్పష్టమైంది-

•   •   •

వాత్సల్య స్థిరంగా ఆర్కెష్టా...దుఃఖమూ...దుఃఖంలోకి కనబడని
ముఖమూ తోడై...తానై పాటలు మోసిన చీకటితో సరిపోల్చుతాను
దేహ అగాణింపు...స్థైర్య ద్రోహ లిఖితాల చిత్రతనంతో మాయ చొచ్చుకొన్న
గగుర్పు ముఖంతోత....శబ్దంలేని గదిని దాటుతూ... చీకటై నేను-
తన గది నిండా గుట్టు చప్పుడు మంతనాలతో.,..శత్రువు సాగిలపడ్డ వాత్సల్య
స్థిరంలో పగబూనిన ఆర్కెష్టాలోంచి నల్లమునకల పాటలు...
చీకటి మసరికాన్ని ఎగరేసి వస్తూ...తచ్చాడుతున్న రంగుల కాన్వాష్‌ని
నీళ్ళలో కడిగి భూమి నిశీర్ణ ఖండంలో దాగిపోయిన కన్ను
నీటి గెలుపుని తడుతూ...నిస్సార నిద్ర ఛేలన గడించిన రెక్కలతో
పీక్కపోయిన మాటల గడువుని వదిలిపెట్టి వర్ణ నిషాల విలులు
బంధింపడని కలత నెలల్ని కప్పుకొంటూ...శేష భూమి నిద్ర దీపాల నింద
దోసిలిలో వాత్సల్య కేకల్ని మోస్తూ...మెరుగులు దిద్దుకొంది..
నేనూ-శరీరమూ....నేనూ-చీకటి...యావహేళనల నిశ్చలతనీ...నేను
గడిచిన రోడ్డుపై వంతెనని నిచ్చిన కాన్వాష్‌లో కంటి తాకిడిని-
నివ్యక్త శరీర రశ్మి గుండంలో తోడుకుపోయిన భయమైనాల గడువు..
బ్రెయిలీ కేకల తూర్పు వీధి లిపిలో దొరికిపోయిన ముసుగు గుర్తులు
తడి నిల్చిన రెప్పల కొలుకుల్లో దేహం తప్పుకొన్న చీకటి హడావుడినిన
సంతర్ప రొప్పుగా ఏమార్చి వడపోసుకొన్న దూరంలో నిశ్శేషగతం

•   •   •

నిద్రగుండంలో వాత్సల్య కేకల్ని తీర్చిన ఆర్కెష్టా పాటల్ని తాగి...నలుపు తీగల్ని

జోడించి బిగించాక....నిద్రగుండంలో కలల్ని వార్చిన పల్లకీ..
దేహ సాంగీకరణలతో నిలువెత్తు గడువు కూల్చి నెలల తీర్పు ముక్కల్ని మరిన్ని
నెలల్లోకి పోసి...సర్ధుకోలేని అవస్థలతో పాట లిఖితమైంది–
లాలిపోయిన మృత్యు రంపాల పొడితో...నింపిన చీరల నూతిలో తను చివరిగా
కప్పుకొన్న పాట...నిస్సార ఆర్కెష్ట్రా సూత్రాల్ని దాటి చెలిని చేరింది
కంట్లో చిక్కుపడి...విడదీసుకొని...గెలిచి పెట్టి...పడుగూ...పేకల్ని అద్ది
ఆర్కెష్ట్రాలపై నేసిన వస్త్ర శూన్యంలోకి తప్పుకొంటూ...
హంతకుడి శేషభూమి పరిధిలో....పరధా కప్పుకొన్న వాత్సల్యాలు
అద్దాలు చనిపోయిన మృత్యుగుహలో..ఒకే నిద్ర స్థలాన్నిన తవ్వుకొని...నీరైన
నవ్వుతో పొడి రంగుల పునాది గాడ్పుని ఒడిసి పట్టుకొన్నాం–
దూరమూ...దగ్గరా లేని నీటిని చుట్టి...ఊపిరి తెగ్గొట్టి...కాపలా కాసిపెట్టిన
దేహ అంగారతలో పొడవైన నిద్ర రాట్నాల బట్టని ఉడికిస్తారు–

• • •

పరాయి కినుకులు...మండుతున్న ఆర్కెష్ట్రాపై వాత్సల్య నూనె పోసిన దీపక్రతువు
లోగా దాచిపెట్టిన రెప్పల్లో నిద్రగండం చప్పరించిన కలలు...
కీడుని తుడిచి...నీటి చక్రం ఊడబెరికి...పుట్టు గాజులతో...కుంకుమ వానలో
తడిచిన బ్రెయిలీల మాయతో..గజ్జెల ఊడలకి వేళ్ళాడింది...
జ్వర సరీపం ..పట్టుకన్నొ దేహ తంత్రుల బిగింపులో పొద్దు వేడి
మాసిన చిత్రంతో నీడ పట్టు గేలం వేసిన అసమ కాల్చివేతలు
రక్త మమానితతో పేరుకుపోయిన నిద్రరాటల గడింపుని కూర్చుతూ.. మలుపు
చుట్టిన దోసిలి పటంలో అతని ముఖం లేని పోటు గాలి తొందర
హెూరుమన్న ఒత్తిడి కూపంలో నిద్రని లాక్కొచ్చిన పిడుగుల ఊట..గాలించిన
శిలల చక్రం గిర్రున తిరుగుతూ...కలల మోసేసిన దివిటీలు
చీకటి ఊడినపుడే నిర్మశాల అనుమతితో మృత్యు సాయంగా తన దేహం
చేధించుకొన్న రెప్పల గాఢ్పుని బలంగా ఎక్కుపెడుతుంది–
నీటిలా పంచుకోలేం...భూమిలా పడగొట్టలేం– విడగొట్టలేం..శరీరం
లా బట్ట కప్పలేం..కిటికీల్లా మృత్యువుని పిలవలేం...
అతడు కూల్చిన అద్దాల మంట...శరీరంలో తడికి...చీకటి తడబాటులో
నిద్ర నెలల్ని తొలిగించిన గజ్జెల రథంలో ఊరిలో కూర్చుంటే
మధ్య మధ్యలో మృత్యువు పంచిన హంతకుడి పాటని...అడ్డంగా చేసిపోయిన
తన ముఖాన్ని లోపలికి చూసుకొని అతణ్ణి తల్చుకొంది...
కాన్పు వడుగులు...తడిచిన హార్మోనీలో నీటి పట్టున రాల్చిన గోడల మైకపు
హద్దుని దగ్గర చేస్తూ....పూర్తిగా కావొచ్చిన కల..

........................................

# 9. నిర్వార దాడులు...బ్రెయిలీ బోగీల రైలు....కుంకుమ రాల్మతాలు

తన దేహం విడిచిపెట్టిన ఇంటిలో శత్రు సంయోగం ధరించిన వర్ణ నిరాశ
పెదవుల్ని నల్లనినిధి పదాలతో సర్దుయా...ఓడిపోయింది.
గతంపై మొక్కిన నిర్వారదాడులు...కనబడనివీ...విసిగిస్తున్నవీ అలా
పోగొట్టుకొంటూ...ఆపద రంగుల్ని వేలాడదీసే నిర్మశాల
నేనని నేనే తెలుసుకోక ముందే...తనదైన బ్రెయిలీ బోగీల రైలు వంగిన
పట్టాలపై ఊగుతూ పొగల్ని కాల్చిన కలతో వస్తూంది.
తన కుంకుమ రాల్మతాలు...మృత్యు పరంపంన శక్తుల దివిటీల్ని
సముద్రాలకి ముంచుతూ ఆవిరైపోతూన్న అనుమానాలు
తశ్య ప్రేరణ ఎరుపెక్కే నిర్మశాల అడుగుల్లో బ్రెయిలీ రాతల ధూళి గంట
సంతకం తడిచిన నిర్మశాల అడుగుల్లో బ్రెయిలీ రాతల ధూళిగంట
సమయం పరాకుగా తగిలి...గుచ్చుకొన్న కేకంతో నీటి శైలపు మెట్ల నంతా
సాగదీసి...కాపుపెట్టన గోడల మధ్య శత్రు తాళ సంచారం ఉండింది-
ఆగిపోయిందనుకొన్నది నిర్జన స్నానం.....భయం తూగిన చీకటి తులన-
తెచ్చుకొన్న అగత్యంలో నిల్తురు లో పూర్తిగా కౌగలించుకొన్న సృష్టి
పునాది పులకరింపులో వెగటు రంగులు ఊసిన గొంతులో...మృత్యుదగా
నిర్ణీత సరిహద్దుపై ఎగురుతూ...నిర్వార చిత్రంగా కరిగిపోయింది

• • •

గాలించుకొంటూ పోయిన కుంకుమ దాడులు...నిరాహ క్షంత్యశిలల్ని కూల్చి
నిశ్చల కదలికకి సాయం చేస్తూన్న స్వేధగుండంలో తాడు తెంచిన-
భూలు తొల్చినా కనబడని అరుపులతో బ్రెయిలీ రైలు లాక్కొచ్చిన రధాలు-
సాంచర్య పుట్టుక నిర్వారం...ఊపిన మత్తు బోగీల్లో తిరగతోడన
రాల్మతాల మడతల్ని తిరిగి...తిరిగి వెక్కిరిస్తూ...తూలిన పాట..
రెప్పల అణుగారం...రక్త విస్ఫోటనంలో ఆరధణ శక్తి...తనిఖీ గాజులు-
రొమ్ము విసుగు...చీకటి అలాండపడ్డ నిర్మశాదల కొప్ప లో గోడలు
శరీరం ఊడిపోయిన రాట్నాల చప్పుడు...చీకటికి కుంకుమ స్పర్శల
దగ్గరతనం వదిలి...తన వీధిలోని శత్రువుకి పంచిన కంటి భాగాలు-
పోటెత్తిన వర్ణఛాపంలో...కేంద్రం పోగొట్టుకొన్న అస్థిర రాల్మతాల రైలు
ఊకూకూ' అంటూ దూకేసిన కల్లోహ లోయల్లో నిత్యక రాతలు
లిపి కప్పిన ముఖాల్ని తొక్కుకొంటూ...చీకట్ని తడిపించి సరిపెట్టుకొన్న
కవ్వింతల రంగు గడియం శరీరాన్ని ఒప్పుకొన్న నిర్మశాల-
మోటుకాళ్ళు....ఊసినన కిటికీలు-చేతుల్లో భూమి...ఛాతీలో పంచిన
దీపం....పిదాల్లో ఇంద్రధనుస్సులు విడిచిన కావలింతల పొగలు-
గానుగ తిప్పిన నీటి తెప్పలితో ఒడ్డున కుదువపెట్టిన శరీరాల రోత
వెదురు కాసిన గింజలతో చిల్లు పొడిచిన మతిలేనిశృతులు
నిర్వార పెదాల సద్దడి...బ్రెయిలీ రైల్లో ....ఓ పల్లిత...నిర్మశాల దాచిపెట్టిన
పరాకుతనంతో శత్రు విసిరిన దేహలిపితో స్పష్టమయ్యే శిలలు-
విసిరిపోయిన నిప్పత అపాయసంధిలో...పులుముకొన్న ఒత్తిడిలో రంగులు

రాల్చిన అడుగులు భూమి నిండా తడి ముఖాల ఉత్సవ గదుల తనిఖీ
తర్జుమా లేని ఉక్కింతలతో కక్ష్యా శిజ్ఞత..శిలాస్తం కాని దేహారలలో లిపి
పోసిన రంగు గడపల కూర్పుని నిర్మశాల కుంకుమతో చుదుతుంది
ఉరిపోసుకున్న దీపాల గొంతుకలో...పాల ధారలు--నీటి కొసల్లో నిప్పు రణాలు-
చంచరు తర్జన...నిరాంధ విపుల లిపి అర్థాంతర గోడల పగుళ్ళు-
వెనకవేపుగా ఆగిన దీపంతో చీకటి నలిమిన బ్రెయిలీ బోగీల రైలు...తన
పొగల ఝామున దండానికి వేలాడదీస్తూ...మృత్యు స్థిరాల్ని పాడింది-
శరీరంలోకి జారిపోతూన్న చీకటి తాళ్ళతో..ముదులు షల్లిపోయిన కెరటాలు
పాతగుడి ఓడిపోసిన మట్టి దిబ్బల కింద రహస్య శరీరాల్ని తీస్తాయి-
పంటి బిగువున విసిగిన కుంకుమ రాల్మతాల వాన...బ్రెయిలీ చిత్రాల నడక ని
మసకవాలులో ఉంచి..చేర్చుకొన్న కొండలతో మాట దాటిన ముఖాలు

• • •

గుప్పెట్లో బ్రెయిలీ బోణీలు- రైలులో నిప్పుకుండ...కన్ను మీటిటిన నీటిరంగు
లతో తడుస్తున్న మట్టి దోసిలికి తన కన్నుని ఆరబెట్టి ఇచ్చింది-
మృత్యువు రాత్రంతా పెనవేసుకొనే ఉంది....మూలనున్న కుర్చీలోకి చూస్తూనే
ఉంది...ధగాపడ్డ బొమ్మలతో దూకుతూనే ఉంది.. శరీర రాల్మతాలు
నిశాని బెదిరింపుల్లో గజ్జెల నిరాపాయ వెచ్చదనం కాజేసిన పగటి భూమిలో
నీటి పునాదుల ఈతకి అలిసిన ఊపిరి తిత్తుల సంచీలో మట్టి-
దీవుల్లో మృత్యు బిషాణీలు - అగత్య దాడుల్లో కెరటాల గండనలు...
దేహ సౌకర్య విపులతో బ్రెయిలీలు మోసిన నిందల గెలుపుకి...రంగులు
నిశోధ గుబులు...నిద్ర సగంలో ఊరు విడిచిన మృత్యు జాదృత అవతీత
యజ్ఞభాండలో...కలశాలు మోగిన లిపిని చాచి...సగమయ్యాం-
మైల రోదసిలో గురుత్వ భారాన్ని తేలిక చేస్తూ రెప్పల గడుసుదనం రాలింది
వర్ణశూన్యంలో దిద్దుకొన్న వృత్త పరిధి ఏకమై నిల్చింది...
నిర్జించిన శక్తి పాదాల స్పర్శ...ఆర్థత అయస్కాంత ధృవాల దీపపెట్టిన
నెగడులో..తన నూనె రాల్మతాలు పిడుగుల్ని వంపి...నడకలు-
పోటు పెడుతున్న దగ్ధ నగిసీలపై పిదాల ఆత్రుత....గ్లాసుల లోంచి
ఎగిరిన చీకటి దుప్పటి చిత్రాలని బ్రెయిలీ గాట్లు దాస్త్రాలు-
దృవ రోదనలో..లిపి శోధనలో...అర్థం లేని దీప రంధ్రపు లోతుల్లో
తన వక్ర విన్యాస రాద్ధాంతాన్ని అప్పగించిన....కంటి చప్పుడు
చీకటి బద్దలవుతోంది...శిల పుడుతోంది...శరీరం తాగిన కుంకుమ రాల్మతాలు
పాలిపోతూ...శత్రు గుడారంలోకి రైలు బోగీలు లాక్కుపోతాయి
నీటి రాల్మతాలు...కుంకుమ బ్రెయిలీలు...లిపి గాభరాలో ఒడ్డు కోసుకు పోయిన
పెదాల కాఫలాని వెనక్కి లాక్కుపోతూ...దీపాల్ని తడిమిన నిర్మశాల
మెట్లని పోగొట్టుకొన్న నిర్మశాదల ఒడ్డు....కెరటాల్ని తాగుతున్న బ్రెయిలీ
ముక్కల రైలు...గండం తప్పించుకొన్న నురుగు కొండలో నిశ్చర
సృష్టిని కోసుకుపోయిన కొండబొట్టు ఆర్మిన సహకార గుణంలో ఖాళీలు-
పొల్లుపోని సారళ్య వర్ణయత్నాన్ని దాటుకొని...ఇంటిని వదిలేస్తారు
దేహ పంటని....నిరంగళ అగుర్పుని....రాల్మతాల్ని ఊదే కంటి మర్మంలో

చీకటి దాచిపెట్టిన రంగుల  నా శత్రువు ...దేహం వదులుకొన్న కేకలు-
ఆమె తన హద్దుని తుడుచుకొంది....అతడు దీపాన్ని సరిగా తెలుసుకొన్నాడు
రెప్పలు రవళింపు రోగాలతో చిత్రదండనకి  ఎక్కుపెట్టిన బరువులు
కొంత అర్థకావడమూ...మసక బారడమూ...కెరటాల్నిన సర్దుకోవడమూ...
పాతగుడిని లాక్కెళ్ళడమూ...మృత్యువుని తీరిక పర్చడమూ జరిగింది

• • •

బ్రెయిలీ కుంకుమలతో పండిన రాల్మతాల రైలు...చిత్ర సోయల రంగు
ముద్దులో నుదురు పొంగిన దేహ గవర్ణిక సవరించిన చీకటి పోటు
దిగబోసిన మృత్యు లిపిలతో శాసన బ్రెయిలీలు...హోరు నిందలు ...కాలుపు
దూరంలో చిక్కనయ్యే నిద్ర నిర్జనల తవ్వకంలో...నిర్మశాల
చూపు కద్రలో రక్త గెలుపులు...సాయుధ దీపం తబికిన కిటికీలో
ఎండకాల్చిన గుమ్మాలు...మోసే రాతి గమకాల్ని కమ్మే దుఃఖం
లిపి సరంజామాలు...పాట చిలికించిన చీకటి దవుణాలు...శూన్య లిఖిత
లో గురుత్వభ్రంశం మొత్తుకొన్న ఉమ్మడి రోడ్డుపై నలుగురు
తెల్లారిపోయిన సముద్ర గాజుల మెరుపు....దీవుల్ని మధ్య మధ్యలో లేపుతూ
నిద్ర బోర్లించిన కలల్లో...జాగ్రత్తగా పోగొట్టిన చీకట్లో రైలు-
నీరు తడిచిన మృత్యు స్పర్థ....తనిశ్చయ సంచారంలో ఊడిన వీధి
పరుగుని మసక తలుపులు వడపోస్తూ...పొగల గుండంలో పాతగుడి
దేహ తీవ్రతలోకి....పెదాల నసుగుడు బొమ్మల ఓటమిలోకి...తాడు
గెలిపించిన రెప్పల నగిషీ మొండెంలోకి...ఆయాస సారెల పొంతన..
శిస్త్రాయ అసంగత ఒత్తిడి ...కాటుక రేవుల కెరటంలో చీకటి మోగిన
పాటని తెచ్చుకొని...శూన్యం పోసిన మృత్యుమంటలో బూడిద
హంతకుడి కంటి చలనాన్ని ఒత్తిడి చేస్తూ....దీపపు వాక్కులో గొంతు
చల్లారిన పాటని లాక్కొని....శబ్దంలేని పాతగుడి వెళ్ళుతుంది-
ఔనన్నా ...కాదన్నా వెదికిన దీవులకీ...నీటి సావలింతలకీ.. శిల్ప నిర్యాణంలో&
అవస్థలు గడించిన శరీరాలుగా దొరికే నిర్మశాలల లిపి ఒత్తిడి-
నిశాశ్వ యాతల చోద్యం....ఎండిపోయిన రొమ్ము మూటలు..ఊడ
గొట్టిన నిర్మశాల గుమ్మాన్ని తలలు పట్టుకొని ఎగిరిపోతాయి
బోగీల రైలుని కుంకుమ పర్చి ద్రోహ నాభిలో రంగుల జల....చిత్రసుధ
భరించిన మృత్యు సదాయింపులో పోగొట్టుకొని దీప పునాదుల వేడి
శరీరం తేలిపోయే గంధక పునాదులు..శేషత్రయంలో కళ్ళకి అప్పగించిన
నిస్పృహ నీళ్ళ  భుజాల బరువుని  దించుకొంటూ...రెప్పల అసంగమ..
బరువు కాల్చిన ఆచూకీలు...రొమ్ము సంచీలో బ్రెయిలీ కూడలి రాల్చిన
రాల్మతాల వానలో....కుండలో పట్టిన ఊర్పులతో...నిర్మశాల-
నిశి చిత్ర భూమి...మసక రోగాల భ్రమ  కూర్పు...తనఖాల్ని లేవదీసి....
సారదీసి...నివ్వెర చేసి...తడికొట్టి...దేహం పండించిన నిర్మశాల-
సమాధి...రాయి..రాయికి చేర్చిన నిప్పు గడియల నిండుతనం వేలాడిన
వర్ణ అడుగుల ఇంటి చదరాల్లో కన్ను తుడిచిన హేళన ముక్కలు
దేహమూ...నిషాచ నిద్రలోకి కల భాగోతం నిర్ణయించిన తర్జన గాథలో

తీరుమార్చిన పెదవుల చుట్టూ...మంచు పోసుకొన్న నురుగు దాడి-
దేహంలో సర్దుకోని వర్ణ బాష్ప అయోమయం...ఆహచర్య నిష్ఠూర కలాపం
నీటిపై తేలియాడే పాతగుడి శిధిలాల్లో ఉత్సవం స్థిరం కాదు-
సిద్ధ రంగుల కాన్వాష్ పైకి ఒగిరిలపు.....తట్టుకొని రాలిన మట్టి కంధకాల కూర్పు
నీ లోపల నేను- నీ బయట తను...నేను మిగిల్చని తను-
గుర్తులు ఉంచుకొని పాతగుడి మొండాల్లో దీపం పగలగొట్టిన చేతులుగా
చేతులతో...ఖాళీ నవ్వుల వికరంతో...రంగులుగా మిగులుతాను

• • •

నిర్యాయ భద్రతా రాల్మతాలు కుంకుమతో కలిపి దగ్గర చేసుకొన్న స్థితి గోడ
ల్లో తిమ్మిరిపోయిన చూపులో...పాట అలంకరించుకొంటుంది
నిర్మశాల వద్దని తిరిగి స్నానం చేయమంటుంది...బ్రెయిలీ శాసనాన్ని
ఇవ్వాల్సిన గోడే నీరై...అతని స్నానానికి చుట్టిన పాటగా ఉంటుంది
కల చేజార్చిన స్నాన జాజులతో....గాజు రవ్వల కొలుకుల్లో...స్థితి చెక్కిన
పాయసమూర్తులని ఎత్తుకొంటూ...మరోలా తొంగి చూసిన సమాధానం
ఓర్పు తడవకముందే నీటి యోయల లిఖితాన్ని పట్టుకొంటూ..దేహం ..దేహాన్ని
అంగీకరించుకొంటూ పోకముందే...ధనాన్ని విడిచిపెట్టిన చిత్రాలు
మాయావశ్య శిలాహ స్థలంలో...గిరికీలు కొట్టిన దేగ విసాల గాలింపులు...
తడుముకొన్న భద్ర పొగర్పులో వడిచిన కేకల దట్టింపు-
నిద్రని ఏమారుస్తున్న కైవల్య జాగ్రత్తలో ....దగ్గరకి తెచ్చుకొన్న చీకటిగా
చిక్కుపడుతూ...నల్లజీరల పాతగుడి నిద్రలో లిపి లేని కలత-
తలనిండుగా బార్లా తెర్చిన నిర్మశాల వీడ్కోలు....కాల్చిన భూమిని దండుకు
పోతూ....విచ్చేయ సాయుజ్య శిలలతో పండిన దీవుల నషాలు
పరిధి నుంచి పాక్కొంటూ నిద్ర ఒల్చిన దేహాల గుట్టుతో రోజూ మరో
పక్కగా కొట్టుకొంటున్న తలుపుల్ని పాతగుడి పట్టుకొనే ఉంది
రైలు దాడులు....నిర్పూర బోగీలు...కసాయ గొంతుల్లో స్థిరముద్ర ని గూర్చి
స్వేధ తంత్ర గాడ్పులతో ఎండ చినిగిన నిర్మశాల...నిస్పృహ దీపం
హంతకుడి రైలు వీధిలో...ముసుగేసిన బోగీని తీసేసి....ఎకాఎకి సర్దేసిన
ముఖ విపుల్ని సర్దుతూ...తన కాళ్ళ ఊయస పోసిన ఖాళీల ఒత్తిడి
ఒదిగిన గోడలు  నీట మునిగిన నిర్మశాల కలల్లో తాడు చుట్టుకొన్న హంత
కుడు ఈదుకొంటూ...నిశ్యతన్యంగా గొంతులో వేసిపోయిన పాట-
శ్రమధ కౌగిలింత...నిర్ణయ నిషాలనపై ఎరుపెక్కిన పెదాల నషాయ
గొళ్ళెంతో బిగదీసిన గదిలో పోసుకొన్న నీటి ఒత్తుల్ని గిల్లే పాట
తొరిపిన చీకటి కాపులితా దేహం...సరిలేని వర్ణ యాగింపు...అల్లార్పు  సగాన్ని
పూర్తి చేస్తూ...నీటి రొంపిలోకి దిగిన ఇంటిలో పాతగేట్లు-
హంతకుడి దేహ వాసన...లాగ గరిమల లేడివ ఊర్పు.....తలుపు లేని వెనక
కిటికీలో తాగిన మాటలు ఊరుకోక తీర్ధలిపితో నిర్వేంల్య లిఖిత...
చుట్టు తిరిగే నీటి చెట్ల ఇల్లు...రాత గదుల తడి నెలకువ... పడవలు
చూపు కప్పిన దీవితో పాతగుడి మాట్లాడినప్పటి రాతి మొండాల పడగ

• • •

బ్రెయిలీ కుంకుమల నిర్వారతని రాతి ధనుస్సుని ఎక్కుపెట్టిన కెరటాలు
యజ్ఞంలో దీపుల్ని తాగేసే శరీర బొమ్మల పూరింపుని వదిలేస్తాయి-
గుట్టు చప్పుడు బ్రెయిలీ లల్లాయిల ఏడుపులో....వర్ణ ధుని వెలిగించిన
శరీర నిలుర్వుల మంథనలో దూరం తప్పి...కైవార నిగుర్పులు-
వదులైపోయిన నీటి మైకాల రైలు పట్టాలపై వంతెనని బోర్లించాక...లోయల
స్టేషన్‌లో పెద్ద కూతతో బ్రెయిలీ గుంపు అద్దాలతో దిగుతుంది-
నేననే చీకటిలో తను తనగా గుద్దుకొని...స్థాయాస్థితి రెప్ప వంచించిన
వర్ణ పగుళ్ళలో పెళ్ళగించిన పొగరాటపు నిర్మశాలలో తిరిగిపోతాం
రైలు నిద్ర హోరులలో చీకటి కలశాల్ని దించి...దేహ రిగింపు మాటల
చిత్ర చిత్రాన్ని వేస్తూ....తనని తను చేరుకోగానే చూస్తుంటాను-
నా లోపల నేనే లేని నేను- ఊపిరాడని గది గదిలోకి గజ్జెల్ని విసిరి-
ఆర్కెస్ట్రాల ఆవిరి నాలికపై పుట్టుగీత పర్చి...పాట చేస్తూంది-
కంటి నిద్రకి...చూపు ముగించిన కలకి...మాట తీసేసిన పాటల లిపికి
శరీర యుద్ధాన్ని రాసిపెట్టి...గదినిండా పోసిన రంగుగా నిర్మశాల
కొండని తాగి దూరంగా వెళ్ళిపోతూ...మట్టిని పిసికి పాతగుడి చుట్టూ
దీవిని కడుతుంది- నిషాగుళికలు కరిగిన బ్రెయిలీ చప్పుడు పేజీలు-
రాలిన చీకటి ఒత్తుల కొంప-నీటి దీపులతో పగిలి చీకటై కమ్ముకుంది-
తన పాటలో చీరని చుట్టిన హంతకుడు- దేహాన్ని మోసం చేసి-
నిద్ర చిత్రాన్నీ మసగ్గా వేసి...మాటు పెట్టిన ఊపిర్ని తెగ్గొట్టి...రైలు
నుంచి ఎప్పుడో దూకేసాడు...చెప్పడం అయిపోయిందని..

..................................................................

## నాల్గవ అధ్యాయం
# మైలార సమాధి....

## స్నాన వాగుల బ్రెయిలీ

కన్ను పోసుకొన్న దేహ నిఘంటువులో బ్రెయిలీ వాక్యం చెప్పుకొన్న
పాటని నాది కాదని తీసుకుపోయాక...ఆరిన తన కథని విప్పుకొని...
ఇంద్రధనుస్సులు మూగిన దీవిని ఊదుతూ...కలలోనూ తాగేసిన గ్లాసుల్ని
పగలగొట్టినప్పటి రక్తంతో చతికిల బడ్డ మైలార సమాధి
శత్రు వీర్యంతో....చెమట పొత్తిలిలో నిర్జన రైళ్ళని నింపుకొని ఆత్మహత్య
చేసుకొన్న చీకటి ఎగబాకుతున్న నిద్ర సంధిని చెదుర్చుకొని...విశ్వానికి
అటు పక్కగా నిద్ర మరుపుల కలలకి ఎగురుతూ...స్నాన వాగులు బ్రెయిలీ...
చూపుకి అందని మాటని...మాటకి అందని గొంతుని...శత్రువుకి దొరకని
దీప లలాయతగా...చెమర్చిన రెప్పలగూడులో...పిదాల నషాయి ముఖంలో
రంగుల భాషని అనువదించే చీకటి నీరుతో ఎటో పోయి సర్దుకోవాలి–
ఇల్లులేని అతిథి శరీరంలోకి ....మెట్లు లేని ఆర్కెస్ట్రా నాలిక రుచిలోకి
వాసనతో పసి గట్టిన చీకటి భ్రమిత లోకి ...మృత్యుభాషణ ముఖాన్ని అప్పగించి
ఓడిపోయానని....రాతకోతలు ఆగినప్పుడు రంగులు కురవడం జరగలేదని
చెబుతూ.....తప్పుకొన్నప్పుడే నాకు చెందని నీటి వీలునామాలు ఎక్కు పెట్టిన
రుణం బరువై...బ్రెయిలీ మునకలతో దేహం మొదలైంది–

• • •

పాతగుడిలో చప్పుడు లేని మెట్లని ...దేహం లేని తలుపుని దాటుకొంటూ
కత్తుల సంచీతో రైలు కదులుతున్నప్పుడే చెక్కిన విగ్రహం లోపల
రక్త కుండని వెదికి నింపుతూ...పగలగొడుతూ....నిర్మశాల కంటిలో
దీపం వెనక్కి తీసుకొని వెళ్ళలేక ఓడిపోతూ...చావు మొదటి కేక..
మైలార బ్రెయిలీ లిపులతో.,..శరీర నిర్జనలో తడిచిన గోడుల లిపితో
చిత్ర నుదుటిలోని రంగు ఖాళీ తూర్పుని చీకటి చేసిన నల్ల గుడ్డల
వీధిలో...నూనె లిఖించిన మంటతో సమాధి మసకలు కలల లాంతరు కి
ఆర్కెస్ట్రాలని కూర్చి వెలిగిస్తూ....పాట మధ్యంలో ముసుగేసిన గొంతుని
గుర్తు పడుతూ....మీదికి చుట్టుకొన్న శరీర కుంపట్ల ఉక్కపోతని
తడలు పెట్టి....ఆయువు రంగుల్ని వదిలించుకొన్న పెదవితో...మైదానాల
ధార గొంతు గడ్డకట్టి స్నానవాగులపై కమ్మిన మట్టి పొగలూ...చలి
స్నాన రంగుల్లో దొరికిన మృత్యు పొలిగాపు పైపైకి విసురుకొన్న
చీకటి గుబులిని పొగబెట్టి...నీరు చప్పరించి – రెప్పని తోడి...చూపు
చిలకరించిన మెట్లని పాడి... బయటకు తీసిన సంచిన సతీతలిపితో
సమాధి రాశుల గుట్టలో దట్టించిన నిప్పు...
తోడిపెట్టిన గుమ్మాలు...వణుకుని కుట్టిన కిటికీలు...నూలు కుంపట్లో
మరిగే వంటిల్లు...హంతకుడు వేళ్ళాడిన హాలులో ....తూలే గ్లాసులతో..
ఊగిసలాడే దుప్పట్లతో...ఖాళీ లేని గోడల ముట్టడితో – శత్రు ముఖం లేని

అద్దాలతో ముసుగు కప్పిన విందు.

• • •

మైలార స్నానవాగులు...సిద్ధం చేయబడ్డ హత్యకి ముందు ....రైలు విడుపులోంచి
పొగ ఊగిన పాటని తాగుకొంటూ... మొండాల తోటలోంచి కనిపెట్టిన
దేహ నిగడ్తని కలుపుకొని....శత్రు నిహీర్య దీవుల మొండి గొలుసుల్ని బలంగా
తెంచుతూ...మృత్యు ఆసట చేర్చిపెట్టిన ముఖాలు...
దేహం వదులుకొన్న చెమ్మ వాకిలి...దీవి మొండాల తలల్ని సంచీలో
వేసుకొనే చేతుల్నిండా బ్రెయిలీ మరకలు అంటిన ముద్రలని తుడవలేక
చీకటితో కాల్చి...గొంతు అనువదించిన కలతో ముసుగేసుకొని...మృత్యు
పరిభాషగా...స్నానవాగుల్లోకి దూకి....పాటగా కూలిపోయింది-
చెక్కగోడలై ...నీటి పక్షులై....మట్టి రొమ్ముల్లో...కెరట ఛాతీలై నడిచే
రైలు ఘోషని నల్లగా చేస్తూ..పెచ్చులు కట్టిన నాలికపై ఆర్కెస్ట్రా బిగించి
మండుతూ...నిర్మశాల సమాధిని మంచులో దాచిపెడుతుంది
శతాబ్దాల నిద్ర సముదాయంలోకి...నుదుళ్ళ సమూహంలోకి...రైళ్ళని
మంత్రించే భయాల గుహత రాశుల్లోకి...రాల్చుకొన్న పిదాల గాభరా...
చిత్రవాక్యం వేసిన బొమ్మలతో గాభరాగా కునుకు తీసింది..
నిద్రవాగుల్లోకి కలల్ని తోసి...శరీరాల్ని మడిచి...బ్రెయిలీ ముఖాలతో
నిర్మశాల నిర్మిస్తూన్న చూపుల చప్పుడుతో పాట కాల్చిన సమాధి
పడవలపై దీవుల నిద్ర లిఖితాలు గుట్టని పాతగుడిలోకి తోసి..ఏమీ
లేదనే పరాయి ముక్తాయింపుతో ...చూపుల చప్పుడుతో పాట కాల్చిన సమాధి
పడవలపై దీవుల నిద్ర లిఖితాల గుట్టని పాతగుడిలోకి తోసి ఏమీ
లేదనే పరాయి ముక్తాయింపుతో...చూపుల చప్పుడుతో...కాళ్ళ మొండి
తనంతో సమాధి పడకపై నూనె రాల్చిన దీపం...

• • •

శత్రువు భద్రవంతెనల గది...నిద్ర రారాబల పట్టూ-విడుపుల కింద..కత్తిని
సానబెట్టన అద్దాల పరుపు కింద....రంగులతోఉరిపోసిన పాటని....బ్రెయిలీ
రుతాన్నీ...నుదుటి వాక్కునీ...పిదాల నిశి ధారల రొంతినీ...అతను అంతే
స్థిరంగా ...పట్టు లేని చప్పుడుతో...వదులు చేస్తాడు
చావుకి రెండో రంగుని చెప్పిన హంతక చీకటిలోని మాసిన రక్త
నిశానీల వేలి సంతకంతో...తన రహస్య ఖనిజ శిల్పాన్ని మధ్యలోనే
చెక్కడం ఆపి...నిర్మశాల దగ్గరగా తెచ్చిన దీపాన్ని భయం ఆర్పేసింది.
నిద్ర తాయిలాల బెంగకి ...శరీర యత్నాల ఓటమికి...నాల్గు మాటల
సాయాల తీర్థతకీ...సంగుమాయి తన కలల్ని నింపి...పాటల్ని కట్టి-
గజ్జెల్ని వెలిగించి....పెట్టెలో దాచిన నెమలి పింఛాలతో నిమిరి...గదికి
శ్రద్ధని పోసి...అతని కంట్లో ఉంచుతుంది-
సమాధి చుట్టూ గాజుల బుట్ట వదిలిన నది...శరీరం చుట్టూ
కలల పరిధి చీరల్ని చుట్టి...పాతగుడి ఏడ్చినప్పటి ఊచల్ని వంచి...
దూకిన నడకతో...కంటి నిండా నిద్రపోయింది.

• • •

గజ్జెలకి మెరుగు పెట్టి దేహలోయల పూనకం....రైలు పోసిన కాల్వలో చూపు
మలుపులు తిరుగుతూ...మట్టిదొన్నెలో కాటేసిన రొప్పుతో ఎరుపెక్కి.....
శూన్య భయలిపితో నిర్ణయనది ఊసిన దీవితో బ్రెయిలీదదద ఊతాలు..
చిక్కబడ్డ కలల ద్రావణాలతో ఓలలాడిన దేహం...దుఃఖ పాత
బడక ముందే- శరీరం నీరై ప్రవహించక ముందే ...ముఖాలు పోగై ముసుగు
ల్లో మాయం కాకముందే...నిద్రని నిహీర చెదుర్వులతో కెరటాల మీదుగా
రెప్పలతో లాగి...చూపుని విడిచిపెట్టి...దీవిగా నిలబడుతుంది-
ఒంటినిండా చెక్కుకొన్న రెప్పలు పొరాడుతున్న చీకటి గూడులో - శరీరం
కాపాడుకొన్న ఒడ్డుని దీపంతో వదిలేసి...నిర్మశాల మునిగిన బుడగల
కింద ఊపిరిగా రాలుతూ...శరీరం పోగొట్టుకొన్న పాడుబడ్డ కలల ఊట..
ఊయలతో వడపోసుకొన్న భూమిపాట...నీట గంట...విప్విళ్లపారాణీ
కృత నిశ్చత...చీకటితో తడుముకొన్న పెదాలపై మూట బరువుతో...
వెన్ను ముఖాల అదాలాయంపు జ్వరతో...తొందరపాటుగా పదిలపర్చిన
నవ్వుతో...నిర్మశాలని కలియతిప్పి తిరగబడ్డాం..
నిద్రకొండల్లో మంచు తాగేసిన గొంతులు వణుకుతూ...మరింత శరీర
పదిలంగా చేజార్చిన దీపాల తనిఖీతో...అస్థిర ముఖాల పెదవుల్ని
సాలించి...అక్కడ నిర్యాణ దీవుల్లో ....దుప్పటి కింద ప్రయాణలిపి.

• • •

విరిగిపోయిన జ్వరభూమిలో...కలల్ని పడవలకి ఎత్తించి కాల్చిన దీవుల
తో...పాతరైలు ఊయించిన మంటలతో...నెట్టేసిన గోడల బెరుకు బెరుకు బీడు భూముల నిద్రలతో...దిద్దేసిన నిర్మశాల..
పాత నిద్ర సమయం మాగిపోయిన కాఫలాలు...గుమ్మాల్లో తొందరపడుతున్న
నీటి గడువులోల గుమ్మాలు కూలిన ఊతలపై ...కలపోసిన మెట్లు...రాట్నాలు...పాటా-
చీకటీ-భయమూ-రంగులమైకం నేసిన మృత్యువుతో నిర్మశాల-
తన పొందికలోకి చీరల అడుగుని ఏమార్చి...విశ్వ సాయుజ్యానికి ఊపిరి
నేర్పిన పాట...తను కలల్ని ధరించి..చీకటిగా తేలుతుంది. విరుచుకు పడ్డ
దేహ గంధకాల కూడలిలో రొప్పిన శరీర కూర్పుల్ని పిడుగులు మోహరిస్తూ...
మైలార సమాధికి దూరం జరిగిన బెంగతో...బ్రెయిలీ సూచీలు సడలని ఊరి
చివరలో దీవి జరుగుబాటు.
స్నానవాగులు ఎత్తిపోసిన నదిలోకి వాలుతూ ఆఖరి ఖండం పొట్టి చిక్కుకొన్న
లోజ్ఞత... సరాసరి ఉపనిద్ర శిలల్ని తోడుకొని...పేర్చుకొని...వాడు తన
శత్రునిందతో దేహమై తను మిగిలినా ముసుగు పట్టివ్వదని అరుస్తాడు.

పరారుణ భాగోతాల చేతుల్లో నిండిపోయిన భూమి మోదలు-దుఃఖ
ఛేలనతో బేలగా నవ్విన మాంస సెగల్ని ఉడికిస్తూ..మృత్యు విబేధం లోకి
చూపుని కత్తరించిన క్షాళనల తొందరపాట్లు..

• • •

నిద్రకి శిథిలించి కొట్టి...నూరేసి పూసిన దేహ దుఃఖంతో శరీర చిత్రాలు...వర్ణ
దోషాలు నల్లబారుతూ పెదాల నిండుగా కూరి మంట పెట్టిన నీళ్ళ చప్పుడు
లో దీవి...వరీరంలో ఇసుక పోసిన జ్వర మాత్రల కుట్రల మాటున పెళ్ళగించిన
దుఃఖం...కలల్ని సగం పగలుగా మారుస్తున్నా నిర్మశాల...

పదర్షణ మెరిసిన భయరాళ చోద్యంలో కంటికి అద్దుకొన్న జిగురు
చీకటి రొంపి తనాల్ని దాచుకొంటూ...దగ్గరకి తెచ్చుకొన్న రెప్పల జోడిని తెగ్గొట్టి
దాచుకొంటూ పోయిన ఆయాస బాహువులు...
మాయా కైపు కవ్వింపు చిత్రపనలు...తీసేసిన పేజీ ...నిరాధరణ
చేసిన గుమ్మం మసక రంగుల చితిని పేర్చుకొంటూ...కల తాగి పారేసిన
ఎడారి తత్తరపాటులో నీటి తలలపై చిందు ఘోషగా అలంకరించిన
గొంతుతో...చీకటి ననుసార దృష్టి మోతాదుల్ని తోడుకొంటూ– నాకు తెల్సిన
ఇంటిలోనే..ఇంకా మొదలు కాని తర్జన..
బరువు చుట్టని నిద్ర లోయల్లో పాతగుడి మోహంగ సంకెళ్ళ తాండవ
రౌద్రకాల్ని ఊడదీయలేక....వెదురు గుమ్మాల వీధి పాడుతుంది.

• • •

విఘర్షణ యుద్ధంలో మైలార సమాధుల్ని స్నానవాగుల నుంచి కాపాడుకొంటూ
పాటలు పోసిన కలల లిపి ఏహ్యతల్ని కలుపుతూ...చుట్టేసిన వెదురు కాల్పుల
రోతని ఎక్కడికో లాగి...మృత్యు భారనలో దేహ సైంధన...కేకలు..
నిరాఫల గానం...నిస్తార యాత్రతలోకి రోజుని తురిమిన చెట్లు...ఓడకముందే
సర్దేసిన ఇంటి గుమ్మాల్లో తోడు రాని ఆయుస్సుల ఊపిరి పాత్రల చెదురు
మదురు చూపుల్ని ఇచ్చేసుకుంటూ...గుచ్చుతున్న నడక...చప్పుడు తలార
పోసుకొని మొదలైన దీవి నడక...
భార సయితమూ...రెప్పల దొరకల్ని ఊదిన కాళ్ళ కూపధ్వనీ...రాలగొట్టి..
వంచన పండించిన రంగుల అభాస చిత్రం తడుముకొంటూ...నొసలు విర్చిన
బ్రెయిలీ వాగుల్లో స్నానం పూర్తికాని బొమ్మలు కొట్టుకుపోతాయి..
మైధరువు తప్తంలో...శూన్య భారమిళ శౌక్త చిత్రంలో...పొగలు గాలిపోసు
కొన్న పెదాల నటనని దగ్గరగా చూసూ&...కొండలు...నిహంగ స్వరాకంలో
బ్రెయిలీ పొర కక్ష్యల్ని గంటలతో చాంచల్య ప్రవాహ చేసి చిత్రాల భావి...
ధ్వని భుజాలుకి భుజాలు రాజుకొని...రెప్పలకి గాజుల చప్పుడిని అతి
కించి... నిప్పులు చెరుగుతున్న నీటి వసతుల్ని తీర్చి ...చీకటి పెట్టిన
నీటి రొమ్ముల జాడీలో...వాకిలి స్తంభాల్ని కట్టిన గంటలు ఊడిపోతూ...
పెద్ద చప్పుడు...మృత్యు గసట...పోరు నిందలు...పేలిపోతూన్న చూపు..
సర్వార దిశ వర్తులంలో మోగే వక్ర ఛాపాల శరీర నాదాన్ని శృతి
చేసే చీకటి సాధారణలు ఏం లేకుండానే దగ్గరనే లోపలనే మరింత కాల్చిన
జాగ్రత్తలతో బోర్లా నిద్రపోతాయి.

• • •

బ్రెయిలీ తమక రాతల్ని కూలుస్తూన్నప్పుడు పడిగాపులు పడ్డ కలల తొరిపిడిలో
తీరభూమి కట్టిన రక్తాల ముడిని....తన రహస్యం వెనుకనే దాచుకొన్న ఊసులతో
నుదుటి పోరుని విచలిత రాశుల్లోకి పడేసి తల నెట్టుకొన్న
నిర్మశాల దీప మొండాలు...పడగ విప్పిన మైలార సమాధి..
నిషా నలకలు...కలల దిష్టి మూటలు...నింపుకొన్న కంచెకి దీటైన మృత్యు

సూత్రంతో బిగించిన నోటివాక్కులో...చేర్చుకొన్న మెట్ల మీదుగా శరీరం
కాల్చుకొన్న వెనక ముగింపులు...మాటకి మాట...చేతికి చేయి...పెదాలకి పెదాలు
జోడించుకొన్న ఊర్పు పగుళ్ళల్లో పొగ తిమ్మిరులు చల్లార్చిన ఉష్ణరాయ
కన్నుకి...అంతే లోతుల్లోకి ఈడ్చుకుపోయిన ఎడారి నిశారుత..
భయం కోపించిన పరిధిలో...మృత్యు శీఘ్రత నవ్వుతూ...రెప్పలతో కలసి ఆడు-
కొన్న నిశ్వాస గడువుని దోచుకొంటూ...అప్పటికే అక్కడి నిర్మశాల కాలినొప్పి
వెనక్కి తీసుకోలేక...గజ్జెల్ని దాచిపెట్టిన పాటతో...దులిపేసుకొన్న కలల
బ్రెయిలీ ఊపుల్లో చీకటి రగిడించినపుడు... పేజీల ఒత్తిడి..

• • •

స్నానవాగుల్లో మునిగి...గావించిన నీటి పరిధిలో వంతు వేసుకొని మరీ దగ్గరయ్యే
మృత్యువు రెప్పలతో కళ్ళారా చుట్టుకొన్న చీరల నడకలతో పాడి పోసుకొన్న
విశ్వాస రుద్రఖాన్ని చూసుకొంటూ పచ్చని బెంగలతో చూపు గతి గతాల
నిందకి కథ చెప్పిన బొమ్మల్ని చక్క బెడుతూ...చీకటైన ఆత్రుత
గుమ్మాల హెచ్చరికతో బెదిరిస్తూ...వెదురు కొండల్లో నిధులు-
లాల తాళింపుతో గొంతు బొంగురుపోయాక..రెప్పలు తడిమారిన సెగ..,
ఊయల లిపిని బ్రెయిలీ లోకి ముంచి ...పాట తీరుకొన్నాక...మళ్లీ మళ్ళీ..
చనిపోవడమూ...నీటి మొండాల్ని తడిమిన చేతుల్లోంచి దాటిన నెలల
బరువుతో ఆనవాళ్ళని దాచి ...గడువు లేని మత్తు ఊరటు దాడిలో
మగ్గిపోయిన వెదురు పడక....శరీరమూ...
ఉబికిన తడిరాళ్ళ గెలుపుని గుది గుచ్చుతూ...చీకటి కాల్చిన మైలార
సమాధిని బొట్టుగా పెట్టిన దీపం వణుకుతూ...నోటి నిండా పాట తాగించిన
నలుపు అరల్లో చెమట గండాల్ని చేర్చి తడుస్తూన్న తేలిక ఇల్లులు...
పరిచయం కాని పరిచిన దృష్టికి...ముసుగు తడిచిన నీటి రాల్పుల చిత్ర
నిడివికి...అనురాయత లేని దేహ అసహ్మృత నిందల పొందుకీ
వేలాడుతున్న చావు రొదలో చెమటగతుల్ని జాగ్రత్త చేసినపుడు ...లొంగి
పోవడమూ...ఖాళీగా 'లిపి' నిద్రల బరువులో నిలబడటమూ...ఒక్కటే...
దేహ యుద్ధ పరిధిలోకి రాల్చిన సంగుమాయి గాలి మాట దీవుల్లో సంచరిస్తూ
పాతగుడి చితి నిద్రని లిపి చేసి...బ్రెయిలీ వాగుల్లో కొట్టుకు పోయిన
కలలుగా ఉంచి..మృత్యువుని తనలోకి ఒంపుకొని...నివృత శాపాల
దీపంగా నిర్మశాలని నింపుతుంది.

• • •

అతనిని ముసుగుతో కాపాడే వెదురు కూర్పుల 'లిపి' హద్దులో ...విశ్వాస్నీ.
నిద్ర సమాధుల్ని తట్టిలేపే కలల జాగ్రత్త...
తనిక దేహమూ కాదు - శరీరంగానూ మిగలని కలా కాదు - దీపం గానూ
దగ్గర కాదు- మైలార సమాధిగా ప్రవహిస్తూ..రక్షణ వివర్జించిన దాడిలో
ఆయుధమై ..ఇంటి ఉట్టిలో వేలాడే మంత్ర మాయల పల్లకీ...
పాట తన భాషణ మృత్యు సస్యణ...పాట తన శిక్షణ...తెలుసుకోలేని ఆత్మ
రక్షణ...పాట..తన మృత్యుగీతంతో చిక్కేసిన భిక్షాటన...చేసుకొన్న
నిద్ర వసతుల్ని...మృత్యు సత్యరికాన్నీ...దూరదహ నిరూపణని ...మోసపు గొంతుతో

మాట తీసేసిన కలని కనిపించకుండా చేసి.,..శత్రువు కనిపించకుండా చేసిన
నిర్మశాల ఒక ....నీటి చారల సమాధి..
ఏది దేహం...ఏది శరీరం..ఏది నిరాకరణ...ఏది సమీకరణ...ఏది
కెరట రహిత సముద్రంలో నీరు గడించిన దీవి. ఏది పాతగుడి నరికిన మొండెపు
చేతులు...ఏది ఆనవాళ్ళని కాల్చిన ముఖాలపై ముసుగుల గుర్తులు...
ఎక్కడ అర్పణకి ఎవరి డైరీని కదిపితే..గదుల్లో మండిన హార్మోనీ
స్నానం చేసి.... సత్యపీఠం పై  అతని పునర్జనిత పాటకై....వెన్నుని దాటుతూ..
రెప్పని కదుగుతూ... పెదవిని మోగిస్తూ...కాళ్ళపై నుంచొంటుంది-
విళంత పూనికతో దేహ ఆపల్య గుంజేసిన స్నానవాగులు..తెగిపోయిన
దీవుల చుట్టు చంధనలో చిత్ర దణీల లాంతరు లో చూపులో....గుడికి
చేర్చి కునుకుతున్న తడి మోతాదుల్ని అనమే చేసి...
తన ఆనవాళ్ళనీ..చివరి గుర్తునీ..అర్థం తెలియని మాటనీ...చీరల్లో
ముడేసిన ఊపిరి చుక్కనీ- అనాధ నాద శబ్దంతో తరికు హార్మోనీని..
పాట నిశ్చింతలోకి జల్లించిన చరణాన్ని మిగిల్చి వెళ్ళింది...

• • •

చిత్రసుధ మత్తు జాడీలోంచి కలని తీసి ఆమె బతికే ఉందని తన లోపల
చెపప్పి చూసుకొంది- వాళ్ళిద్దరు మృత్యువు సర్దుకొని..నిర్మశాల గుమ్మాన్ని
రంగు దారంతో చీకట్లో అల్లుతారు- నిద్రలేని వేనవేల కలల కల్లోలంలో
తిరిగే దీవుల దిమ్మరి తనానికి...వాళ్ళు మొండాల విగ్రహాన్ని లాక్కు-
పోయే కెరటాల సమాధానమే -పాట-
ఒక వాక్యమూ - అవధి లేని కుట్ర...ముసుగేసుకొన్న వెదురు రాత్రం...
పునాదుల్లోకి పొగని తీసి దీపాన్ని మింగేయాలన్న కబురు...తొణకని
యుద్ధ లిపితో బ్రెయిలీల్ని తడిమిన అతని పాట..
ఉనికి ధరించిన ఏడు రంగుల వంతెనపై సంకెళ్ళు ధరించిన చీకటి...
నిద్రలేని నదిలో ఊదుకొంటూ పోయిన మృత్యుగతులకి తలక్రిందులవుతుంది-
గదులు మసక చిత్రాల్ని గ్లాసుల్లో ముంచి...బ్రెషలతో కాల్చి...దేహాల్ని
సృష్టించి...శ్వాసించుకొంటూ కలల్ని గడుపుతాయి.

• • •

బ్రెయిలీ సమాధిలో మైలార వాగులు...కలల బయట ఏడు రంగుల వీధినీ..
మృత్యు  స్తంభాలతో చుదుతూ...కట్టేసిన కంటి బయట చీకట్లో...చూపుకి
లేని రాత్రీ పగలుని పాడుతూ..భుజాలపై రాజుకొన్న రక్తంలో కాళ్ళని
వెదుక్కొంటూ నిర్మశాల ముందు ఆగుతాయి...అప్పటికే హంతకుడు మట్టిపూసి
దేహాన్ని దాచి పెడతాడు.
మృత్యు కావలింతలకి...దేహంలో ఆగిపోయిన నటనల స్థలానికి లొంగిపోని
సమయం...దుఃఖానికి కూలిపోతుంది. శరీరం వెనక తగువుపడి చనిపోయిన
దేహ నిద్రని మిగిలిన బతుకంతా గాలిస్తూ చనిపోతుంది.
నిరంధ్రతల అవస్థ ..పొద్దు పోయిన కెరటాల వేడి...వీధి వేదికపై విస్తరి-
మృత ఛాతీల్లో కొసరి తినిపించిన ఊపిరి...శత్రు తోవల అడుగున కాల్చిన

నిందుతనాల చీకటి..ఎక్కుపెట్టిన చూపు.. నీరూరిన పెదాల్లోకి ఇరికించిన
అనుమానాలతో నిర్మశాల....కలత నిద్ర మొదలవుతుంటే...
లొంగిపోని దేహ స్వరూధ కనుపులకి దట్టించిన పొగలు..కని పారేసిన
నీటి దీక్ష..బొమ్మల్ని అనువదించిన అవలీల లోతన...దుఃఖం ఖండం తన
పాతగుడి దీవిలో చనిపోక ముందే... కాలిన విశ్వదేహంతో...సమాధి గావించిన
నిస్సత్తు పహారాలతో సత్తువ ధారలకి కట్టుకొంది..
నిర్వాణాన్ని కదుపుతూ..జమచేస్తూ..చుట్టుకుపోయిన కిటికీలతో...
కళ్ళల్ని ఎర్రబరుస్తూన్న కంటి సానల్లోకి ...పాట..చూపుగా జారుతూ
కంకి గుద్దుకొంటుంది–
గోడల్ని కడిగిపెట్టిన ఎడారిలో కుంకుమ వానలు కురిసిన మొండాల్ని
గుర్తుపట్టి...పాడు బెట్టి...ఖాళీ కడుపులోకి రాలగొట్టి..నిషిత రాశుల
వరుసని మార్చేసి...ముఖాన్ని తెచ్చారు...తను విలవిల్లాడింది.
రొమ్ము తీర్చుకొన్న ఊపిరి పూతల గదిలో...చల్లబడిన పిదాల్ని కనికరిస్తూ..
ద్రోహ చింతన లేని అపార్థ గుమ్మాల్లో దేహం వేరై ..దేహ పూర్వలో నేనూ
చెరి సగంగా చనిపోయినప్పుడు...అడుగుని రెప్పల్లో దాచుకొంటారు–
నాకు శరీరమూ లేదు– కథల సూత్రమూ లేదు– చీకటి వివరమూ
తరిచిపోదు...కలల బొద్దులో తేలుతున్న పెదాలపై పాటని వినాలన్న చెవులకి
తగిలిన వెదురు రాట్నమూ...అటువైపు...ఇరు వైసాని తేల్చుకోలేని చీకటి
అనుయాయి...మృత్యు సరంగు..దీప బోయి...అద్దాన్ని ఆయుధం చేయ
గల హంతకుడు ...పోగొట్టిన నిర్మశాల పరిధుల్లో...దోష చిత్రాన్ని కదుగుతూ
అప్పటికే ఓడిపోయిన సమాధి దగ్గర చతికిలపడి...నా ఇల్లు ఊరికినే
ఈ పాటని తల్చుకొంది

..............................

# 1. నిర్మశాల భయులోయం...కంటి రాటల బిగిముడి...మైలార సమాధి

దేహ సవరణకి రాని నిందలో ...చీకటి దించిన కత్తిని తోస్తూ...ఆవిరి పూనిన
గజ్జెల్ని దాస్తూ.,..నడకలకి ...విరుపులకి ఊపిరి తిరగని ఆయుస్సుని పోస్తూ–
నిరూణ ఈదనుల పరిమళ జ్వర దీపం కునుకుతూ...వాకిలిలో నుంచో బెట్టిన
నీటి చెట్టు రక్తం స్రవిస్తూ...పోసిన స్థలాలపై ...నిర్మశాల తడబడింది..
ఒక నిశ్రద్ధ పాపం పట్టుకొన్న బాటలో...చీకటి నాలుగు పక్కలా కొల్లగొట్టిన
శ్రద్ధపూతల్ని కాల్చి తీస్తూ ..భయలోయంలో దిగేసిపోయిన మంతనాలు
ప్రమిదలో తొణికిసలాడే నీళ్ళపై పడి పడి లేచే ... పెదవులపై ఆగి
ఆగి నేసుకున్న కెరటాల చీరతో నురుగు అంచుని రాస్తూ ..పడవల ముద్ర
అతని చేతిని రాసిచ్చిన సంతకంలో తను నడిపించిన మృత్యువు..విశ్వ

కక్ష్యలో వీలునామా రాయని వీడ్కోలు.. లొంగిపోని గోడల చెమట అద్దకాలు
రవ్వల శిలాయాసంలో ...శూన్యతర్పణం పాట భౌతికంలో...గొంతు దూరని
చీకటి గమకంతో..దేహం తగువుని తీర్చుకొంటూ..కంటి లోపలి చిగిముడి
దేహ అద్దకంలో...నీట గమ్యంతలో.. విశ్వవ్యాణుల గురుత్వతనంలో..సిగ్గు
దాల్చిన మృత్యు దొంతర్లలో వొల్చిన చీర తొడుగుతూ..మైలార సమాధి

• • •

కంటిరాతల భయంలోయంతో చీకటి నసిలినప్పుడు శత్రువు విడిచిన
సూచీ దగ్గు...తను తడిచిన అద్దాల ముడిలో వాన ఉగ్గిళ్ళల్లో రక్త పొదలు
నా గది ఉమ్మరింపులో.. పాట దగ్గర పడ్డప్పటి గొంతు నీటితనంలో..అలానే
ఉండి ఇలా పోయిన మెట్లపై..వేళ్ళాడదీసిన తల..కంటి ముసుగు
వద్దనీ...వద్దే వద్దని...నాలోకి నేనే తరుముకొంటూ...చెప్పుకొంటా
ఓదార్పిత సహస్ర సమాధి కక్ష్యల్లో కణ కార్చి నిప్పులుగా చెదురుతాయి
గడుసు రెప్పని మోయించిన పాటలో వెదురు గుర్రం ఆరోహణతో ...చీకటి
భయలోయం అవరోహణతో..శృతి తార్పిత మసకల్లో మూలాల పాట
.నీరు పట్టిన చీకటిలో ..ఆవిరి కుండల్ని చేతులతో తడుముకొన్న ఎడారి
ముద్దు సాగుతూ..విశ్వం జాడలో కాలిముక్కల పేర్పులో.. గురుత్వ దళాలు
చీకటి విశ్రమ కౌగిలిలో నిద్ర గట్టు చేసుకొన్న కలల ఆత్మహత్యలు
శరీరం సాగిస్తున్న నిరాహారిత తోరణాలు కట్టుకొన్న నిద్రగళాల హత్య
నీటి గట్టు తెగిపడ్డ ఊపిరి తోవలో ఆమె ఎదురై.. దీపాన్ని నడుంకి కట్టుకొని
గజ్జెల్ని  వినిపిస్తూ.. వెదురు గండాన్ని కథల్లోకి జొప్పించి..ఊరుకొంటే
రెప్పలు దట్టించిన పాతగుడి రంగుల పులకింత.. నిద్ర కాల్చిన ఇంటి మెట్లు
నిశ్చల లిపిలో రంగుల ఖండంలో చెమట పట్టిన పాత ఆనవాళ్ళు
దేహ జీవుల్లో నిద్ర ప్రవాహాల ఆనకట్ట- కలలు.. వాటిలోకి రాలుతున్న
మృత్యు తాండవాల ముట్టడి...మైలార గతుల్లో బిగిముడుల నిర్మశాల

• • •

కంటిరాటల సమాధి.. విశ్వగతంలోకి శరీరం వదిలిపెట్టి తను ఎత్తిపోసిన
కలలు పుట్టుకనిస్తాయి.. నిద్ర గంధకాన్ని పాపిట్లో ధరించిన నాడుల్ని  సర్దుతాయి
తగువు పడక... ఊపర్ని ఆపుకోక...నీటి గెలుపు చెప్పుకోక...అలిసి...
కలిసిరాని నెలల్ని పొదిగి...దేహతమకంలో గొంతు నిర్రుల్ని తెస్తాయి.
పడవల్ని గాలిస్తున్న నిద్రతో దీవుల్ని సర్దుతున్న చీకటి...శత్రువు కూలగొట్టిన
పాతగుడి కొమ్ముల్లోకి నిర్మశాల దీపాన్ని పెట్టి సంగుమాయ మట్టిలో తెగిపడింది
మాటలు లేని గదిని..హార్మోనీ తోసిన పాటనీ...కిటికీ విడిచిపెట్టి దీప దోసిలిని
గుమ్మం తొడుక్కున్న అతిథుల కుర్చీల్ని సర్దుతూ...మృత్యు విందుకి కూర్చుంది
ధరించిన వీలునామాలు..రాజేసిన బ్రెయిలీ లిపితో కలలు...శాసన సాధనలో
వాక్యం మోసిన పాట శిథిలాల్లో లాంతరు గండాల్ని దాటుకొన్న కేకలు
పెదాల ఊల పెట్టిన చీకటి గాత్రంగా... దీనిని ఖాళీ చేసిన పడవల బోర్లా
పడకల గొంతుకంగా...రుద్ధమైన కక్ష్యా స్థిరాల మైకంలో...మసిరేగి ఏడ్చింది
అతనికి తెలుసు తన దీపక్రియలో సర్దిన ఎడారి నదిలోకి ముంచి ...ఎడారి
నివాళిని పోస్తూ ...తన చీరను పర్చిన గజ్జెల బాటలో...శబ్దంలేని పాటగా..

చూపులేని నీరెడు గుమ్మంగా ...చప్పుడు వదిలేసి ఛాతీలోకి వెళ్ళిపోయిందని
శత్రు నిందలో గుమిగూడిన చీకటికై చెప్పుకొంటూ... తడిచిన ఝూము బరువులు

• • •

మైలార లోయంలో భయ సమాధి...ఎగిరిన విపత్తు మాటల్ని పల్చగా చేసి
నవ్వుతూ...చీకటి పెట్టిన వెదురు వంటకాలతో...మట్టిని దులిపేసుకొంటుంది
వెదరు రాళంలో శూన్య గొంతుక చిత్రాలుగా చుట్టుకొంటూ...నుదుటి చక్రాలు
దిగబడ్డ ధ్వనిరుతాల్లో దేహశృతిని పెద్దగా చేసిన వీధి గంటలతో పడుకొంది
రోడ్లను వదిలిపెట్టారు జోల గతుల దీపం తడిలో నూనె పోసిన వంతెన్ను
తగలబెడుతూ...కాగడాల శత్రువు మొదలుపెట్టిన గుహల్లో ఆమె తన..తర
దేహ వలయ గురుత్వాన్ని...మృత్యు ఆకర్షణల శేషభూమి సమాధి ఋణాన్ని
పైకి-కిందికీ వేలాడ దీసిన పాట గతుకుల మధ్యంలో...నిశ్చయ క్రమం
అద్దంలోకి ముడిచి తొడుక్కొన్న ఒడ్డుని నిర్మశాల తొంగి చూస్తూ...మెట్లని
చేతులారా దులిపి...మరింత గాలికొండల నీటిబాటలో కడి..జారబెట్టిన నిద్ర
నీటి పిడుగుని..రాళ్ళ తడుమునీ...పీల్చిన నడుమునీ...రాజేసిన దీవుల మునక
లో అతను మృత్యు భోగాన్ని పండించే పాతగుడి చరియలపై..పునాదిపై
ఊం..మ్మని ఘనచిత్రంగా మారిన మూలవిరాట్టు చేసిన నాట్యంలో..చేర్చిన
ఊపిరి కమతంలో దున్నిన వీలునామాన్ని విడిచిపెడుతూ...మృత్యుశాల
చీకటి చూసిపోయిన శాపాల గుర్తు గొంతులోకి ఆశీస్సుని అప్పుడే పోస్తుంది
విపుల బోర్లింతలో చిత్ర కలశాన్ని చుట్టుకొన్న పాట...ఆకట్టుకొన్న
పల్లవీ...ఒక శూన్య లిపిలోని ముఖాలతో... ఎడారి చెట్టుని దగ్గర చేసుకొంటుంది

• • •

మైలార సమాధి నుంచి పులిసిన చెక్కబొమ్మల తీర్థంలో...సంకెళ్లని నేసి..
రథాల్ని కప్పెట్టినప్పటి దీపం తెరలు రెపరెప లాడుతూ...చీకటి క్రమాలు
వీధి రాద్ధాంతంలో గోడల్నిండా పాటల్ని చిమ్ముతూ...నది నిండా సముద్రాల్ని
కలుపుతూ...నిర్మశాల తనలో తనే శూన్య వర్తులతో గుంజిళ్ళు కదుతుంది-
భయం కట్టుకొన్న మృత్యువు పంచుకొన్న ...పారాణీ తోరలు..భయం కెరటాల్ని
సమాధుల్లోకి తాల్చి...దీవుల్లోకి కనిపించకుండా.బాటల్ని వేస్తాయి-
హంతకుడిచ్చే విందుకి వెళ్తూ కదిలే రైలులోనే... చీకటి ముందుగానే
రాసిపెట్టిన స్క్రిప్ట్‌ని చదివి.. అద్దాల బరువు పగలగొట్టే..గొంతు కోసుకుంది-
నీరు తోసిన దీవిలో హంతకుడి చెమట శిల్పానికి...దేహ ప్రాణోపహుతి తీర్థనాడి
దీపాన్నిచ్చి...శేషజ ఛాతీల్లోకి లొంగిపోయి...దీపం తీసేసి ఉంటుంది
పడవల చుట్టూ గుండ్రంగా తిరిగిన చీరల రాట్నం...కంటి చూపుని వడుకుతూ
గెంజి పెట్టిన బిరుసులో వెన్నుని పొడుగ్గా చూపించిన..శూన్యకైళం...
నిద్రని ..సరిపుచ్చలేని దేహ నార్పణకి ఎడమవైపు..ఛాతీ కొండల కిందుగా
కుడివైపూ...ఒకేసారి కూర్చుని...సమాధిని మట్టి భయలోయంలో కడతారు

• • •

అద్దె బారిన ఆపత్తుని చేర్చిన లిఖిత సంభవం...నిర్మశాల ముట్టడితో తన
నిండు మృత్యువుని కాదన్న పొగల పునాదిలో పాతగుడి సంచారం ఆపింది-
సమాధిని మళ్ళీ తడిమి నిండా పాడుకొంటుంది...ఆపి నన్నూ పాడమంటోంది

శత్రుభార లిపిని రాసుకొంటూ..రాసిచ్చిన గురుత్వసాగులో..నీటిని
చదును చేసే తెగ్గొట్టిన కెరటాల గుడిని లేపి ..మళ్ళీ వేలాడదీసి...వెచ్చ
జేసిన చీరలో ఊయించి...నాలిక కొసతో అంటించిన గోడల్ని కుదుపుతారు–
నిద్రపోవడానికి...రాసిపోసిన అలసట జడితో మునగడానికి..పిదాల గుణాన్ని
తడిచేసుకొన్న పేజీలతో లాంతరు కుండీలకి చల్లనీరు పోస్తు ఉంటుంది–
నిర్లభ దేహ పునఃచింతనలో...శరీర నిహఃథ తరమల పొంతనలో...
పోలిక లేని పాటకై శిథిల గుమ్మాల్లో దిగులు రాటని లోతుగా గుచ్చింది
వంతెన కింద దొరికిన సమాధులు..మైలారగా మొదటికి తనే మళ్ళీ ...మళ్ళీ
చెబుతూ...హంతకుడి ఇంటిముందు కోసిన రైలుని రాస్తూ...వెళ్ళిపోదాం–
పొగ రేగిన ముట్టడి పునాదిలో నది జేవురిల్లిన కొండల్ని తాము అస్థిర
రాత గతిని వేలాడదీయమని శత్రు రంజాటనలో కబురు పెట్టింది–
కంట్లో మాసిపోతూన్న చీకటి ఇంటిలో...పాటల జంటనీ...మరో అతిథి తను
భుజం పైకి లాక్కొని...దేహ పొదుపుల గడువులో ముఖం దాచుకొంటారు–
విశ్వసంభారంలో మరో వైకల్ప శరీరాల దుఃఖ శృతిని సర్దుకోక ముందే–
చిత్ర వగర్పుతో విచ్చుకోకముందే..శేష దీపాలకి నీరిల్లిన మృత్యువు–
సమానంగా లేపిని రంగుల గనితో మరిన్ని లోయలు పొర్లింతలు పడి...బాటలు
లేని చీకటి రంజనలో వీలునామాల్నిన కట్టిన గజ్జెల కూర్పులో పాట

• • •

నిర్మశాల నెలల్ని పొదగడంలో నిందించబడ్డ శరీర ఓటమిని...ఊపిరి పంతాల్నీ..
కాళ్ళ రాట్నంతో... కంటి నూలుని పోసి .. కన్నీరుకి ముందుగా పాడతారు
మొదలైనప్పుడు... చివరని నెట్టినపుడు...రెండు గుమ్మాల్లో ఎదురెదురుగా చెదిరి
పోయిన పెదాలతో నిద్ర వాకిలిని సర్దుకొన్న ఆయాస మెరుపులు...
తుడుచుకోవాలి... పంచుకోవాలి...చెదుర్చుకోవాలి...బెంగపడాలి...నీటి శృతిని
మళ్ళీ కలుపుకొని పాడుకొంటూ శేషభూమిలో తడిపిన పాతగుడి..
దేహం పొట్టులా ఎగురుతున్నప్పుడు..,.గాజుసీసాలో మర్చిపోయిన స్నానమైల..
గుడిలోంచి లాగి పారేసిన శరీర స్పర్థకాల గంధక శైల...లిపిగా ఉంది–
నిశ్చరీన కాగలింపులో...తడిరాళ్ళ రాగలింతలో...ఖాళీముఖం....రంగులు చిదిమిన
నల్లబాటల్లో వంతెన దొరకని లోయల్లో దుప్పట్ల బరువు–
చీకటి స్వేథ లింపు... గొంతు బొంగరాల్లో భ్రమణ లిపి..ఆయశ్చర నిద్ర
రాళ్ళని కొట్టి ముక్కలు చేస్తూ....పేర్చిన పాతగుడి కూలిపోయింది

• • •

భయ పాతకంలో వండిన నిద్ర ప్రవహిస్తున్నప్పుడు పాతగుడిలో ఎడారి నిండిపోయింది
భయ మౌక్తంలో నిండుకౌగిలి...దుఃఖం పోగొట్టుకోలేని ఆదా ప్రవాహం..
నిర్ణయశక్తితో వీధంతా నిండుకొన్న చిత్ర చౌకిత్సల విడుపులో పుట్టుకని
లాక్కొని...లాక్కొని.. పొత్తిళ్ళలో సర్దిన పొరలింపులతో మోసం..
నిగూఢంగా సర్దిన గోడలు...నియప్త పాటని బ్రెయిలీలోకి చొచ్చుకొనేలా...
మరో...మరో.. పరిధికి నెట్టుకొన్న శేషభుజాల లోయల్లోకి ఆసరా..
వెల్తురు గమక తునకలు...చీకటి అలవరింతలు...పెదాలు చిక్కుకుపోయిన
గాజులలిపితో చీరలు పెడతూ..శరీర లిపి చెప్పిన నిసిగ్గు మాటలు–

విశ్వస్ఫ్రేరణలో...తడిచిపోయిన సంకెళ్ళతో...నీటి గ్లాసుల్ని బోర్లించిన
టేబుల్‌పై ఇంకా తనదనే నమ్మకం ఇవ్వని డైరీ...చూపుకి దొరుకుతుంది
తను ఇలానే మరో నిన్నని కాల్చి...ఇంకా చూడని రేపుని చీకటి చేసి...
తడి రమకాలతో రుబ్బిన కాటుక బండలపైన...పాటని సర్దుకొంటుంది-
శరీరం అద్దాలకొండతో తచ్చాడుతున్న భూమి పలకల్ని సర్ది- కొంత తడ్పి
సిద్ధ ఆచూకీ విడిపోయి...చీకటి నెలసరిలో లోగతగా దిగింది
సృష్టి శిలలతొ పొక్కిపోయిన చీకటి నీళ్ళ గది...పోసుకొన్న వరద
గట్లతో పాడైపోయిన వీధి చెమ్మని తల్చుకొని...మిగిలిపోయానూ
స్వేధ నిలపూర్ణల చెలియలి కట్టకి దగ్గరగా ...నిప్పు కాల్చిన చెట్టు తేలుతూ....
కెరటాలు ఊడదీసిన దీవి మునిగిన చప్పుడుతో...రంగులేని తెరలు
పొగిలిపడ్డ నిర్మశాల దీపం తడిమిపెట్టిన సమాధి.,..చల్లదనాల కుట్ర...
దేహం నుంచి విడిపోయిననన కంటి శిక్షణలో ...అద్దరకి రాని పాటలు-
నిశ్చలలిపి దుమారంతో నాలో గుచ్చుకుపోయిన ఇంటిపొగలు..వెనకనే శత్రు
నిరూపణకి...విదుల్చు కక్ష్యల ఆదిగుణం...శరీరకోపం తెచ్చింది-

• • •

నిర్మశాల కంటి రాటలు...ఊదుకొంటూ పోయిన దీవుల ఒడ్డులో పాతగుడి రథం...
సృష్టి పరాకుగా విసిరిన తొలిభుజంలో పొగ కన్ను...పొంగిన నిద్రలోకి...
నురుగులు తీసిన కలల్లోకి...ఊపిరితో చనిపోయిన పడవ... దీవులూ..
వాకిలి నిండా తూగుతున్న చెమట గందం...పిండిన ఇల్లు ...ఇంటిని ఇంకా
ఏమార్చిన స్వేధ ఒడ్డులో...అమాంతం ముంచేసే చీకటై..పెద్ద కెరటం-
నీరు పాడిన నిద్ర గుహల్లో ఈతరాని పాతగుడి దొరికింది..కలలు పోసిన
దేహ సిరల్లో నీరు ప్రవహిస్తూ...చావు కాల్చిన మట్టి ముద్రలు దిగుతాయి-
దేహంలోంచి రాలుతున్న రాళ్ళు...కంట్లోకి ఎడారై ఎత్తిపోసిన చీకటి-
భూమి నిఘ్రాణి..దేహ పరాయగతి లోకి చేరదీసుకొన్న దోసిలి రక్ష...
పోగొట్టుకొన్న కంటి దూలాలు పుటుక్కుమని విరిగాక ...వెన్నులో గడ్డకట్టిన రహస్య
కందకాన్ని పూడ్చిపెడుతూ...మరింత దగ్గర చేసుకొన్న నిందలో భూమి గతాలు
శరీరం చుట్టూ పరిభ్రమణ ఆకర్షణ గీసిన నిద్ర తొలిగింపులు...నిగ్రహ సన్నిధి
లోకి తప్త ముఖాన్ని..చిత్ర విళాన్ని...తొడిగిన పునాదుల్లో రాళ్ళమూట-
దిద్దుకొన్న స్థితినిద్రల నడకని పట్టుకొంటూ...దేహం లాగిన రెప్పల రొప్పులో
నిద్రగావించిన కలల్ని వెదుక్కొని వాళ్ళు అంతా తెలిసే మామూలవుతారు-
నీటి కయ్యాల్లో... బ్రెయిలీ లిపి కటకంలో...ధూళి చంద్రుడు పర్చిన చూపుని
తాకుతూ... ఎడారి ఝళిపించిన సంజ్ఞ కెరటాలతో... చీకటి-
దుఃఖం పారబోసుకొన్న బయట గుమ్మాల్లో చెట్టుని వదిలేసుకొన్న ఇల్లు..
పాడుబడ్డ భావిలో దాచుకొన్న ఖాళీ హార్మోనీ పెట్టె....సంగుమాయి

• • •

దేహానికి చేరుకొని...వీలు వృత్తాల్లో దిగులు కుట్టడానికి...చెల్లా చెదురైన
సృష్టి రాత్రంలో....సెగ లోయం విరిగిపోని నాశనస్థితులు చెప్పుకొంటాయి-
వెనక శరీర గుబులులో ఉబికిన మాటలు...తాళింపు గొట్రులో కన్ను...దేహం

నుంచి తగ్గిపోయిన రక్త శూన్యాలు...మరింత సర్దుకొన్న గాలి వరాలు-
అపస్మారక నిశ్చదంలో...నిర్మశాల కంటిన రక్తంతో హంతక మొండి రథాన్ని
ఈడ్చి పారేయాలని ఓడిపోతూ..రెప్పల కూర్పుతో భూమి వేడెక్కింది.
చిల్లుపడ్డ అనుభవం..కాగిపోయే నిశ్చయ శరీరాన్ని దగ్గరగా తీసుకొని..
రైలుకి వాసన చూపించి...దాడి చేయించి..కప్పెట్టినా...ఆగిపోని ఊపిరి-
కాగిపోతూన్న గోడలు...ధూళిపట్టిన  చిత్రవాల్యులు.....వెదురు చుట్టిన పలవరం
లో దేహగతికి సంబంధించిన నిర్ణయాల వేడుకలో దేహం కలిసింది.
తడిచి పెచ్చులుగా రాలుతున్న చూపు చివరి గుమ్మాల్ని...ఊపుతూ..జల్లించిన
చీకటి బ్రెయిలీ తల్లడింపులో...అతని తలలు రాయించిన నేలరాత-
మాసిపోయిన నిర్ణయాలు....కాల్చిపెట్టిన శాసనాలు.. తీర్చిపెట్టిన ఆయుధాలు..
దేహాన్ని గండాలుగా మార్చి...విశుద్ధ అప్పగింతలో ఇల్లు కూలిపోతుంది-
......................................

## 2. స్నాన వాగుల బ్రెయిలీ...మృత్యుతాల నిండైన ముఖం...చిత్రదీవి బొమ్మలు

మృత్యు శుశ్రూషల ఆపన్న ముఖంలో...తేలిక రంగుల శరీర స్థితిని సర్దుతూ
పలకరించిన గది గది నిద్రమోతలోనూ...వెలిగించిన పెదవుల కాస్థల ...
స్థితిని కడుగుతున్నప్పుడు నీరు పోసిన దీపం ఆవిరి తెరల్ని రప్పించడమ్
మొదలయ్యాక....శిలారోణిగా గెల్చిన దేహంతో స్నానవాగుల బ్రెయిలీ-
చీకటి నిర్వచించడానికి.,.నిప్పుని అప్పగించడానికి... నిరుద్ధ మృత్యువులో కొత్త
కక్ష్యని వెదకడానికి నడక మొదలై...విప్పార్చుకొన్న మృత్యుతాల నిండైన ముఖం
ఎక్కడివి అక్కడే...గడ్డ కట్టిన రెప్పల్లో చిత్రదీవి బొమ్మలుగా కొలువుని
దిద్ది...చితికి దగ్గరగా ఉంచుకొన్న నిలువు అద్దపు పంజరంలో నెలలు
తీరిక లేని అసహనమూ...సహనం లేని ఆయుధ పదును...పదును లేని
చూపులో పండిన చీకటి... చీకటి లేని నిర్మశాల మాయా దీపం...
నుదుర్లు గీసిన తేనె గొంతుల వర్ణ దివిశ కౌగిలిని శరరం నీళ్ళతో తడిపి
నపుడు...దేహం తెప్పరిల్లిన రక్తం కమతంలో అద్దం పండినప్పుడు...
తరుముకొస్తూన్న రైలులో చీకటి మొలిచి అర్థాంతరంగా చక్రాలకి చుట్టుకొని
బోర్లాపడ్డ బ్రెయిలీ పొగల స్టేషన్‌లో ఎన్నో గుర్తు పట్టని ముఖాలతో..
నిద్ర రెప్పల్ని ఉడకబెట్టి...అపరిచయాన్ని  కుమ్మరించిన వేల పోలికల్ని అలా
కాల్చేస్తున్న...నిర్నిత్ర యుగం రాని ...రంగు ఉత్సవం మొదలైంది-

• • •

చిత్రదీవి బ్రెయిలీ బొమ్మ కలవరంలో మాసిపోక దేహం చేసుకొన్న నిర్ణయాలు-
నీటి తొట్టెలో ఉబ్బిపోతూ...చెంపల్ని  సానబెట్టాక...పాటలుగా రాలతాయి-
వశ్యం కాని తీరిక చేసిన...రాల్చిన  చిత్రికల దండనతో కలవరక దాడులు-
లొంగిపోయీ-పోక మృత్యుతాల నిర్ధాంశ పోరులోకి తిరగబడతాం..
ఊపిరి వశ్యం కాని...దేహం చిక్కుకుపోని... శరీరం పొంగి ఆరని...దుఃఖ
ఖండంలో ఒంటరి నెలపోతల పగటి రంగుల వివరం వెలిసిపోతుంది-

భూమి నుంచి మరిన్ని అదే క్షణాల సముద్ర సావరితాన్ని...శూన్య స్థల ఊర్పునీ..
నిర్మశాల ఖాళీ చేస్తూ...హంతకుడి కలల వేటలో అలుస్తుంది–
మూసుకుపోయినా...కొట్టుకుపోయినా...పగలుగా మేకు కొట్టి ఆగిపోయినా....పాట
తో వేలాడదీసి.. అద్దాల కొండకి నిప్పుపెట్టిన ...కనిపించని చిత్ర విలయం
బ్రెయిలీ విపుల తడిఘా తలగా ...మృత్యు నేర్పుని అల్లిన తనని తల్చుకొంటూ
దీపాన్ని ఊదకూడదని తలుపుని మెల్లగా లాగినపుడు చీకటి కనిపిస్తుంది–
నిశ్చయిత భూఏమి తనంతో రైలు నిండుగా కనిపించాక...వెలసట లేని మసక
నిద్రకి అడుగుల్నిచ్చి నిర్మశాల హంతకుడికి దగ్గరై...పిలుస్తుంది–
అతను దాక్కొంటాడని తెలిసినా...దగ్గర లేని దీప పద రాతల్ని కుమ్మరించి
అతనికి మరో కబుర్నిచ్చి...బయటపడక ముందే వెనక్కి వస్తుంది.

• • •

సంగుమాయి ఆడిస్తున్న చిత్రదీవి బొమ్మల్లో నటిస్తున్న... నిశ్చర భంగ
రీవిని వడపోస్తూ...దేహ విలాపంలో అనుకొని పొడిచిన చిత్రాలు
ముఖాల్ని దాటించిన తత్తర దిశ రాశుల్లో చీకటి రాల్చుకొంటూ...మరో నిద్ర
విన్నపంలో కల చాలించిన రొమ్ముల బిగువుని..చేతులు కోస్తాయి––
దీపం అమర్చిన విరోధ పోలికేకలు...కల తీరిపోయిన కాల్చే గంటలతో
అద్దాల మాంసంతో చీర చెంగులోకి..శబ్దాలతో రాలిపోయిన భూమి–
హంతకుడు తన లోపలే చెదిరిపోతాడు...తన కాళ్ళనే నరుక్కొంటాడు–
తన చూపునీ పొడుచుకొంటాడు.... తన మాటని తనే వదులుకొంటాడు–
నిద్ర వాలిన దిమ్మరింపులో కుంకుమ రాత్రం చిక్కబడి...శ్వాస..దీం వర్ణంలో
గడ్డలుగా దగ్గరై ...అప్పటికీ తెలియని దీవుల్ని మింగి... సన్నబడ్డ సముద్రం–
హెచ్చరిక లోయలు...దట్టమైన నీటి పోగుల్లో కొండలుగా మోసిన రైళ్ళు..
తన అతిథుల గండాన్ని తప్పించే దీప సూచన రక్త మర్ధనలోకి దూకే కన్ను–
తమికిన అనుభవ రాశిరం ఒత్తుకొంటూ.. కుప్పపోసిన బరువులకు..ఇక
తేలిక కాని చూపుతో.. నిర్మశాల ఏమార్చిన గోడల పక్క ..నిద్ర నీరు

• • •

స్నానవాగుల్లో నిండైన ముఖం కొట్టుకుపోతూ...మృత్యుతాల కొప్పుని సర్దేసాక
పట్టుకొన్న రాకపోకలు...అతిథి తన సంచీలోంచి ఉరితాడునీ...
రైలు చక్రాల్నీ...భూమిని నిలబెట్టిన పాతగుడినీ...తన సముద్రంలో
గదించి పెట్టుకొన్న కెరటాల నురుగుని... దీవి రెక్కల్లో పొడి ఊపిర్నీ...
దీపకొంగులో తన కత్తి నూరుతున్న పెదాల్నీ బయటకి తీసి...కన్ను చేరు
కొనే లోపే...దేహ నిమిత్తం ఆగిపోయే లోపు ...నీళ్ళగండంగా మారుస్తాను
వెదురుగడలో తడకబెట్టిన దేహం... కనుపుల్లో ఉడకబెట్టిన వేగి
రంధ్రాలకు...కన్ను తీసి అతనికిస్తూ...దేహ గొంతులో పాటని బతికిస్తుంది
పోలికల్ని అప్పగించి...రక్తాల్ని కుమ్మరించి...అనుమతిని నిగ్గరించి
చీకటిని కుమ్మరించి... నది అడ్డుగా నడిచినప్పుడు...నిర్మశాల గసిరింది.
బ్రెయిలీ పొత్తిళ్ళల్లో దిగులు మగ్గం నేసిన ముతక రంగుల చీకటి...అంతే
బలంగా లేని ముడతల్ని సరిచేసే కంటిపొడిలో చిత్ర బొమ్మలు

నిచ్చెనలు పాడుతున్న పాతగుడి గుమ్మంలో ఇంకా రక్తం కారుతున్న తలలు
కత్తి వదిలేసిన చప్పుడు...చెవుల్ని నమ్మలేని పాటతో మోసింది
మెరుపులు వడపోసిన చూపు దుప్పటి నిండా...తల అంగనెర్రుల్ని దడ దడ
లాడించి పాట లాక్కొన్న నిద్ర నిండా...పాచిపోయిన నీళ్ళ రెప్పలు
వంతులాడిన చీకటి కుచ్చిళ్ళని సర్దుతూ...బొడ్డులోకి లాగి...వెనకా
ముందయ్యే ఊపిరి చిత్రాన్ని అద్దం పగబడుతూ...దీపంతో కొట్టింది
భయ కౌగిలిలో నీటి ముద్దు చేరుకొన్న దీవి...మృత్యు పొంతనలో
దేహపొద్దుకి గిరిగీసిన సమయాల భావి...తీరిక తెలియని నిర్మశాల

• • •

మృత్యుతాల్లో లొల్లాయించిన పాటల వీధిలో చెమట చప్పరించిన...నిగ..
నిగలు దేహ ఒప్పందం తెగిపోయి...కంటి పొగ చుట్టుకొన్న మంచు
తల తీసికెళ్ళిన పాతగుడిలో హంతకుడి నిర్ణయ స్థలాన్ని ఏమార్చిన కంగారు
లో మరింత తోడుకు కట్టుకొన్న ఊపిరి స్పర్థనల పెద్ద గోడు కూలింది.
తొందర పోసుకొన్న పాతగది...నీటిని తొక్కుకున్న స్పర్శ రాలతాల నది
మృత్యు విందుని రంగు చెంచాలతో తింటున్నప్పటి...దీపం ఉలికిపాటు
శేషరాస్తన..దేహం సంఘీడించిన ఊపిరి కల మొండాలతో చితిని అంటించినా
అర్థంకాని...ఆవిరి మోసిన హంతకుడి తాపత్రయంలో దాచిన శరీరం
నిమాణగతమూ...తన నిద్రకి దుప్పటి కప్పిన రక్షక విఫాలంలో...గదులు
మొండికేసిన కలలతో ఆరబెట్టిన కత్తిని అద్దంలోకి తోస్తారు
శిధిల కాన్పు ఉంచిన భూతనీడ..స్వేధ తీర్పు గడించిన మృత్యుపాట
అంతా అనుకోక ముందే...వెదురు పొడి ముద్రలో గొంతుల అనుకరణ
గురుత్వ తలలో వేళ్ళూనుకొన్న చీకటిని నరుకుతూ...శిధిత్వ నిద్ర గుణంలో
రాళ్ళాడుతున్న రైలు ని చూస్తూ ...వెదురు పూల కత్తి ఎరుపెక్కింది.

• • •

చిత్రదీవి మృత్యుతాల బొమ్మల్ని చప్పరిస్తూ...గడుసుగా రాల్చిన రంగుల ముతక
నవ్వుని దీపం సర్దాక...నెలల విగటుపాటులో హంతకుడి రాల్పతం
పదునుగా చుట్టిన భూమి పడకలో కుంకుమ వాన...మొదటి పుట్టుకని
కాదని తీసేసిన చీరతో... కాళ్ళు తడిచి...తరతరాల్ని మోసుకొంది-
సముద్ర నెలలతో తీరని నిర్మశాల గడువు...దీపానికి తీరిక లేని బరువు
మునకతో నదిని లొంగదీసుకొని...నిద్ర కనుపుల్ని ముంచి పెట్టుకొంది-
అనువదించుకొన్న వెదురుముదులు..లాల రాశుల పొగ దండనలు..స్పర్శ
రాత్రంలో నిగ్గదీసిన శరీర రొంపి..ఎదుట చేసుకొన్న మృత్యువు-
సిగ్గరి పాషాణాలు...రాత్రి గడింపుల నిర్గుణ బొమ్మలు...వదుల గాజుల
నూనె చెట్టు కింద ఉంచిన దీపం..రెండు రాళ్ళు నిలబెట్టిన గుడి-
హంతఉడు జమ చేసిన ఆనవాళ్ళ తత్తరలో.. ఇరుకిరుకు కెరటాల తోవని
రాల్చకముందే మాటల్ని తెంచుకొన్న తడి ఋణంలో...రెప్పలు
చల్లార్చిన చీకటి కోణాలతో ...చర్యలు తీర్చుకొన్న అనుమాన దాడితో..
దీపం పొదిగిన శరీర కాల్పుల్ని నెమ్మది చేసిన పాత సంశయాలు-
నీటి పూసల దీవి... దేహ వరద మెరుపుల్లోకి...నురుగు చీరల కుంపటిని

వెలిగించి...రంగుల వరదని వదిలి పెట్టినప్పుడు..నిలదించి తడి
గాట్లని తుడిచి...పౌడర్ రాసి...నాలికని కోసి..ఉప్పటి నవ్వులో కన్నుని
నానబెట్టి రెప్పల అనుమతితో నిద్రని తాగినప్పుడు మొదలైంది-
అది పాటని...గొంతులో నడిచిన రైళ్ళ బరువుని ఊరుతూ...వెదురు స్తంభాలకి
సర్దుకొన్న అంచుల ఊపుకి...మనం శరీరంగా మిగిలిపోతాం-
మృత్యుతాల నిండైన ముఖంతో చిత్రజీవి అంచులు తడుస్తూ...నీటికైపు-.
లో పారాడిన చుక్కల చీరని - దీపాల గోడని ఇంకా చూస్తున్నారు-
కాలు కదపని దుఃఖం అర్థాన్నీ ఇవ్వదు- భయం తెలియని బతుకు
చిత్ర వాత్సల్యంలోకి కట్టిన విశ్వమ్లానతలో పై ఎత్తుని చేరుకొంది.
రక్త నమూనాలు....పోలికలు..ముఖాల్లోఇ చదూకొన్న సమాధి పంపకాలు ఊరేగి
నోటి చివర వెలిగిన ఆదిశూన్యపు బెదిరింపుని మూటగట్టిన ఇల్లాలు...
దేహంలో గండిపడ్డ ఆర్ష్ర దీపాల చెమటకి...నుదుటి పంపకాల చిత్రహత్యల
పోటుకి....నిద్రని వండి వడ్డించాక...కాపలాల్ని ఆరబెడుతూ గడిపింది
నిర్మశాలలో ఉంచేసి పోయిన కొన్ని వివరాలు...దస్తావేజులు ఎక్కిన నిచ్చెనలతో
పెదవుల రాజీని చేరుకొని...దోసిలుల్ని ఊరబెట్టిన జాడీలో చల్లబడ్డారు.
కన్ను దాటిపోయిన కలలతో...రాపాడుకొన్న బ్రెయిలీ విణుకులు...భయరేఖనలో
విశ్వ ఉద్ఘాటన చాంచర్య మూహూర్తంలో...సమాధి తడిపిన కెరటాల లిపి..
పుట్టుక చిక్కుల్ని పగల గొట్టినపుడు...బుస బుసలాడిన రంగు దివిటీల
కంటి ఝుమ్ముల అరుపుల గుడికి...గుమ్మాల నారదీసి...అల్లికల చీరలు
తను నాకు సమాధానమూ కాదు- అలాని నా దగ్గర తనకై ప్రశ్నా లేదు-
ప్రశ్న తనదైతే నేను సమాధానికైనా మిగలనని నిర్మశాల చెప్పింది-
వేరు పడని తను తనే- నిశ్చల ఝూముని పగలగొట్టినపుడు మిగిలిన నేను నేనే-
బయట పాతగుడిలో..దీవి సమ్మూంత నిద్రల కావలింతలో విగ్రహాలు-
పోలికలు తనవి కావని చూపు లేని నాకు చెబుతుంఇ...మాట లేని నా భాష
రాస్తూంది..ఆతిథ్యం తనది కాదని దేహంతో తిరిగే నా సమాధి లేస్తూంది
రాళ్ళని కాల్చిన పెదవుల ఊటతో..కెరటం పట్టిన గొంతుల పాటతో..
విశ్వ స్వయాది మగ్గిన కొండల మధ్య సారంగ దీపంలోకి ...అరుపు-
ఊపిరి...రక్తమూ...సిగ్గుమాడీ...మాట తనిఖీలతో చిందాడిన పూనకంలో-
మృత్యుఝూముల జాడీని సంచీలో వేసుకొని...పరాయిగా వదిలిపోతారు-
ఇంకేం చెయ్యాలో అనే ఖాళీలో నేనూ-నువ్వూ ఎదురెదురు గుమ్మాల్ని
ఒకే భూమి కింద..ఒకే నీటి రొప్పులోని పాత కలల నిడివిలో కలుస్తాం-
చితి సమాధిని...చెట్టు గాల్పులో కాసిన ఎడారినీ...స్పష్ట పర్చిన ఆయువు
-లిపితో చెలరేగిన కాష్ఠతనంతో...పొగల ముడిని సల్లించి ద్వేషకణం..
ఊరడిల్లని విచ్ఛిత్తి...పోల్చుకొని కణ విభజన...రొప్పుతున్న వేడి రొమ్ములో
పగలంతా ఊడ్చిన నడకని...తవ్విన మట్టిలోని ఆశ్చర్యాన్ని బొట్టు చేసాయి
నిన్ను నువ్వు గుర్తు పట్టడానికే అని చెప్పానని....అద్దాన్ని నవ్వుతూ కోస్తున్న
ప్పుడు నా లోపల పగిలిన మృత్యువుతో...గుర్తుల ముందు సాగిలపడ్డాను
అంతా అనుకోకముందే...ముందెప్పుడో అనుకొన్నట్టే 'కల' అరూణతనంతో
మృత్యువుని చేరుకొన్నట్లుగా...సమాధి చిత్రంలోకి జరిగిపోయింది

..........................................

# 3. మైలార స్వలయ..సగం కురిసిన దీపహద్దు..దేహవాగుల సంగుమాయి

మైలార స్వలయ అప్పగించి...స్థిరమైల మాసిన దేహం ఎదురుగా తన
అద్దంలో దొరకనప్పుడు ఒత్తిడి చెంపల్లో నీళ్ళపై కేకల దిష్టి పేజీలు
హంతకుడు నటించిన నివాళిలో రెంపలు ఎండిపోతూ..పొడి గవ్వల
పేర్పులో ఎడి నడిచిన దుఃఖాన్ని వార్చి..దేహం ఎగిరిపోయింది
చీకటి వివరం లేని నది...సగం కురిసిన దీప హద్దు... తను గడించిన
మృత్యుకుట్రలో జంటగా తడిచిన రైలు బోగీల్ని ఊడదీసి దోపాం-
శేషం లేని వేసట గగ్గరింతలో నుదుటి ఆలన కొట్టిన మేకులు...తుప్పు
పట్టిన విపరీతాల్ని లాగి ...తాడు తెంచుకొన్న బొమ్మ మేళం..నిర్మశాల
తన కథ...నా ఓర్పు తెలియని కేకలోని తాకిడి...ప్రతిచర్య మెరుగులో నడక
చాలని దీపం...చింతల తోపులో మరిన్ని చనిపోయిన అనుమాన కళ్ళని...
అసహన మట్టి కొసల్ని...రుసరుసలాడే తలలపై నూనెవాగుల తల్లడింపుల్నీ...
పొదిగిన చీకట్లో నిశ్చల సాధన తంత్రి సిద్ధమైన మహా సమాధి..
నిలయ ఖండనలో.,..ఆయత్తరిత సమ్మేళిత చిత్ర స్వంచనలో రంగులుగా
తెలిసి...కలియ తిరిగిన..కల రాప్థనతో చిత్రం ఒప్పగించిన ఊర్పులు-

• • •

కురిసిన దీప హద్దులో తను చేజారక పట్టుకొన్న, శ్రమతో... గజ్జెలు గుచ్చిన
పేజీల్ని గాలిలో కలిపి.,.పాతగుడి అనుయాయులుగా చెబుతున్న కథ..
దుఃఖ పోసుకొన్న కంటి జాగారాలు..శరీర నిండల విందులోకి చేర్చి
పెట్టుకొన్న వర్ష త్రిగుణాల్ని వివరించి...నివర్ణ సదుపాయాలు మునక-
లొంగిపోతూన్న పునాదుల్లో...వద్దని వదిలెల్సిన ఆరాలతో.,..హంతకుడు
గాలించిన నివాళి ధరువుతో.. కేకల్ని దాచినపుడు పగులు తీసిన ఇల్లు...
మండించుకుంటూ పోయిన..చొప్పించుకొంటూ రాలిన...రాహించుకొంటూ
తేలిన శరీరాల లిపిలో పేజీల కుట్ర...నిండు దీవెనలు కప్పిన తలరాత-
పెద్దదైన నిడివిలో పరుగు తాళించిన చీకటిలో...చూపు దారానికి దొరకని
సమాధి అల్లికలు దేహం కోరుకొని విశ్వ ఆంచర్య రంగులుగా ఉంటాయి-
రంగుల సడితో పొంగిన ముదులతో...సాగిన కెరటాలతోఎ..రాల్పిన నురుగు
తో..చెమ్మగిల్లిన దీక్ష....పాట తడిచిన వెదురు మూలకాల మంట
దేహ ఆరాణీల 'లిపి'ని దులిపి .. నిద్ర సత్తువల భుజాల్లోకి దోపి...నిర్మశాల
చుట్టూ చీకటినిన తిప్పినప్పుడు వెనకే ఉన్న మృత్యువు...వెనకే ఉండిపోయింది
శూన్య క్షంతర్యల కూర్పుని కాదని..దోసిలి నీరు మోసిన అస్పష్ట దీపాల కొండ
ని తవ్వితీసి...గెలిచి లాగి..బడి కాల్చుతూ..ఎత్తుకెళ్ళిపోయారు-
తర్ధ నిర్ణయాల వెల్తురు గండం...స్థిమిత వెక్కిరింతలపై పాడై పోయిన స్థితి-
నూనె మరకలపై ఎక్కుపెట్టిన దీప కాగడాల ముంచుతూ..నీళ్ళ నిర్మశాల

• • •

సంగ్రమాయి స్వలయ దేహ వాగుల్లో తొందరపడ్డ దీప సన్నియలు..
రంగు రాతల గోడల ప్రతి శ్రమలు ఊగిపోతూ..నడిచిన సమాధులు
న్మిశాల ఓ ఆంచిత శబ్దం సంచనీల పరిచిత వ్యాం ...దేహ నిద్రలు

తురిమిన కలల చీరల మూటలో...దూసి పెట్టుకొన్న రెక్కల పురి..
స్వేధ వ్యాప్తుల నిద్ర గొంతుని వదిలించుకొన్న మృత్యు సామ్య రథం..
దిగబడి తప్పుకొన్న నెలల కూటమిలో మధ్య నుంచిన దీప హెచ్చరిక-
తను శత్రువు కాదని శత్రువు చెప్పక ముందే కత్తిని దించి...నిప్పులపై
రాసిన పాటని...వెదురు గొంతుతో శాసనంగా ఎవరో చదూతారు-
చప్పరించిన రంగులు...చెప్పబడని కలలు- నడక చీరని మృత్యువాడ
లో తప్పిపోయిన వీధిని నిద్రపుచ్చుతూ...నిర్మశాల దొరుకుతుంది
లోయల అహర్యు ఒత్తిడి..పెదాల చిరంతన అలిపిడి...లిపుల ఆలనలో
చిత్రాలు నీరాడిపోయిన కెరటాల మంటకి లోపల సమాధులు-
ఉద్ఘాటన మొదలైనప్పుడు...త్వరిత చిత్రంలో గుమ్మాలు తాగిపోయిన
అస్థిర భ్రమర చీకటి ఒత్తిడిని రావించి అంతా తెలుస్తుంది-

• • •

సగం కురిసిన మైలార లయల స్వపాట...నీటి గొంతుకలో గరగరలాడిన
ఇసుక దీవెనల వంతెనపై శత్రువు పారేసి పోయిన కత్తి గుచ్చుకొంది-
రెప్పల్లో ఉబ్బిన..ఛాతీల్లో కెలికిన...దోసిలిలో మెత్తిన...గొంతుకలో
శిల గాటనగా...ధగా రాళ్ళ పై మెరుపు తమకంలో నూలు నేతల పాట-
గాజు వంతెనల కింద...తాడు కొండల చూపు చివరల్లో ...కెరట మెత్తనల
చిల్లులోంచి తీసి....కింద వేళ్ళాడుతున్న దీపాలతో...కల దాటుతుంది-
పొటమరించిన దూర గేలాన్ని దీవులకి రప్పించి...బిగదీసిన కాటుక ఊపు-
లతో చీకటి మార్చి రాసాక...మొండి గుమ్మాలతో నిర్మశాల చూపు-
దిగులు భూమిలో దేహ పూర్ణ గళాన్ని చిత్రించిన వెదురు గుజ్జుల పేజీలో
పెట్టి దొరికిన సంభరాన్ని జోడించి...మొదలైన దేహపూతల ఓర్పు-
చీకటిని వెదికి-వెదికి..తనకిచ్చి వెనక్కి తిరిగాక...లోపల చిత్రంలో6
కంటి తునకల్ని ...ఇంటి మిస మిసల్ని సర్దిన గంటలు...కలుస్తాయి-
తెలిసిపోయింది...తెలుస్తూన్నది కలుసుకొంటూ...తెలుసుకోలేని సమాధి
ముందు చూపుని చెమ్మగిలించి...నిద్ర తీర్పరిగా మొదలు పెట్టింది-
కోపగిస్తూన్న పెదవుల లేడి... లోపలికొస్తూన్న అతిథుల తాకిడి..బ్రెయిలీ
నొప్పులతో ఉడికిని వెదురు ఊలల పాపిటలో..కుంకుమవాన ..పాట
దేహాన్ని నెలలుగా...శరీరాన్ని చీకటి వివరాలుగా...మాటని మృత్యుస్థల
ముట్టడిగా ఊడదీసిన మాసికల్ని తోడుతూ నిద్రరాజీల వేగుట
వెసులు బాటు లేని దాడిలో నిలువెల్లా చిల్లులు పడ్డ ఊర్పన వర్ణ భావిని
తవ్వుకొంటూ...పదిలం కాని చొరబాటులో నిద్ర రువ్విన బాహ్యం

• • •

సగం లాగుల సంగుమాయి...పలమార్పు నిండు మాలలతో నిద్ర సాధన దిగబడ్డ
దీవిలో రాళ్ళు కాల్చిన కలతో తను నడిచిన వీధి గుర్తులు
నుదుట్లోకి తెగిపోతూన్న కేకలు మరింత ఎత్తుతో చోటులేని భయరాకల్ని
అప్పగించుకొని చేరదీసిన ఊర్పన గళాభాలతో దూకేస్తాయి-
దేహం నిర్మించుకొన్నప్పటి...పగటి వీధిని కాల్చి దగ్గరగా పరిచినప్పటి
పరిచిత గెలుపుకి ఊడిగం చేస్తూ...నటనల చిత్ర భగ్నపు ధూళి

రంగు నిద్రలో... పొంగిన నివశ చిత్తరు లిపిలో..శాసన మునకల ఆసట
గృస తో రాల్చిన చప్పుడు...తీర్చిన అనుమానంలోని ఒత్తిడి-
పొద్దు కప్పడక ముందే ...దేహం చించుకొని చీకటి వెల్లువడక ముందే-
చూపుని కాదని పాట చిత్రించక ముందే.,..హత్య మరణాన్ని కాపాడాలి
శిక్ష నిర్మాణాన్ని నిర్మశాల ముందు దీపంతో కూల్చాలి...దోసిలితో తవ్వాలి
ఆనవాళ్ళు లేని సమాధితో వెనక్కి మళ్ళీ చూడకుండా వెళ్ళాలి..
నిద్ర సత్పలని...కలల భావిలో తోడిన బకెట్లనీ...తాడు లేరుకొన్న గొంతుల
తీపిన రాత్రంతా విందు చేస్తూ..దేహ విలోహంలో తిరుగాడతాం

• • •

ఏదీ వదులుకోలేం..సఫలత స్వలయం నిర్ణయంలోని చావు-నుదురు
పోటు పెట్టన మర్మంలోని అక్రమ గడువు....తన నిర్ణయమూ కాదు-
నీటి పగనీ...రాత శిక్షనీ....శాసన పూతనీ..మాట తీర్పునీ..ఖాళీ
రొమ్మునీ-పాల ఎడారిలో దొరికించుకొనన గుడి ముఖాన్నీ వదిలేసింది
దేహాన్ని సరిగా చెక్కుకోని మృత్యు హత్యల పరిథిని పెంచుతూ...
గొంతులో ప్రవహించి పోసుకొన్న ఎడారి మైళ్ళు....పొడి గొయ్యిలు
ఆగీ ఆగని దగ్గు...పాత సముద్రలో ఎర్రగా మండిన దీవులన్నీ తనదాకా
పట్టి పీల్చిన శరీర చిత్రం పేలికలై...మంట రాసిన పునాదులు-
నిరూక్ష దండన...దమన లోయకి ఒరిగిన బయటనే దొరికీ దొరకని
రాళ్ళగుడిలో కంపన...తలలు లేని మాటలతో నవ్విన హెచ్చరిక..
నిమాణ రెప్పల్లో పొడి తార్చిన గొంతు...వర్ణ పొత్తిళ్ళల్లో ఇంకా
నిద్రకి రాని కల...దేహం ఒప్పరించిన కినుకలో మొదటి గడి-
అలిగినా...అలగక పోయినా....తీరికలేని పెద్దగదిలో ఇంద్రధనుస్సుని
పిసికి చీకటి ముద్దని నీళ్ళల్లో ముంచి విగ్రహాన్ని పోత పోస్తారు
తన దోసిలిలో స్నానం చేసిన ఊపిరి ...నుదుటి తటాకంలో దాచి
వెళ్ళిన ఆర్పణ మంత్ర సాయుధంలో పురెక్కిన హత్యల దాఖలా
పురాతన నిద్రని తీర్చుకొన్న మృత్యుగుడిలో ....దీప తోరణం విసురు
కొంది. విస్తార నొప్పిలోకి నిద్ర కనికరించిన విడిది..
చలిగాలింపుని...వెచ్చని మంటనీ....రాల్చిపోసుకొన్న పెరట్లో ..ఇంకింకా
దగ్గర చేసుకొన్న సిగ్గుతో హంతకుడిపై కనిపించిన ముసుగు
మోయించిన చీకటిలో ఆఖరి శత్రువుని చూసిన భయం ఇంతలో స్వలయ
శృతి చేసిన ఊపిరి కాదని లోతుగా తన కదలికలోకి చూస్తూంటుంది.
విరిగిన పాలలో రక్తమాత్ర శతవిధ నిట్టూర్పుల తిరుగుడు రాతలో కరుగుతూ
నిద్ర బిగుసుకు పోయిన కలలో తెగిపడ్డ పాతగుడి నీటి కేకలు-
కెరటాల్ని...నురుగులు కక్కే పొగల్నీ...ఒడ్డు అంచుల్లో చీరల దీవిని తాగే రైలు
ధూళి కొండల్లోకి వేసిన పట్టాలు...ఆర్పిన దేహాలతో..దగ్గర
చేసుకొన్న ద్రావణ జిగుర్వులతో నిండిపోయిన స్టేషన్లూ..ఇంటి గుమ్మాలు-
పరుగుకి పరుగు...నిద్రకి తను నన్నెదుక్కొంటూ రానే వచ్చింది
మరో పుట్టుకలోని మాయా తీర్థాన్ని...మరో వీధి బొమ్మటంలో భయా
కౌశలాన్ని నటిస్తూ...దేహం వికటించక ముందే గదిగా ఉంది.

నీటి భూమిలో పాత కన్నుని...రైలులు తన్నుకు లాడిన కొండల్లో పాతగుడినీ..
పాతినప్పటి చీకటితో...గెలిచినప్పటి ద్రోహంతో మిగిలాం-
ఇంకా నాకై వశోధిని దేహించిన చీరలో..విడిచేసిన విడిది ఊపిరి శిక్షకి
సృష్టి కక్ష్య తందనాలాడుతూ...ముట్టించిన పాటతో మొదలైంది..
వెదురు బుంగల్లో...వేడి ఆవిరి గోడల్ని చీల్చిన రైలు బోగీల్లో..తడి
గజ్జెలు చుట్టిన చెక్కపెట్టె కాళ్ళల్లో...నిండిన ఊపిరి ఛాలన...మృత్యువు

• • •

స్వలయ హద్దు ఒత్తి తీసిన పీడనలో ...హత్తుకొన్న ఛాతీఅరిలో...పొగ
లద్దిన రెప్ప మడతలు చూపుకి అలిసిపోతూ..కన్ను కొండెక్కింది
కాపు కాసిన తలుపుల నిండా ఇంకా అవ్వలేదన్న రెప్పలు... పెదాలు గొల్లుమన్న
ప్పటి పసుపు రంగుని ఒళ్ళంతా పూస్తూ...శేషరాట్న మంగళస్నానం
అక్షింతం కుండలో నీరు కాల్చిన గుర్తుల్ని చిత్రాలకి చుదుతూ..గ్లాసులు
తూలిన నిచ్చెనలతో పై చూపుని దాచి...తను కూర్చునే ఉంది-
నిద్రపోతూన్న నన్ను కాదని...శరీరంగా ఉన్న తనని తీసుకొని..
నా కలని తనలోకి లాక్కొంటూ సముద్రాన్ని మీదికి తెస్తూంది-
కచ్చపోసుకొన్న...నీరు చేసుకొన్న ఒప్పంద తప్పిదాలతో...కంచెకి
నీరు నిచ్చిన ఒడంబడిక దీవులతో  తననక్కడే ఆగమంటుంది
దీవుల్లోని మెట్లు దుముకుతూ...గుమ్మాలకై తవ్వుచూ...చిత్రచున
ధూళిని కప్పుకొన్న ఒప్పుదలతో నడుస్తూ...చేరిన నిర్మశాల
దీప పారారమి పంటలకి సాగుపెట్టిన ఊపిరి వర్ణ తటాకంలో...కుట్ర
చేసిన అతని మాట లోపలి రాళ్ళని బయటేసాక...దొరుకుతాడు
హంతకుడి విప్పిన అన్నం పొట్లాలతో...గుబురు ముసుగులో వేలాదు
తున్న వాళ్ళ కర్ర ఊతంతో తోసి..చూపులో ఒదిగిపోతాడు
నింపాది లేని ముడులతో...కంగారు పడ్డ మోయల లిపితో...శాసనానికి
ముందే వెదురు ముడుల బిగింపులో ...పాటగా రాయైపోతాడు

• • •

మైలార దీప పల్చని దేహ శిలలు ఎగిరి దిగుతూ..మధ్యలోంచి కూలిపోతూ..
ఈదుకొని చేరుకొన్న దీవి కెరటాల్లో పాతగుడిని తెస్తూ..తప్పుదిబ్బలు
గ్లాసులు నిండిన..చీకటి ద్రవలోయను ఊరిల్లుతూ...తన శరీరమూ..దేహ
వచనానికి లేని లిపి ముద్దలతో గొంతు పేనుకొని...దిగబడతాయి-
కత్తి చాపిన వాంఛ.,.గొంతు తెప్పరిల్లిన ఆంఛక వృత్త దిశానత..మోగి
గుమ్మం చనిపోయిన కుండలతో...మృత్యువుని భుజానికెత్తుకొన్నారు
మాట మిగుల్చుకొన్న రైలు ఇంజన్లలో నిండిపోయిన నీరు- రంగులు రాలు
తున్న ఇంటిలో భూమి చేసుకొన్న ఆఖరి ఒప్పందం...నా మృత్యువు
తనకి తెలియక ముందే నాకేదో జరగాలని...భూమిని అనుమతి అడిగిన పాత
గుడి గొంతుకి శాసనం రాసి...రహస్యంగా లోపలికి పాతి పెట్టింది
తులలేని విగ్రహం ఆచూకీ చెప్పలేకపోయింది- నీటిలో నానబెట్టిన
చీకటి గొలుసుని వెదురు బొంగులపై ఉంచి చితికి నిప్పంటించారు

• • •

శత్రు జాగాల్ని ...బ్రెయిలీ వార్తల చూపు గంధకాన్ని...లిపి లేని మృత్యువు పక్కగా
నడిచిన నిర్మశాల రెప్ప వెంట్రుకలోని వణుకుని పసిగట్టాలని..
నీటి చప్పరింపు తాడల్నీ ...తారకల గ్లాసునీ ...ఊదేసిన చూపుల నిశిలో
పర పరా కోసేసిన పాట ధనుస్సులని ఎక్కుపెట్టి...మార్చేస్తారు
భూమి గుండ్రంగా నా చుట్టూ తిరుగుతూ...సమయంలోకి అద్ది తీసిన మృత్యు
భీషణని తుడిపించి... తన కలలోని సముద్ర గూడుని ఆర్పించి
ఊయల రొమ్ములు...చాటీ పొడుగునా వెదురు మూలకాల ఊటలు...అన్నీ
దాటి పాట మెల్లగా వాలుతుంది... చెప్పుకొని నొస చిట్లిస్తుంది
తను తన దేహాంతన శాపద్రవాన్ని తాపించి ... రాతి కొండల పైకి నిర్మశాల
లాక్కెళ్ళి ఆ మలుపులో ఎవరికీ కనిపించకుండా ఉంచుతుంది
పొద్దు గడవని నది... శత్రు రాకతో వెనక్కి వెళ్ళి ఎడారి పర్చి...నిద్రని
నటిస్తూ...నటిస్తూన్న కలలో రైలుని చూసి...పొగలో చిక్కుకుంది
ఊరిరాడక పాట చనిపోయినపుడు...దేహం చూడక నడక మొక్కినపుడు
చెమట పట్టిన రైళ్ళు దుఃఖంలోకి వెళ్ళిన పాటని పోసుకొంటాయి
తలారా మెరుగు పెట్టిన చీకటి ..అంతు తెలియని ద్రవ మెరుగుల్ని కాల్చి
చూసాక..లోయలు విరగ్గొట్టిన నడుంతో పాట మెత్తిన కన్ను
చూపుని పల్చని బట్టలోకి వడపోస్తూ...నీటి పొట్టుని తీసేస్తూ
ఊగిన కెరటాలు ఒడ్డుకి చేర్చిన పాతగుడి...మొదలైన రాత
పలువెతలు పడ్డ దీవి...తన పొత్తిళ్ళల్లో గుడ్డకి ఉరి తీస్తూ...మరో
శత్రువు విడి విడిగా తీసిన గదుల్లో...నేసిన గొంతుల్లో
అడ్డం పడ్డ మొండి దుప్పటి తలలతో నిండి నిర్మశాల మళ్ళీ దొరుకుతుంది

.......................

## 4. నిరుత్తర దమిత వైనం...వశోధిని కైవల్యత....నిస్తృ శావృతం

చీకటి పొయ్యిని రాజేసి దువ్విన దేహ సిగలు...నిరుత్తర తమిత వైనంతో
శత్రు తలుపుల చప్పుడు దగ్గర గోరు గీసిన హద్దుల నిమిత్తం-
పెద్దదైన వర్ణ నివక్ష శాలలో కంటికి గంటు పెట్టి రాల్చేసిన చూపు తో...
తీసేసిన పుట్టుకల్ని నిర్మశాల భుజాన మోస్తూ...నిరాగాయ విపులు-
అను దేహ నివృత్తిలో....రంగు విడిచిన గుమ్మాల దగ్గరలో...చూపు గుణం
దిద్దుకొన్న శరీరాల లేఖినితో హద్దుల్ని గీసి...మాటల్ని చేరుకొంటారు
మట్టిని తల్చుకొని చేసిన బొమ్మలతో...వశోధిని కైవల్యత ని సృష్టికి  ఇస్తూ
వెచ్చని గుడి కాలుతున్న మంటలో చలి కాళ్ళు విప్పిన గజ్జెల ఊపు-
ఊపిరి తడుపుకొంది... ఆవిరి గీతలో మృత్యువు చీరని విడిచిపెట్టింది-
నిస్తృశావృతంలో ఏ చీకటీ..మరే గుర్తులూ కొలమానమూ కాదు-
ఉండటం ఉండటమే... లేకపోవడం లేకపోవడమే...కందరాన్ని లేక
పోవడంతో పోల్చినా...లేకపోవడాన్ని మృత్యువు అవతలితో పోల్చలేం

•  •  •

చుట్టూ....సృష్టి బాహ్యా పరధాల గుణం చుట్టూ...మృత్యు చిత్రాల పర్ణశాల
గమ్యమూ కాదు....తన ప్రతిమని కూల్చిన దీపమూ గుర్తుకు రాదు-
అతను దేహించిన ఓ కలలో తను గాజు దీపమై పుడుతుంది... అప్పుడిక మృత్యు
తర్జుమాలు...లేని కారణాల వశ్య పారాణీ గొలుసులు..అతుక్కొని సిగ్గుపడతాయి-
క్షేమాన్ని నాకుతున్న కంటి చప్పుడులో....నిర్మశాల ఛాతీ రంగులు విప్పిన అలికిడిలో
చీకటి పదునెక్కి..వెదురు నిచ్చెనల్ని నీటి పాటలోకి వేసి...యుద్ధం ప్రకటిస్తాయి.
శత్రు గంభీరతని...దేహ బ్రహ్మనియతని చుట్టుకొన్న నీటికుంచెని...పుట్టుక వాసన
లోకి కదిపి...నీలి కంచెనలు పూసుకొన్న దేహ రశ్మల బొమ్మలు వణుకుతూ..
కలల్ని గిరాటు వేసిన దీవి కమతంలో చూపులో నీటిని దున్ని...వెంటనే నిద్రిస్తాయి-
ఎడారి పొదుగునా నీటి కప్పుడు....బ్రహ్మజెముడు తోరణాలు...
తడికాళ్ళ సంచీలూ వేలాడదీసిన దేహ పరాకులో చుట్టిన స్పర్థలతో
భయం తాగిన నివేశ పోలికఇన నాకని ఇచ్చేస్తూ...సిగ్గుగా పలకరిస్తాయి
దేహంలోకి చెప్పుకొన్న అనునయ భయం అణుకువని పొదిగి...ఒక
నిద్ర మెరిసిన రంగుల కుంపటిలో పొగని పీల్చి...ఒడిలో సోలిపోతారు-
భ్రమణ గాలిని చేసుకొన్న కంటిగుండంలో....శీర్ష దీపాగ్నికి సన్నని
పోగుల్ని దోపిన ఆయాస మైనాలతో..మృత్యువు పొందిన శిక్షామోక్షదాలు
తను దేహం కాదు...పరస్పర మృత్యువులో కైవల్య స్థితికి చొచ్చుకుపోయిన
వేయి నిద్రల విశ్వం.,..పరాయి కాని మరో పుట్టుకలో శిలాధూపం
వికటించిన దేహకణాల విచ్చిత్తిలో...చెదిరీ చెదరని శ్వాసల గడింపు
దక్షిణ వైముఖంలో చేసుకొన్న ఒడంబడికల వేసటలో మృత్యు ప్రతిక్రియ

• • •

నిస్పృశావృతం విసిరిన చీకటి పులపరింతలో...ఆనంగమాద్యితని
తడుముకొన్న చూపుగింగిరింతలో...నిర్మశాల ఘాడంగా కడిగిన చీకటి
నది చెప్పుకొన్న కెరటాల భావుల గొలుసులో దీవులు పైకి తేలి...ఊపిరిపై
గట్టిపడి....పిదాలు..గడించిన తీర్పరి నెలల గద్దింపులో విషాదరొప్పు
నిద్ర తాపన ఆత్రుతలో చీకటి తాగించిన అనుభవం...పుఘడినై ఓడి
కాలిన దేహ గతుల గంటలతో ఈడ్చేయబడ్డ ఖాళీ హంగుల నిద్ర
ఆ నిద్రకి సరిపోని...వశోధిని జాతర్ల చీకటి సామధానతలో విప్పుకొని
మరింత చిక్కని చూపు తాగించిన అనుభవం..బ్రెయిలీ ముఖాలు
మృత్యు తోపుల పొడి...నిర్మశాల తోడిన కైవల్య దీప కలల నిద్రతోయాలు
అక్కడి గమన దర్మగీత కోపాల్లోకి పొదుచుకొన్న శూలాల తడి
శరీర దుఃఖ జంపీలుగా మగత ముక్తాల్ని లేవదీసి...సరిచేసి..దిద్దిన గీత
ల హద్దుల్ని నెమరేసి...కౌగలించిన మృత్యు సడబాటులో రెప్పలు నింపిన
చెలమతో చీకటి వసారాని నింపి...మెట్ల తవ్వకంలో మర్చి..పాట వెళ్ళిపోతుంది
కూర్చోలేని గతి శ్రమ నియాక్తంలో...రెండుగా చీలిన పగటి నిద్రకి ఆమె తన స్నాన
చీరని బిగించి చప్పుడు లేని చీకటి వదిలిపెట్టి గదిలో తిరుగుతుంది..తన
నడకనే తనే వెనక్కి తాగుతూ..ముందుకు తూలుతూ...అలాగేనని రాలిపోతుంది-
పాత నగుబాటునీ - కొత్తపీతపు నిద్ర సగాన్ని అమాంతం లాక్కొని....ఊరుకొంది
దుప్పట్లోంచి...రెప్పలపుటం లోని రెక్కల లోగా నల్లబడి...చిరాకు ముత్తాకం

లోంచి తిరగబడి...లోయల కట్టుకథని విన్న దుఃఖ స్థాయిని వ్యయాస
లో ముడేసుకొని...మరో దియావ్యశ కథన చెలరేగి...ఎత్తైన దోసిలిలో
ధూళి చిత్రాన్ని పోగుచేసుకొని.,.గోడల్ని దళసరి మాటలతో దాటి చెబుతాయి
సన్నగా నరికిన ఓపికతో..,.శరీరము నగిషీ మృతాల్ని పూర్తి చేసి...తన
ఊపిర్నిండా...ఊపిరిలేని పెద్దకథ ఇచ్చిన చీకటి నిర్జ తాఖీదుగా ఉంది.
తనిత వృంధ...బ్రెయిలీ కముర్ల వాసనలో చూపు సంచరించక పాడుబడ్డ
నూనెల గది...దొరకని కాగడాలు...శిలాయి ధూపం పట్టిన గోడలు
దేహాన్ని సంచరించిన...కట్ చేసి తీసేసిన తగువుల ముడిని వదులు చేసి
నల్లగా మెదులుతున్న నిద్ర సేకరటణకి ఒంపి..మరో చిత్ర నడతలో
బిగిసుకొన్న భూమితనంలో...మరింత కాళ్ళ గడువుని తీర్చి....వెనకనే ఆగింది.
నేను పేనిన ఆనవాళ్ళతో నూలు తాడు పురెక్కుతూ...గొంతు చాటిన
మొండి బావుల్లో దేహం సిగ్గడిపోయిన మృత్యుతాల బ్రెయిలీ తాపనాలతో
దూరం జరిగి... ఏం కానట్టు...ఎవరూ లేనట్లు...తనే తొందరపడుతుంది
తూలిపడ్డ చీకటి గాభరాలో...గ్లాసులు తలపడ్డ రాతని పెదాల్లో చిక్క
బెట్టుకొని....బెట్టు చేసిన ఒగర్పులతో మరింత దూరమై కాలుతుంది
పో పోగా నిర్ణీత ముహూర్త మునకల్ని లేవదీసి...సాగదీసి...సరిచేసి..
మర్చి పోగొట్టి తథాధీన ఊర్పులతో చెలరేగే నిహంథ తన్య

• • •

దమితలైన వశోధిని....పొడిబారిన మోకాళ్ళు కొట్టుకుపోయే...విందులో తనది
తనదే ఐన మృత్యు విశాలనగా ఉన్న ఇంటిది.... చూపుకి నెర్రు లిచ్చింది
తన ధీమతలో మరింత ఒరిగిపోయిన శరీర శాలనతని పొంగిస్తూ...కిర్రు కిర్రు
మన్న ఒత్తిడి భాగాలు ముడుతల్ని సరిచేసి...నుదుట్లోకి చేరిపోయాం-
అభద్ర సయోగారంతో రెప్పలు ముడుచుకొని....చీకటి చాటులో బ్రెయిలీ రాతల
సంహిఘీ ఘర్షణలు పెట్టెలో వెదురు కంపన చిక్కులోంచి పాడుతూ..
గొంతు నాదరించిన సంశయ చలన జిగీషణగా మరో చలన శూలతని
పట్టుకొని...కాపాడలేని నిస్పృ గగ్గనగా ఎదురులేచి...హత్తుకొంది..
తన ధరించామన్న సందడి చుట్టూ...చూపు వద్దనుకొన్న బ్రెయిలీ సేహన
దీపాల చుట్టూ ఖాళీగా నిడదబడి...సంచార ముఖాన్ని ఉంచేసాం
ఎదురు పొగలో జరిమానా లేని కూల్చివేతలో గోడలు కారుతూ...మరింత
ద్రోహ గిహాళి సంకత్ప నిహత్తురుత చర్యని పోగేసి...సాగిలపడ్డాం-
తమైక నిశ్చింతలో...ఆయశ్చిక శరీర ప్రళాయ ఒత్తిడితో...ముగిసిన
ప్రతిచర్య రంగుల ముట్టడిలో వశోధిని కైవల్య శంఖాన్ని వదిలేసింది

• • •

నిరుత్తర శావృతం అడ్డదిడ్డంగా చీకటి నడిపించిన ఒత్తిడి శాపధాల
పున్నెరిక దీపాలతో తిరిగి బ్రెయిలీ గసమలతో నిద్ర లోయగా పొర్లింది-
పడిపోయిన ఒత్తిడి నిడుకోలు...పాఠం కట్టిన నిద్ర సాయిదాల ధూళిని
గుప్పెట్లోకి తీసుకొని....నుదుర్లు పుటం పెట్టిన పెదాల్లో గాభరా
హంతకుడి తడబాటుని...నడక నంజుకొన్న మృత్యుతాల గొలుసుల్లో
ఇంకా తెగిపోని అద్దాల నడుముఎని నరుక్కొని...ముఖ మిచ్చిపోతుంది

తనది... తనదే ఐన బొట్టుని చేర్చుకొని...నడక ఉరుముని తాగుతూ
సృష్టి దక్షిణ నిరీర వృత్తాల పూర్తి కావలింతని చప్పుడు చేసాం–
తాగేసుకొన్న నిద్ర సపర్యల్లో తను తనుగా నిందని మోసుకొన్న ఊరి
మగతనంలోకి చిప్పిల్లి జూసిన ఎగురువేతలో మాసిపోయింది–
పెట్టెలో ఉంచిన నల్ల గజ్జెల్ని అలానే చూస్తూ...చూడక...నేర్చీ..నేర్వక
రక్తంలో ముంచి...మృత్యువులోంచి తీసి...బ్రెయిలీ ముగ్ధావ శిక్షణా
కాలి గుర్తులనీ...చీర గుట్టలనీ...గొంతు చెమటలనీ... వెదురు ముల్లులనీ–
రెప్ప తన్నుకులాటనీ...మాట చీలుడు తనాల్నీ చూపించి...చూపించక
అలిసిన ఛాతీ కనుమల్లో...గొంతు నిట్రాటగా గుచ్చిన నిర్మశాల అడుగు
పొరల్లో నడత దిద్దలేని అద్దాల గండంలో...పొగలై అలరింది–
సగం చనిపోయిన ఇంటి ముందు తగిలించిన పాటని తీసుకొని ...హంతకు
కత్తిని తెంచేసిన నిద్ర పొరల్లో...నీటి అలల్ని లాగేసిన పెదవుల
ఊరడి చూపులో నిండబడి...కథన హతుల దిగులు మూటల ఒత్తిడి బరువులు

• • •

వశోధిని నిస్పృ వైనం....శాశ్వత గండంలోకి దూకిన రంగుల భారడి కాల్పుల్లో
దీపం తప్పించుకొని చప్పరించబడ్డ నీటిగమకాల తొందర గాలులు...
రక్త నిద్రల గుర్రు...చేధిత గండాల కై ఊర్పు తంథనలోకి వెదురు గాల్పుని
నిమిరుతూ...పాట స్వేధించిన జిగురు తర్థన కూర్పులో ...బ్రెయిలీలు–
తమక వీరుల...రంగుమూటల ఆకలి తీర్చుని విగ్రహాల తరుముడు తంత్రిలో
గాజు సిరల్లో తయారించిన ముఖాల్ని నింపుకొన్న కొత్త దిగులు పుటాలు–
పెట్టె నిండుగా ఎగురుతూ...చీకటంతా కలియబడుతూ...పెదాల కాకతో
ఊట్టూర్చి తిరుగుతూ...దోసిలంతా పండుతూ..పగుళ్ళ నేసిన చీరలు–
సమయ చవకల్లో చిలికిపోయిన గ్లాసుల మధ్య పురెక్కిన...చెమటకంతా
పులిసిన గజ్జెలు ఊర్పుని పూత చేసి...రెప్పల కాటుకని కడిగారు–
అలసట తాగించిన...వేసట గొప్పించిన...ఛాతీల్ని ఖాళీ రొమ్ములతో
కట్టించిన నిర్మశాల గద్గకంలో...నిద్ర బజారుల్ని తెచ్చి...లేచిన పునాదులు

• • •

పొడిపొడిగా రాలి...ఉక్కపోసిన రెక్కలతో...మాట తడబాటు నొప్పులతో
చీకటి నానినపుడు....మాట కాలినపుడు..నిద్ర ఎదురై...బ్రెయిలీల్ని తడిమింది
ఆగిపోయిన ...సారిల్లిన వెదురు గడ్డల్లో చిల్లులు పడి..పునాదులు తొర్లబడి
నీటి తంథన రథాల్ని లాగి...లాగి..వెన్నుముద్దల్లో ఉడికీ వెదురు వంటకం
నాదీ పాతగుడీ....తిరుగుడు దీపపు రంగుల్లో దట్టమైన పెదాల కేకని పిండి
పాటలేని రక్షణలో నడకని గావించి పూర్తి చేసిన సత్యరపాటు
ఎడారిలోకి..ఎండిపోయిన నదుల గాభరా వలయ చిత్రంలోకి...చేరవేసిన
నిద్ర బొమ్మల ఆచూకీతో బ్రెయిలీ ఆహ్వానాల యజ్ఞస్థలం నిండింది
నిర్మశాల కర్గన శృతులతో...మృత్యువుని పిల్చి రంగులు చూపించి...దేహ
నిషారగతంలోఇ తమించి క్షధిత రాశిని పొగొట్టిన నిగర్పు రాతల్లో
చేర్చుకొని....తీర్చలేని తీరిక రాశుల చత్రానికి తెలుస్తూ...నిందల రగడ..
నిద్రని ఇదే చెబుతూ...సాక్ష్య దమన రూఢీగా రాల్తూన్న వంతెన–

సహాయ దవ్వుని దేహబాష తన కథనంలోకి ...తన నిట్టూర్పుల దేహనలోకి
వెళ్లగొట్టి.,..తోడుకొన్న పాటలతో ఓడిపోయిన గాలుల్లో ఉండిపోయింది
దేహంలోకి విస్తరించి ఓపదాయన శ్రమతో నిచ్చెనల్ని బిగదీసి...
గ్లాసుల తీర్థంలో హంతకుడి కల పారబోసిన రక్తంలో చిక్కుకొని...
బ్రెయిలీ గాలుల చీకటి వశం చేసుకొన్న సమాయధార కొసంజలోకి
ఊరేసి...నిద్రలో జేరగిలబడ్డ...మంత్రపొడి...నిమంత్ర ఒత్తిడి
చల్లిన బెంగతో రంగుల ముద్దతో మట్టి బెంగలు కలిసి...మృత్యువు
పక్కగా నీరు తీసిన చూపుతో మన నిమిత్త స్వేధనం ..ఊరుతుంది
తర్ధనక విన్యాస శ్రమతో మరిన్ని దేహాలు తిరిగి...నిర్మశాల నిండిపోయింది

.......................................

## ౕ. గొంతు నిండిన అద్దాలు... బ్రెయిలీ కీ నోట్...రాలుతున్న నషా గోళ్ళు

గొంతు నిండిన అద్దాలతో..శత్రు విశ్వం గుంజేసిన జ్ఞానవర్ణ భూమిలో
పోలిక లేని చెట్టు... దేహం లేని గట్టు తెగిపడి - చెట్టు తరించిన దీపం-
వర్ణ నిద్రల్ని నింపి...దేహపు బ్రెయిలీ కీ నోట్ దిద్ది...దిద్ది..రాసి..మరో
సరింధ శక్తలోని వెదురు వేసటని గొంతులోంచి చూసి చీకటి రంగు
నిర్మశాల తమధిక నిర్వారణ హృతితో...మరింత దూర వైనాల గుట్టు చప్పుడు
ఉబికిత రాశీ చిత్రాల దళసరి కేకలో...మట్టి పిడుగుల కెరటాలు-
నీటి మోత...గతం చలిత తరి మిలత...చలన క్షేమంలో కలల మిగులు..
మళ్ళీ నిద్రల్ని నింపి..వేలాడదీసిన కుండల్లో...దేహ నటనలు ..ఊహ
ఘటనలు...చిత్ర ప్రచలినాలు కాదని కుప్పబడి...కలల్ని పంచుతాయి-
దూరగ్రహణంలోని..నిట్టూర్పు తెలియని భ్రమణ నిందలోకి..వేరై..
ఎదురు పడుతున్నప్పుడు...బ్రెయిలీ రోష్ణతో కలబడి దారి తప్పుకొన్నప్పుడు-
నిర్మశాల పునాదులు ఎదురై చెమట తోడినపుడు...పాట మొదలైంది-

• • •

తర్తన గింజలు ఉడుకుతున్న శిలలదీక్ష..కంట్లో నిల్చిపోయిన మసకల రంగులతో
వెలిసి గోడలపై పాతగుడి నమూనాల్ని తీర్చుకొంటూ...చిత్రజల బొంగరాల దీవి
తడిచిన కెరటాల్లో గాలి పట్టని గదిని వారికిచ్చి ...మృత్యువు పాయక రేష్మణమై
'లిపి' గతాన్ని సముదాయ తీర్మనగా విరిచిపెట్టిన బ్రెయిలీ ఊతనలు-
గడువు నడిచింది...మృత్యు పోకడ చేరిపోయాక - నసిలిలో ఆయుస్సు గీతకి
హద్దు నిచ్చిన గొంతులో పచ్చిమంట దోవబెట్టిన
ధమనత రక్ష చేరగిలబడి..నిందలకి  చెమటలని పట్టిన కొంగులో...తన
దీప ఊపదని తొలిగించి..దీవుల మడమల్ని చితగ్గొట్టిన కలలు...
నిద్రకి రాజీకాని సమయం నీటి ధ్యాసని మళ్ళించినా...నిషాధ రూక్షగా
మరింత వెలపరపు చెల్లని బరువులతో సంచీల్లో తడిచిపోతారు-
పుట్టుక - నీకూ- మధ్య ఓ దీపాన్ని ఉంచి...ఓ సముద్రాన్ని లాగి...ఓ నదిని
అందులో కలిపి...దీవి మునిగాక...దొరికిన రిమరు విగ్రహాల గొంతుల్లో చీకటి

బ్రెయిలీ నిషానిగా చూపుని ఎదురిచ్చి ...పిదాల్ని ఎడాపెడంగా తాగుతూ...
మరింత పోగేయబడ్డ నిందల్లో గడ్డకట్టి.,.తేలుకొంటూ చేరిపోదాం-
పడకపైనే మృత్యువుని లాగుతూ...దీపాన్ని అద్దంలోకి ఇచ్చి...ముఖాన్ని
గుర్తు పడుతూ...గీరేసి..గీరేసి..రాలుతున్న నషాగోళ్ళతో.,..తను
పడమర చీకట్లో వాలిన దేహ సముద్రంలో కెరటాలు చెలరేగి..రేగి..అంతలో
దీవుల్ని ముంచేస్తూ...చెదిరిన నడకల మరుగుని నుదుట్లోకి పేల్చేసింది-
నీటిగండం చిత్రించిన లాంతరు పీఠంలో...చెట్లు కూలుతున్న చప్పుడు
దేహాల్లో...చీరల చమురుతో దున్నుకొని...వెల్లువెత్తిన దీపాల మంట-
రగుల్పు తడి మూటల్లో ముఖాలు నింపిన ఘర్మ నిడుములు...నిండిన అద్దాల
కీ నోట్ అర్ధమయ్యాక.,.బ్రెయిలీ తుంపరలో తడిచిన నీటి తడుపు
చంద్రుడిగా నసిలే చీకటి బ్రెయిలీ కమతాల్లోకి అందుతూ..కుంకుమ
వానలో దివ్వెనలు ముంచిన తత్సమగా..పాతగుడి లేచి ..నిలబడుతుంది
కూలిపోయావని వశీకర ఊర్పనలో చెల్లుకొని..,చల్లని దేహరీతి వదులులో
తన నిద్రగతాల విశ్రాంతి మునకని ఆర్పి...దేహ సంపన్నలో గాలులు
సగం ఒత్తిడి..సగం పూరించలేనిరనన గంటలతో మృత్యుగది ఊర్పణఫ విన్యాస
బ్రెయిలీ తత్తర వర్ణంలో ముసుగేసిన హంతకుడి ఆచూకీ దీవులు
ఏది ఎందులోనైనా ఉంది మరేదీ అందులోనే మిగిలిపోదు..శరీరం
ఇలాగే అనేలోపు మృత్యువు మరో చిద్రపాటుతో ఆకారంలో ఉంది
సగం చేతులతో నిమిరి.,.గొంతుతో తడిమి..నీటితో కడిగి..చెమటతో
ఆరి...సశీఫల విష్ణాతంలో బ్రెయిలీల అదురుని ఇప్పటికే ఉంచారు
సగం హంతకుడి ఆనవాలు...సగం ఆమె గజ్జెల్ని ఆనపెట్టిన చేవ్రాలు..నాన
బెట్టిన గోడల్ని పడదోసినపుడు..బయట విగ్రహాల్లో 'లిపి' తాడనం
ఇంకో సగంలో ఇప్పటికీ జరుగుతూ...మృత్యువు విడిచిపెట్టిన...చెమట
రిక్కించిన దీపాల ఎడంలో... ఊపిరి వండిన దీవి వడ్డిస్తుంది.

• • •

నషాగోళ్ళు బ్రెయిలీ లిపి లోకి రాలుతూ...పాతగుడి బోర్లించిన చూపుని
దగ్గర చేసుకొని తన నివాళి మునకలోని భావ సంకలనాల గట్టిపోటు
పునీత గసలో...శరీర మిసమిసలో... బుసలు కొట్టిన రంగులతో...దోసిలిలో
పోసుకొన్న మట్టి నిద్రలతో...కలల కౌగిలి రాల్చిన రంగులతో...గ్లాసులు
ఉద్దారకాలు లేని చీకటి కైపుల్లో....మృత్యు నిర్ధారకాలు లేని మృత్యుపోకడ
చూపులో...నిశారుత కేకని ఉడకబెట్టి బ్రెయిలీ రమ్మైంతలో కలలు
దేహం విసిరిన మృత్యుకాగాడల రొంపిలో ...మట్టి పూనిన నిర్మ ధగారాల
తీర్ధ లిపిలో... బ్రెయిలీల తచ్చాట్లని ఊరేగిస్తున్న గండాల చోటు
ఎగబడి ఎగిరిన రెక్కల బరువుకి...తడబడి నీరు పోసుకొన్న నీటి సడుల
సముద్ర రాశికి ఊర్పని దగ్ధ కల్మసాల ఒత్తిడి రాశుల్లో పోసుకొన్నాం
ఒజ్జు పెట్టిన రంగుల్లో నానుతూ నషాగోళ్ళు
సమాధి రాళుల ఊయల విశ్వత తడబడి ఊగుతూ...పొరబడి ఊగక-
ఒక నిద్ర చప్పరించిన మరో మృత్యుఖజానాలో చితి దొరికింది
తనని నాకు తనే పంచుతుంది- తను పంచింది తనకే నని మృత్యువుకు
చెప్పి..,.మాయ చేసె దూరం జరిగింది...కన్ను తుడుచుకొని ...పాట ఉంటుంది

మిగిలింది... మిగలాల్సిరప ఒగుర్పులో దగ్గర చేసుకొన్న మిగులు చోటని
విధికి చెప్పబడ్డ దీవుల నీటి అంచనాల ముంపు దగ్గరవుతుంది.
నిర్మశాల మూసిపెట్టి గొంతు నిండిన అద్దాల గడువులో... శత్రువు దింపిన నిషా
సమయాన్ని సద్దుబాటు చేస్తూ...అప్పగించిన నీటి మొండాల వెల్లువ
శరీరాలతో తుల్లించిన రెప్పల బుడుంగు గ్లాసుల్లో చిత్ర గేలం చిక్కుకొన్న
రంగుల మాత్ర తిప్పుడులో నుదుట సంకేత కేక తెచ్చుకొన్న వెలి
పోసుకొన్న తకారి దుమారంలో చెక్కనది విడిచిపెట్టిన దేహ తర్పణ ధూళి
హెచ్చిరిల్లుతూ దుమికిన రెప్పల కీడులో పాతగుడి సంధోషణ
చచ్చుబడ్డ పెదాల్లోకి... నీరు గడించిన కాళ్ళ తిప్పుడులోకి రక్తం చమ
రించిన బుగ్గలు నిండిన సత్తువలోకి...శరీర భ్రమణాన్ని నింపిన
నేనూ దైనా... తను కిందై ప్రవహించే వశోధీనీ నిరుత్యాల ప్రదక్షిణ చేసింది
బ్రెయిలీ మృత్యుతాలు గురుత్వంలో వాలుతూ దేహ గమనతాల ఆ భార
గుణింతాలు మామూలు తనం ఎదురేగిన ఉత్సవంగా నిర్మశాల సమాధి

• • •

మోహరించిన నషాగోళ్ళ సముద్రంలో ... తన కదలికలు పాడిన దీప్తి...పోలిక
లు చెప్పుకోని పాతగుడి నిందని బిగించి కప్పిన రథతం బయటపడింది
శేషధీమాలు...రక్మత చోధనాలు..లొంగిపోని మెట్ల పరిరక్ష క్షీణతలు...దీవి
లిహంస సూక్ష్మ ద్రోణుల్లో కాళ్ళు కదుపుకొన్న గగ్గోలు ఠీవిలో నిద్ర
ఒడిలో తిప్పుకొన్న గుమ్మాలు – నీరు పోసుకొన్న తలపై కూలిన గుర్తుల్నీ.
తెగ్గొట్టిన తుప్పు మరకల్నీ తుడిచి– శరీర సగాల్లో గుర్తుల్ని నిర్మస్తారు
నడకని స్నానం చేయిస్తూన్న మృత్యు ఛేలనతో...ఊహూంగ స్వేధ చప్ప
రింపుని కాల్చి... సమాధి అడుగుల్లో లోతైన రంగు నిద్రని చేరతారు..
పాట తన దుప్పటి దులుముకొని.,..మట్టి ముద్దల్ని కాల్చి...ముఖాల్ని తయారించాక
గ్లాసుల్లో నానబెట్టిన నషాతో....చూపు కత్తిరించుకొని ఊరుకొంది–
నిర్మశాల తన తమ వశ్యసుని లాలించి..శరీర వశ్యం కాని తుంపర
గాల్లో వందుతున్న శరీర రక్షారేకుల ఒప్పలింతలో తనను తను
సమాధాన పర్చుకొని...నీరు పోసుకొని...దేహం చేదుకొని...ఒప్పలింత
గరిమస్థానాన్ని దాటి...పైపైకి చిప్పిల్లుతూ...దీవి నడుముని నొక్కింది
రాలిపడ్డ విగ్రహాలు....నీరు తడిచిన వీధుల్లో గాలి గుమ్మాలు తీసిన ఇల్లు–
ఔనో – కాదో అన్న తీర్పుని కలుపుకొని.....విశ్వ సార్యాంలోకి ఓడిన కాళ్ళు
తనని కాదునుకొన్న...ఒప్పుకొని తీర్చుకొన్న తీవ్ర దృశ్య రిరీమతో
మకిలి లేని నవ్వుని.,..దేహం లేని తీరిక రాశుల చీకటినీ ఇచ్చేసుకొంది
ఇది పురుషుడ్ని నేసి...బింబ తమరుష సత్తువని కాల్చిన దేహం...మర్చికని
చీకట్లో నానిపోయిన నూనె కాగడాల వాసన మోసుకొన్న రొమ్ము రుణం
వలయ ఆకర్షలో కూకటి వేళ్ళతో లాగేసిన దేహ పలవరంలో ..కక్కుల్ని
వదిలేసిన..నిరుత్తర జాలితో కట్టుకొన్న మూటల్లో కదిలే ఊపిర్లు–

• • •

కీ నోట్ల బ్రెయిలీల్ని తడిపిన దేహదాడిలో ఒత్తిడి కునుకుని చేతులారా
నలిపి వాళ్ళంతా రంగు చుట్టిన జాగ్రత్తలతో అక్కడే కలుస్తారు–

ఎవరో రాకముందే...మరెవరో అనకముందే...సర్దుకొన్న బట్టల్లో...ఆమె చీర
దాచిన రంగుల కుట్ర కాలిపోతూ...దీవి నడకల్లో ముడిచిన మృత్యువు
కాష్ఠంలో మరో సమాధి రతుల....దేహ చితుల సమీప పర్యంత...గగుర్పుల
ఒడిలో మండుతూ...ఎడారి చేసిన స్నానంలో ధరించే ఆవిరి రోధ
రాల్చిన ఇసుక తీరంలో -- దాహ నిరసించే మత్తుల కూడలి ఆధానత
లిపి మునకలో తీవ్రం చెప్పిన కలల మాగుడు ద్రావకాల గోళ్ళు
రెప్పలు తడబడ్డప్పుడే...దేహ ఖాళీల్లో నిప్పు పండుతున్నప్పుడే...వ్యూహ
రిమ రిమలో విరుద్ధ ఛేలక భీతి రుణం తీర్చినప్పుడే...చేరిపోయాం
తాను గుర్తించలేదనీ తెలిసీ- మలుపు చింపిన చీరలో ఇంకా చెక్కుకోని
సమాధి చప్పుడుని గొంతులోకి పిల్చి...పాట కుదురుని ముద్దాడుతుంది
రంగు విడిచిన పడవతో... నురుగు కలిపిన కలకలంతో...నిర్ణయ
సాగిల్లతని అంతే బలంగా మూట గట్టుకొని ...వారు ఊరేగిపోయారు-

• • •

రాలుతున్న అద్దాల్లో కనిపించే బ్రెయిలీ కీ నోట్... వాడు ఎదురై కొత్త
కథతో గొంతు పాడుకొని...సమాధిలోంచి పాడతాడు..అప్పుడే
వెదురు పడకలు...నీటి గెలుపులు...నిద్ర తరుములు... కల మూగతాలు
తిరగబడి రెప్ప నిండుగా తిరిగే ఆయుద్ధార మృతిగా చేరతాయి
స్నాన బిగువులు ....రంగు మాత్రల గ్లాసుల్లో రెప్పల ముడులు..పొర్లింతలు
పడి ఊబలంగా అడుగుతూ...నిర్మశాల జాడల్ని నేస్తూ ఉంటుంది-
నిద్రని సగం చేసిన శత్రు గుడారంలో...మృత్యువు ఒకటి చేసిన పశ్చిమ
పొంగుల గొంతులో పెదాల్ని కలిపి...లాంతరుని పాటలతో
హార్మోనీ మెట్లపై ఎత్తి పోసుకొన్న దుప్పట్ల కలత...సాధారణంగా
దొరికిన మృత్యు చర్యని కాపాడుతూ...కట్టిన హంతకుడి పాతగుడి-
కాల్చేసి - కూల్చేసి...మండించి...తెగ్గొట్టి...పొగబెట్టి...నడుంకి చుట్టి
మెలికపెడుతూ శరీర కక్షా విభ్రమ చిత్ర తవ్వళింపు లేని మోతలు
సావకాశం లేని నిట్టూర్పు ధగాలో...అవకాశం పట్టిన కెరటాల తధీన
గండం నిద్ర లేచిన లిపిలో.,.లోతైన ఫల శిలనాన్ని...అంటే
ఎత్తైన పరాయక నిద్ర భ్రమంతనాన్ని ఒరిగించి....తుడిచి పెట్టిన
లిపుల పొదుగు కింద నిప్పులేని రాశీ శక్తుల ఓపరింతని మోసాం
నిషా నెలల్ని గోళ్ళతో రక్కి...పెదాలకి చిక్కిన మాంస శాపాన్ని సమాధి దాడిలో
దాచిపెట్టి ...పెట్టె నిండుగా అనుమాన రంగుల్ని కలుపుతూ...
తను మరో దేహనిందకి అవతల శరీరం కాలేక...అద్దాల చితిపై
పేర్చుకొన్న కక్ష్యలతో గురిపెట్టుకొని మాట తీసేసుకొని వెళ్ళింది

.......................

# 6. కంటి నిగళ స్పర్థలు...బిగిసిన సమాధి... ప్రసవ మైల దీపం

పెళ్ళిగించిన ధమనిత వర్ణాలతో భూమి తిప్పిన రాట్నం..ఒక చోటని
కాక ఒరిగి కక్ష్యలు నేసిన చీకటితో ఆకర్షణ పట్టిన సమాధులు
దాహం ధిక్కరించిన శరీరనాళంలో...ఒరవడి గతుకుల్ని సర్దుకొన్న దేహ
అనుగత శృతంలో...శూన్యాన్ని పీల్చే హంతకుడి కక్ష్యలోకి చేరాం
కన్ను పోసిన రక్తం దేహం తుంచేసుకొన్న పగలు..తడిచిన శరీరంలోకి
మాట తుడుచుకొన్న  రెప్పల తడుపులోకి...గొళ్ళెం పెట్టిన సముద్రాలు
దీవుల్లోకి అమాంత కలల్ని తుడిచిపెట్టి ...లేదా అణిచిపెట్టి...చొచ్చుకొని
చొచ్చుకొని పోయిన రైలు-పొడి దగ్గులోంచి...పొగల్ని కుమ్మరించి ఆగాకె
ఎత్తిపోసిన నివాళి రంగులతో... దేహ తమకాల ద్రవ నిర్లాలతోఎ కుదిపి..
నిర్మశాల ఉక్కిరి  బిక్కిరై దీపాన్ని ... మరింత నూనె రిటునీ అప్పగించింది
సాధన మోసిన మృత్యు దావానలం... దేహం కప్పుకొన్న స్వేధ మృణాళలలో
పెట్టుకొన్న ధనీర్పు తాండవాల్ని ...మృత్యుతాల శిధిలంలోకి వదిలారు
కలల్ని మోగించిన ...రంగుల్ని పొంగించిన...నిద్రని రాసిపెట్టిన వేగిరపాటు
తోడులోకి దాటించిన వంతెనల్ని  మింగేసి... ఒడ్డు తేలిపోతుంది
నిగళ సమాధి బిగిసే స్పర్థలు...తలలేని విగ్రహాల ఆత్మహత్య చేసు
కొన్న చప్పుడుతో అతని వెదురుగొంతు సాగి...పాడుతుంది
భూమికి పొంతన లేని...చీకటికి అతికించలేని...దేహానికి వినిపించ
లేని చర్యల్ని సమాధిగా చేసి...పగటి వేసారింపు దిక్కుగా ఎంత,
సరంగ చట్టల్లో విన్యాసశైలి...నిద్ర తోర్పరి లేని ముసుగులతో...అంతా
తెలిసినట్లే నటిస్తూ...తెలియని చోటి నుంచి మళ్ళీ అడుగుతుంది
నిశ్శేష వృత ద్రావణంలో పొంగిన కేకల్ని వడపోసి...దోసిలి పరిచిన మట్టి
బింబణలో పగలగొట్టిన మెట్లని ఆడిస్తూ...మామూలుగా ఉంది
మట్టి ప్రవాహాలు మొదలైన ఎడారిలో ఇసుక పడవల్ని నీళ్ళాప జేర్చిన..
నేనిప్పటికీ కొత్త చోటుని పరిచయం చేసుకొని దాక్కొంటాను
తెలిసిన సమాధిని లాక్కొని...విరిగిన మట్టి అలలతో ఈది..దీవి పడకపై
మృత్యుతాల కుంకుమ వానని తాగి సొమ్మసిల్లి తరబడి కూర్చుంటాను
కల తనిచ్చేందనని నా నమ్మకం...నువ్వు రమ్మన్నావన్న రైలు స్టేషన్‌లోనే
నా దేహాన్ని గుర్తుపట్టడానికి వెదురు తీసి...పాడుతుంటాను..
చూచాయగా మునిగిపోయి...చెంపల్లోకి చేరిన ఊపిర్ని తుడుచుకొని..
నుదుటి మల్యంలో కాంక్షలకి దేవుళ్ళాడిన పిండాల పోరు గొలుసులుగా చుట్టుకొని
దేహం పరుచుకొన్న అలార ఇరుకుల్లో నటనల్ని ముద్రిస్తూ...మరింత చెక్కుకొన్న
సముదాయం ఊరడిలో నిడబాటులేని శబ్ధశీలాన్ని వెలిగించి ఉంచాం
మాటలూ చూపులూ కష్టరీతి ముఖాలు...చెక్క అడతిలో దొరికిన మాంస
శోధకాల గుట్టల్ని ఎక్కుతూ..గుమ్మాల నిండా పర్చిన దేహ దైత్యాల గిరి
రెప్పల అవినీతి పెదవుల మర్మరీతి వాలుల్లో చిక్కబడ్డ మంటల కప్పుడు
తనాన్ని మల్చుకొంటూ..శిక్షావీధిలో పరిచయ పరిధి మిగులుతుంది
దేహం కాని దేహంలో నిర్మాణ మితి లేని మాటల తీర్మాన ముఖాల్ని తోడి-

ఘాత బావుల్లో పొడి పొడిగా దువ్వుకొన్న మొండాల తీర్థతలు–
తను నేను పోగొట్టుకొన్న నిద్ర....వద్దనలేని వాక్యం... నిశ్మంసయగా
చేసుకొన్న ఒత్తిడి మృత సందడిలోని నా సమాధిపై దీపం...
మృత్యు పాత్రని ఎత్తుకు తిరినపుడు తను చీరగా ఉంది...చూపుల్ని
చల్ల చేసి బ్రెయిలీలో ముంచినపుడు పెదాల గడువుగా ఉంది–
ఉడికిపోయిన నా భయంలో నిట్టూర్పు తెలియని దూరాన్ని దాటి...గమన
ఛాలగాఈ మెరుస్తూ సన్నని దగ్గర గుసలతో చొచ్చుకొంది–
నటించలేని కలతో...చేసుకొన్న ఒప్పందాల మృత్యు రేపనాన్ని తల
లోకిచ్చి ఇంకాస్త నిద్రలేని పరాకులో మెట్లని పోసింది–

•     •     •

వాల్చేసిన గండాలు...మృత్యువుగా తొరిపిన గ్లాసుడు సమాధి నీళ్ళకి
బోర్లించిన నధ్వతో చుట్టూ చూపుగా తొడిచి...దగ్గరైంది–
ఒత్తిడి  కాల్చినప్పటి నిచ్చెనలు... చిత్రం సోదా చేసినప్పటి గమనితాలు
పడి పడి లేచిన దేహ గాట్లతో రొప్పిన చెమట గగ్గరితాలు...
కాన్వాష్ బోర్లా పడ్డడప్పుడు తెగిన తల కాళ్ళకి తగులుతూ...చీకటి పోసిన
కలవరంతో బ్రెయిలీ నిఘాదిత వగుర్పుల దండ..వేళ్ళాడుతుంది
నీటి పొగడలు.. దేహ తత్తర ముఖాల గంట్లు...మురికి లోయల్లో రెప్పపాట్లు
కల కాల్చిన నిర్మశాలలో చెవులకి ఊగిన నీటికప్పులు...దూరాలు
దాడికి చొచ్చుకొనొచ్చిన మోటు గజ్జెలపై పురెక్కిన ధ్వని రమతాల్ని
దున్నుకొని–శ్లేషదీపం కానుకినపుడు తమ్మిన రక్తపు బొట్లు
మృత్యువు ఆవరించిన శూన్య స్థల మమైక రుతువుగా ఆవహించిన
శరీరగాజుల మోతలో దొరికిన వీణ నీయళ్ళు గతులు లేచాయి
వేళ్ళాడలేను...ఉండీ మిగలలేను...తగ్గీ ఉండలేను..హెచ్చీ అనుకోలేను
ఎత్తు–కింద హోయల తీర్పరి కన్నులో ఎండిపోయిన గోడలు–
శరీర భావిలో రెప్పల కణ విచ్చిత్తితో వద్దనుకొన్నప్పుడు బరువుగా
పుట్టిన కలలు ఊరేగుతూ...నడకని సర్దుకొన్న కలపాట్లు–
వదిలించుకోవాలనుకొన్న హంతకుడి వెనక తలుపులో నిద్రపోయిన కత్తినింకా
జిగురు..రైలు నిండా రక్తం తాగిన పొగలతో...నూగిసలాట
లాక్కుపోవాలని...దగ్గరగా గుద్దుకోవాలని...అద్దాల మధ్య ఇరుక్కోవాలని
అరిచిన గొంతు మంత్రాలతో శోధన దిశాక్రియ మొదలైంది

•     •     •

సమాధి బిగువులో తేరుకొని బ్రెయిలీ రాతల మమైక దీపం గల గల మంటూ
గజ్జెల్ని తోడిపోసిన నిర్మశాల గట్టులై గుమ్మాల్ని తోసేస్తూంది–
పెదాలు అతుక్కుపోయినపుడు..నిద్ర వీధుల ఝామ్ములో హెూంమ్మని గతి
చిత్రాన్ని నేసి...కదిలిన దేహ భాగోతాల రంధిని స్పష్టం చేసాం.
నేను కదిలే ఉంటాను –నేను స్థిరపడి ఉంటాను..కదులుతూ స్థిరపడలేను
స్థిరపడి నిర్మశాలలో కదలనూ లేను...పాట తెమ్మన్న మృత్యువు–
ఇదే అదనుగా ఆగనా అని చెప్పేలోపే ముంచేస్తోంది. కాపాడుకొన్న
స్థితి చిత్ర ముఖాలతో దేహం మరో పరాకుగా వేళ్ళాడింది.

తళుక్కుమన్న దేహ ముఖాలతో... ఎడారి లోయలో తల్చుకొన్న కలలతో..కాలి
పోయిన పునాదులు తూలుతూ కనీ కనబడని వెదుకులాటలో ఊరేగుతాయి
నిద్రని చిదిపినప్పటి శీలాట చీకటుల లిపి గెంటివేతలో ...కనీ కనబడని
అతుకుల గండాన్ని తాగుతూ...బ్రెయిలీ చితిలోంచి కల పేటికలు
దేహం పోసుకొన్న మరింత గడువులో...తాళం పెట్టుకొన్న గుమ్మాల్ని దాటి–
పెదవులు చుట్టుకొన్న శబ్దాల్ని తోడి...ఇలకింకా దగ్గరగా మిగిలాం

• • •

చూపుల గడుసుదనానికి...ఒత్తిడికి తూలిన రంగుల గడువు చిక్కదనానికి
ఆరబోతగా లొంగిన రెప్పలు కలల నివ్వని కలతలతో సాయంపడతాయి
వాళ్ళు ఊరేగుతూ తప్పుకోమంటారు... ఇల్లు ఉంచకుండా గుమ్మాన్ని చేతి
కిస్తారు...కిటికీని దాచకుండా చీకట్ల నిడివి కొల్చి...దూకమంటారు
వంతెనలు కేక పెట్టి హంతకుడు ఒల్చిన శరీరం...చూపును నాకుతూ రోజూ
చేరే సమాధి చర్యలతో పురుష శరీరాన్ని చితిపై తలచన చేస్తూ
వశోధిని తన దేహాన్ని కాల్చుకొని ఇచ్చిన రంగులతో నా గొంతు పాడుతుంది–
నా కన్ను ముగ్గుతుంది...నా మాట కోసుకుపోతుంది..నా యుద్ధం
సమసిపోక..చీకటి మరో చిత్ర నియమాన్ని సర్ది...మూలన కూర్చుంటుంది–
నిద్ర వివర్ణతాలకి...రుద్ధక దండనతాల మెరుపులకీ...తన
భరిణిలో పొదిగిన ప్రాణం చూపుల లిపి ధాతుని తాగి – నా నిద్ర
వాగుల్ని...నది పుటక మరింపు గళాన్నీ కప్పెటివ్వ...నటించమంది–
తన దేహానికి ...మరింత సరిహద్దుని చుట్టిన దోసెడు కౌగలింతలకీ
లోపలే రాసుకొన్న వీలునామాతో...నీటి చెలమని తొరిపిన వాన
తోడిన మృత్యు తాళ్ళని తిరిగి పేనుతూ...చీకిపోయిన వెల్తురు ధుని
లో వేసారి రాలిన గతుల రిరింతని మోగించే..ఆనవాళ్ళు–
దేహ కంధంలో మగ్గి....నిద్ర చూపుల సారంగంలో గల్లుతూ...
ఉరిమిన ఆర్ధ్ర మిషలతో పోటెత్తిన నడకని జల్లించారు–
మరిగిన వాన...తడిచిన మట్టిలో స్వేథ గడువు దిద్దిన బొమ్మల నెలవు..
మరీ సాగిపోయే రుద్ధ గతుల తీర్థ సేవనంలో తీర్పాడు గండం–
కంటి సమాధి...ప్రసవ స్పర్థ...పైకి చుట్టిన...నీళ్ళ కోలాటంలో విసిరి
చేసుకొన్న తీర్పరి చావులో మరో గజ్జెలు దూషించి కథ తెలిసింది–
చెమటతో చివరి దుప్పటి సర్దుకొన్న కుర్చీలని వదిలి...రుణాకార చీరల
ఒడుపు ముడిని బిగదీసి...గొంతు చట్రంలో ఇరుక్కొన్న పొడి భూమి
పెద్ద గుడి పాత రంగుల చిత్రాన్ని వెనక పుట్టుకతో గుర్తుపట్టి...సమాధి
ఆనవాళ్ళని వడపోసి...చాపుకొన్న నిద్రలోపలే కూరుకొని
ఓ మహా చెట్టుని వెలిగించిన మంట..ఉరులూరే కొండని తవ్వుకొన్న
చెమటతో మృత్యువు ఎగిసిపడే...గండం దాటిన నెలల కాలిడ–
వెలిగిన నిద్ర మంటల మధ్య–దేహ శకునాల ఇంటి గడపలపై...నీటి
రాతల నుదుటి పోటులకి లోపలనే ఆగిపోఇన నీటి కలమల రాశి
భూమి పంతాలు...మృత్యువాయిదాలు..సమాధి మడతల్లో దీపం చెల్లించిన
నిద్ర గంటల తడబాటులోని పొలికేకల వీధి..పొడుగు నిద్రలు–

రెట్టింపు అయ్యాక...జల్లెడ పట్టిన మట్టి వంతెనల ఏక ముఖంలో..
మరో చీకటి సాగుతూ...సన్నబడ్డ నవ్వులో చీర నడతల రీవి

• • •

కాలుతున్న నిర్మశాలలో నిగళ స్పర్ధలు...నీరు తాగిన సమాధి పొరల్లో
కోత పెట్టిన ప్రసవ మైలలు...దీపం చూపించిన బ్రెయిలీ చూపులు
చెదరని మృత్యు రాత్రంలో.. బెదురుతున్న నీటి కొండల లెల్లార్పులో ...చీకటి
శూన్యాన్ని తగ్గించిన బరువు రాళ్ళ కెరటానికి అతికించిన దీవులు-
ఊయింపు నిరాశలు...పెళ పెళ లాడే కేకలు..నిదఙ్ఞ పోలికలు...నిశిత
తరుమురులోని గంటల తటస్థ నిందలపై...శరీరాన్ని పేనుకొందాం
ఊపిరి కెగిసిన అవస్థలు-గొంతుని చుట్టిన ఆధాన రిలుంతల్ని కాలుస్తూ...ఇంకా
పైనే గడువు నింపుకొన్న అవహీత దేహ చేర్పులో నలులేసిన
గోడలు....నిందిస్తూన్న పడవల వేదికనంటిన ధూళి...సమయం ధరించిన
నిందలతో....ఆదివాక్యం తుల్లినపుడు...బీటలు పడిన చీకటి..
సాఫలాన్ని...మృత్యు దేహంలోకి వగిర్చిన తొలి గడువు తీర్మానంలో వాళ్ళు
తెగ్గొట్టుకు పోయిన చీకటి వెడల్పుల్లో ఇరుకిరుకు మాటలు-
విరిగిపోయిన... తడిచి రాలిన గోడల నిందన రశ్మి గొట్రులకీ..తాపడం
పెట్టిన రాలతకూర్పుల్లో పురాతన రుద్రభూమి వెలిగించిన గుడి
దేహంపు నిగూఢ చర్యల బేధం...వెళ్తూ వస్తూన్న శరీరం వెలుపల
తెచ్చిపోసిన రంగుల కుట్రలో మట్టి గుణాలు చెదిరిపోతాయి
నిద్ర మరింత దూర నటనకి తొలుగుతూ.. నీటి కాష్ఠంలో ఊదుకొన్న నిద్రు
రాశుల్ని పేర్చుకొంటూ...మరీ గడవని ఇంటి రొమ్ముని పిండింది-
ఇక్కడలో వాళ్ళు చెప్పినట్లుగానో...నేను విననట్లుగానో ఆగిపోతుంది
మళ్ళీ చెప్పుకోవడానికీ....వెనక కనిపించిన కుర్చీ ఇప్పుడక్కడ లేదు-

.......................................

## 7. రాత బ్రెయిలీలు...రాళ్ళ ఊపితాలు...లొల్లాయిల సమాధి

చీకటి బెదిరింపుని ఆవీస్సులోకి చుడుతూ రాత బ్రెయిలీల్ని తట్టిలేపిన
కను ఖిన్నుల లిపిని చూడొచ్చని బ్రెయిలీ వీధి చెప్పుకొంది
తథానంత గమన చిత్రాల్లో దూళి కొండలు నె నేతని దువ్వుతూ...రంగుల్నిలా
పరాకుగా తచ్చాడిన మృత్యు ముసలితనంలో పోగైన నిర్మశాల
తోడిపెట్టిన రాళ్ళ ఊపితాల బాట చుట్టూ..కన్ను తడిచిన నీటి గుండాల్ని
పూర్చి మరింత చీకటికి ఓటు పెట్టిన కన్నీరు గడువు కోరింది
తనని చూడొచ్చని బ్రెయలీ వీధి చెప్పుకొంది..నోరారా పిల్చుకొమ్మని
తన గది మధింపు చిత్రాన్ని కొల్చి- దీపాన్ని కళ్ళల్లో వత్తింది
నీరు గడించిన అవసాన తాపకాలపై పాతబడిన రథ గొంతుల్నీ...వీధి వీధిలో
రొమ్ము నిద్రల కల గరగగరల్ని పొంగించి....నోళ్ళ వెళ్ళ బెట్టాయి
గడ్డు తడిచిన దోసిలికి నిద్రని పోసుకొంటూ...దేహ సిరల రంగుల వమన

లో దేహమద్దిన చిగురులతో 'పాట వెల్లకితలా వణికింది
చిత్ర నిజారులో పదునెక్కిన కత్తి దిగుతూ...లొల్లాయిల సమాధి పక్క
వెదురు తోపులో పాట నిలబడి...తలారా నిమిరి చూస్తుంది

• • •

బ్రెయిలీల రాత సమాధిలో ఎదిగీ ఎదిగీ....రాలిన పాతగుడి కన్నులో సమాధి
విశుద్ధ ఛాయా ముంగాళ్ళకి తట్టిలేపి వెనక్కి తిరిగిన భూమిపొగలు
లొంగి ఉండలేని ఆవేశమూ –అనర్థం దగ్గరకి రాని నెలల గతి...నిశ్చర్య
వ్యతరేకంలో తేడాగా అంటించుకొన్న మంటల్లో తేలే శత్రువు
అతడు హంతకుడని రాజీలో తోడిపెట్టిన అద్దం....మరో దేహం మిగల
నివ్వమని తనని దగ్గరగా నిలేసిన దీప రేపనలతో చల్లార్చాం
ఆ పరిశ్రమ తల పొంగుబాటుని దూరం చేసుకొని...చీకట్లో తచ్చాడు–
తున్న నాలికలపై పొడిముఖాన్ని గుద్ది....రోడ్డు నలువైపులా
నిర్మశాలకి పైనా కిందా చీకట్ని విడిచిపెట్టి...దుఃఖంలో నలిగిపోయాం–
అప్పగింతలు రాలిన....రాలకపోయినా పాడుబడిన దేహపుంతల్లో
శ్రమనిద్రలు గుర్రులతో చెదిరిపోతూ – చిత్ర గమనించని దేహ శత్రువు
వెనక తలుపులోకి తోసిన సమాధిని పక్కలోకి చేర్చే చీకటి
బ్రెయిలీ ఊహంతకు రాశులు ఎదిగీ – కూలీ –చక్కబెట్టుకొని....మరింత
స్వఫల శైలుల ఊరడింపుకి రక్తం ఎరువిచ్చి మాయమైంది
కలల్ని వెళ్ళగొట్టి ... నీళ్ళు చిమ్మి నిద్రని బెదరగొట్టి ... ఊపిర్ని కుదిపి
మృత్యువును కూలగొట్టి ... నిర్మశాల కుదుటపడని పేజీని జరిపింది
దీపం దాటిన పొంగులో...దుఃఖం చాపిన నిద్ర రోయలుని పగటిలో తెగ్గొట్టి
చీకటిలో బిగబెట్టి...రంగు మిశ్రమంలో ముంచి లోతుగా తీశారు

• • •

బ్రెయిలీలు ...ఊపితాలు...లొల్లాయిం రాత...దేహ పనుపులో సర్దుకొన్న పెద్దపెద్ద
కుదుపుల ఒత్తిడిలో రాయించి తీసుకొన్న నిట్టూర్పు మిశ్రమాల ఒడి
శత్రు గుడారంలో దొరికిన శతాబ్ది క్రియల... రంగుల వ్యయ మృత్యుతాల
తోడు తీసుకొన్న కుర్చీలు–దీపాలకి మాసిక మెట్టని కట్టుంటారు
అతను అతిథిగా దగ్గరై...మరింత సిగ్గుపడి సాధనై... దేహ గుర్మితపు
గుమ్మంలో శక్తై ...దీప పొర్లింతలో పెట్టుకొన్న ఊపిరై
నమ్మకం చుట్టుకొన్న పాతగుడి బొట్టులో దీవి నలుకలుగా దగ్గరై
గోముగా తిన్న పాత తెన్నేరులో కలల్ని ఊడ్చి...బండి కట్టాం
అలసట తిప్పిన మృత్యు తాయిలాంలో బొంగరంలా తిరిగి బ్రెయిలీ
నిధిని సంచీలకి ఎత్తి ... నిర్మశాల గొంతులో దాచేస్తారు
కాటుక బయళ్ళు...నిద్ర నీరుళ్ళు...కల ఆసట మెరుపు కట్టుపోగులు...రాత
గడుపులపై లిపి ఒప్పందాల రాపిడి రేగించిన ఊరి గతాలు
రాట్న గండాలు...రంగుల జాతరలో పొలిమేర చుట్టరికాలు... రగులుతున్న
రంగుల విచారణలో దేహం తాగించి నిల్చిన సమాధులు

• • •

వీధి బొంగుల్లో వెదురు నమిలిన పాట... మాయంపు దుఃఖ తెర ఊగింది–
స్వేథ విడుపుల వీధిలో శత్రుగుడారం విడిచిపెట్టిన కాగితాలు
బ్రెయిలీ నోట్స్...పసి తోపులు...దీప శంకలు...దేహ ఉమ్మరింతల
దీవి క్రమాల్ని తడకబోస్తూ...నిద్ర లిగడించిన ఆశీస్సులు
ఆర్లామ భ్రమ...ఒత్తిడి పూనకాల వీధి రస్నలు...మైలవర్ణ శ్రమలో
మరింత సోలి...చిక్కుకొన్న నిద్ర పొర్లింతల్లో...కలల తీవి–
నిద్రిస్తూన్న సమాధి...రంగులు విడుస్తూన్న ఊపిరి..దేహం చేసుకొన్న
ఉలిపిరి ఖాతాల దిద్దుబాటులో పొద్దు చేసిన తీర్మాన లిపి–
రెప్పలు గడించిన పెదాల తోవ–ఊపిరి తెగ్గొట్టిన చీకటి భ్రమ–
ఒరిగించి తీసుకొన్న తలుపుల ఉసురు...ఒగ్గోలు పోయింది–
స్వహర్షక ఒత్తిడి...కాకుండా పోయిన అనవేతల ఊరడి..గారడీ రంగు
మృత్యుగుడారంలో శిథిల వగుర్పులోకి నానబెట్టిన బొమ్మలు
రక్తం బొంగురుపోయిన...చూపు  శిథిలాలు కట్టిన చీకటి యాసలు
ఆసట మిగిల్చిన వీధి చచ్చరింపుతో తన దోసిలి మిగులుబాటు
అర్పించిన గడువు...చేర్పించిన నిడువు నెలలు..వర్ణాల్ని ...నిద్ర
రాతల బ్రెయిలీ కట్టుబాటునీ చాటించి తడుముకొన్న శరీరమైల
మృత్యువుని మరోసారి నిదానించి పూసాక...ఒరిగిన నీటిరాశుల కథనం
లో ఊరడి రాతలకి దిగ విడిచి...నేర్చేసుకొన్న రా మూతలు
పచ్చి పచ్చి నాకుతున్న చీకటి...తడిమాటల్లో గొంతుకి అడ్డం పడి
ఊరేగిన నడక...నిర్మశాల కదలికల్లో స్థిరమయ్యే సమాధి...

• • •

లొల్లాయి ఊపితాల రాళ్ళ రాతలు...నిద్ర వెలేసినప్పుడు దక్కించుకొన్న
రక్త తూగింపులో నిద్రని ఒల్చిపెట్టిన కలగా ముట్టడి చేసేద్దాం..
పెదవుల అవగతంలో భారీ శూన్యం....దుఃఖం మమరింపులో...
ఊపిరి రమతాలు తురిమి...పురెక్కిన విశ్వనైరూప్య గమనం–
నిగ్రహ లోతుల్లో...ఊరడింపు గతుల్లో....చిత్ర స్వేథ గమరింపు తాకిడిలో
ఇంకా తెమలని ఆశీస్విఖ సైగల బ్రెయిలీ రీముల్లో 'కీ' నోట్స్‌లు
సమయ ఆర్థతా అస్థికల నిమజ్జన హూగ్గరింపులో తడి తునికల
లిపి ముద్రలని వేలాడదీసి...దోసిలి కాపుల్లో చొరబడిన నాడి–
రెప్పల చుట్టూ కాటుక మైలని దిద్దుకొన్న నిర్మశాలలల చీకటి...దీప
నైయమరీతిని చుట్టుకొంటూ...పెద్దవైన కళ్ళల్లో రాయతగిన భావి
అక్రమంగా తప్పుకొన్న ...పొద్దుకల్లా చుట్టేసిన మృత్యులిపిలోకి మరో
శంఖాన్ని కాల్చి వెదురు గొంతుకతో ఎత్తైన పాటల గడువు–
గమనించబడ్డ గొంతులతో...రోడ్లు పర్చిన ...అరామర పరామర్శలకి చేరి–
నిద్ర పోసుకొన్న చీకటి కాపలాల లొల్లాయి రాతతో నిండిన దీవి

• • •

పొద్దుపోదు...రక్తం అమరదు...మాట కుదరదు...భయం తెలుసుకోదు...
చావు దూరం ఉండిపోదు...సమాధి దీపంగానే మిగిలిపోదు–
మరి రానిదిగా కంటి కొలుకుల్లో రెప్పలు తాగిన చీకటి... మోగించిన దేహ

గడియ మరింత చెప్పుకొన్న దూరంలో కబడీ...రాతవి కమ్మంది
పరిమిత నిషిక్తలు...అపరిమిత వేగిరింతలు...దేహవంతుల్లో వేళ్ళాడిన
వంతెన బిగువులు ...కిర్రు కిర్రు మనే నడక చప్పుడులో గాలి రంగులు–
ఆర్గుణ దండన...లిపి లేని ఘాడత...దేహం కాని పరాదర్మ....శరీరమై
మైల గధికంలో ఛాతీ భ్రమ....వివశ శ్రమలో...నిద్రదారులు
వర్ణ ఘర్షణలో నిండి..అటూ..ఇటూ పోలేక ఆగిపోయిన చిత్రాల
తోపులాటతో రంగు మాసిన చీకటి గడువుని దిద్దిపెట్టుకొన్నాం–
నిరాగేలాల అవస్థ...నీరు గడించిన పాతగుడిలో నిద్రకి తేరుకొన్న దీవి–
దుఃఖ సాదారణం కాని దేహ తోవలో రెప్పల చేమ చప్పరించిన–
పెదవుల తీపి ఒత్తి పెట్టిన...గొంతుల వేడి తెగ్గొట్టిన పాటతో నెట్టిన
నిర్మశాల తలుపుల్ని చీరలో పెట్టుకొని....నడకని చూడాలనుకొన్నాం–
అతను అతనేనని...నేను తన అతనానని... పెదవుల్లో తడిచిన నల్లపొడి
రంగులు...చెవుల్లో తడిచిపోయిన బ్రెయిలీ గదిగుర్రాల వగుర్పు–
నిద్ర వదిలేసిన పాట్లు.. మాట్లాడుతూ పెదవుల నటన...నుదుట్లో రంగు రంగుల
పొదమరింపు తచ్చాటని మోసగించి...దోసిలిలో పర్చుకొన్న గడువు–
వర్ణ రక్తం...దేహ సంచలం...గది వీరంగ భయవీధిలో చూపులు
గడ్డ కట్టిన శరీర కామ్యతకి వీధినిచ్చి...నిద్రపోయిన రంగులు–
లిపి భ్రమలు...దేహ పరిధిలో చేరి మోగిన సమయం– మైమరిచి కాపాడుకొన్న
మృత్యువుతో వెల్లకిలవుతూ దేహం మామూలగాకాని నెలలు
గతి చిత్రం చిత్రిక పట్టిన మైల గాలుల రొంపిలో వెదుక్కొంటూ...నా శత్రు
రంజన అవక తవకల్ని నెట్టుకొన్న...ఊర్పించిన శంఖాల ఆరధీ–
విపరీత బండారాల మధ్య శూన్య శిల...దేహాలతో ఆరా తీసిన దేహ
సమాధి బరువుని చేరుకొని ఏకమైన నిరార్పు తాకిడి
దేహంలోకి...శరీరమనే నిర్మశాల మింగిన దీవి చలనంలోకి...పాతగుడి
తీసిన బొట్టులేని తలలకి...బొమ్మల్నించి ఆవహించిన...
సారహించిన నిశిర రక్తవర్ణ శ్రమ తౌల్యతలోకి విసిరి..మూసేసిన
అతుకు రాశుల క్రమంలోకి...ఊరుతున్న శూన్యశిల కరువులు
నిశ్చరిత శరీర నాభి...గడించుకొన్న అవస్థ గడువుల ఊరడికి తెల్లార్లూ
నిలేసిన ఆకస్మిక తగారింపుతో వర్ణమైల ఉడికిపోతుంది–
హంతకుడి నిద్రని...అద్దంలో ఇరుక్కొన్న దేహాన్ని...పెదాల గడువు
చుట్టిన నీరడి అక్రమాన్నిర వెదుక్కొని...రంగుల్ని పోసుకొన్నాం.

• • •

బ్రెయిలీ రాళ్ళ సమాధిలో లొల్లాయిల గుస గుసలు...పాటని తన తడి
కాళ్ళతో పైకి తెల్లార్చిన గుమ్మాలుగా కదిపి కదిపి చూసాం.
నిద్రకి కొంచెం దూరంలోనూ..కలకి మరింత దగ్గరగానూ...భయానికి
మరింత పైగానూ ఈదుతూ పడవ కెరటంలో దాక్కొంది–
దీవి...నిద్ర భూముల కింద వణికిన మగ్గం చప్పుడికి బట్ట కట్టుకొంటూ
నూనె గాల్పులు చాపిన పెదాలతో రంగుల్ని తోడు తెచ్చుకొంటాయి
దుఃఖం తను చెదుర్చుకొన్న ఇంటి జుత్తునీ...కంటి చూపునీ దులుపుకొని

చీకటి నిభాండంలోకి పోయినప్పుడు...మృత్యువు లేకుండా ఉంది
అది తనదే నని...నేను తనకై వస్తున్నానని నేను నమ్మినా...తను నాకై
ఉండిపోలేదని తను నమ్ముతూ...ఆవిరి గాల్పుల రైలెక్కింది-
వంతెనలు ఊగి ఎగిసినప్పుడు...కెరటాల్లోకి గిర్రున తిరుగుతూ...
దీపి చిత్రాల్ని పల్చగా పంచి పెట్టిన గట్టుపై నీరిస్తాయి
ఉమ్మరించిన చీకట్లో...ఏకశిల వడిసి పెట్టిన చీకటి సరంజామాతో
చుట్టూ తిరిగి. నిడిసి పెట్టిన ఒడ్డులో ఎగిరి వెళ్తాం...
శరీరం లోపల నీటి బంధన...బయట రక్తం చందనాన్ని అద్ది...మరింత
కొల్లగొట్టిన మృత్యువుతో సమాధి రుణాన్ని ఎర వేసుకొన్నాం
రెప్పలు నిండిపోతూ...ఛాతీలు పండిపోతూ...రంగులు ఇంటినుంచి
ఎగిరి నిర్మశాల ముందు కూర్చుంటూ ఇంకా సడబాటు వైనాలు
విడిపోయామన్న మోసాలు....తరిచిపోయామన్న చీర చాట్లు దేహంతో
ఇంకా తాగుతున్న పెదాల నసలో ఎప్పుడో నిద్రపోయాను-

..................................................

## 8. బాహ్య మైలార వాగులు... ఒరిపిడి సెగలు...నిర్లక్ష్య నిర్యాణాలు

ఏకముఖ చప్పుడుకి దేహ ప్రతీకారం చేసుకొన్న అద్దాల కూర్పుని...ఏమీ
లేకుండానే దండెత్తి కూల్చేస్తున్న బాహ్య మైలార వాగుల బ్రెయిలీలు
ఆలపోసిన ఒరిపిడి సెగలు రెల్లుకుంటూ పోయాక....హంతకుడి నిరాదీక్షల
మూకుమ్మడి స్థల సైలారంలో సెగలు పడుతున్న గొంతు నిద్రలు
పాట మరో పుట్టుక వెనక దాచుకొన్న కథ...నిర్లక్ష్య నిర్యాణాలు అకస్మాత్తుగా
ముంచేసినపుడు....కొన్ని ఉంచేసిన సమాధానాలకై...మరిన్ని
చేర్చిపెట్టిన నిద్ర విషమ్న లకై...తప్పక...తప్పించిన మాయపై దీపం వెల్గింది
ఎప్పటికీ ఎడబాటుగానే కన్నుని సర్దిన వేలాట పాతకాలు
రంగు దుమారం దట్టంగా ముసుగేసుకొన్న నిర్మశాల కాన్వాప్‌లో...ఒక
లిపిని చేసిపెట్టి వెళ్ళినట్లుగా హంతకుడి కుర్చీ ఇంకా ఊగుతుంది
చూపు నీరేగుతూ చీకటిగా దీప రోహణనని తీసుకొని...సమాధి
నీటి పొలమార్పుని మింగి...దుఃఖాన్ని పాటలో గడిపినపుడు...
చిత్రాల్ని రంగుల్నించి తీసి పాతగుడి భుజాలపై...చీకటి పోల్చి చూసు
కొన్న అర్థాంతర మృత్యు సంధిగా...చూపుని అద్దుకొని నడుస్తుంది

• • •

ఒరిపిడి నిర్యాణాలు ... రెప్పల నసుగుడులో గుర్రు పెడుతున్న నిర్మశాల
పాతగుడి నగిషీలని చుట్టిన తలుపులపై ....తల లేని విగ్రహాల
రక్త నమూనాలిచ్చిన పోలికలపై...ప్రసర స్థిరాల ఊరేగింపు తెంచుకొంది-
పోసిన అన్ని రంగు కాగితాల గుట్టల్లోంచి కన్ను ఎగురుతూ...పాత
పుట్టుకని సర్దిపెట్టాక..సహరు పెదాల ఒరిపిడిలో సెగలు పుట్టే మాటల్ని
వెదురు పంటలోకి తోసి గొంతు మారాం చేసినప్పుడు...చేసుకొంది

ఎవర్నో తన్నేసి ఏడుస్తూ ఉంటాను – వస్తావని నమ్మి మోసపోతూనే
ఉంటాను – కన్ను నిచ్చి చీకట్ని నంజుకొని చీలుతూనే ఉంటాను–
అక్కడే దిగబడ్డ...పాడుబడ్డ...పాట తాగించి సొమ్మసిల్లిన నా ఇంటిని
నిర్మశాల 'చాల్లే' అని మూటగడుతూ..లేపేసి రక్షించాలను కొంటుంది
వర్ణ సశోమ నాభి నుంచి మరింత చూపుకి పలవరించని చీకట్ని
నేస్తూ లిపిగాథలు యుద్ధాన్ని చెమరిస్తూ...ఎవరికో చెబుతాయి..
ఎప్పటికీ ఇలాగే ఉండటం ఏదీ బాగోదు..అలాగని ఎప్పటికీ
తెలిసినట్లే తెలియంది చేయడం పాటని ఒప్పుకొంటుంది. ఐనా
గొంతులో నిర్లక్ష్య నిర్యాణాల తాడు పేనుతున్న చప్పుడు...కెరటాల్ని
తాగిన కొండలకి నిప్పులతో కట్టి...గొలుసుల్ని సాగదీసి..వెదురు నడకలు–
సంక్షోభ దేహ నిపుణతతో చుట్టేసిన మూడు దిక్కుల దాడిలో...ఉత్తర కొసల
చీరని తడిపి సమాధిని తుడిచాక నిర్మశాల ఒంటిపై నుంచి రాలే నిచ్చెనలు

• • •

మైలార వాగుల్లో బాహ్య సెగలు...రాకుమ్మడి నిద్రలకి ఆయాసాన్ని
ఊరికి తొడిగేసిన వెదురు పుటకల పాటతో అతను లేచాడు.
హంతకుడినని చెప్పుకొన్న ఆయుధమూ...చేసుకొన్న రైలు...ఇంకా కడిగి
వదిలిస్తూన్న రక్తమూ...మరింత అడుగులతో కూరుతున్న కేకలు
అద్దాల ఘనరాశిని ఎక్కి నిర్మశాల చేసిన నటనంతో ..వేదికల
తూగుని పరీక్షగా రాలుస్తూ...మరింత తెల్లబడిన చిత్రదాళనతో
గడ్డకట్టిన రెప్పల ఎరుపు గాటుని తెగ్గొట్టి చిక్కబడ్డ గొంతుగా వేశాం–
రేగిన ఎడారి గుమ్మటంలో భుజాల్ని వేసి దున్నిన చీకటి గోళ్ళు
దగా లేని నటన...పొయ్యి రాజేసిన నేత గాలిలో గెంజి పెట్టిన నవ్వులు
చూపుల నిదారింపు మూహనలకి వాళ్ళు తెప్పరిల్లిన నటనిది
గజ్జెలూడదీసిన సాంబ్రాణీ కొలుముల్లో...కాళ్ళు దర్శించిన రంగులతో
బొమ్మలు ఓడిపోయాక...తన ట్రే నిండా ఊపిరిధూళిని నింపుకొంది
రాయనన్న లిపి... చేసుకొన్న ఒత్తిడి పోలికల్ని ఆపి...ఇంకా రాళ్ళు పోసిన
గుమ్మంలో వెన్ను కాల్చిన చలి గుట్టల్ని మోస్తూ...చీకటైంది–
దీపం పారాడి మోయనన్న బొమ్మ....హంతకుడి కాళ్ళాడి వెళ్ళనన్న చెమ్మ
ఒక దూరం...మరింత నిర్యాణ బాహ్యసెగలో నిర్మశాల తిరుగుబాటు

• • •

పాటలేని పాట.. శరీరం దేహంగా ఉండటానికి దీపాన్ని మింగుతూ...రెప్పల
జరుగుబాటులో చిత్రించుకొన్న పునాది పుట్టాల్ని తెంచేసుకొన్నాం
గుడిలేని విగ్రహమూ...తల లేని మాటల మంత్రాలు...గోడలు దొరికిన నది–
మెట్లు మోసపర్చిన దీవిలో గొంతున్న కాల్చి సానబెట్టిన బ్రెయిలీలు
దేహం ఊయించిన...చీకటి సేదరించిన...బ్రెయిలీ విరుపు ముడుపులతో
అంతా ఆగమని...కల మోట భావి లోంచి తోడి నీటిని పోస్తాం–
మృత్యుగతంలో చెయ్యని స్నానాల మైల వెంటాడుతూ...అద్దాల్ని అలానే
కనికరించిన ఆయుధ దీపంతో పొర్లిన రక్త ఆగిషీలు దిద్దాం.
చేరుతున్న కంటి విసవిసలు...పాడుతున్న వెదురు గస గసల్లో..గొంతుకి

పట్టిన నస నసల్ని ...బ్రెయిలీ గడువు చుట్టిన మెలకువ దగ్గరైంది
చెలగాట ద్రావణం....మృత్యు బాహ్య మైలారం- మోయించిన... తీయించిన
అసమధారల ఖాళీల్లో ఆధారాల్ని ఒడిసిపట్టిన పాట రిహాల్సులు
శత్రు ద్రావణంలో.,. శృతి నిగుప్స పాతకాల ఒరిపిడి క్రంథనలో...మరిన్ని
కేకల్ని పొడుగ్గా చేసిన బోగీలతో...మొండెం లేని తలల ఖాళీ లిపి-
స్థాన చరియలోంచి...మట్టి తొణుగుడు సొరంగ పైపై ధగ ధగల దూరం
చాపిన పోలికలతో...తన ట్రే నిండా రంగుల్లేని పనితనం బ్రెయిలీ
హంతకుడి మొదటి చర్య...నిర్మశాల మర్చిపోయిన ఆఖరి సమాధికి చేరుతూ
అంతా మరోసారి చెప్పుకొన్న వీలునామాల హార్మోనీలా వింటుంది

• • •

చకిత నిర్లక్ష్యాలు ...ప్రసరించే నిర్యాణాలు...చూపు దుగ్గాటనలో మరింత
కక్ష్యల ఒరిపిడి పొగలో చిత్రాలుగా నిలబడిన బొమ్మల కథలు
బయటెళ్ళిన దీవులకి రెండు ఝాముల నిద్రని ఎదురిచ్చి దాటిస్తూ..నేనూ
కొంత చనువు పోసుకొన్న దీపాలపై దీపాల్ని సర్ధిన జరుగు బాటల
దేహ భ్రమణ గిరికీలు మోసగించిన మూడు ముఖాల దాడిలో చెలగాట ద్రావణం
మోయించిన సమసమ చీకట్ల ధారల ఖాళీల్లో దేహాల పుట్టుక
రొమ్ము బరువుల్లోంచి ఛాతీలు చప్పరించి పెదాల లొసుగుల్లోంచి....గుండ్రంగా
లేచిన పొగ దట్టమౌతూ...బ్రెయిలీ తథాధికాల ఊర్పుని పాడింది
కాపాడమన్న అసహన దగ్గరింతలు... విందు కల తిరిగిన చోట్లు...కలలు మాటేసిన
దగ్గరలో నిద్ర చేదు మాత్రని గుట్ట చేసిన మట్టిలో సమాధి...
దుఃఖం ఆరబెట్టినపుడు హంతకుడు చింపేసిన ఊపిరి...భయం గిరాటే
సినపుడు తను చిత్ర భూమిలోంచి తవ్వి తీసిన గజ్జెల అంచు చీర
కంటి శిక్షణలో...నిదానమయ్యే చూపు దగ్గరి ఓటమిలో ...తిరుగాడుత్ను
నీటిపటంపై రంగుల లిపిదిని చేరుకొని చూసే దేహ క్రమలు-
బొమ్మల నొప్పిలో...దీవుల తీర్థం లుకల చప్పుడులో...పురెక్కిన పాట
పుట్టుకలు...గొంతు నలతలో మోజుగా రాల్చిన నిద్ర తెరల చెమట

• • •

వాగులు...సెగలు...ఒరిపి మైలార నిందలు..రంగుల నిర్యాణంలో నిర్లక్ష్యం
లొంగిపోయిన శరీర సారం మృత్యువుని దేహంలా దగ్గర చేసుకొని
ఇలానే అడుగుతుంది...అలానే నిలదీసిందా... “నన్నిక మర్చిపోక ముందే...
దీపాన్ని ఊదేసినట్లుగా తీసుకుపోతావా?” అని ...ఎదుగుతుంది
స్వచ్ఛ పాత్రనల విడివి రెక్కలతో...విస్తుపోయిన నెలలుగా నిర్మశాల
దోసిళ్ళల్లో కురిసిన చప్పుడుతో కాళ్ళు వేళ్ళాడదీసిన రంగులు
అపార్థగండంలో...నీటి ఖండన శృతకంలో...గాలిలేని తీపక దృతిలో
ఉదృత మైలార క్షమలు రేగిన చేష్టల్ని కలిపి...ఊరేగుతున్నాం-
ఒత్తిడికి...రక్తమైదుకాల చిత్తడి సంజనిలో చెల్లుపెట్టిన చీకటి పోసుకొని
హంతకుడి కాలి అచ్చుని పోత పోసుకొని...శరీరం చేరుకొంది-
ఇల్లు నిటారుగానే ఉంది...గుమ్మం తడింకా ఆరకుండానే ఉంది- కిటికీ2
లోకి దూర్చిన అతని నిద్ర పొట్లాం కలల్ని ఇస్తూనే పోయింది-

పెదవులు కాగబెట్టిన రక్షణల గుడారంలో దేహం అడిగిన అనుమతిని
మృత్యువు తెచ్చిన తన దుఃఖ మోసగింతల రంగుతో మూసారు
ఇదంతా యుద్ధంగానే ఉంది... రోజూ రైలు ఇంటిపై నుంచి వెళ్తూనే ఉంది
కలల్ని కూల్చి...లోయల్ని పొదివి...వంతెనల్ని కడుతూనే ఉన్నారు
దేహ స్వగ్రణ అవధిలో అవధిక పుట్టుకల్ని మళ్ళీ విప్పుకొన్నాం-

• • •

ఆయుధ సాయుజ్య దీపాన్ని ఒంటినిండా పెనేసుకొన్న దీపాలు...రంగు మలుపులో
పారబోసుకొన్న ఎడారి గంటల ఊదిన గుడి నమూనాల్లో హత్య..
అక్కడక్కడా గమన దీవుల చిత్ర కలల్ని...రంగుల ఎడబాటునీ...నిచ్చెనలు
విరిగిన వెన్నురాటల ఆవిరిని కప్పిపుచ్చి...పాటని చేరుకొంటాం-
నిర్మశాల తన కలని కుండలో పోసి...దీపం నాలుగు పక్కలా మృత్యువుని పెద్దగా
వేళ్ళాడదీసి...మెట్లు పూర్తి చేసుకొన్న స్వేథగండంతో చాటుకొంది
పెదాలు గడించిన చీకటి అవసానలో...గొంతు దులిపేసిన నిర్ఘర చూపుల
బ్రెయిలీ వానలో కుంకుమ మాయల వాన పోసిన చోటుని చేరుకోలేమా!
శత్రు వసారాలో పాత చెట్టునీ...అతను వాడేసిన వెనక తలుపు ఇంటినీ తనకి
రాని నిద్ర పోలికల పుట్టుక చేర్పుల్లో పెదాల నషా గడువునీ తాగి..
హంతకడి ముందే...తన ముసుగేసుకొని నటిస్తూ ఇంకా ఎటువెళ్ళాలని అడుగుతుంది
పడవలకి ఉత్తరదిశలో దీవుల్ని తలగడగా చుట్టిన సముద్రం చెప్పింది
పాతగుడి పాడుతున్నప్పుడే తన భయం కాల్చిన దేహం ముంచి ...భయం గుచ్చిన
తాకిడితో చెప్పుకొని... నదులు తీర్చిన గుమ్మాల్లో ఉండిపోతాం-

• • •

మైలార చిత్ర వాక్యంలో నిర్మశాల విడిచిపెట్టిన వాగులు..కిటికీలోంచి
దూకి..వెనక తలుప దాచిపెట్టి...గాఇ అల్లర్లు తాగిన కలకై మృత్యుదాడి
నిర్ణయం అక్కడే...దేహం అప్పుడే...సమయం అలాననే...చూపు రైలునింకా
చూస్తూ...తల పగిలిన బోగీల్లోంచి లేచొచ్చి పాడుతుంది
శూలంలా చెక్కిన వెదురు మొనల్ని సమాధిపై గుచ్చి...కంట్లో నస పోసిన
దీపాన్నించి నిద్రని వెనక్కి లాగి...రాత లేని చీకటిని రాల్చేసుకొన్నారు
నిద్ర గడపలో...ఛాతీ పరాకులో... ఊదేసిన సముద్ర గాలింపుకి...పొద్దు
మింగిన దీవిని తరమడుగుతూ... చేసిపెట్టుకొన్న ఒప్పందం..పాతగుడి
మూల విరాట్టు...అతని పీటంలోని రంగుల ఖజానా సమాధి కాబడ్డాక...
రెప్పలకి ముసుగేసిన...చూపులకి పాటని తడిపిన వర్ణగాలుల్లో...అప్పటి
రథ చక్రాల్ని...బండికి కట్టిన ఇల్లుల్నీ....గాలి చనిపోయిన వెదురుకంతల్నీ
దాహంగా ఉంచి....మళ్ళీ వద్దనుకొన్న ఇంటిలో కుర్చీని వదిలేసింది
మట్టి కూజాల లేర్ఘూము చెమ్మ ఊపుని పీల్చి...శత్రు శిడారం....ఆకస్మిక
అవస్థలోంచి తెచ్చుకొన్న కంటి శోథ...బిగించిన అద్దాల గడువుని
గాలి బొమ్మల స్నానాల గుడారంలో...రాతి నదుల మైనపు పల్లాకలలో...
లేనిపోని శాసన భాండాల్ని కింది నుంచి చూస్తూ సరిపెట్టుకొన్నాం-
నీళ్ళు లేని నవ్వుతో..దుమ్ము లేని ఎడారి కమతంలో నవ్వుని పండించి ...పండించి
చీకట్ని తరిమి తరిమి ...పాటని వెదికి వెదికి దీపం చనిపోయింది
కొడి గట్టిన పెదాలకి తీగల్ని చుట్టి... గొంతుల్ని పోతపోసి....నుదుర్లని ఆరబెట్టిన
మాటల్ని మల్లగొట్టి...వెన్నుని ఒత్తిపెట్టి....ఇంటికథని ఎప్పుడో కూల్చేసారు.

.........................................

# 9. లిపిధార బ్రెయిలీలు...కుంకుమ నుదుట్లో అరుపు... సగం తడిచిన సమాధి

భూమి కొసల్లో నిర్మశాలని కట్టి నీటి దద్దళనని పిండి...శత్రు నిషాదనలో
మాయ చాటునర కురిసే కుంకుమ వాన...లిపిధార బ్రెయిలీల ఇల్లు
శ్రమల్ని కొరికే గంటల్ని ఊపుతూ...చెదిరిపోయిన కంటి జూకాలకి...వెదురు అల
తోడిపెట్టిన నదులతో చేవలు వింటూన్న పాతగుడి సమాధి పాట-
పెదవుల ఆక్రమణలో...శరీరం కలిసిన తూర్పు తీర్థాల జరుగుబాటు పొగలో
గడించుకొన్న నిందల్ని కట్టుకొని స్థిర భయాంత సగం తడిచిన సమాధి
నిద్రని గెలవక ముందే..కల తిప్పిన సముద్రంలో తన దీసం కూలక ముందే...దాచి
పెట్టాలనుకొన్న కుంకుమ నుదుట్లో అరుపు...చీల్చుకొని పైకి తేల్తూంది
చీకటి నడుములు విరిగిన చప్పుడులో అద్దాల గడువుని తోసుకొని గొంతు
నీళ్ళు పోసుకొని వణికిన రాస్య నీలమకి పూసల్ని గుచ్చుతూ..అంతా
సర్దిసోసిన రెప్పల గొణుగుడుని వప్పి నునుపెక్కిన రెండో తలుపులో
శత్రు నిందని...దేహ విందుల చేదు వార్తని అద్దంలోంచి లాగి చనిపోయింది

• • •

తడిచిన సమాధి నుదుట్లో ...అరుపు...నిర్మశాలి తను గడించిన ఊపిర్ని
పోసి..గజ్జెల పళ్ళాన్ని ఉంచి...కాళ్ళని దించెళ్ళిన వశోధిని-
ఐనా ..బతికించలేని కెరటాలు...చిత్రసుధ చెమ్మపోసిన గ్లాసులు...ఎవరో
తరిమి పాతరేసిన నురుగులు..అడిగి అనుకోకముందే కప్పెట్టిన దీవులు
నిర్ణయం కాకముందే ప్రతిచర్య సిద్ధం చేసి సమాధి దాడిలో...భోం భోం..
మంటూ మోసుకొన్న సమాధిలోంచి దీపం....గజ్జెల బుట్టగా ఉంది
సమయం చొరబడని మాటలు...మాటల్ని చిదమలేని పెదాలు...పెదాల్ని
కదల్చలేని బ్రెయిలీ చూపులతో చీకటి గుచ్చిన లిపిలో అరుపు...
శరీరం ఏం కాదు...శత్రు గంథకం...దేహం మరేం కాదు..అడిగి పుచ్చు
కొన్న మట్టి కెరటంలో సమాధి బిగించిన గొళ్ళెం...నిర్యాణగేలి
చీరల గుండంలో ఏకరువు పెట్టి దోసిల్ని నింపి... మురిసి పెదవుల్నివ్వక
ముందే కాలికి తగిలిన గజ్జెలు...మరో నల్ల మడుగుల నొప్పిని అడిగారు
ఎన్నిసార్లు ఎంత మారినా...ఇంకెంత చప్పుడు ఎక్కడెక్కడ తిరిగినా.,..
చెక్కపెట్టెలో దాచుకొన్న నలతల కాగడా మాయమై...పాతగుడిలో హత్య-
తనది నేరమూ కాదు...అతను శిక్షనూ మోయలేదు - ఆమె గొంతులో విరిగిన
చెట్టు చీకట్ని విదిల్చినప్పుడు...రెప్పల హడావుడిలో కల వెళ్లిపోతుంది
స్పష్టమివ్వడం కాకుండానే ఉంటుంది.. కాకుండానే ఉండటంలో స్పష్టత లేదు..
సాక్షీ అద్దాన్నిచ్చి గడించిన నివాళి రొప్పులో దీపం ఇంకా మసిలే ఉంటుంది
తను కనసన్నలోని నీటి ముక్కల్ని అతికి...నిద్ర గాలుల్ని కడిగి...పెదాలు గుద్రు
పెట్టి నిద్ర రాశుల్లోకి ఎత్తిపోసుకొన్న సమాధి తెరలుగా దట్టమైంది

• • •

లిపి ధార సగం సమాధి...గుట్టు చప్పుడు కాని రైలు వెనుక నుంచి గుద్దాక..
కనబడని పాటతో తన నుదురుని గాటుపెట్టి లాగిన గొంతులు...
రంగరింపు తవ్వకాల్లో...బోగాడిన విగడింపు పెంపకాల్లో...నిద్ర సాధనకి

దిగిన ముట్టడి చిత్ర సుధకి తెలిసే కాన్వాష్‌లో ఏడుస్తూంది
మరీ దగ్గరకి జరిగినపుడు...అతను గుమ్మాన్నే నల్మ నిద్రపోయినప్పుడు...బాధ
పాలిపోయి బ్రెయిలీ కాల్వుల్లో చూపు గిల్లుకొని అరుస్తూంది
ఇక్కడ మరి నిర్వచనమూ లేదు...పాట మరి దేనిని తగిలించుకొని ఆరిపోదు
శరీర స్థాపన తెలియని చీకటి అద్దుతూ..మోసగించ బడతాం...
ఎప్పటికీ సర్దుకోలేని లిపిదాపు కెరటాల్లో ...దీపం నిడువుని ఊడ్చిన నిద్రపంటలు
మృత్యువుగా...శరీరంగా కనిపించని ముసుగుదాడి వెనక తలుపులు..
అతిథి రొమ్ములోకి దింపిన సంపరప అద్దాల్లో కుంకుమ మాయల వాన...
మృత్యువుని చక్కబెట్టి...ముసుగు తీసేసిన సమాధిలో దీపకొండ
హంతకుడు దీపంలో నీరవుతాడు...రెండద్దాల మధ్య తను బందీ అవుతుంది
వెదురులో కూర్చుని ఇసుకతో మందుతూ...పాట పెద్ద మంటవుతుంది.

• • •

నిర్మశాల మాయవానల చిత్రధూళిని దులుపుకొని...,మృత్యుతాల ఆరడి దట్టపు
చీకటి సలమల రెప్పల గండాన్ని తోడిపోసి... అక్కడే కూర్చుంది.
నిద్రపోయిన వెదురు గొంతులోంచి కల తీగలు అల్లేసిన పాటలో..మాట
ఎప్పటికీ కదలదు...ఆ ముఖం మృత్యువుతోనూ....తనని వదిలి వెళ్ళిపోదు
పెదాలు గటగటా తాగిన నురుగులు ఊద్పుతూ...ఛాతీలు మిల మిల లాడిన
బ్రెయిలీ మోగినన ంటి ఆర్పదనతో ...పాటని చిత్రిస్తూందా...
కొత్త దోసిలి మంటనీ...చూపు వణికిన పాతగుడి రొమ్మునీ...సమయం
తుడిచిన నిద్ర రేవుల మునుగు ఈతల ఒగుర్పునీ...పట్టుకొన్నాం-
నేను నాకే కొత్త... తనకిప్పటికీ పాతనే...నా కోసమే తనిచ్చేసిన ఊపిర్ని
మోస్తున్నానని తెలిసినా... ఎంత వెదికినా ఇక నిర్మశాల దొరకదు
తను స్పష్టమైనా చేరుకొనే కల మిగలదు....నిద్ర పొత్తుని విడి విడిగా
చేసుకొని... చూపు చిలకరించిన స్పష్టతతో...స్పర్శ ఓడిపోయింది
శరీరం ఎన్నటికీ మోసం చేయదు- పాట సమాధిలోంచి చూసిన హత్యల
ముసుగుని వాన తడిపాక...కుంకుమ గుట్ట సాక్ష్యంగా ఉంది-
నీళ్ళు పొడిచిన తెల్లవారుఝాము...నీళ్ళు లేని స్టేషన్‌లో బోగీలుగా
సొమ్మసిల్లుతూ...చూపులు అడిగినా దొరకని గుట్టల్లో రంగులు
నిద్ర ధారల కాన్వాష్ ....గాలి పడవల్ని ఊదుతూ...దీవి రంగుల్ని సర్దుతూ
పాతగుడి తలల్ని ఖననం చేసాక...వెదురు గడల్ని పాతిపెట్టాం-
గుర్తులు...గుండ్రటి సంకేతాలు...సంజ్ఞలు...చీకటి ఆలునామాలు...కేకలు
నుదురు పొంగించిన కుంకుమ జాబితాలు మళ్ళీ తిరిగి ప్రశ్నిస్తాయి
'కుంకుమ బ్రెయిలీలు...లిపి అరుపుల్ని మామూలు చేసి..శరీరం గుప్పించిన
రంగుల ఘాడతకి చీకటి నానుతూ...దేహం మృత్యు సమాధి చేరుకొంది
మైన దొంతనలు...గది ..కర్ఛనమై చీకిపోయిన దీపపు కాళ్ళు...నుదుట్లో
ఉరి నేసుకొన్న చీరలతో సమాధి సగంలో దిద్దని చీకటి రైళ్ళు
ఆగ్రమ ఖండన లిపిలో బ్రెయిలీ నకళ్ళు...తాఖీదులు... రశీదులు లేని
నిర్మశాలలో  కొత్త ఇంటి నుదురుని తట్టి...కుంకుమ పాతకాల వాన
బ్రెయిలీ మృత్యుతాలు నింపిన భయం ఊరేగుతూ... తడిచి తడిచి నీటి దీవుల

ఒడ్డులో రెప్పల గడువుని ఊరేగించిన చూపుల మసలుతాం
ఇలా మిగల్లేదని... అలా చేయలేదని... ఇక ఇలానే ఉందామని...ఇక అలా
చేయకూడదని...ఇదిప్పుడైనా అలాగే జరగాలని...మళ్ళీ దేహం పొందాలి

• • •

అద్దాల నిద్ర చుట్టని వదులు చేసి...లిపిధార మృత్యుతాలని బ్రెయిలీలో
నానబెట్టి ఓ పక్కగా అంతా అయిపోయిందని ఎత్తి చూపాలి..
చూపుని అడిగి తెచ్చుకొన్నా ఆవిరైపోయింది..గొంతుని గిరగిరా చుట్టి
శరీరంగా పోసినా...పాట గుమ్మంలో దేహం ఖాళీ అయి పోగొట్టుకొంది
హత్యల సమాధి హంతకుడు ఆరబెట్టన ముసుగు..మోసిన చీకటిలో
తనిక వద్దే వద్దని వదిలేసిన కల..లోంచి కుంకుమ మాయల వాన..
నిర్మశాలని చెదరగొట్టకముందే...లోయలపై పర్చిన వంతెనతో...వెదురు
పోటు కలల్ని దాటేస్తూ...పాటలేని చీకట్ని పరిచయం చేస్తూంది
దీవుల సారగమ్మం...ఊర్పు మెలయిక...తీర్పు పొలయికని చుట్టచుట్టి
నించొన్న మాయలో కుంకుమ వాన గప్పు గప్పున కారుస్తుంది
ఎద్దడి చేసి దిద్దాడిన చప్పుళ్ళతో చుక్కాని జుత్తు మూలాల్లోకి
చేరి – చీకటి నసలు ఒళ్ళంతా తరుముకొన్న వేటలో రక్తం
చిక్కని రసాయన దిద్దుబాటులో పోటు పెట్టి దేహజ్ఞానితాల అంతుబాటు
చర్య...అందని రెప్ప మూలుగుల వాక్యమూ...తెలిసిపోతుంది
ముగించి చెప్పుకోవడానికి మరే మిగల్లేదని వాళ్ళెప్పుడో చెప్పేస్తారు
అంతే దగ్గరగా వచ్చి...ముఖం స్పష్టం చెయ్యక వెళ్ళిపోతారు.
రణగ్లాన....వెదురు మూర్ఛన గొంతు ఆర్చన లో బ్రెయిలీ చూపు..
లిపి మోదనలో తల పగిలిన అద్దాలతో గుడి చూసుకొంది
చూపులు దట్టించిన పడవ...కెరటాలు కాల్చిన గజ్జెలతో గడ్డకట్టిన దీవి–
గాలి తలుపులు కొట్టిన హంతకుడై విందుని మళ్ళీ కూర్చేసి వెళ్ళిపోతాడు
నమ్మకాలు కలల్నోంచి పుడుతూ..సమాధిలో దాక్కొంటూ...శరీరం
చీకిపోయాక...రైలు పట్టాలపై పొగ సంచీలతో దొరుకుతాయి–
కాలిపోయిన గోడలపై నిండి...ఎండిపోయిన దీపాలతో పండి..జుత్తంతా
ఊడిపోయిన పాతగుడి...దీవుల దిష్టిచుక్కగా మిగిలిపోతుంది.

• • •

లిపి బ్రెయిలీ కుంకుమతో అతని పాట కొన్ని దీవుల సముదాయంలో నిండుతూ
సముచ్ఛయ కెరటాల్ని దండుతూ...నిద్రలోంచి విడిపోయి ఆగింది
చీకటి అనుయాయ మూర్తిని... నిద్ర తిరుగుడు రాట్నంలో కలల్ని వదిలి
పెట్టి దేహ భూమిగా నేసిన నిర్మాణకర్త....ఏంటని ప్రశ్నిస్తూంది.
పాటకి చూపు నివ్వాలి...పాట చూపునిస్తుందా...చూపు తీసుకెళ్ళిన
పాటతో భూమి లేని...దీవి రెండో మోదుపై నిలబడే ఉన్నాం
చీకటి గగ్గోలు విందులో బలికాబడ్డ గజ్జెల్ని వేలాడదీసి...రంగుల్ని
తలంతా పండించి...దేహ నిద్రలో కలల్ని నింపేసి...అప్పటి నిర్మశాలలో
సమాధిమాయని కుంకుమవానలో...అనుకోకుండా చెట్టుదీపంలా మండుతోంది
ఊపిరి నల్లతుమ్మ జిగురులా సాగుతూ.....మాటల్ని చుట్టుకొంటుంది..

ఎడారిలో కేకలు పెడుతూ...నదుల్లో మునిగి తేలుతూ...సముద్రంలో పడవల్ని
ఊపిరితో ఆడిస్తూ...పొలిమేర సమాధిలో బయటపడ్డ దీపం
ఇంకా కట్టని మెట్లు...ఎక్కలేని నిర్మశాల...నీరు తీసేసిన నది..ఈదలేని
పట్టూ విడుపుల నీటికోత...విగ్రహం దాచిపెట్టిన సమాధి..
ఎడార్ని మోసం చేసిన పాట ముళ్ళల్లో ఇరుక్కొని...ఖర్జూర గుజ్జులో
వెదురు చిల్లులు ఎదురై..తనాధిత మృత్యువుని ఎత్తుకుపోయిన నెలలు

• • •

కాపాడుకొంటుంది...నా తననే...చనిపోమంటుంది తను నన్నే...చిత్రసుధ
తన దీపమిచ్చిన పాలచుక్కతో దిద్దిపెట్టిన ఊపిరి చప్పుడు...
తన నడకలో నిర్మశాల చిదిమిన కుంకుమల ఎడమ భాగపు పుట్టుమచ్చ
ఆశీస్సు ఎదిగిన చెమటపూల వెన్నులో వెదురు చొంగనిఊర్చేపాట
అతని పాటని నిచ్చెనలతో ఎక్కి...నీళ్ళతో కలిపి...రంగుల్ని విడిది
చేయించిన హంతకుడితో తిప్పిప...కలియబెట్టిన కాన్వాషులు
బ్రెయిలీ అంచనాలతో నీరు కాల్చిన బ్రెయిలీలు...మట్టి తడిపిన కుంకుమ మాయల వాన
ఛాతీలోంచి మగత గ్లాసుల్ని నింపి..మరిచిన నిద్రతో మర్చిపోయింది.
తనింకా ఏదో కబురు పంపాలని...వినక తలుపు తీసే ఉంచాలని..
చూసినా వేలాడే రెండద్దాల పట్టీలని ఊడదియ్యకూడదని హెచ్చరిక
వెనకనే నుంచొన్న మృత్యువు.,..దగ్గరగా కూర్చున్న ఊపిరి...నాలోపలే
పడుకొన్న శరీరమూ...చెట్టై లేచిన పాటతో తూలుతుంది–
తన గంభీరత....చిత్ర స్తంభంలో వెలిగించిన ఎడారి పళ్ళెం...నల్లబారి
కమిలిన చూపలో బ్రెయిలీ ధారలు...హార్మోనిగండాల స్నానం
నెలత పాటుని దట్టించిన మాటల సారమూ... గతాల కలల ఆహార్ణమూ
పగులుతూ...కొన్ని కదిలికలపై పాతగుడి ఉంచేసిన శిథిల శిక్షణలో
కలల్నీ...తలల్నీ అతికించినా...బతికించలేని సమాధులు దొరుకుతాయి.

• • •

కుంకుమ లిపి బ్రెయిలీ వానలు ...శత్రు సంచారం ఒడిసి పట్టిన నిర్మశాల
తొలిపేజీలో రాయించిన ఊపిరికి ...చూపులేక చిరిగిపోయింది
పాతక శ్రమింతలపై రంగుల్ని పుట్టించే అరుపుల్ని దట్టించే ఆయుధాల
చెలమజడి రుంధనతో ....శేషభూమి మిగుల్చుకొన్న వగుర్పులు
దగ్గర దగ్గరగా నటించిన రంగుల తడబాటు...నిద్ర విడిపాటల శరీర
ఛులత రాట్నాల కలల పుట్టడిలో...సమాధి కనిపిస్తూంది
అప్పటికది చూపేనా...చూపు ధరించిన పాటేనా...హంతకుడు ఇచ్చిన
చీర తనపై వేసిన ముసుగేనా...ఇంకా తన వారు ఘడికేనా
వశోధిని ఊపిరి నామా..వీలుగా దీపం చాటున ఉంచి...మట్టిలోకి ...ఆరీ
తడిచిన గొంతుల మట్టిలోకి...కలలా పాకుతూ నిద్రకై వెళ్ళిపోయింది.
అంతా తెలుస్తూన్నప్పుడు....ఇక పాడడానికి ఏమీ మిగలదేమో...
ధాతు నిదాంధ...శత్రు స్వాధీన అక్రమాలు..నిర్మశాల గడించిన మట్టి
అరుపుల లిపి ఛాందకాలు...అలాయ రొంపులో కంటికి చుట్టిన

పైటల రోత నెమ్మది రాటల బిగుబాటు ఇంటిలో స్వేథ బొమ్మల తాలమ
మొదలు కాని పెదవి అంచులో గోరు గిల్లిన మంటలో రెప్పల తడి
చెమటని ఊదిన దీపనెమ్ములో దగ్గిన అర్థ సంచికాలు మళ్ళీ కలుస్తాయి.

• • •

కుంకుమ మాయల వాన మోసుకొన్న నిర్మశాలలో....దీపానికి మృత్యు నిర్మరతని
కట్టిన బ్రెయిలీ తవ్వకాలతో మరో దేహం ఏడ్చి కార్చిన రక్త గుట్టలు
కంటి నుంచి కంటికి వంతెనలుగా పర్చిన బ్రెయిలీలు...గాలి రంధనలుగా
చుట్టేసుకొన్న గోడల పెళుసుదనంలో పగిలి...పాతబడ్డ దీవి..
విగ్రహ నమూనాని...వేలాడి కాల్చుకొన్న తలనీ...నుదుట్లోంచి మాట తీసి
ఏడ్చిన అర్థాల పల్లార ఎడారిలతో...కేకలకి పాట మళ్ళీ సిద్ధమైంది
ఉవ్విళ్ళ విల విలలు పాకిన నిధూర్పు ఖండంలో మెట్లు రాల్చుకొని
ఇప్పటికిది మరో పుట్టుకా...ఖాళీ వేదుకా కానే కాదు
పూర్తి కాక ముందే అంతా అయిపోయిందని వెళ్ళాల్సిందే..
కలల నిద్రకి అంటిన ఆయుర్ధాయ ధూళికల్ని బ్రెయిలీ లిపి ...చూపులతో
పోతపోస్తూ...మరింత చీకటిలో నేనూ...తనొదిలిన నా దేహమై...
నే తడిచిన కుంకుమ మాయల వానలో...నేనే తనై.. తను నాదేహమైన
సంగుమాయి మరో పుట్టుకనివ్వడానికి...దూరంగా నాపాట వింటూనే ఉంది.